30-08Pg1exHMNWJQE:Layout 1 8/30/22 12:56 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం f: fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
30-8-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 211, పేజీలు : 10+6 వెల : 6.50

ఆర్టెమెస్ వన్ ప్రయోగం వాయిదా
పాక్ వరదల్లో 1061 మంది మృతి
5లో



సిఎం జగన్‌తో ఒబెరాయ్ గ్రూప్ ప్రెసిడెంట్, సిఇఒ రాజారామన్ శంకర్

## రూ. 1500 కోట్లతో ఒబెరాయ్ ప్రాజెక్టు

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో సుమారు రూ.1500కోట్లు పెట్టుబడితో ప్రాజెక్ట్‌ల ఏర్పాటుకు ఒబెరాయ్ గ్రూప్ ముందుకు వచ్చింది.విశాఖ, తిరుపతి, గండికట, పిచ్చుకలంక, హార్సిలీ హిల్స్‌లో 7 స్టార్ హోటల్స్ ఏర్పాటు చేయనున్నది. విల్లాల తరహాలో వీటిని రూపకల్పన చేయనున్నది. పాడేరు పరిసర ప్రాంతాల్లో పర్యాటక కేంద్రాన్ని నిర్వహించనున్నది. >>2

## భారీ వర్ష సూచన

**విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. తూర్పు విదర్భనుంచి దక్షిణ కోస్తాంధ్ర వరకు ఉత్తర-దక్షిణ ద్రోణి కొనసాగుతోందని వాతావరణ శాఖ వెల్లడించింది. సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తు వరకు ఇదీ విస్తరించి ఉందని వాతావరణ శాఖ >>2

## ప్యారీ షుగర్స్‌లో మరణ మృదంగం

**రెండు వారాల్లో రెండో ప్రమాదం**


**ఫ్యాక్టరీని సీజ్ చేయమాలని డిమాండ్**

**కాకినాడ రూరల్, ఆగష్టు 29, ప్రభాతవార్త బ్యూరో:** కాకినాడ రూరల్ మండలం వాకలపూడి గ్రామంలో ప్యారీ షుగర్ ఫ్యాక్టరీలో సోమవారం నాలుగో అంతస్థులో ఇనుప గడ్డర్ తెగిపడి మొదటి అంతస్థులో పనిచేస్తున్న కార్మికులపై పడి ఇద్దరు కార్మికులు దుర్మరణం చెందారు. కనీస భద్రతా >>2



## సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా మళ్లీ రామకృష్ణ

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** సీపీఐ రాష్ట్ర సమితి కార్యదర్శిగా వరుసగా మూడవ సారి మాజీ ఎంఎల ఏ రామకృష్ణ ఎన్నికయ్యారు.విశాఖలో జరిగిన 27వ సీపీఐ రాష్ట్ర సభల్లో ఈ ఎన్నిక జరిగింది,సీపీఐ రాష్ట్ర సమితి ఈ విషయాన్ని ఒక ప్రకటనలో తెలిపింది.ఏపీ సీపీఐ సహాయ కార్యదర్శులుగా ముప్పాళ్ళ నాగేశ్వరరావు,జేవీ సత్యనారాయణ మూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సీపీఐ రాష్ట్ర సమితి కార్యదర్శిగా మరో పర్యాయం ఎన్నికయిన సందర్భంలో రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నాయన్నారు. మోడీ ప్రభుత్వం అన్ని విధాలుగా విఫలమైందన్నారు. కేంద్రం మేడలు వంచుతామన్న జగన్ ఢిల్లీలో తలవంచారన్నారు.



### కరోనా సమాచారం

| |
|---|
| **ప్రపంచంలో** |
| మొత్తం బాధితులు 60.61 కోట్లు |
| మరణాలు-64.88 లక్షలు |
| **దేశంలో** |
| తాజా కేసులు - 7591 |
| మరణాలు - 45 |
| **తెలంగాణలో** |
| తాజా కేసులు- 192 |
| మృతులు -0 |

# ఇక గట్టిగా అడుగుతాం



● విభజన హామీలన్నీ అమలు జరగాలి ● రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది ● తిరువనంతపురం దక్షిణాదిరాష్ట్రాల మండలి సమావేశంలో మన వాదన గట్టిగా వినిపిద్దాం ● పోలవరాన్ని అజెండాలో కీలకాంశంగా చేర్చాలి ● దక్షిణాది రాష్ట్రాల మండలి సమావేశంపై అధికారులతో సిఎం జగన్ చర్చ

**విజయవాడ. ఆగస్టు29, ప్రభాతవార్తప్రతినిధి:** విభజన వలన రాష్ట్రం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్ర విభజన జరిగి ఎనిమిదేళ్ళు గడుస్తున్నా ఇప్పటికి అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.విభజన హామీలు అమలు జరగడం లేదన్నారు.ఈ విషయంలో గట్టి పట్టుదలతో ఉండి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు, ప్రత్యేక హోదాలు సాధించుకునేందుకు ప్రయత్నిద్దామన్నారు. ఇందుకు సెప్టెంబరు 3వ తేదిన తిరువనంతపురంలో జరుగనున్న దక్షిణాదిరాష్ట్రాల మండలి సమావేశాన్ని కీలక వేదికగా తీసుకుందామన్నారు.తిరువనంతపురంలో జరిగే దక్షిణాది రాష్ట్రాల మండలి సమావేశంలో కీలకంగా ప్రస్తావించాల్సిన అంశాలు, చర్చించాల్సిన విషయాలపై సీఎం జగన్ అధ్యక్షతన ఆయన వ్యక్తిగత కార్యాలయంలో సమావేశం జరిగింది.
ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక పరిపుష్టం కావాలన్నారు.యువకుల ఉద్యోగ అవకాశాలు, విద్యా, వైద్యం, వ్యవసాయరంగాభివృద్ధిలో మెరుగైన రీతిలో ప్రగతి సాధించాల్సి వుందన్నారు. ఇందుకు విభజన హామీలన్నింటిని అమలయ్యే విధంగా మనం ప్రయత్నించాలన్నారు. రాష్ట్రం సంక్షేమ కార్యక్రమాలను అభివృద్ధి చేయడానికి అవసరమైన నిధులు సమృద్ధిగా ఉండాలన్నారు. ఇందుకు కేంద్ర సహకారం అవసరమన్నారు. ఈ విషయాన్ని దక్షిణాది రాష్ట్రాల మండలి సమావేశంలో కీలకంగా ప్రస్తావించాలన్నారు. రాష్ట్రానికి కేంద్రం చెల్లించాల్సిన మిగుల నిధులతో సహా అన్ని పెండింగ్ నిధులు రావాలన్నారు. పోర్టు, ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం తదితరంశాలు మండలి సమావేశంలో ప్రస్తావనకు రావాలన్నారు. రాష్ట్ర విభజన జరిగి ఇంత కాలం అవుతున్నా సమస్యలన్ని పెండింగ్‌లో వున్నాయన్నారు.వీటి పరిష్కారం కోసం జోనల్ సమావేశంలో మన రాష్ట్ర వాదనను గట్టిగా విన్పించాలన్నారు.సమావేశంలో ఇందుకు సంబంధించి పరిష్కారం చూపించే వ్యవస్థ ఏర్పాటు అంశంతో పాటుగా మండలిలో తీసుకున్న నిర్ణయాలను కచ్చితంగా అమలు చేసేందుకు తగిన కృషి జరగాలన్నారు.విభజన వలన ఆర్థికంగా తీవ్రనష్టాలను చవిచూసిందన్నారు. హైదారాబాద్ వంటి నగరాన్ని కోల్పోయిందన్నారు. ఇప్పటికి విభజన సమస్యలు పరిష్కారం జరుగకుండా ఆలస్యమవుతుంటే రాష్ట్రం తీవ్ర నష్టాన్ని చవి చూడాల్సి వస్తోందన్నారు.అందుకే వీటి పరిష్కారంపై దృష్టిని పెట్టాలన్నారు. అజెండాలో కీలకంశాల్లో పోలవరం ప్రాజెక్ట్‌ను పూర్తి చేయడానికి తగిన నిధులు విడుదల చేసే >>2

## పాలనలో తెలుగు పూర్తిస్థాయిలో వినియోగం: సిఎం

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుభాషాభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని ఏపీ సీఎం జగన్ స్పష్టం చేసారు.వాడుక భాష వినియోగంలో అపార కృషి చేసిన గిడుగు రామ్మూర్తి పంతులకు ఎన్నటికి మరువలేమన్నారు.వాడుక భాష ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా సిఎం జగన్ ఆయనకు అంజలి ఘటించారు. ఆయన సేవలను స్మరించారు. ఆయన జయంతిని తెలుగుభాషా దినోత్సవంగా జరుపుకోవడం ఎంతో గర్వకారణమన్నారు.
తెలుగు సాహిత్యాన్ని సరళీకరించి,తెలుగు భాష తీయదనాన్ని సామాన్యుడికి చేరువచేసిన రామ్మూర్తి పంతులు తెలుగుభాషా సంస్కర్తని శ్లాఘించారు. ఆయన తెలుగు విలువలను విశ్వవ్యాపక్తం చేసిన ప్రముఖుల్లో అగ్రగణ్యులన్నారు. ట్వీటరు వేదికగాను, అధికారులు అందజేసిన సమాచారాన్ని అనుసరించి తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా సీఎం జగన్ గిడుగు తెలుగు భాషలో సరళత కోసం చేసిన సంస్కరణలను ప్రశంసించారు.ఇక తెలుగుభాషా దినోత్సవం, గిడుగు జయంతిని సచివాలయంలో తెలుగుభాషా సంఘం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఏపీ సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌భార్గవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.



బిజెపి పదాధికారుల సమావేశంలో మాట్లాడుతున్న సోము వీర్రాజు

## అనుమతి లేకున్నా పందిళ్లలో వేడుకలు

**విజయవాడలో బిజెపి పదాధికారుల సమావేశం**

**పాల్గొన్న జివిఎల్, కన్నా, సునీల్ దేవ్‌ధర్ తదితరులు**

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** హిందువుల మనోభావాలను దెబ్బతీసే రీతిలో ప్రభుత్వ పాలనావిధానాలుంటున్నాయని భారతీయ జనతాపార్టీ ఎపివిభాగం అధ్యక్షుడు సోము వీర్రాజు ఆరోపించారు. వినాయక ఉత్సవాలకు ఫైర్,మైకు అనుమతలంటూ నిబంధనలను పెట్టడం ఏమిటనీ ప్రశ్నించారు. ఎటువంటి అనుమతులు తీసుకోకుండానే వినాయక చవితి పందిళ్లు,మండపాల్లో పూజలు జరుపుకుంటామన్నారు.ఎవ్వరు అడ్డు వచ్చినా ఆగేది లేదన్నారు.
ఎవ్వరి పండుగల నిర్వహణకు లేని అనుమతులు హిందువులకు ఎందకన్నారు.పోలవరం విషయంలో కేంద్రం తప్పులేదన్నారు.అంచనాలు పెరగడానికి, ప్రస్తుత.గత ప్రభుత్వాలు కారణమన్నారు.భారతీయ జనతాపార్టీ పదాధికారుల సమావేశం వీర్రాజు అధ్యక్షతన విజయవాడలో జరి >>2

## ● ఆరువేల కోట్ల విద్యుత్ బకాయిలు ఎపికి చెల్లించండి

**తెలంగాణను ఆదేశించిన కేంద్రం**

**ఆ మొత్తం 30 రోజుల్లో ఇవ్వాలి**

**పునర్విభజన చట్టం ప్రకారం చెల్లింపులు తప్పవన్న కేంద్రం**

**ఎపినుంచే భారీగా బకాయిలు రావాలంటున్న తెలంగాణ విద్యుత్ సంస్థలు**



**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థలకు 6,756.92 కోట్ల రూపాయల మేర బకాయిలను తెలంగాణ విద్యుత్ సంస్థలు చెల్లించాలని కేంద్రం తేల్చి చెప్పింది. విద్యుత్ బకాయిల కింద అసలు 3,441.78 కోట్ల రూపాయలు, లేట్ పేమెంట్ నిమిత్తం సర్‌చార్జి కింద 3,315.14 కోట్ల రూపాయలను 30 రోజుల లోపుగా చెల్లించాలని సూచించింది. ఈ మేరకు దీనికి సంబంధించి సోమవారం కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ డిప్యూటీ సెక్రటరీ అనురూప్ సింగ్ బిషత్ ఆదేశాలు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం 2014 ప్రకారం రాష్ట్రం విభజన జరిగిన 2014 జూన్ 2వ తేదీ నుండి 2017 జూన్ నెల 10వ తేదీ వరకూ తెలంగాణకు విద్యుత్ సరఫరా చేసినందుకు గాను 3,441.78 కోట్ల రూపాయలను చెల్లించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. సర్ చార్జీ విషయానికి వస్తే విద్యుత్ బకాయిలు చెల్లించకపోవడంతో దాని నిమిత్తం సర్ చార్జీ కింద గతనెల అంటే జూలై 31వ తేదీ వరకూ 3,315.14 కోట్ల రూపాయలను చెల్లించాలని తెలిపింది. కాగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల విద్యుత్ సంస్థలతో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ వద్ద పలు మార్లు సమావేశం జరిపినా బకాయిల విషయం తేలలేదు. ఈ ఏడాది మార్చి నెలలో రెండు రాష్ట్రాల మధ్య ద్వైపాక్షిక సమస్యలను పరిష్కరించేందుకు నిర్వహించిన కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ఆశిష్ కుమార్, వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖల ప్రతినిధులతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల విద్యుత్ శాఖ అధికారులతో వర్చువల్ సమావేశంలో ఈ విషయం చర్చించడం జరిగింది.
తెలంగాణ సంస్థలు మొదటి నుండి సమస్యను పరిష్కరించేందుకు సుముఖంగా ఉందని, ఈ దిశగా కొంత పురోగతి సాధించామని అందులో స్పష్టం చేసింది. అయితే ఎపి విద్యుత్ సంస్థలు ఎన్‌సీఎల్‌టిని ఆశ్రయించగా, ఈ అంశాన్ని తెలంగాణ హైకోర్టులో టిఎస్ విద్యుత్ సంస్థలు రిట్ పిటీషన్ దాఖలు చేశాయి. బకాయిల విషయంలో తమకు ఎలాంటి వివాదం లేదని, అయితే వీటిని చెల్లించేసమయంలో తమరాష్ట్రానికి రావా >>2



సిఎం సమక్షంలో వైస్సార్సీలో చేరిన టిడిపి నేత గంజిచిరంజీవి

## వైఎస్సార్సీలో చేరిన టిడిపి నేత చిరంజీవి

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీలో బిసి నాయకునిగా క్రియాశీలకంగా పనిచేసిన గంజి చిరంజీవి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సిఎం వ్యక్తిగత కార్యాలయంలో గంజి చిరంజీవికి సిఎం జగన్ కండువా కప్పి తమ పార్టీలోకి ఆహ్వానించారు.గంజి చిరంజీవి వంటి బిసి నాయకుడు తమ ప్రభుత్వ విధానాలు నచ్చి పార్టీలో రావడం మంచి పరిణామమని సిఎం జగన్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. నియోజకవర్గం పార్టీ పటిష్టతకు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలందరికి అందేందుకు కృషి చేయాలని సూచించారు. నాయకులంతా సమన్వయంతో ముందడుగులు వేయాలన్నారు. అనంతరం మీడియాతో గంజి చిరంజీవి మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అపూర్వమన్నారు. రాజకీయాల >>2

## కేబినెట్ భేటీ 7కు వాయిదా

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ మంత్రి మండలి సమావేశం మళ్ళీ వాయిదా పడింది.ఈ నెల 29న జరగాల్సిన ఈ సమావేశం సెప్టెంబరు 1వ తేదికి వాయిదా పడింది.తాజాగా మంత్రి మండలి సమావేశాన్ని సెప్టెంబరు7న సచివాలయంలో సీఎం జగన్ అధ్యక్షతన నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.సీఎం జగన్ సెప్టెంబరు 1 నుంచి 3వ తేది వరకు తన తండ్రి దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాలతో పాటు పలు సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలో పాల్గొనేందుకు కడప జిల్లాలో పర్యటిస్తారు.సెప్టెంబరు 2న ఆయన ఈడులపాయలో రాజశేఖరరెడ్డి ఘాట్ వద్ద జరిగే వర్ధంతి నివాళి కార్యక్రమంలో పాల్గొంటారు.కార్యకర్తలతో ఇంట్రాక్ అవుతారు.3వ తేదిన జరిగే అభివృద్ధిక్ష కార్యక్రమాల్లో పాల్గొంటారు.1వ తేది మధ్యాహ్నం రెండు గంటలకు విజయవాడ నగర శివారుల్లోని తాడేపల్లి పట్టణంలోని తన నివాస గృహం విజయవాడ విమానాశ్రయం చేరుకుంటారు.అక్కడ నుంచి మధ్యాహ్నం 3.30 గంటలకు వేముల మండలం వేల్పుల గ్రామానికి చేరుకుని గ్రామ సచివాలయం కాంప్లెక్స్ ప్రారంభోత్సవంలో పాల్గొంటారు.అక్కడ సాయంత్రం 5.15 గంటలఖ అక్కడి నురచి 5.35 గంటలకు ఈడుపుల పాయ చేరుకుంటారు.ఆ రాత్రి వైఎస్సార్ ఏస్టేట్ అతిథి గృహంలో రాత్రికి బసచేస్తారు.సెప్టెంబరు రెండవ తేది ఉదయం 8.50గంటలకు ఇసుడుపాయల గేస్ట్ హౌస్ నుంచి బయలుదేరి ఏస్టేట్ ప్రాంగణంలో వున్న వైఎస్సాఆర్ ఘాట్‌లో తన తండ్రి వైఎస్సాఆర్ వర ంతి సందర్భంగా జరిగే ప్రార్ధనల్లో పాల్గొంటారు. ఆ తరువాత ఏస్టేట్‌లోని ప్రేయర్ హాల్‌లో పులివెందుల నియోజక వర్గ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షను నిర్వహిస్తారు.ఆ రాత్రి అక్కడే గేస్ట్ హౌస్‌లో బసచేస్తారు.ఈ నెల 3 ఉదయం ఆయన అక్కడ నుంచి బయలు దేరి విజయవాడ చేరుకుంటారు.ఈ టూర్ కారణంగా మంత్రి మండలి సమావేశం వచ్చే నెల 7వ తేదికి వాయిదా పడింది.



## శ్రీగిరి మల్లన్న చెంత ఉప్పొంగుతున్న కృష్ణమ్మ

**10 గేట్ల నుండి నీటి విడుదల**

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు29,ప్రభాతవార్త:** శ్రీగిరి మల్లన్న చెంత గంగమ్మ ఉప్పొంగుతూ పొంగు పోర్లుతుంది.ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వాయర్‌కు ఎగువ నుండి మరింత వరద నీరు తరలివస్తుండడంతో జలశయం ఇంజనీర్లు అత్యాదిక క్యూసెక్కుల నీటిని అంచన వేస్తు శ్రీశైలం రిజర్వాయర్‌కు ఉన్నా 12 గేట్లలో 10 గేట్లను 15 అడుగుల ఎత్తు మేరకు పెంచి దిగువ సాగర్‌కు కేవలం స్పిల్‌వే గుండా 3,75,680 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది. శ్రీశైలం డ్యాం నుండి ఎగిపడుతున్న అందా >>2

## గోరంట్ల వ్యవహారంలో చర్యలు తీసుకోండి

**సిఎస్‌కి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లేఖ**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఆగస్టు 29:** హిందూపురం వైఎస్సార్ కాంగ్రెస్ ఎంపీ గోరంట్ల మాధవ్ ఘటనపై రాష్ట్రపతి కార్యాలయం స్పందించింది. రాష్ట్రానికి చెందిన పలువురు మహిళా నేతలు ఇటీవల రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలిసి అందజేసిన ఫిర్యాదును రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పంపింది. ఈ వ్యవహారంలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించింది. మాధవ్ మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యవహారంపై రాష్ట్రానికి చెందిన డిగ్నిటీ ఫర్ ఉమెన్ జెఎసి నేతలు ఇటీవల రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము,ఉపరాష్ట్రపతి జగదీప్ దన్‌ఖడ్‌తో పాటు జాతీయ మహిళా కమిషన్, పలువురు కేంద్ర మంత్రులను కలిసి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. అయితే, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకి మహిళా నేతలు ఇచ్చిన ఫిర్యాదు విషయంలో ఆమె కార్యాలయం తాజాగా స్పందించింది. ఈనెల 23న మహిళా జేఏసీ నేతలంతా రాష్ట్రపతిని కలిసి ఫిర్యాదు చేశారని, ఆ కాపీని ఏపీ సిఎస్‌కు పంపి ఈ వ్యవహారంలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు లేఖలో పేర్కొంది. ఈ మేరకు మహిళా జేఏసీ కన్వీనర్ చెన్నుపాటి కీర్తికి సమాచారం ఇస్తూ రాష్ట్రపతి కార్యాలయం లేఖ పంపింది. గోరంట్ల మాదవ్ ఓ మహిళతో నగ్నంగా వీడియో కాల్‌లో మాట్లాడు తున్నట్లు వీడియో ఒకటి రాష్ట్రంలో ఇటీవల తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే.



సోమవారం న్యూఢిల్లీలో ఎయిర్‌ఫోర్స్ అధికారులతో సమావేశమైన రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్

## ఎపికి చెల్లించండి

ల్సిన బకాయిల మొత్తాన్ని పరిగణనలోకి తీసుకోవాలని తెలంగాణ విద్యుత్ సంస్థలు కేంద్రానికి విజ్ఞప్తి చేశాయి. ఎపి విద్యుత్ సంస్థలు దీన్ని కోర్టు వెలుపల పరిష్కరించుకోవాలని భావిస్తే తెలంగాణ విద్యుత్ సంస్థలు పరిష్కారానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది. అయితే జూన్ 2017 వరకూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యుత్ సరఫరా జరిగిందని ఎపి విద్యుత్ సంస్థలు అంటున్నాయి. విద్యుత్ కొనుగోలు ఒప్పందంలోని నిబంధనల ప్రకారం 2021 డిసెంబర్ 31న ప్రిన్సిపల్‌గా 3,442 కోట్ల రూపాయలు, ఆలస్య చెల్లింపు సర్‌చార్జిగా 3,014 కోట్ల రూపాయలు బాకాయిలు ఉన్నాయని ఎపి సంస్థలు వాదిస్తున్నాయి. మరో పక్క తెలంగాణ విద్యుత్ సంస్థలు వివిధ సందర్భాల్లో తమ వాదనలు వినిపిస్తూ ఎపి జెన్‌కో చెల్లించాల్సిన బకాయిలను సరిచేసిన తర్వాత విద్యుత్ వినియోగం కింద ఎపి నుండి 12,532 కోట్ల రూపాయలమొత్తం బకాయిలు రావాల్సి ఉందని తెలంగా విద్యుత్ సంస్థలు తేల్చి చెబుతున్నాయి. రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణకు ఎపి జెన్‌కో ద్వారా అకస్మాత్తుగా విద్యుత్ సరఫరా నిలిపివేయడం, పిపిఎలను ఏకపక్షంగా రద్దు చేయడం వల్ల బయట మార్కెట్ నుండి అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేయాల్సి వచ్చిందని, వాస్తవంగా తెలంగాణ విద్యుత్ సంస్థలకు 12,532 కోట్ల నికర మొత్తాన్ని చెల్లించాల్సి ఉందని అంటున్నాయి. మొత్తంగా చూసు కుంటే 15వేలకోట్ల రూపాయలను ఎపి విద్యుత్ సంస్థలు బకాయిలు ఉండగా, అందులో తాము చెల్లించాల్సినబకాయిలు 3,441 కోట్ల రూపాయలను తీసేసినా, ఇంకా 12 వేల కోట్ల రూపాయలు రావాల్సి ఉందని తెలంగాణ విద్యుత్ సంస్థలు తేల్చిచెబుతున్నాయి. అంతేకాకుండా ప్రస్తుతం ఈ బకాయిల విషయై కోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని, ఈ లోగా కేంద్రం ఎలా ఆదేశాలు జారీ చేస్తుందని తెంగాణ విద్యుత్ సంస్థలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి.



న్యూఢిల్లీలో సోమవారం నేషనల్ ఫార్మాసూటికల్ ప్రైసింగ్ అథారిటీ రజతోత్సవాలను జ్యోతివెలిగించి ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి మాండవీయ

# ప్యారీ షుగర్స్‌లో మరణ మృదంగం

ప్రమాణాలు పాటించకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. వరుస ప్రమాదాలకు నిలయంగా ప్యారీ షుగర్ ఫ్యాక్టరీ మారిందని, కనీస భద్రత ప్రమాణాలు పాటించకుండా నిర్వహిస్తున్న ప్యారీ షుగర్ ఫ్యాక్టరీని వెంటనే సీజ్ చేసి, కట్టుదిట్టమైన చర్యలు అనంతరం ఫ్యాకరీని తెరవాలని, జనసేన నాయకులు పంతం నానాజీ, తెలుగుదేశం నాయకులు వర్మ డిమాండ చేశారు.

ఈనెల 12వ తేదీన ఇక్కడే చోటు చేసుకున్న ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతి చెందిన ఘటన మరువక ముందే సోమవారం ఫ్యాక్టరీలో పనిచేస్తున్న గొల్లప్రోలు గ్రామానికి చెందిన రాగం ప్రసాద్ (45), కె.గంగవరం మండలం పామర్రుకు చెందిన పేరూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు (33) విధుల్లో ఉండగా సిపాన్‌కు బిగించిన గడ్డర్ ఊడి పడిపోవడంతో ఇద్దరు కార్మికులు మృతిచెందారు. మరో వ్యక్తి తీవ్ర గాయాలతో స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

సంఘటనా స్థలానికి చేరుకున్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. కార్మికులు ప్రాణాలకు విలువ లేకుండా భద్రత ప్రమాణాలు పాటించకుండా నిర్వహిస్తున్న ఫ్యాక్టరీని వెంటనే మూసివెయ్యాలని, మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి యాభై లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

కార్మికులకు అండగా భాజాపా రూరల్ మండల అధ్యక్షుడు కాళ్ళ ధనరాజు, సిఐటియు నాయకులు మేడిశెట్టి వెంకట రమణ, తెదేపా, వామపక్ష పార్టీల నాయకులు పలువురు ఫ్యాక్టరీ వద్ద ఆందోళన వ్యక్తం చేశారు.

**ఫ్యాక్టరీపై చర్యలు తీసుకుంటాం:- ఎంపి వంగా గీతా విశ్వనాథ్**

ఫ్యాక్టరీలో జరిగిన సంఘటన తెల్సుకున్న కాకినాడ ఎంపి వంగా గీతా విశ్వనాథ్ రూరల్ నియోజకవర్గ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కురసాల సత్యనారాయణ, వైసిపి నాయకులు గోపిశెట్టి బాబ్జి తదితరులతో కలిసి హుటాహుటీన ఫ్యాక్టరీకు చేరుకుని సమీక్షించారు. ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. బాధితులకు ధైర్యం చెబుతూ ఫ్యాక్టరీ భద్రత ప్రమాణాలపై వివరాలు సేకరించి తగు చర్యలు తీసుకుంటామని, ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్యం ఉంటే తగిన చర్యలు తీసుకుంటా మన్నారు. బాధితులకు తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

**ప్రమాదానికి గల కారణాలు సేకరిస్తున్నాం: కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా**

ప్రమాద సమాచారం తెల్సుకున్న జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఫ్యాక్టరీని సందర్శించారు. ఫ్యాక్టరీలో వరుస ప్రమాదాలపై తగు చర్యలు తీసుకోవాలని, ప్రమాదానికి గల కారణాలు రిపోర్టు చెయ్యాలని అధికారులను ఆదేశించారు. కాకినాడ ఆర్డీఓ బివి రమణ మాట్లాడుతూ ఫ్యాక్టరీలోని భద్రతా చర్యలు అన్నీ తనిఖీ చేసి ప్రమాదానికి యాజమాన్యం నిర్లక్ష్యం అని రుజువు అయితే ఫ్యాక్టరీని సీజ్ చేస్తామని తెలిపారు. ఆమె వెంట అడిషనల్ ఎస్పి శ్రీనివాస్, రూరల్ మండల తహసీల్దార్ మురార్జీ ఉన్నారు.

## భారీ వర్ష సూచన

పేర్కొంది. దీని ప్రభావంతో మంగళవారం శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, పశ్చిమగోదావరి, కృష్ణా, నెల్లూరు ఉమ్మడి జిల్లాలతో పాటు రాయలసీమలో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు, అక్కడక్కడ భారీ వర్షాలు కురస్తాయని విశాఖ వాతావరణ శాఖ తెలిపింది. పలు చోట్ల ఉరుములు, మెరుపులు కూడా సంభవిస్తాయి. బుధవారం నుంచి వర్షాలు తగ్గుముఖం పడనున్నాయని వాతావరణ శాఖ

## అడుగుతాం

అంశాన్ని అజెండాలో చేర్చాలన్నారు. పోలవరం ప్రాజెక్టును శరవేగంగా పూర్తిచేయడానికి కేంద్ర సహాయ, సహకారాలు కోసం ప్రయత్నం చేయాలన్నారు.పోలవరం సత్వరం పూర్తి కావాల్సిన అవసరతను వివరించాలన్నారు. 2017-18 ధరల ప్రకారం సవరించిన అంచనాల మేరకు నిధులు ఇవ్వాలన్న మన వాదనను గట్టిగా విన్పించాలన్నారు. కేంద్ర జలసంఘం సాంకేతిక సలహా కమిటీ(టీఏసీ) నిర్ధారించినట్లు ప్రాజెక్ట్ నిర్మాణ వ్యయం రూ.55.656.87కోట్లు వ్యయాన్ని ఆమోదించాలన్నారు..రాష్ట్రప్రభుత్వంప్రాజెక్టు నిర్మాణానికి వ్యయం వ్యయం చేసిన రూ.2,863కోట్లును రీఎంబర్సుమెంటు చేయా లని డిమాండ్ గట్టిగా విన్పించాలన్నారు.ప్రాజెక్టును వేగంగా పూర్తి చేయడానికి రూ.10వేల కోట్లును అడ్‌హక్‌గా ఇవ్వాలని కోరాలన్నారు.ఇప్పటికే కేంద్రం దృష్టిలో పెట్టిన ఈ అంశాన్ని నిర్దిష్టకాలంలో అమలు చేయించాల్సిన అవసరాన్ని వివరించాల న్నారు. సహాయ, పునరావాస(ఆర్‌అండ్‌ఆర్) ప్యాకేజీ కింద నిర్వాసితులకు చెల్లించాల్సిన పరిహారాన్ని ప్రత్యక్ష నగదు బదిలీ(డీబీటీ) రూపంలో చెల్లించాలని కోరాలన్నారు.దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా తాను రాష్ట్రంలో ఉండవలసి వున్నందున ఆర్ధిక మంత్రి బుగ్గన రాజేంద్రనాద్ నేతృత్వంలో ప్రతినిధిబృందం జోనల్ సమావేశానికి హాజరవుతుందన్నారు. విద్యుత్తు శాఖామంత్రి పెద్దిరెడ్డి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సీఎస్ సమీర్‌శర్మ, వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ఒబెరాయ్ ప్రాజెక్టు

ఆ సంస్థ రాష్ట్రంలో స్థాపించే ప్రాజెక్ట్‌లకు అవసరమైన అనుమతులన్నింటిని సింగిల్ విండో విధానంలో అమలు చేస్తామని,ఆ దిశలో అధికారులకు ఆదేశాలు ఇస్తున్నట్లు సీఎం జగన్ వెల్లడించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డితో ఒబెరాయ్ గ్రూప్ ప్రెసిడెంట్. సిఇఓ రాజారామన్ శంకర్ సిఎం క్యాంపు కార్యాలయంలో సోమవారం భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఎపిలో ఒబెరాయ్ గ్రూప్ హోటల్స్ ప్రణాళికలు గురించి సిఎం జగన్‌కు వివరించారు. ఇందుకు తమ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని సిఎం జగన్ స్పష్టం చేసారు. అధికారులకు ఈ ప్రాజెక్టల ఏర్పాటుకు అవసరమైన సహకారం అందివ్వాలని ఆదేశించినట్లు తెలిపారు.

## టిడిపి నేత చిరంజీవి

కతీతంగా ప్రతి ఒక్కరి అందే విధంగా చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి జగన్‌కు బీసీ,ఎస్సీ. ఎస్టీ, మైనార్టీలు తమ హృదయాల్లో చెరగని స్ధానాన్ని ఇస్తున్నారన్నారు.2014 ఎన్నికల్లో 12 ఓట్లతో తాను ఎంఎల్‌ఏగా పోటీ చేసి అపజయం పాలయ్యానన్నారు.సీఎం జగన్ బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీల సంక్షేమానికి ఇస్తున్న ప్రాధాన్యతను చూసి, ప్రభావితుడను అయ్యానన్నారు.బిసి వర్గాలకు న్యాయం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌కు అండగా నిలవాలనే ఉద్దేశంతో వైకాంగ్రెస్‌లో చేరానన్నారు. రాబోయే రోజుల్లో అధిష్టానం ఎటు వంటి ఆదేశాలు ఇచ్చినా ,ఎలా వినియోగించుకున్నా అంకిత భావంతో పనిచేస్తానన్నారు.పార్టీ అనుమతి నిస్తే వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానన్నారు.మంగళగిరి నారా లోకేష్ మళ్ళీ పోటీ చేసినా ఆయనకు ఓటమి తప్పదన్నారు.గత ఎన్నికల కన్నా ఎక్కువ మెజార్టీతో పార్టీ మంగళగిరి విజయం సాధిస్తోందన్నారు. సీఎం జగన్ ఎవ్వరిని అభ్యర్ధిగా నిలిపినా కలిసి పనిచేసి వైకాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటామన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని చెప్పుకోవడమే తప్ప బిసిలకు చేసిందేమీ లేదన్నారు. అడుగడున బిసిలను అణచివేసేందుకు టిడిపి ప్రయత్నించిందన్నారు.బీసీలంటే చంద్రబాబుకు చులకన భావం ఉందన్నారు.టీడీపీని వదిలిన తరువాత ఎంతో సంతృప్తిగా ఉందన్నారు.బీసీలను వ్యవస్ధకు వెన్నుముకగా గుర్తించిన వైఎస్సార్ కాంగ్రెస్‌లో చేరడం సంతోషాన్ని కలిగిస్తోందన్నారు.సీఎం జగన్ బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలంతా సీఎం జగన్ వెన్నుదన్నుగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో కర్నూల్ ఎంపీ డాక్టర్ సంజీవ్‌కుమార్, మంగళగిరి ఎంఎల్‌ఏ రామకృష్ణారెడ్డి, శాసనమండలి సభ్యుడు మురుగుడు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎపి బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఛైర్మన్‌గా ఎంపి విజయసాయిరెడ్డి



**విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఛైర్మన్‌గా వైఎస్సార్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. దీనికి సంబంధించిన వివరాలు విజయసాయిరెడ్డి తన ట్విట్టర్‌లో పోస్ట్‌చేశారు. ఇటీవలే తాను బాస్కెట్ బాల్ సంఘం ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యానని విజయసాయి రెడ్డి తెలిపారు. జాతీయ క్రీడా దినోత్సవం రోజున ఆంధ్రప్రదేశ్ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఛైర్మన్ పదవీ బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందని తెలిపారు. ఎపిలో బాస్కెట్ బాల్ క్రీడ సర్వతోముఖాభివృద్ధికి శక్తిమేర కృషిచేస్తానని అన్నారు. బాస్కెట్ బాల్‌ను భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన క్రీడల్లో ఒకటిగా మార్చడానికి గొప్ప ఆటగాళ్లను తయారు చేయడానికి శ్రమిస్తానని ఆయన తెలిపారు.

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:29/08/22

| | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:150 | DAY - KUIL SERIES Dr No:150 |
| 1st Prize Rs.100000/- 982567 | 1st Prize Rs.100000/- 698341 |
| 2nd Prize Rs.7000/- 91116 | 2nd Prize Rs.7000/- 89247 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08620 14786 16194 24720 49522 | 01449 24142 40079 43563 46738 |
| 69316 79087 84227 92956 93525 | 54221 64489 83855 86631 91519 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0034 2034 3796 5358 5529 5936 6366 | 1593 1973 4920 5095 6009 6409 6947 |
| 6426 7260 7890 | 8581 8632 9365 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1186 1757 3551 4471 5126 6265 6517 | 0176 0993 3196 6315 7375 7411 7837 |
| 7055 7988 9634 | 8154 8196 9507 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0006 1935 3680 5321 6687 8540 9571 | 0028 1356 2874 4947 6304 7751 8896 |
| 0016 1971 3943 5596 6700 8543 9626 | 0173 1384 3072 5053 6399 7839 9043 |
| 0019 2029 4065 5793 6844 8581 9673 | 0174 1721 3079 5087 6513 7869 9054 |
| 0080 2067 4305 5860 6887 8796 9689 | 0232 1773 3181 5182 6609 8049 9146 |
| 0299 2191 4446 5869 6896 8823 9745 | 0269 1819 3186 5298 6643 8168 9241 |
| 0322 2722 4456 5910 7084 8908 9771 | 0276 1852 3227 5309 6735 8210 9314 |
| 0602 2746 4482 5935 7452 8913 9800 | 0456 1868 3233 5353 6742 8309 9479 |
| 0938 2774 4564 5952 7495 8914 9853 | 0469 1874 3346 5360 6751 8334 9741 |
| 1085 2854 4651 5966 7899 8952 9873 | 0621 1878 3522 5594 6769 8439 9829 |
| 1486 3008 4769 5981 7996 9015 9875 | 0733 2333 4037 5612 6909 8461 9923 |
| 1491 3397 4818 6206 8076 9136 | 1025 2374 4045 5720 6993 8492 |
| 1789 3459 4844 6270 8090 9306 | 1096 2643 4319 6085 7450 8500 |
| 1806 3462 4893 6394 8212 9342 | 1155 2745 4435 6113 7451 8717 |
| 1823 3521 5104 6530 8379 9432 | 1194 2823 4728 6114 7627 8739 |
| 1836 3626 5267 6639 8425 9520 | 1347 2859 4942 6182 7730 8749 |

### ROSA DEER ROYAL MONDAY
DrawDate on:29/08/22

| | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:150 | DAY - DEER SERIES Dr No:150 |
| 1st Prize Rs.100000/- 752293 | 1st Prize Rs.100000/- 168159 |
| 2nd Prize Rs.7000/- 69759 | 2nd Prize Rs.7000/- 73592 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02483 24286 25316 28691 37639 | 13550 36500 39789 55851 66480 |
| 38505 44805 66225 87103 98276 | 68439 71795 72277 91006 98609 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0008 3099 4700 5398 5734 5929 6634 | 0235 2166 3934 4358 4587 5870 6034 |
| 7107 7211 8407 | 6801 8909 9886 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0892 1216 1899 4296 4456 5055 5457 | 1244 1369 1908 3570 5374 5523 5537 |
| 7404 8714 9879 | 5726 8497 8838 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0009 1120 2663 4268 5625 7618 8720 | 0167 0910 2895 4909 6232 7793 8910 |
| 0158 1180 2736 4518 5743 7695 8820 | 0350 0944 3297 4936 6437 7828 8968 |
| 0235 1260 2954 4641 5764 7712 8949 | 0366 1218 3360 5002 6444 7830 9040 |
| 0249 1263 3040 4840 5918 7751 8969 | 0407 1336 3428 5078 6487 7916 9657 |
| 0366 1386 3077 4931 6192 7868 9482 | 0427 2051 3445 5175 6503 7932 9758 |
| 0459 1455 3193 5047 6371 7973 9632 | 0473 2152 3450 5215 6596 7990 9766 |
| 0465 1459 3332 5048 6465 8111 9707 | 0533 2337 3465 5252 6597 7999 9861 |
| 0581 1489 3861 5100 6598 8246 9786 | 0554 2403 3589 5430 6598 8182 9952 |
| 0597 1522 3876 5136 6659 8334 9790 | 0611 2413 3920 5463 6785 8312 9958 |
| 0693 1960 3903 5198 6710 8412 9947 | 0692 2499 4089 5535 6787 8366 9969 |
| 0797 2071 3949 5252 6848 8448 | 0697 2589 4399 5745 6792 8515 |
| 0814 2146 4014 5291 6872 8497 | 0772 2661 4406 5752 6817 8603 |
| 0944 2187 4023 5479 6992 8506 | 0813 2773 4418 5826 7201 8627 |
| 1007 2265 4080 5573 7010 8532 | 0816 2794 4753 5907 7273 8745 |
| 1036 2500 4176 5624 7518 8706 | 0902 2877 4791 6169 7372 8786 |

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:29/08/22

| | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:150 | DAY - VAIRAM SERIES Dr No:9 |
| 1st Prize Rs.100000/- 261812 | 1st Prize Rs.50000/- 837750 |
| 2nd Prize Rs.7000/- 25987 | 2nd Prize Rs.7000/- 73744 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06421 19671 22926 36687 39624 | 12279 13122 15882 23989 26500 |
| 51033 52414 53474 72125 83860 | 34696 49552 50077 54967 61802 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1177 1881 2568 2714 3332 5514 7231 | 0289 0847 1273 2979 4646 6581 7055 |
| 8916 9631 9793 | 7319 8729 9482 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0759 3618 4704 4734 4965 5286 5336 | 1392 2253 2693 3172 5144 5525 6261 |
| 6298 6973 7080 | 6309 6830 9321 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0041 1514 3489 5419 6130 7701 9283 | 0174 2346 3645 5580 6529 7991 9282 |
| 0058 2048 3575 5553 6184 8113 9389 | 0247 2366 3678 5604 6836 8008 9346 |
| 0121 2146 4051 5578 6263 8359 9429 | 0251 2387 3738 5764 6931 8037 9463 |
| 0200 2272 4243 5607 6269 8499 9461 | 0254 2479 3832 5843 7131 8203 9492 |
| 0235 2321 4319 5625 6286 8545 9470 | 0367 2554 3997 5848 7320 8244 9571 |
| 0289 2386 4341 5629 6384 8649 9554 | 1069 2989 4053 6015 7359 8352 9684 |
| 0307 2396 4526 5646 6394 8683 9652 | 1305 3173 4093 6114 7408 8441 9722 |
| 0374 2544 4578 5683 6500 8763 9697 | 1630 3185 4155 6161 7410 8655 9801 |
| 0377 2653 4639 5693 6533 8796 9752 | 1682 3211 4224 6181 7525 8858 9885 |
| 0486 2747 4712 5701 6722 8962 9917 | 1693 3286 4338 6184 7650 8956 9969 |
| 0504 2953 4774 5751 6826 9016 | 2005 3297 4933 6257 7696 9006 |
| 0660 3024 4791 5782 6931 9071 | 2012 3391 4998 6262 7828 9137 |
| 0722 3238 4848 5805 6972 9194 | 2105 3416 5002 6310 7871 9194 |
| 1326 3284 4925 6027 7524 9268 | 2180 3538 5321 6319 7907 9202 |
| 1424 3368 5221 6046 7530 9274 | 2298 3597 5541 6321 7933 9231 |

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:29/08/22

| | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:150 | DAY - MANI SERIES Dr No:9 |
| 1st Prize Rs.50000/- 112272 | 1st Prize Rs.50000/- 215755 |
| 2nd Prize Rs.7000/- 47678 | 2nd Prize Rs.7000/- 27496 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18579 21833 45341 58375 76773 | 09322 15444 38953 42510 42565 |
| 82062 83078 89430 91520 91742 | 44241 56594 75189 76743 81476 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0572 2390 3658 3670 4194 5311 5530 | 0622 1575 2711 3000 3727 5745 7064 |
| 5568 5984 7114 | 8181 9558 9774 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0667 0805 0878 1200 1578 2628 5748 | 0043 0273 0401 1657 2786 3048 4200 |
| 6028 6582 9108 | 4815 7416 8653 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0140 1687 2973 4113 5792 6953 8960 | 0278 1792 3393 4896 5598 7011 8828 |
| 0376 1881 3007 4116 5809 7009 8977 | 0335 1919 3400 4920 5790 7080 8885 |
| 0392 1896 3047 4261 5895 7302 9014 | 0424 2042 3661 4979 5909 7470 9001 |
| 0575 2101 3269 4473 5913 7425 9190 | 0722 2047 3820 5008 6089 7525 9481 |
| 0653 2298 3288 4714 5940 7461 9489 | 0896 2070 3846 5055 6165 7526 9548 |
| 0858 2299 3347 4736 5959 7726 9573 | 0897 2224 3959 5111 6179 7864 9771 |
| 0905 2527 3350 4835 6030 7807 9638 | 0989 2446 3999 5140 6269 7897 9831 |
| 0946 2609 3583 5047 6050 7814 9869 | 1173 2568 4014 5164 6344 7900 9897 |
| 1063 2616 3649 5280 6288 7846 9963 | 1289 2629 4173 5173 6365 8252 9925 |
| 1204 2706 3801 5373 6317 7853 9999 | 1360 2636 4276 5196 6391 8312 9946 |
| 1230 2755 3833 5439 6424 8339 | 1411 2688 4369 5199 6422 8417 |
| 1379 2815 3855 5510 6441 8706 | 1634 2746 4477 5308 6468 8522 |
| 1435 2882 3914 5676 6578 8756 | 1654 2792 4482 5385 6529 8732 |
| 1481 2884 4016 5758 6625 8828 | 1655 2969 4662 5454 6635 8783 |
| 1686 2908 4078 5764 6890 8853 | 1716 3180 4774 5561 6842 8802 |

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:29/08/22

| | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:150 | DAY - VISHNU SERIES Dr No:150 |
| 1st Prize Rs.50000/- 726823 | 1st Prize Rs.50000/- 336668 |
| 2nd Prize Rs.7000/- 23511 | 2nd Prize Rs.7000/- 57983 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01247 13820 19684 21329 47413 | 10596 12304 14892 17099 19385 |
| 51873 67591 75830 80433 97906 | 23986 75963 78225 84075 87610 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1150 1475 2727 3225 3656 4924 6044 | 0381 2498 2880 4890 6400 7010 8396 |
| 7684 8890 9641 | 9227 9691 9873 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0240 1697 2186 2446 2508 3175 5715 | 0711 1584 1785 3391 3880 5018 5245 |
| 6538 9191 9741 | 7591 8260 9582 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0007 1984 3077 5381 6445 7655 9056 | 0011 1433 3296 5022 6896 8212 9207 |
| 0422 2048 3151 5524 6463 7833 9190 | 0169 1759 3409 5301 6943 8278 9212 |
| 0486 2079 3326 5529 6469 8080 9282 | 0423 1845 3506 5310 6988 8302 9225 |
| 0510 2109 3476 5562 6796 8183 9324 | 0475 2046 3513 5454 7006 8370 9291 |
| 0550 2156 3758 5655 6812 8219 9412 | 0488 2137 3523 5583 7061 8415 9540 |
| 0957 2225 4079 5673 7016 8229 9562 | 0502 2141 3530 5619 7131 8514 9689 |
| 1185 2275 4154 5854 7044 8312 9645 | 0528 2269 3615 5892 7241 8594 9732 |
| 1235 2517 4315 5894 7085 8323 9770 | 0550 2414 3617 6100 7399 8689 9818 |
| 1241 2636 4348 5976 7118 8426 9862 | 0699 2492 3878 6252 7700 8703 9990 |
| 1251 2647 4598 6003 7140 8608 9980 | 0891 2521 4301 6278 7923 8708 9993 |
| 1371 2734 4630 6072 7240 8668 | 0919 2695 4371 6462 7973 8740 |
| 1452 2779 4700 6129 7287 8801 | 0939 2791 4547 6532 7989 9074 |
| 1687 2872 4903 6212 7336 8853 | 1283 2899 4791 6644 8029 9108 |
| 1779 2879 4986 6277 7386 8960 | 1284 3110 4986 6669 8074 9127 |
| 1807 2992 5034 6421 7437 9026 | 1333 3253 5005 6890 8080 9136 |

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:29/08/22

| | |
|---|---|
| DAY - SWARNALAXMI SERIES Dr No:150 | DAY - LION SERIES Dr No:9 |
| 1st Prize Rs.50000/- 139330 | 1st Prize Rs.50000/- 984450 |
| 2nd Prize Rs.7000/- 39575 | 2nd Prize Rs.7000/- 16773 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17285 17958 28611 41535 52413 | 16915 27240 38396 49546 51407 |
| 63864 74745 85934 96381 96569 | 62795 63312 73620 84883 95501 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0325 1646 4269 4681 7825 8131 8145 | 0527 1856 2628 2759 4422 4932 6478 |
| 8487 9398 9548 | 8387 9144 9345 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0965 1198 1815 2325 3933 4265 4990 | 1390 2706 2990 3284 5791 5896 7106 |
| 5891 8937 8947 | 7767 9026 9067 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0154 1709 2736 4369 5450 6638 8741 | 0044 1790 3038 4722 6390 7298 8714 |
| 0165 1895 2779 4401 5601 6858 8999 | 0095 1892 3104 5010 6391 7364 9340 |
| 0212 1953 2796 4444 5626 7286 9093 | 0162 1975 3621 5144 6547 7418 9370 |
| 0224 1982 2842 4477 5924 7403 9134 | 0192 1998 3703 5156 6562 7647 9377 |
| 0635 2157 3218 4579 5957 7612 9390 | 0305 2175 3816 5253 6598 7675 9439 |
| 0636 2164 3232 4730 5998 7654 9704 | 0661 2201 3904 5665 6764 7722 9750 |
| 0651 2169 3475 4731 6005 7671 9728 | 0818 2285 3912 5766 6784 7788 9798 |
| 0984 2183 3501 4782 6006 7673 9786 | 0994 2535 4105 6056 6904 7973 9856 |
| 1149 2276 3712 4977 6102 7697 9826 | 1013 2622 4194 6106 6946 8047 9905 |
| 1399 2377 3733 5054 6113 7736 9913 | 1044 2631 4196 6151 6975 8057 9933 |
| 1412 2432 3820 5092 6120 7773 | 1144 2643 4238 6193 7043 8077 |
| 1538 2442 3957 5182 6213 8146 | 1151 2699 4344 6218 7044 8098 |
| 1597 2465 3965 5373 6464 8370 | 1286 2776 4556 6223 7091 8114 |
| 1653 2611 4063 5414 6486 8398 | 1553 2794 4572 6237 7224 8257 |
| 1679 2698 4193 5419 6509 8607 | 1692 2980 4680 6296 7291 8591 |

# పందిళ్లలో వేడుకలు

గింది. సమావేశంలో ముందుగా తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా భారతీయ జనతాపార్టీ నేతలు గిడుగు రామమ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైకాంగ్రెస్ పార్టీ పాలన విధానాలు వివక్షతో కూడుకుని ఉన్నాయన్నారు.హిందువులు ఏ కార్యక్రమం చేపట్టినా వినాయకునికి పూజ చేస్తారన్నారు. అటువంటి రాష్ట్రంలో వినాయక చవితి ఉత్సవాలపై జగన్ ప్రభుత్వం ఆంక్షలు విధించడం ఎంత వరకు సబబు అన్నారు.ఈ విధానాన్ని తమ పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు. గతంలో కోవిడ్ పేరు చెప్పి హిందువుల పండుగలకు ఆంక్షలు పెట్టిందని ఆరోపించారు.వినాయక చవితికి ఫైర్, విద్యుత్తు.. పోలీసు అనుమతులు తీసుకోవాలని స్వయంగా డీజీపీ ప్రకటించారన్నారు. వినాయక చవితి ఉత్సవాలపై తాను సిఎం జగన్‌కు లేఖ రాసాన న్నారు. దీనిపై సిఎం జగన్ ఎందుకు స్పందించరని ప్రశ్నించారు.తమ పార్టీ నిర్వహించిన ఉద్యమాల కారణంగానే హిందు దేవాలయాలపై దాడులు ఆగాయన్నారు. తెలుగుదేశం హయంలో ఆలయాలు కూలకొడితే తాము కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలలో వ్యతిరేకించామన్నారు.అప్పుడు మాజీ దేవాదాయశాఖ మంత్రి వెల్లంపల్లి తమ పాటు పోరాటంలో పాల్గొన్నారన్నారు.ఇప్పుడు అవన్ని మరిచి. వైకాంగ్రెస్ పార్టీ నాయకులు ఏదేదో మాట్లాడుతున్నారన్నారు.రాజధాని అమరావతికి తమ ప్రభుత్వం పూర్తి మద్దతును ఇస్తోందన్నారు. జగన్ ప్రభుత్వ విధానాలపై తమ ప్రభుత్వం నిర్మోహ మాటంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రభుత్వాన్ని ఎక్కడిక్కడ నిలదీస్తోందన్నారు. మద్యం, ఇసుక మాఫియా వెనుక ఎవ్వరి హస్తం ఉందో తమకు తెలుసునన్నారు. ఎపి మత్స్యకారులకు మంచి చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి వారిని దారుణంగా మోసం చేసారన్నారు.రైతులను బీమా, రవాణా చార్జీల పేరుతో ప్రభుత్వం దోపిడి చేస్తోందన్నారు.జగన్ ప్రభుత్వానికి భారతీయ జనతాపార్టీ మాత్రమే సరైన ప్రత్యామ్నయం అన్నారు.జగన్ ప్రభుత్వ వైఫల్యాలపై తమ పార్టీ అనేక ఉద్యమాలను నిర్వహించిందన్నారు. కరోనా వస్తే బిజెపి కార్యకర్తలు ఎంతో సేవచేసారు.తెలుగుభాషపై జగన్ ప్రభుత్వానికి కనీస గౌరవం లేదన్నారు. తెలుగు భాషా దినోత్సవరోజన ఇంగ్లీషులో ప్రకటన చేసారన్నారు.

కేంద్రమంత్రి అనురాగ్ ఠాగూర్ రాష్ట్రానికి వచ్చి జగన్ అవినీతిని ప్రశ్నించారన్నారు. ఆ వెంటనే జగన్ ఢిల్లీ వెళ్లి ప్రధానిని కలిసార న్నారు, రాష్ట్రంలో జగన్ ప్రభుత్వాన్ని నిలదీసే దమ్ము ఒక్క బిజెపికే ఉందన్నారు. భారతీయ జనతాపార్టీ నాయకులు జీవీయల్, సునీల్‌దేవ్‌ధర్, కన్నా లక్ష్మీనారాయణ, సత్య కుమార్, వాకాటినారాయణ రెడ్డి, మాధవ్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## పులస అత్యధిక ధర రూ. 23వేలు
### మత్స్యకారుల వలలో చిక్కిన వైనం



**యానాం, ఆగస్టు 29, కాకినాడ ప్రభాతవార్త బ్యూరో:** యానాం నియోజకవర్గం యానాంలో ఈ ఏడాది పులస అత్యధర పలికింది. సుమారు రూ.23వేల ధరకు పలకడంతో మత్స్యకారుడు ఆనందం వ్యక్తం చేశారు. గౌతమీ గోదావరిలో 2కిలోల బరువు గల పులస మత్స్యకారుల వలకు చిక్కింది. దీనికి స్థానిక రాజీవ్ రివర్ బీచ్ వద్ద జరిగిన వేలం పాటలో రూ.22వేలకు ధర పలికింది. పోనుమండ భద్రం అనే మత్స్యకారుడు దీనిని దక్కించుకున్నారు. దీనిని మార్కెట్లో అమ్మగా రూ.23వేలకు కొత్తపల్లికి చెందిన వెంకటేశ్వరరావు కొనుగోలు చేశాడు.

# ఉప్పొంగుతున్న కృష్ణమ్మ

లను చూసేందుకు పర్యాటకుల రద్దీ పెరుగుతుంది. శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల గేట్ల ద్వారా 68,850 క్యూసెక్కుల నీరు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 39,092 క్యూసెక్కుల నీరు,సుంకేసుల నుండి 90,222 క్యూసెక్కుల నీరు,హంద్రీ నుండి 4,905 క్యూసెక్కుల నీరు మొత్తం 2,03,069 క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది. శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది.శ్రీశైలం రిజర్వాయర్ సోమవారం సాయంత్రం 6గంటల సమయానికి నీటిమట్టం 884.20 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 210.9946 టియంసిలుగా నమొదు అయింది.

అదే విధంగా వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణా రాష్ట్రం ఎడమ గట్టు జలవిద్యుత్ కేంద్రాల్లో టి.ఎస్.జెన్-కో అదికారులు విద్యుత్ ఉత్పత్తిని కోనసాగిస్తు ఉత్పత్తి అనంతరం దిగువకు 31,784 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది. అదే విధంగా శ్రీశైలం కుడిగట్టు జలవిద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తు 30,328 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా వచ్చిచేరుతన్న వరద నీటి ప్రవాహవేగం మరింత పెరిగితే జలశయం ఇంజనీర్లు క్రస్టిగేట్ల ఎత్తును మరింత పెంచే అవకాశాలు ఉన్నాయి.

## వారం - వర్జ్యం

30-8-2022 మంగళవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం

భాద్రపద మాసం, శుక్ల పక్షం, కార్తి మఖ

తదియ మ.2-04; హస్త రా.11-32

వర్జ్యం ఉ.7-36 ల 9-14

రా.కా. మ.3-00 ల 4-30 వ

యమగండం ఉ.9-00 ల 10-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది. విద్యార్థులకు శ్రేయస్కరం.

**వృషభం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. గృహ ప్రాప్తి.

**మిథునం:** అకారణంగా ఆందోళనకు లోనవుతారు. సాహితీ చర్చలు వాయిదా.

**కర్కాటకం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. చర్చలు ఫలిస్తాయి.

**సింహం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. చిరు వ్యాపారులకు సామాన్యం.

**కన్య:** దేవాలయాలు సందర్శిస్తారు. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**తుల:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** భూ వివాదాలు తీరుతాయి. కుటుంబ ఖర్చులు పెరుగుతాయి.

**ధనుస్సు:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**మకరం:** దేశాంతర ప్రయాణ సూచన. దూర దృష్టితో ఆర్థిక ప్రణాళికలు రచిస్తారు.

**కుంభం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. తీర్థ యాత్రలు చేస్తారు.

**మీనం:** ఆరోగ్య సలహాలు పాటించండి. శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# సొంతింటి కలకు జగనన్న స్మార్ట్ టౌన్ షిప్‌లు

**ఏలూరులో 35 ఎకరాల్లో ఏర్పాటు కానున్న టౌన్‌షిప్ - రూ.20 కోట్లతో మౌలిక సదుపాయాలు**

**ప్రభాతవార్త-ఏలూరు:** రాష్ట్ర ప్రభుత్వం జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ కార్యక్రమం ద్వారా మధ్య తరగతి ప్రజల సొంతింటి కలను నెరవేరుస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ళనాని అన్నారు. స్థానిక ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయంలో సోమవారం జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ ప్లాట్‌లను కొనుగోలు చేసిన వారికి ఈ-లాటరీ విధానంలో ప్లాట్‌లను కేటాయించి, పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆళ్ళనాని మాట్లాడుతూ సమాజంలోని ప్రతీ వర్గానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. పేదవారికి సొంత ఇల్లు అందించడంతో పాటు చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని నెట్టుకొట్టున్న మధ్య తరగతి ప్రజలకు కూడా తక్కువ ధరలకే స్థలాన్ని, త్రాగునీరు, విద్యుత్, రోడ్లు, డ్రైయినేజీ, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో కల్పించి అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఇంత వరకు రాష్ట్రంలో ఇంత వరకు 6 జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ లేఔట్లు ఆమోదం పొందితే వాటిలో ఏలూరులో 35 ఎకరాల్లో ఏర్పాటు చేసిన జగనన్న స్మార్‌ట టౌన్ షిప్ ఒకటన్నారు. మొదటి విడతగా 46 మంది కొనుగోలుదారులకు ఈ-లాటరీ విధానం ద్వారా పూర్తి పారదర్శకంగా ప్లాట్‌ల కేటాయింపు జరుగుతుందన్నారు. ఈ లేఔట్‌లో 386 ప్లాట్లు బుక్ అయిపోయాయని, రూ.20 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ఆళ్ళనాని చెప్పారు. ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్‌పర్సన్ మధ్యాహ్నపు ఈశ్వరి బలరాం మాట్లాడుతూ బహిరంగ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో వున్న ధరలకన్నా జగనన్న స్మార్ట్ టౌన్ షిప్‌లో తక్కువ ధరకే మధ్య తరగతి వారికి ప్లాట్లు అందించడం జరుగుతుందన్నారు. జాతీయ రహదారికి ఆనుకుని వున్న స్థలంలోనే లేఔట్లు వేయడం జరిగిందని, ప్రజల నుండి మంచి స్పందన లభించిందన్నారు. ప్రైవేటు వెంచర్స్‌లో పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలు వుండవని, కాని జగనన్న స్మార్ట్ టౌన్ షిప్‌లో రూ.20 కోట్లతో మౌలిక సదుపాయాలు పనులు పూర్తి స్థాయిలో చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, డిప్యూటీ మేయర్ నూకపెయ్యి సుధీర్ బాబు, కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్.పెదబాబు, మున్నుల జాన్ గురునాధ్, ఏలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ నెర్సు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# మిలీనియంమార్చ్‌కు ముందే

## ఉద్యోగుల అరెస్టులపై

# తిరుపతిలో అలజడి



**తిరుపతి,ఆగస్టు 29ప్రభాతవార్తప్రతినిధి:** సిపిఎస్‌పై ప్రభుత్వం ఇచ్చిన మాటతప్పిందనే ఆరోపణలతో ప్రభుత్వ ఉద్యోగులు సెప్టెంబర్ 1న ఛలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునివ్వడంతో తిరుపతి,చిత్తూరుజిల్లాల నుంచి టిటిడి ఉద్యోగులు, ఉపాధ్యాయసంఘాలు, ఇతర ఉద్యోగులు మిలీనియంమార్చ్‌కు వెళ్లనివ్వకుండా ముందస్తు అరెస్టులు చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల హక్కుగా భావిస్తున్న సిపిఎస్‌పై గతంలో ప్రతిపక్షంలో ఉన్న వైఎస్ఆర్‌కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే ఉద్యోగులకు మేలైన పథకాలు, విధానాలు అమలుచేస్తామని ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇచ్చి, ఇప్పుడు తప్పారని ఆరోపిస్తున్నారు. ఉద్యోగుల సిపిఎస్ సాధనకు సెప్టెంబర్ 1న ఛలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఉద్యోగులు, ఉద్యోగసంఘాల నేతలు విజయవాడకు వెళ్లకుండా ఎక్కడివారిని అక్కడే అడ్డుకుని, అదుపులోకి తీసుకునే చర్యలు రెండు రోజులు ముందే పోలీసులు మొదలుపెట్టారు. టిటిడి ఉద్యోగసంఘాల నేతలు ముందుగానే తమతమ చరవాణిలను స్విచ్‌ఆఫ్‌చేసినా పోలీసులు వారిని షాడోపార్టీల్లాగా వెంబడించారు. 31వతేదీ వినాయకచవితి పర్వదినం అయినా ఉద్యోగులు ముందుగానే విజయవాడకు చేరుకుంటారనే సమాచారంతో పోలీసులు రెండు రోజులు ముందే ఉద్యోగులను అదుపులోకి తీసుకున్నారు. ఇలా సోమవారం ఉదయం పలువురు ఉద్యోగులు తమ విధులకు వెళ్లకుండా ఛలో విజయవాడకు వెళతారనే నెపంతో

### ప్రభుత్వంపై ఉద్యోగనేతల ఆగ్రహం

ఎక్కడివారిని అక్కడ నోటీసులిచ్చి అదుపులోకి తీసుకున్నారు. ప్రధానంగా టిటిడి ఉద్యోగసంఘాల నాయకులు చీర్లకిరణ్, వంకీపురం పవన్, ఇంకా బయటిప్రాంతాలనుంచి తిరుపతి,తిరుమలలో విధులు నిర్వహించేందుకు వస్తున్న టిటిడి ఉద్యోగులను పోలీసులు వెంబడించి మరీ అదుపులోకి తీసుకున్నారు. దీంతో తిరుపతిలో అలజడి మొదలైంది. ప్రభుత్వం ఉద్యోగుల హక్కును కాలరాస్తోందని, తమకు న్యాయబద్ధంగా అమలుచేయాల్సిన సిపిఎస్‌ను సొంత చట్టంగా మార్చుకుని మార్పులుచేస్తోందని విమర్శించారు. మాకు ఫెన్షన్ కావాలని ఉద్యోగులు ముక్తకంఠంతో నినదిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు 1.94లక్షలమంది, టిటిడి ఉద్యోగులు 3వేలమంది, ఆర్టీసి ఉద్యోగులు 50వేలమంది, సచివాలయ ఉద్యోగులు లక్షమంది వరకు మొత్తం 3.50లక్షలమంది ఉద్యోగులు సిపిఎస్ కోసం పోరాటం చేస్తున్నారని అన్నారు. తమను విజయవాడలో మిలీనియంమార్చ్‌కు పోకుండా ముందస్తుగా ఇలా అదుపులోకి తీసుకుని భయపెట్టడం మంచిదికాదని మండిపడుతున్నారు. కాగా సెప్టెంబర్ 1వతేదీ విజయవాడకు వెళ్లనీయకుండా ముందుగానే అదుపులోకి తీసుకున్న ఉద్యోగులను సోమవారం రాత్రి వరకు పలు పోలీసుస్టేషన్‌లలోనే ఉంచారు. మరికొంతమంది ఉద్యోగులు, ఉద్యోగసంఘాల నాయకులను మంగళవారం కూడా అదుపులోకి తీసుకునే సమాచారం ఉంది. ఇప్పటికే కొందరు ఉద్యోగులు కంటపడకుండా ఉన్నా వారి ఇళ్ళకు వెళ్లి పోలీసులు ముందస్తు నోటీసులు ఇవ్వడం కొసమెరుపు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు దాటినా తమ న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం నెరవ్చేలేదని ఉద్యోగులు మండిపడుతున్నారు.



# తెలంగాణాలో సంక్షేమపథకాలే శ్రీరామరక్ష

**తిరుమల,ఆగస్టు 29ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణాముఖ్యమంత్రి కెసిఆర్ అమలుచేస్తున్న సంక్షేమపథకాలే ప్రభుత్వానికి శ్రీరామరక్షఅని ఖమ్మం ఎమ్మెల్యే రాములనాయక్ అన్నారు. తెలంగాణాప్రజలు రాష్ట్రంలో ప్రభుత్వం పనితీరుపట్ల సంతోషంగా వున్నారన్నారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు వెంకన్న తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఘనంగా ఆంధ్రప్రదేశ్ ధార్మిక పరిషత్ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం

**సచివాలయం ఆగస్టు29, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ధార్మిక పరిషత్ చైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం సోమవారం అమరావతి సచివాలయం రెండో బ్లాక్‌లో ఎంతో ఘనంగా జరిగింది. చైర్మన్, మెంబర్ సెక్రటరీతో కలుపుకుని మొత్తం 21 మంది సభ్యులతో కూడన ఆంధ్రప్రదేశ్ ధార్మిక పరిషత్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తూ జిఓఎంఎస్ నెం571ను ఈ నెల 13న జరీచేసిన విషయం విదితమే. సదరు ఉత్తర్వులకు అనుగుణంగా రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్‌గా ఉప ముఖ్యమంత్రి, దేవాశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనిల్ కుమార్ సింఘాల్ సభ్యులుగా,



దేవాదాయ శాఖ కమిషనర్ హరి జవహర్ లాల్ మెంబర్ సెక్రటరీగా మరో 16మంది సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వేదపండితులు మంత్రోచ్చారణల మధ్య ఎంతో ఘనంగా జరిగిన ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో టీడీడీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎవి ధర్మారెడ్డి, వైఎస్సార్ జిల్లా పుష్పగిరి మఠాధిపతి జూమ్ కన్ఫరెన్సు ద్వారా ప్రమాణ స్వీకారం చేయగా మిగిలిన సభ్యులు భీమవరానికి చెందిన దంతులూరి జగన్నాథరాజుతో పాటు మిగిలిన వారు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ హిందూ మత ధర్మంపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమే ఈ ఆంధ్రప్రదేశ్ ధార్మిక పరిషత్‌ను ఏర్పాటు అన్నారు. తాను దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఈ ధార్మిక పరిషత్తును ఏర్పాటు చేయడం ఎంతో గర్వంగాను, సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

# గదుల కాషన్ డిపాజిట్‌పై దుష్ప్రచారం

## టిడిపి ఎమ్మెల్సీ బిటెక్ రవిపై పోలీసు కేసు

**తిరుమల,ఆగస్టు 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చిన భక్తులు గదులు పొందినపుడు కాషన్‌డిపాజిట్ వసూలుచేస్తున్న టిటిడి, గదులు ఖాళీచేసిన తరువాత భక్తుల ఖాతాల్లోకే ఆ నగదు జమఅవుతోంది. అయితే దీనిపై ఇటీవల టిడిపి ఎమ్మెల్సీ బిటెక్ రవి దుష్ప్రచారం చేయడాన్ని టిటిడి అదికారులు ఖండిస్తూ తిరుమల 2టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం ఉదయం వసతికల్పన విభాగం ఓఎస్‌డి రామకృష్ణ బిటెక్‌రవిపై పోలీసులకు పిర్యాదు చేయడం సంచలనంగా మారింది. భక్తుల గదుల కాషన్‌డిపాజిట్ సొమ్మును రాష్ట్రప్రభుత్వం వినియోగించుకుంటోందని, ఈ కారణంగానే ఆలస్యంగా భక్తుల ఖాతాల్లోకి చేరుతోందని దుష్ప్రచారం చేయడం వాస్తవం కాదన్నారు. భక్తులు దీన్ని నమ్మవద్దని, కాషన్ డిపాజిట్ సొమ్మును భక్తుల ఖాతాల్లోనే జమచేయడం జరుగుతుందన్నారు. గదిని ఖాళీచేసిన తరువాతిరోజు మద్యాహ్నం 3గంటల లోపు కాషన్ డిపాజిట్ రీఫండ్ అర్హత స్టేట్‌మెంట్‌ను అధీకృత బ్యాంకులు ఫెడరల్‌బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులకు పంపడం జరుగుతుందన్నారు. ఈ బ్యాంకుల అధికారులు అదరోజు అర్థరాత్రి 12గంటలలోపు బ్యాంకుల పనిదినాల్లో సంబంధిత మర్చంట్‌సర్వీస్‌కు పంపుతారన్నారు. మర్చంట్‌సర్వీస్ వారు మరుసటిరోజు ఖాతాదారుని బ్యాంకు అకౌంట్‌లకు పంపడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆర్‌బిఐ నిబంధనల మేరకు బ్యాంకు పనిదినాల్లో 7రోజుల్లో కాషన్‌డిపాజిట్ రీఫండ్ చేయాల్సి ఉంటుందని,ఈ ఏడాది జులై 11నుంచి నాలుగైదురోజుల్లో రీఫండ్ చేరేవిధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం, టిటిడి వినియోగించుకుంటున్నాయని ఆరోపించడం అర్థరహితమన్నారు.ఇదిలా వుండగా గతంలో తాను తిరుమలకు స్వామివారి దర్శనార్థం వచ్చినపుడు గదిని పొందితే ఆ రీఫండ్ ఇప్పటివరకు రాలేదని ఆరోపించడం కొసమెరుపు.

# కష్టకాలంలో సీనియర్లు కాంగ్రెస్‌తోనే ఉండాలి

## గులాంనబీ ఆజాద్ సహనంతో వేచిచూడాలి

### తిరుమలలో మాజీమంత్రి పల్లంరాజు

**తిరుమల.ఆగస్టు 29ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నో సంవత్సరాలు దేశాన్ని పరిపాలించిన అనుభవం ఉన్న కాంగ్రెస్ పార్టీతో అనుబంధం ఉన్న సీనియర్ నాయకులు కష్టకాలంలో పార్టీతోనే ఉండాలని మాజీమంత్రి పల్లంరాజు కోరారు. ఈ దేశఅభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ కూడా కంకణబద్ధంగా వ్యవహరిస్తోందన్నారు. పార్టీలో నలభైసంవత్సరాలు అనుభవం, సీనియార్టీ ఉన్న, మంత్రి పదవుల్లో కొనసాగిన గులాంనబీ అజాద్ పార్టీవీడి వెళ్ళడం దురదృష్టకరమని, ఆయన కూడా కొద్దిసహనంతో వేచిచూసుంటే మంచిదని అన్నారు. ఈ మధ్య ఉదయపూర్‌లో కాంగ్రెస్‌పార్టీ సమావేశం జరిగిందని, కాంగ్రెస్ పార్టీని బలపరచాలని అందరూ కలసి నిర్ణయం తీసుకున్నామన్నారు. త్వరలో రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా పాదయాత్ర చేపడుతున్నారని, కులమతాల మధ్య తారతమ్యం లేకుండా ఐక్యత తీసుకురావడం ముఖ్యమని పల్లంరాజు సూచించారు. ఇదే ముఖ్య ఉద్దేశ్యంతో రాహుల్ పాదయాత్ర సాగుతుందన్నారు. ఈ మధ్య బిజెపి ప్రభుత్వం ప్రజలు ఎన్నుకున్న కాంగ్రేస్సేతర ప్రభుత్వాలను కూల్చేందుకు వెనుకాడటం లేదని, కర్నాటక, మధ్యప్రదేశ్‌తోబాటు మహారాష్ట్రలో కూడా చూశామని అన్నారు. ఇప్పుడు మా జార్ఖండ్‌లో కూడా బిజెపి ప్రయత్నాలు చేస్తోందని మండిపడ్డారు. ఇది చాలా దురదృష్టకరమైన విషయమన్నారు. మనది ప్రజాస్వామ్యదేశమని, ప్రజాస్వామ్యంలో ఉన్న వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం కోల్పోతే అది చాలా హానికరమని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ఇడి, సిబిఐని వాడుకుని ప్రభుత్వాలను కూలదోస్తోందని అన్నారు.



మునుగోడును రాజగోపాల్‌రెడ్డి వ్యక్తగత అభిప్రాయాలతో పార్టీని వీడారని, అయితే మునుగోడు ప్రజలు కాంగ్రెస్‌తోనే ఉన్నారని పల్లంరాజు ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం శ్రీవారిని విఐపి బ్రేక్ దర్శనంలో పల్లంరాజు శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

### శ్రీవారి సేవలో సినీనటులు

**తిరుమల,ఆగస్టు 29ప్రభాతవార్త ప్రతినిధి:** సీనియర్ సినీనటుడు విజయకుమార్, కుటుంబ సభ్యులు జూనియర్ శ్రీదేవిచ రుక్మిణి, భరత్ కలసి సోమవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆలయంలోనికి చేరుకున్న వీరంతా తొలుత ధ్వజస్తంభం మొక్కారు. అనంతరం ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు వెంకన్న తీర్థప్రసాదాలు అందజేశారు.



# సిపిఎస్ రద్దుకై శాంతియుత నిరసనలు అడ్డుకోవడం సరైంది కాదు : ఎపిజెఎసి అమరావతి

**ప్రభాతవార్త-ఏలూరు:** ప్రభుత్వ ఉద్యోగులకు వైసిపి ప్రభుత్వం ఇచ్చిన సిపిఎస్ రద్దు హామీని అమలు చేయాలని కోరుతూ ఈ ఏడాది సెప్టెంబర్ 1వ తేదీన శాంతియుతంగా జరుపతలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని అడ్డుకోవడం ఎంత వరకు సమంజసమని ఏపిజెఏసి అమరావతి జిల్లా చైర్మన్ కె.రమేష్ కుమార్ అన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులను దేశద్రోహుల్లా చూస్తుందని, ఉద్యమానికి సంబంధం లేని ఉద్యోగులకు సిఆర్‌పిసి 149 నోటీసులు ఎందుకు ఇస్తున్నారని మండిపడ్డారు. గత ఎన్నికల హామీల్లో భాగంగా వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తానని ప్రకటించి మూడున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ కూడా నేటికీ కమిటీలతో, సమావేశాలతో ప్రభుత్వం కాలక్షేపం చేస్తుందని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో తమ నిరసనను శాంతియుతంగా తెలిపే హక్కు వుందని, శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును భారత రాజ్యాంగం కల్పించిందన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులకు జరిగిన అన్యాయానికి నిరసన తెలియజేస్తుంటే గృహ నిర్బంధాలు, నోటీసులు ఇవ్వడం, జిల్లా సరిహద్దుల వద్ద చెక్‌పోస్టులు, వాహన తనిఖీలు, బైండోవర్ కేసులు నమోదు చేయడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని కూడా ప్రజలకు అందించే ఉద్యోగులను ఇబ్బంది పెట్టే విధానాలను ప్రభుత్వం విడనాడాలని సూచించారు. పోలీసు శాఖలో కూడా 90 శాతం సిపిఎస్ ఉద్యోగులు వుంటారని, మనందరి కోసం శాంతియుతంగా జెఏసి, సిపిఎస్ సంఘాలు నిరసనలు తెలియజేస్తుంటే వాటిని అడ్డుకోవడం ఎంత వరకు సమంజసమనేది ఒక్కసారి పునరాలోచించాలని సూచించారు. ఇప్పటికైనా సిఎం వైఎస్.జగన్మోహనరెడ్డి ఈ విషయంలో జోక్యం చేసుకుని ఇచ్చిన హామీలు అమలు చేయడంతో పాటు సిపిఎస్ రద్దు చేస్తామని ప్రకటించాలని రమేష్ కుమార్ కోరారు.




# దన్నానపేట గ్రామంలో అనుమానాస్పదంగా ఇద్దరు మృతి

**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), ఆగస్టు 29ప్రభాత వార్త** శ్రీకాకుళం జిల్లాలోని రణస్థలం మండల కేంద్రం జెఆర్‌పురం పంచాయతీ దన్నానపేట గ్రామంలో సోమవారం ఇద్దరు అనుమానస్పదంగా మృతి చెందారు. సమాచారం అందుకున్న జెఆర్‌పురం ఎస్ఐ రాజేష్ హుటాహుటీనా సంఘటన స్థలానికి చేరుకున్నారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దన్నానపేట గ్రామానికి చెందిన పొగిరి సీతమ్మ (34) తన ఇంటో అనుమానస్పదంగా మృతి చెందగా అదే ఇంటిలో
మండలంలోని అల్లివలస గ్రామానికి చెందిన దుమ్ము అమ్మోరు (36) ఉరివేసుకొని అనుమానస్పద రీతిలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వివాహేతర సంబందమే ఇందుకు కారణంగా అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. మృతులు అమ్మోరుకు భార్య, ఇద్దలు ల్లలుండగా, మృతురాలికి ఒక కుమారుడు ఉన్నాడు. మృత దేహాలను పోస్టు మార్టం నిమిత్తం శ్రీకాకుళం జిల్లా సర్వజన ఆసుపత్రికి తరలించారు. జెఆర్‌పురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# టిటిడి ఉద్యోగుల సొంతింటి కల సాకారం!

**- తిరుపతి వడమాలపేట అరణ్యం గ్రామాన్ని సందర్శించిన లబ్ధిదారులు**

**తిరుమల,ఆగస్టు 29ప్రభాత వార్తప్రతినిధి:** సుదీర్ఘకాలంగా దాదాపు మూడుదశాబ్దాలకుపైగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగులకు సొంతింటిని నిజంచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు తిరుపతి జిల్లా వడమాలపేటమండలం అరణ్యంప్రాంతంలోని సుమారు 300 ఎకరాలు భూమిని సోమవారం ఉదయం టిటిడి ఉద్యోగులు సందర్శించారు. డిప్యూటీ ఇఒ దామోదరం నేతృత్వంలో సుమారు 2వేలమందికిపైగా ఉద్యోగులు ఆ ప్రాంతానికి చేరుకుని తమకు ఇళ్ళస్థలాల కోసం కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఆనందం వ్యక్తం చేశారు. టిటిడిలో ఇళ్ళస్థలాలకోం 7,100మంది ఉద్యోగులు దరఖాస్తుచేసుకున్నారు. ఒక్కో ఉద్యోగి 50వేలరూపాయల నుంచి 6.50లక్షల రూపాయల వరకు నగదు చెల్లించారు. ఇలా 61,63కోట్లు రూపాయలు నాలుగునెలల క్రిందట టిటిడి పాలకమండలి ఉద్యోగుల తరపున జిల్లా యంత్రాంగానికి అందించింది. అయితే నాలుగునెలల క్రిందటే ఈ స్థలాలు టిటిడి ఉద్యోగులకు అప్పగించాల్సి ఉంది. కొన్ని కారణాల వల్ల జాప్యం జరిగింది. తాజాగా ఇంటి స్థలాలకు నగదు చెల్లించిన అర్హులైన టిటిడి ఉద్యోగులు వెయ్యిమందికిపైగా సోమవారం ఉదయం తిరుపతి నుంచి వాహనాల్లో బయలుదేరి వడమాలపేటమండలం అరణ్యం ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడ స్థలాలు పరిశీలించి వారికి కేటాయించిన ఇంటిపట్టాలు త్వరలోనే అందుకోనున్నారు. గత వారం"ప్రభాతవార్త"దినపత్రికలో ఉద్యోగుల ఇళ్ళస్థలాల కేటాయింపుకు ప్రభుత్వం సిద్ధం అనే ప్రత్యేక కథనం వెలువడింది. దీనిపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి తమవంతు కృషి చేశారు. తిరుపతి జిల్లా వడమాలపేటమండలం అరణ్యంపాదిరేడు ప్రాంతంలో టిటిడికి కేటాయించిన సుమారు 300 ఎకరాలు భూమిని ఉద్యోగులకు పట్టాల రూపంలో అందించేందుకు సిద్ధమైంది.

# వినాయక ఉత్సవాల్లో ప్రత్యేక ఆంక్షలు విధించలేదు : ఎస్పీ

**ప్రభాతవార్త-ఏలూరు** ఈ నెల 31వ తేదీన ఏలూరు జిల్లా వ్యాప్తంగా నిర్వహించే గణేష్ ఉత్సవాల్లో ఎటువంటి ప్రత్యేకమైన ఆంక్షలు విధించలేదని జిల్లా ఎస్పీ ఎం.రాహుల్‌దేవ్ శర్మ స్పష్టం చేశారు. వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించే కమిటీ పలు జాగ్రత్తలు పాటించి ఆహ్లాదకరమైన వాతావరణంలో చవితి ఉత్సవాలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. వినాయక చవితి సందర్భంగా మండపాలకు వచ్చే



భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఎస్పీ ఉత్సవ కమిటీలు, నిర్వాహకులకు సూచించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని వివిధ గ్రామాల్లో జరిగే చవితి ఉత్సవాలకు సంబంధించి ముందస్తు అనుమతి పొందాలని చెప్పారు. అదే విధంగా ఎలక్ట్రికల్, మునిసిపల్, పంచాయతీ శాఖల అధికారుల నుండి కూడా అనుమతులు పొందాలన్నారు. గణేష్ విగ్రహాలను ప్రైవేటు స్థలాల్లో ఏర్పాటు చేసే వాళ్ళు ఆ స్థలం యజమాని అనుమతి తప్పనిసరిగా పొందాలన్నారు. వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించే నిర్వాహకులు బలవంతపు వసూళ్ళకు పాల్పడకూడదని, ఆయా మండపాల వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తగిన రక్షణ ఏర్పాట్లు చేయాలన్నారు. మండపాల వద్ద మైక్ అనుమతి పొందాల్సిన వాళ్ళు సంబంధిత పోలీస్ అధికారులు అనుమతి పొందాలని, శబ్ద కాలుష్యం వెదజల్లే మైకులను ఉపయోగించకూడదన్నారు. ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల లోపు మాత్రమే ఒక సౌండ్ బాక్సును ఉపయోగించాలని చెప్పారు. గణేష్ ఉత్సవాల్లో కాలుష్యం వెదజల్లే, అగ్ని ప్రమాదాలకు కారణమయ్యే బాణాసంచాను ఉపయోగించరాదన్నారు.

గణేష్ ఉత్సవాల కోసం విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ సూచించారు. గణేష్ విగ్రహాల నిమజ్జనం ఎప్పుడు చేస్తారు, ఎక్కడ చేస్తారు, ఊరేగింపు నిర్వహించే రూట్ మ్యాప్‌లను ముందుగా సంబంధిత పోలీస్ స్టేషన్లలో తెలియజేయాలని, ఎటువంటి ప్రమాదాలు, ఘర్షణలు, గందరగోళ వాతావరణం నెలకొనకుండా ప్రశాంతమైన వాతావరణంలో చవితి ఉత్సవాలను జరుపుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా వాసులందరికీ ఎస్పీ శర్మ వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణఅంశంపై దాఖలైన పిటిషన్ విచారించిన హైకోర్టు

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను సవాల్ చేస్తూ సీబీఐ మాజీ అధికారి జెడి లక్ష్మీనారాయణ దాఖలు చేసిన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు సోమవారం విచారణ జరిపింది. ఈ కేసులో ఫిర్యాది లక్ష్మీనారాయణ తరుపున న్యాయవాది యలమంజుల బాలాజీ వాదిస్తూ ప్రైవేటీకరణ రాజ్యాంగంలోని ఆర్టికల్21కి పూర్తి విరుద్ధమని హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు. 22వేల ఎకరాలు స్టీల్ ప్లాంట్ కోసం తీసుకున్నప్పటికీ, ఒప్పందాలు, నిబంధనలను అనుసరించి 9.200 మంది రైతులకు ఇప్పటి వరకు ఉద్యోగాలు ఇవ్వలేదని హైకోర్టుకు తెలిపారు. రైతుల కుటుంబాల్లో నాలగవతరం వచ్చినా ఉద్యోగాలు ఇంకా ఇవ్వలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈ కేసులో వాదించిన అడ్వోకేట్ జనరల్ రామ్ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ప్రభుత్వం వ్యతిరేకిస్తోందని స్పష్టం చేసారు.

ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరితో ఉందని వివరించారు. ప్రైవేటీకరణకు ప్రత్యామ్నాయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక మార్గాలను కుడా కేంద్రానికి ప్రతిపాదించిందని వివరించారు.

ఈ కేసులో ఇప్పటి వరకు కౌంటర్లు వేయని కేంద్రం, ఆర్ఐఎన్ఎల్, రాష్ట్ర ప్రభుత్వం,వైజాగ్ స్టీల్ ప్లాంట్ కౌంటర్లు దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశాలను జారీ చేసింది. కేసు విచారణను సెప్టెంబరు21కి వాయిదా వేసింది.

# విద్యుత్ టారీఫ్‌లో ఎలాంటి మార్పులు లేవు : ఎస్ఇ శ్యాంబాబు

**ప్రభాతవార్త-ఏలూరు:** ఈ నెల 31వ తేదీన జరిగే వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసే మండపాలకు ఎటువంటి అదనపు విద్యుత్ ఛార్జిలను పెంపుదల చేయలేదని ఏపిఈపిడిసిఎల్ ఎస్ఇ జి.శ్యాంబాబు స్పష్టం చేశారు. వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసే కమిటీలు, భక్తులు విద్యుత్ శాఖ నిబంధనల మేరకు తాత్కాలిక కనెక్షన్లు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం వినాయకచవితి మండపాలకు గతంలో మాదిరిగానే 2014వ సంవత్సరం నుండి వున్న టారీఫ్‌నే కొనసాగిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు, దక్షిణ మధ్య విద్యుత్ పంపిణీ సంస్థల సిఎండిలు కె.సంతోషిరావు, జె.పద్మా జనార్ధనరెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఇదే టారీఫ్ అమలులో వుందని చెప్పారు. 1000 వాట్స్‌కి రూ.2,400లు, 1,500 వాట్స్‌కి రూ.3,150లు, 2000 వాట్స్‌కి రూ.3,900, 2500 వాట్స్‌కి రూ.4650లు, 3000 వాట్స్‌కి రూ.5,400లు, 3500 వాట్స్‌కి రూ.6,150లు, 4000 వాట్స్‌కి రూ.6,900లు, 5000 వాట్స్‌కి రూ.8,400లు చెల్లించి తాత్కాలిక విద్యుత్ కనెక్షన్లు తీసుకోవాలని సూచించారు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన నెం. 21/2022-23/TO
Rc.No.619/2022/TO తేది:25.08.2022
ఐటమ్: విశాఖపట్నం, IGZP హిప్పో ఎంక్లోజర్ యందు పార్టిషన్ వాల్ నిర్మాణం. అంచనా విలువ: రూ.3.65 లక్షలు. బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడింగ్ ప్రారంభ తేదీ: 29.08.2022న ఉ.10.00గం.లు. ముగింపు తేదీ: 07.09.2022న మ.12.00గం.లు. మరిన్ని వివరముల కోసం https://tender.apeprocurement.gov.in ను చూడగలరు. ఫోన్ నెం. 0891-2552081.
సం/-. క్యూరేటర్, ఇందిరాగాంధీ జులాజికల్ పార్క్, విశాఖపట్నం.
DIPR.No. 5712/CL/Advt/1/1/2022-23 తేదీ: 29.08.2022

30-8Pg4 :Layout 1 8/30/22 12:35 AM Page 1



వార్త

మనిషి పరిపూర్ణత అతని ఆస్తులలో ఉండదు, అతని స్వభావంలో ఉంటుంది.


-మహాత్మాగాంధీ

# అక్రమార్కులకు గుణపాఠం!

పర్యావరణాన్ని పరిరక్షిస్తూ కాలుష్య రహిత దేశంగా తీర్చిదిద్దాలని ఒకపక్క పాలకులు స్వచ్ఛభారత్ లాంటి కార్యక్రమాలు చేపడుతూ శక్తివంచన లేకుండా కృషి చేస్తుంటే మరొకపక్క కొందరు అధికారులు, దళారుల అవినీతి, ఆశ్రితపక్షపాతంతో దేశ ప్రతిష్టకే మచ్చతెస్తున్నారేమోనని పిస్తున్నది. దేశ రాజధాని ఢిల్లీ సమీపంలో నోయిడాలో అక్రమంగా నిర్మించిన అత్యంత ఎత్తైన జంటభవనాలను ఆదివారం మధ్యాహ్నం విజయవంతంగా కూల్చివేశారు. ఈ భవనాల కూల్చివేత దేశమంతా ఆసక్తిని పెంచింది. కేవలం పన్నెండు సెకండ్ల వ్యవధిలో అత్యంత భారీ భవనాలు రెండూ ధూళివ్యర్థాలుగా మారిపోయాయి. 'వాటర్‌ఫాల్ ఇంప్లోజన్' అనే ప్రత్యేక విధానంలో ప్రతిష్టమైన భద్రత మధ్య ఈ భవనాలను ప్రపంచవ్యాప్తంగా ప్రసారమాధ్యమాల్లో కోట్లాది మంది వీక్షిస్తుండగా నేల మట్టం చేశారు. భారతదేశానికి సంబంధించినంతవరకు అతిపెద్ద కూల్చివేతగా పేర్కొనవచ్చు. ఢిల్లీ శివారులోనే నోయిడాసెక్టార్ 93ఎలో నోయిడా ఆథారిటీ సూపర్‌టెక్ అనే రియాల్టీ సంస్థకు 2004లో 48వేల260 చదరపు మీటర్ల స్థలాన్ని కేటాయించింది. అందులో ఎంరాల్డ్‌కోర్ట్ అనే హౌసింగ్ సొసైటీ నిర్మాణానికి సూపర్‌టెక్ సంస్థ సమర్పించిన భవన నిర్మాణ ప్రణాళికకు 2005లో అనుమతి లభించింది. ఆ అనుమతి ప్రకారం అక్కడ జిపిఎస్9 పద్ధతిలో పద్నాలుగు టవర్లు నిర్మించాల్సి ఉంది. కానీ ఆ తర్వాత కేటాయించిన భూమి విస్తీర్ణాన్ని పెంచడం, అదనంగా టవర్లకు అనుమతి ఇవ్వడం చకచక జరిగిపోయింది. ఈ క్రమంలో నోయిడా ట్విన్‌టవర్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ రెండింటిని ముందుగా ఒకటో టవర్‌కు ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశంలో నిర్మించేందుకు సంస్థ సిద్ధమైంది. అయితే అంతకుముందే ఆ ఖాళీ ప్రదేశంలో తోటలు పెంచు తామని గ్రీన్ ఏరియాగా ఉంచుతామని ప్రకటించి అనుమతులు పొందడంతో సొసైటీవాసులు ట్విన్‌టవర్ల నిర్మాణానికి అభ్యంతరం చెప్పడంతో వివాదం మొద లైంది. అన్ని స్థాయిల్లోనూ అధికారులకు ఫిర్యాదు చేసి ఫలితం లేకపోవడంతో ఈ ఉల్లంఘనపై 2012 అలహాబాద్ కోర్టును సొసైటీ వాసులు ఆశ్రయించారు. రికార్డు పరిశీలించిన అలహాబాద్ కోర్టు 2014లో కూల్చి వేయాలని ఆదేశాలు ఇచ్చింది. ఆ తర్వాత నిర్మాణ సంస్థ సుప్రీంకోర్టుకు వెళ్లినా అలహాబాద్ కోర్టు తీర్పునే సమర్థించి మూడు నెలల్లోగా కూల్చి వేయాలని సుప్రీంకోర్టు 2021 ఆగస్టు 31న తీర్పు చెప్పింది. మొత్తానికి కోర్టు వివాదాలన్నీ దాటుకొని మొన్న ఆదివారం కూల్చివేత ప్రక్రియ నిర్విఘ్నంగా ముగిసింది. ఈ న్యాయపోరాటం వెనుక సొసైటీవాసులు అందరి సహాయసహకారాలున్నా నలుగురు వృద్ధులు ముందుండి నడిచారు.


వ్యవస్థ ఎంత లోపభూయిష్టంగా ఉందో ఈ భవనాల నిర్మాణం చెప్పకనే చెబుతున్నది. ఆ భవన నిర్మాణం ఒక్క రోజులో, ఎవరికి తెలియకుండా రహస్యంగా జరగలేదు. అంతపెద్ద నిర్మాణాలు దేశరాజధాని సమీపంలో జరుగుతుంటే అటు పాలకపెద్దలు, ఇటు వేలాది రూపాయలు జీతభత్యాల రూపంలో తీసుకుంటున్న సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారనే ప్రశ్న ఉదయించకతప్పదు. నలుగురు పౌరులు న్యాయస్థానానికి వెళ్లేతప్ప సమస్యకు పరిష్కారం లభించలేదంటే మన ప్రజాస్వామ్యం ఎలా వర్థిల్లుతున్నదో చెప్పకనే చెబుతున్నది. అక్కడే కాదు నగరాల్లో పరిస్థితి రానురాను దారుణంగా తయారవుతున్నది. భారతదేశంలో పట్టణీకరణ ఊహించని విధంగా పెరిగిపోతున్నది. నగరాలు పట్టపగ్గాలు లేకుండా విస్తరిస్తున్నాయి. 2001లో పట్టణ ప్రాంతంలో జనాభా28కోట్ల అరవైలక్షలకుపైగా ఉంటే ఇప్పుడది నలభైఐదు కోట్లకు పైగా విస్తరించింది. పల్లెల నుంచి పెద్దస్థాయిలో వలస వస్తూ పట్టణాలు, నగర ప్రాంతాలపై ఒత్తిడి పెంచుతున్నాయి. ఫలితంగా గృహనిర్మాణం, పారిశ్రామికీకరణ, భవనాల నిర్మాణం విషయంలో ఒక పద్ధతి, ప్రణాళిక లేకుండాపోతున్నది. వాతావరణం విషకలుషితమైపోతున్నది. అక్రమ నిర్మాణాలకు దేశవ్యాప్తంగా ఉన్న నగరాలను పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. వర్షాకాలంలో ఈ నగరం, ఆ నగరం అనికాదు. దాదాపు అన్ని నగరాల్లోనూ నీరువెళ్లే దారిలేక కాలనీలకుకాలనీలే మునిగిపోతున్నాయి. ప్రధాన రహదారులతోసహా అనేక రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. వర్షపునీరు వేలాది ఇళ్లల్లోకి చొచ్చుకువస్తున్నాయి. వరద నీరు రోడ్లపైకి రావడంతో ఎక్కడి వాహనాలు అక్కడ ఆగిపోవడం, గంటల తరబడి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతున్నది. స్థానికసంస్థలకు ఆదర్శంగా ఉండాల్సిన ఎన్నోనగరాల పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతున్నది. రోడ్ల వెడల్పు చేయాలనే ప్రతిపాదనలతో ఇళ్లను కూలగొడుతున్నారు. భారీచెట్లను సైతం కూల్చివేస్తున్నారు. మరొకపక్క నిబంధనలకు విరుద్ధంగా రోడ్లను ఆక్రమించుకొని ఇళ్లు నిర్మించినా పట్టించుకోవడం లేదు. ఆయా కార్పొరేషన్ల నుండి పొందిన ప్లాన్లకు విరుద్ధంగా మార్పులు, చేర్పులు చేసి నిర్మాణాలు చేయడం పరిపాటిగా మారిపోయింది. ఇక చెరువులను ఆక్రమించుకొని ప్లాట్లు చేసి అమ్ముకోవడం ఇక్కడ, అక్కడ కాదు. దేశమంతా అన్ని నగరాల్లోనూ జరుగుతున్నది. చివరకు కాల్వలను కూడా వదిలిపెట్టడం లేదు. డ్రైనేజీ పైపుల సైజు పెంచకుండా ఇష్టానుసారంగా వందల సంఖ్యలో బహుళ అంతస్తుల భవనాలకు అనుమతులు ఇవ్వడంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారుతున్నది. ఇప్పుడు న్యాయస్థానం జోక్యంతో నోయిడాలో కూల్చివేసిన సంఘటన అక్రమ నిర్మాణదారులందరికీ ఒక గుణపాఠం కావాలి.

పదుగురు తలవంచే చోట మనమూ తలవంచటం వినయ లక్షణం.




బెర్నార్డ్ షా

తన కోసం శ్రమించువాడు సామాన్యుడు.ప్రజల కోసం శ్రమించువాడు మాన్యుడు.



బైరన్

## ప్రజావాక్కు



### ఎక్కడి జెండాలు అక్కడే

డెబ్బైఐదేళ్ల స్వాతంత్య్ర అమృతోత్సవాల్లో భాగంగా ఆగస్టు 13 నుంచి 15వరకు హర్‌ఘర్ తిరంగా పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతిఇంటిపై మూడు రోజులపాటు వాడవాడల త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. ఉత్సవాలు ముగిసిన తర్వాత జాతీయ పతాకాన్ని సరైన పద్ధతిలో భద్రపరిచే విషయంలో మాత్రం ప్రజలు నిర్లక్ష్యం వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం జెండా నిబంధనలో సడలింపు ఇవ్వడంతో ఇళ్లు, దుకాణాలు ఇలా ఎక్కడంటే అక్కడ త్రివర్ణ పతాకం ఏర్పాటుచేశారు. కొన్నిచోట్ల ఇప్పుడని ఎండకుఎండుతూ, వానకు తడుస్తూ ఉన్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదు. జాతీయ జెండా ఎగరవేయడంలో ఉదాసీనత పనికి రాదు. పురపాలక, గ్రామపంచాయతీ అధికారులు జెండాలు భద్రపరిచే విధానంపై ప్రచారం కల్పించాలి. బాగున్న జాతీయ జెండాలను తిరిగి సేకరించే ప్రయత్నం చేయాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి,కలువాయి, నెల్లూరుజిల్లా

### అమ్మఒడిని వదలకూడదు

**మాతృభాషలోనే** చదివి మేధావులైన అత్యధికులు ఇప్పుడు ఆంగ్లంపై మోజు పెంచుకొని, మాతృభాషలో బోధనే మేలన్న శాస్త్రీయ పరిశోధనల సత్యాన్ని కూడా అంగీకరించకుండా తమ పిల్లలు ఆంగ్ల మాధ్యమంలోనే చదవటం, ఆంగ్లం మాట్లాడడం గొప్పగాభావిస్తూ, కన్నతల్లి లాంటి మాతృభాషకి వారి పిల్లల్ని దూరం చేస్తున్నారు.మాతృభాషలో చదువుతూ, ఆంగ్లం నేర్చుకోవడం కష్టమేమీకాదు. ప్రాపంచిక పరిస్థితుల దృష్ట్యా ఎవరూ ఆంగ్లాన్ని వ్యతిరేకించడం లేదు. దానికోసం అమ్మఒడిని వదిలేయడం భావ్యంకాదు. అమ్మఒడిని అలాగే కొనసాగించాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### ఎల్జీ పాలిమర్స్ సంస్థపై చర్యలేవి?

ముఖ్యమంత్రి 2027 కల్లా ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా చేస్తామని విశాఖలో చెప్పారు. అయితే విశాఖలోని ఎల్జీపాలిమర్స్ సంస్థ గ్యాస్ లీకేజి కారణంగా 11 మందిప్రాణాలు కోల్పోయిన దుర్ఘటనలో బాధ్యులపై చర్యలు తీసుకోమని జాతీయ హరిత ట్రిబ్యునల్ రెండు సంవత్సరాల క్రితం నివేదిక ఇచ్చినా ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. చట్టవిరుద్ధంగా పరిశ్రమలు ఉత్పత్తి చేస్తుంటే ఎటువంటి చర్యలు తీసుకోకుంటే నిషేధం ఎలా సాధ్యం? విచారణ ఎందుకు, ఆ విచారణ కమిటీల నివేదికలు ఎందుకు? సమయం వృధా, డబ్బు వృధా అవుతాయి తప్ప ఒరిగేదేమీ ఉండదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### పట్టిసీమ నీరు విడుదల చేయాలి

**కృష్ణాడెల్టాకు** ముందుగా సాగునీరు వదిలిన ప్రభుత్వం ఇప్పటి వరకు పట్టిసీమ నీటిని విడుదల చేయడంలో మౌనం వహించడంసరికాదు. కృష్ణా డెల్టా ఆయకట్టులో లేని గన్నవరం, మైలవరం, దెందులూరు నియోజకవర్గాల్లోని కొన్ని గ్రామాల భూములకు పట్టిసీమ నీరే దిక్కు. ఇప్పుడు వర్షాలు కూడా ఆశాజనకంగా లేవు. వర్షాలు లేక వరిపొలాలు బెట్టకు వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం మరింత ఆలస్యం చేయకుండా పట్టిసీమ నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలి. ఈ ప్రాంతం ప్రజాప్రతినిధులు చొరవ చూపి, నీరు విడుదల చేయించి రైతులను ఆదుకోవాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### దురాశ దుఃఖానికి చేటు

**సభలు,** సమావేశాల ద్వారానే కాక సోషల్ మీడియా ద్వారా కూడా విపరీతమైన ప్రచారం చేసుకుంటున్నారు ప్రతినిత్యం వార్తల్లో ఉంటూ ప్రజలదృష్టి తమపై పడేలా చేసుకుంటున్నారు రాష్ట్ర నాయకులతోపాటు కేంద్ర మంత్రులు తమ నోటికి పని చెబుతున్నారు. వీరిరువురు కలిసి కె.సి.ఆర్‌పై నిప్పులు చెరుగుతున్నారు. టి.ఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. కాంగ్రెస్. వైఎస్‌టిపి, బిఎస్పీ ఇంకా మరికొన్ని పార్టీల వారు ఇదే పనిలో బిజీగా ఉంటున్నారు. కె.సి.ఆర్‌ను గద్దెదించాలనే ఏకైక లక్ష్యంతో ప్రయత్నాలు చేస్తున్నారు. ఎత్తుగడలు వేస్తున్నారు. కెసిఆర్‌పై మూకుమ్మడి దాడి చేస్తున్నారు. పదవులు, అధికారం కోసం దిగజారిపోతున్నారు. రానున్న ఎన్నికలలో ఈ పార్టీల వారికి ప్రజలు తగిన రీతిలో జవాబు చెప్పకమానరు.

-మిథునం, హైదరాబాద్

### పదోన్నతుల కోసం ఆరాటం

**తెలంగాణ,** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా పరిషత్ యాజమాన్యం కింద పనిచేస్తున్న రికార్డు అసిస్టెంట్‌లు పదోన్నతులు లేక బాధపడుతున్నారు. సంవత్సరాలు గడుస్తున్నా వారికి ఎలాంటి పదోన్నతులు లేకపోవడం విస్మయానికి గురి చేస్తుంది. చాలా మంది రికార్డు అసిస్టెంట్‌లు అదే పోస్టులో పదవీవిరమణ కూడా పొందుతున్నారు. తమ ఉద్యోగంలో ఎలాంటిఎదుగుదల లేని కారణంగా వారు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. వారి ఉద్యోగ జీవితం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న విధంగా మారిపోయింది. ప్రస్తుతం జిల్లా పరిషత్ యాజమాన్యం కింద కొత్త మండలాలతో పాటు నూతనంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు కూడా ఏర్పడినాయి. వీటికి జూనియర్ అసిస్టెంట్ పోస్టులను మంజూరు చేసి, పదోన్నతి కల్పించాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# చైనా దురాగతాలు.. భారత్‌కు తలనొప్పులు

**భారత్‌పై నేరుగా చైనా దండయాత్ర చేయకపోయినా ఆర్థిక మూలాలను నాశనం చేసే దిశగా దశాబ్దం పాటు తన నాసిరకం ఉత్పత్తులను భారత్‌లోకి ఇబ్బడిముబ్బడిగా చొప్పించింది. స్నేహధర్మాన్ని పక్కదారి పట్టించింది. కనుక చైనా ఉత్పత్తులను భారత ప్రజలు విడనాడాలని ఆర్థిక నిపుణులసూచన. అంతర్జాతీయంగా వేగంగా మారుతున్న పరిణామాలపై కూడా ప్రజలు చైతన్యవంతులు అవుతున్నారు. దేశంలో ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు, ప్రచారం ప్రజలలో అవగాహన మిశ్రమ ఫలితాలను వెల్లడిస్తున్నప్పటికీ విదేశీ మోజు నుంచి భారత ప్రజలు విముక్తి కావాలని కోరుకుంటున్నారు. పర్యావరణ అవగాహనపై ప్రపంచ సంస్థలు చేస్తున్నకృషి కొంతమెరుగైన విజయాలను నమోదు చేస్తున్నది. చైనా వస్తువులు పర్యావరణానికి అనుకూలంగా లేవనే సరికొత్త వాస్తవాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో ఈ అంశం ప్రధానంగా మారిందని చెప్పుకోవచ్చు.**

వెంకట ఫణికుమార్

చైనాది రక్తదాహం, అవకాశవాదంతో కోరలు చాచి కాటువేసే నైజం. కుడి ఎడమల దేశాలతో అనునిత్యం కయ్యానికి కాలుదువ్వడం, తన దేశంలో కరవు తాండవిస్తున్నా ఆత్మవంచనతో ఇతర దేశాలకు బెదిరింపులు, దేశ అంతర్ విషయాలలో జోక్యం, కుట్రలు చేయడం, ఉగ్రవాద దేశాలతో చేతులు కలపడం, ఆ దేశాలకు ఆర్థిక పరిపుష్టి కల్పించడం గొప్పగా భావిస్తుంది. ఇతర దేశాల్లోకి తమ సైనికుల చొరబాట్లు దినచర్య. ఉగ్రవాద దేశాలకు నిధులు సరఫరా, ప్రశాంతంగా ఉన్న దేశాలలో కలకలం సృష్టించేందుకు ప్రయత్నం చేయడం ఇది డ్రాగన్ దేశం చైనా నిత్యకృత్యం. అగ్రరాజ్యంగా చెప్పుకునే అమెరికాకూ డ్రాగన్‌తో చిక్కులు తప్పనిస్థితి. అమెరికాను శత్రుదేశంగా భావించే చైనా ప్రతిక్షణం అమెరికాపై సవాల్ విసురుతూ ఉంటుంది. మీకు ధీటుగా సైనిక సంపద, సాంకేతికత మాదే అంటూ జబ్బలు చరుచుకోవడం చైనాకు సరదా. ఇతర దేశాల ఆర్థిక మూలాలను సమూలంగా నాశనం చేయడం చైనాకు పెట్టింది పేరు. తనకు నష్టం వచ్చినా పర్లేదు కానీ ఎదుటి దేశాన్ని దెబ్బతీయాలనే కుటిలబుద్ధి కలిగి ఉంటుంది. సస్యశ్యామలంగా విరాజిల్లే భారత్‌పై కర్రపెత్తనం సాధించాలనే నియంతృత్వ ధోరణితో దుష్టచైనా కుట్ర పన్నుతున్నది. ఇది కేవలం ఆరోపణ మాత్రమే కాదు కఠినసత్యం. అందుకు వందల కొద్దీ సాక్ష్యాలు భారత్ వద్ద ఉన్నాయి. స్నేహానికి ప్రాధాన్యతనిచ్చే భారత్‌లో తన ఉత్పత్తుల ఎగుమతి ఆగిపోయాక కూడాచైనా కళ్లుతెరవలేదు. ఆర్థికంగా పలచబడిపోతున్నా అహంకారం మాత్రం మరింత పెంచుకుంది. ప్రపంచంలో అతిపెద్ద దేశాలలో ఒకటైన భారత్ మినహా మరే దేశం డ్రాగన్‌ను విశ్వసించదు. స్నేహానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చే భారత్‌తో సరిహద్దులలో కవ్వింపులు, యుద్ధ విమానాలతో విన్యాసాలు నిత్యం తన కేలండర్‌లో అజెండాగా మారిపోయాయి. కలహదాహంతో బుసలు కొట్టే డ్రాగన్ కోరలు చాలా వాడిగా ఉంటాయి. భారత భూభాగంలోకి చొరబడి సరిహద్దులలోని భారత్‌లోని గ్రామాలలో తనజెండా పాతేందుకు విఫలయత్నం చేస్తుంది. కోల్‌కతాలో 2013అంచనాల ప్రకారం సుమారు రెండువేల మంది చైనా నుంచి అక్రమంగా వలస వచ్చి స్థిరనివాసం ఏర్పరుచుకున్నారని గణాంకాలు చెబుతున్నాయి. అక్రమంగా వలసవచ్చిన చైనీయులు ఎక్కడ నివసిస్తున్నారనే సమాచారం ప్రభుత్వం వద్ద లేదు. వీళ్లు తాత్కాలిక ఆశ్రయం కోసం భారత్‌లోకి ప్రవేశించి ఆపై తిరిగి తమ దేశానికి వెళ్లకుండా మనదేశంలో స్థిరనివాసం ఏర్పరుచుకున్నట్లు తెలుస్తున్నది. 2015 నాటికి ఈ అక్రమ వలసలు సుమారు ఐదు నుంచి ఏడువేలకు చేరాయి. ఆపై లక్షా89వేలకు చేరినట్లు తెలుస్తున్నది. ఈ అక్రమ చొరబాట్లలో ఎవరెవరు ఉన్నారనే నిఘా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వద్ద లేదు. కొందరిని ఇటీవల దేశరాజధాని ఢిల్లీలో నిఘా వర్గాలు అదుపులోకి తీసుకున్నప్పటికీ చైనా మాత్రం స్పందించలేదు. ముఖ్యంగా చైనా నుంచి భారత్‌కు అక్రమంగా ప్రవేశించేవారిలో సాంకేతిక నిపుణులు ఉంటారని ఓ అంచనా. ఈ నిపుణులు భారత్ నిఘా వ్యవస్థ, సాంకేతిక పరికరాలు, రక్షణ వ్యవస్థపై అధ్యయనం చేస్తారని భోగట్టా. దేశంలోని అనేక



ప్రాంతాలలో పర్యటించి భౌగోళిక అంశాలను చిత్రీకరించి తమ దేశానికి అందించడం, ప్రజలలో తమఉత్పత్తులపై మక్కువ పెంచి చైనా దేశానికి ఆర్థికంగా బలంగా తయారు చేయడం తరహా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. చైనా భారతదేశ రక్షణను సవాల్ చేయడమేకాకుండా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపింది. భారతదేశ ఏడాది బడ్జెట్‌కు ఇంచుమించు సరిసమానంగా వాణిజ్య పన్నులు ఎగ్గొట్టిందని ఇటీవల ఈడి గుర్తించింది. వాణిజ్య పన్నుల శాఖ ఇటీవల ఓ చైనావ్యాపార సంస్థకు 10వేలకోట్లమేర జరిమానా విధించింది. వాణిజ్యపన్ను ఎగనామం పెట్టినందుకు అంత డబ్బును జరిమానా విధించిందంటే కనీసం లక్ష కోట్లయినా పన్ను ఎగ్గొట్టినట్లు తేటతెల్లం అవుతోంది. చైనీయులు అనేక దొడ్డి దారి మార్గాలను ఎంచుకుంటున్నారు. చైనా నుంచి నేరుగా నేపాల్ చేరుకుని అక్కడ కొన్నాళ్లు నివాసం ఉండిపోయి, ఆ తర్వాత అక్కడ ఆ దేశపు గుర్తింపు కార్డు సంపాదించి ఆ గుర్తింపు కార్డుఆధారంగా మనదేశంలోకి చొచ్చుకునివస్తున్నారు. చైనా ముఖ్యపట్టణాల నుంచి ఖట్మండుకు నేరుగా విమానసర్వీసులు గతంలో ఉండేవికావు. కానీ నేడు ఖట్మండుకు చైనా నేరుగా చేరుకునేందుకువీలుగా విమానాలను ప్రారంభించింది. నిద్రలోనూ సంగ్రామ స్వప్నాలు ఊహించుకునే డ్రాగన్ భారత్ సరిహద్దుల వెంబడి అఫ్ఘన్ తరహా బంకర్లను ఏర్పాటు చేసుకున్నట్లు నిఘావర్గాలు పసిగట్టాయి. ప్రపంచంలోనే అత్యంత సురక్షిత బంకర్లు ఏర్పాటుచేసుకున్న దేశం అఫ్ఘానిస్థాన్. అత్యున్నత సాంకేతికత సమకూర్చుకున్న దేశాలు సైతం గుర్తించలేనంత పటిష్టంగా చైనాబంకర్లను ఏర్పాటుచేసింది. ఒకవేళ గుర్తించినా అణుబాంబుల నుంచి కూడా రక్షణకలిగేలా ఈ బంకర్లు ఉపకరిస్తాయి. భారత్ చైనాసరిహద్దులలో డ్రాగన్ అత్యంత శక్తివంతమైన జెఎఫ్ 17విమానాలను మొహరించి ఉంచింది. ఆ విమానాలు గగనతలంలోకి దూసుకువెళ్లేందుకు అవసరమైన రన్‌వేను నిర్మించుకుంది. ఇంధన డిపోలను కూడా ఏర్పాటుచేసుకుంది. భారతదేశాన్ని వెలుపల నుంచి ఉగ్రవాదం సవాళ్లను విసురుతుంటే దానికి అనుగుణంగా చైనా ఆర్థికంగా దెబ్బకొట్టేందుకు సైబర్‌నేరాలకు పురుడు పోస్తున్నది. విద్యుత్ కేంద్రాలు, బ్యాంకులు, అత్యవసర పరిస్థితిలో ప్రజలకు అందుబాటులో ఉండే ప్రకృతి వైపరీత్యాల పరిష్కారా సంస్థపై కూడా చైనా తన సైబర్ పంజాను విసిరింది. డేటాను దొంగిలించి భారత్‌ను ఉక్కిరిబిక్కిరి చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. భారత్‌పై నేరుగా చైనా దండయాత్ర చేయకపోయినా ఆర్థిక మూలాలను నాశనం చేసే దిశగా దశాబ్దం పాటు తన నాసిరకం ఉత్పత్తులను భారత్‌లోకి ఇబ్బడిముబ్బడిగా చొప్పించింది. స్నేహధర్మాన్ని పక్కదారిపట్టించింది. కనుక చైనా ఉత్పత్తులను భారత ప్రజలు విడనాడాలని ఆర్థిక నిపుణులసూచన. అంతర్జాతీయంగా వేగంగా మారుతున్న పరిణామాలపై కూడా ప్రజలు చైతన్యవంతులు అవుతున్నారు. దేశంలో ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు, ప్రచారం ప్రజలలో అవగాహన మిశ్రమ ఫలితాలను వెల్లడిస్తున్నప్పటికీ విదేశీ మోజు నుంచి భారత ప్రజలు విముక్తి కావాలని కోరుకుంటున్నారు. పర్యావరణ అవగాహనపై ప్రపంచ సంస్థలు చేస్తున్నకృషి కొంతమెరుగైన విజయాలను నమోదు చేస్తున్నది. చైనా వస్తువులు పర్యావరణానికి అనుకూలంగా లేవనే సరికొత్త వాస్తవాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపో తున్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో ఈఅంశం ప్రధానంగా మారిందని చెప్పుకోవచ్చు. ●

# ప్రాంతీయ బెంచ్‌ల ఏర్పాటుతోనే ప్రజల చెంతకు న్యాయం

కైలసాని శివప్రసాద్

భారతదేశ సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణ తన పదవీ విరమణ చివరిరోజు కోర్టు ప్రొసీడింగ్స్‌ను ప్రత్యక్ష ప్రసారం చేసి నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టడం విశేషం. ఈ నిర్ణయం చారిత్రాత్మక నిర్ణయం అనడంలో ఎటువంటి సందేహం లేదు. ప్రజల చెంతకు న్యాయం చేర్చేందుకు తీసుకుంటున్న చర్యలలో భాగంగానే కోర్టు ప్రొసీడింగ్స్‌ను ప్రత్యక్ష ప్రసారం చేసినట్లు దేశ సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు తేటతెల్లం చేసింది. ప్రజలకు న్యాయం చేరువ చేసేందుకు సుప్రీంకోర్టు ముఖ్యంగా జస్టిస్ యన్.వి రమణ చేపట్టిన ఇటువంటి సంస్కరణలను కచ్చితంగా ఆహ్వానించవలసిన బాధ్యత దేశప్రజలందరిపై ఉంది. అదే సమయంలో న్యాయవ్యవస్థలో సుప్రీంకోర్టు రీజినల్ బెంచ్‌ల ఏర్పాటుచేసి మరిన్ని సంస్కరణలు తీసుకువచ్చి బాధితుల అందరికి న్యాయంజరిగే చివరివరకు అవకాశంకల్పించవలసిన బాధ్యత సుప్రీంకోర్టు వారితోపాటూకేంద్ర ప్రభుత్వంపై అధికంగా ఉందని కచ్చితంగా చెప్పవచ్చు. భారతదేశంలో 1937వ సంవత్సరం అక్టోబర్ నెల ఒకటవ తేదీన ఫెడరల్ కోర్టు ఆఫ్ ఇండియా స్థాపన జరిగింది. దేశ స్వాతంత్య్ర సాధన అనంతరం జనవరి 28వ తేదీ 1950వ సంవత్సరంలో ఆర్టికల్ 124 ప్రకారం సుప్రీంకోర్టును ఢిల్లీలో దేశప్రజల సౌకర్యార్థం నెలకొల్పడం జరిగింది. అప్పట్లో 1950లో ఎనిమిది మంది న్యాయమూర్తులతో సుప్రీంకోర్టు ప్రారంభింపబడింది. ప్రస్తుతం 34మంది సుప్రీంకోర్టులో న్యాయమూర్తులుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అదే విధంగా సుమారు 2500 మంది సుప్రీంకోర్టులో న్యాయవాదులున్నారు. అయినా సుప్రీంకోర్టులో ప్రస్తుతం 70వేలకేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ పెండింగ్ కేసులలో దశాబ్దాల తరబడి పెండింగ్ ఉన్నకేసులు కూడా వేలసంఖ్యలో ఉండటం ఆశ్చర్యకరం. న్యాయమూర్తులకు, న్యాయవాదులకు ఇప్పటివరకు సుప్రీంకోర్టులోసరైన భవనసదుపాయాలు లేకపోవడంగమనార్హం. ఆవిర్భావం నుంచి నేటివరకు సుప్రీంకోర్టుపరిధి విస్తరించకపోవడం, సుప్రీంకోర్టులో నామమాత్ర సంస్కరణలు కూడా చేపట్టకపోవడమే దీనికి ప్రధాన కారణంగా భావింపవచ్చు. సుప్రీంకోర్టు ప్రారంభించిన 1950లో దేశజనాభాకేవలం 36కోట్లు మాత్రమే. నేడు భారతదేశ జనాభా 130కోట్లకుపైగా ఉన్నారు. దీనిప్రకారం సుప్రీంకోర్టు ప్రారంభం నుంచి నేటికి భారతదేశ జనాభా 100 కోట్లు పెరిగారు. అమాంతం పెరిగిన దేశజనాభా దృష్ట్యా ప్రజలందరికీ న్యాయం జరగాలంటే కచ్చితంగా సుప్రీంకోర్టు పరిధి విస్తరింపచేయవలసిన అవశ్యకత అధికంగా ఉంది. ఈపరిణామాన్ని ముందే ఊహించిన భారతదేశ రాజ్యాంగ శిల్పి డా.బి.ఆర్. అంబేద్కర్ ఆర్టికల్ 130లో ఢిల్లీ దాటి సుప్రీంకోర్టును కాలానుగుణంగా విస్తరింపవచ్చని క్లుప్తంగా పేర్కొన్నారు. ఉత్తర ప్రాంతంలో ఉన్న ఢిల్లీలో,దక్షిణ ప్రాంతంలో ఉన్న హైదరాబాద్ లేదా చెన్నైలో, తూర్పుప్రాంతాన ఉన్న కలకత్తా, పశ్చిమ ప్రాంతాన ఉన్న ముంబయిలలో సుప్రీంకోర్టు ప్రాంతీయ బెంచ్‌లు ఏర్పాటుచేయవలసిన అవశ్యకత ఉన్నదని 18వ లా కమిషన్ ఇటీవల తన 229రిపోర్టుల్లో క్లుప్తంగా కేంద్ర ప్రభుత్వానికి తెలియచేసింది. ఇదే విషయంపై పార్లమెంటులో కూడా కొందరు సభ్యులు2021లో ప్రైవేట్ బిల్లుప్రవేశపెట్టడం జరిగింది. సుప్రీంకోర్టు ప్రాంతీయ బెంచ్‌ల ఏర్పాటుకు పార్లమెంటులో సాధారణ మెజారిటీ ఉంటే సరిపోతుంది. లేదా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రపోజ్ చేసిన దానిని రాష్ట్రపతి ఆమోదించినా కూడా సుప్రీంకోర్టు ప్రాంతీయ బెంచ్‌లు ఏర్పాటు చేయవచ్చు. హైకోర్టులలో న్యాయం జరగలేదని భావిస్తూ సుప్రీంకోర్టు గడప తొక్కలేక దేశంలోని 29రాష్ట్రాలలో ప్రతి సంవత్సరం వేలాది కేసులు నీరుగారిపోతున్నాయి. వ్యయ, ప్రయాసలకు భయపడి పేద, మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా హైకోర్టులలో తమకు న్యాయం జరగనున్నా సుప్రీంకోర్టులకు రాలేక తమలో తాము కుమిలిపోతుండడం బాధాకరం. భారతదేశానికి స్వాతంత్య్రం సిద్ధించి 75సంవత్సరాలైన సందర్భంగా ఇటీవల భారత దేశం అంతా ప్రపంచదృష్టిని ఆకర్షించేవిధంగా వజ్రోత్సవవేడుకలు ఎంతో ఘనంగా జరుపుకుంది. ఇదినిజంగా శుభపరిణామం. అదే సమయంలో దేశంలోఇంకా అనేకమంది ప్రజలువ్యయ,ప్రయాసలకు భయపడి న్యాయంకొరకు సుప్రీంకోర్టుకు రాలేకుండా ఉండడం దురదృష్టకరం. కొన్ని కేసులలో ముగ్గురు లేదా అయిదు మంది న్యాయమూర్తుల బృందం తీర్పు ఇవ్వవలసి రావచ్చు. ఈపరిణామం అన్నికేసులలో ఉండదు. కొన్ని ప్రత్యేక కేసులలోనే ఈ పరిణామం ఏర్పడుతుంది. అభివృద్ధి చెందిన సాంకేతికతను అందిపుచ్చుకుని ఇటువంటి కేసులను సులభంగా జయించవచ్చు. ప్రజలపై భారాన్ని తగ్గించవలసిన బాధ్యత పాల కులదే కనుక యుద్ధప్రాతిపదికన చొరవ తీసుకుని సుప్రీంకోర్టు ప్రాంతీయ బెంచ్‌లు ఏర్పాటు చేయవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వందే ●

# ఉత్పత్తి రంగంలో మహిళకు భాగం లేదా?



డా॥ కత్తి పద్మారావు

భారతదేశంలో స్త్రీ అణచివేత నానాటికీ పెరుగుతుంది. స్త్రీ విముక్తిచెందినట్లు కనిపించినా అంతర్గత అణచివేత కొనసాగుతూనే ఉంది. విముక్తి అయిన స్త్రీలో కూడా పితృస్వామిక భావజాలం ఎక్కువగా ఉంది. పురుషులతో పోటీపడే అలవాట్లు చేసుకోవడమే స్త్రీవాదంగా ప్రచారం చేసుకుంటున్నారు. నిజానికి స్త్రీవాదమంటే మాతృస్వామ్య సాంస్కృతిక పునాదుల నుండిఏర్పడింది. పురుషాధిపత్యాన్ని నేర్చుకోవడం ద్వారా స్త్రీలు తమ విలువలను కోల్పోతున్నారు. మానవీయ విలువలు పురుషుల్లో కంటే స్త్రీలలో ఎక్కువగా ఉంటాయి. కారణం ఆమె తల్లి. ఆ తల్లి తనమే ప్రపంచ పరిణామానికి మూలం. అయితే మనుస్మృతి 'పితా రక్షిత కౌమారే భర్తా రక్షతి..యవ్వనే రక్షంతి స్తావిరే పుత్రా నస్త్రీ, స్వాతంత్య్రమర్హతే' బ్యాలమున తండ్రి స్త్రీలను రక్షిస్తాడు. యవ్వనంలో భర్త స్త్రీని రక్షిస్తాడు. ముసలితనంలో పుత్రులు స్త్రీని రక్షిస్తారు. కావున స్త్రీ ఎప్పటికీ స్వాతంత్య్రంగా మనలేరు అనేది ఈ శ్లోకం అర్థం. ఈ దుర్మార్గమైన నిబంధన కొన్ని వేల సంవత్సరాలు స్త్రీ స్వాతంత్య్రానికి సంకెళ్లు వేసింది. అమానుషమైన ఈ నిబంధన స్త్రీ వ్యక్తిత్వానికి, నిజాయితీకి ఘోరి కట్టింది. స్త్రీలోని జవసత్వాలపై దెబ్బతీసి అబలగా రూపొందించింది. ఆ భావాల నుండి స్త్రీలు ఇప్పటిదాకా బయటపడకపోవడం వల్ల స్త్రీ వ్యక్తిత్వ నిరూపణ ఇప్పటికీ ఒక యుద్ధంగా సాగుతుంది. చరిత్రను మనం ఒకసారి పరిశీలిస్తే స్త్రీలే మొట్టమొదట వ్యవసాయాన్ని కనిపెట్టారు. స్త్రీలే మొదటి తత్వశాస్త్రాన్ని కనిపెట్టారు. స్త్రీలే మొదటి పరికరాల్ని కనిపెట్టారు. స్త్రీలే మొదట దేవతల్ని కనిపెట్టారు. గంగ, మొల్ల, ఈడి, తొల్చి, బుడబుక్కల వంటి అనేక తెగలు ఇప్పటికీ స్త్రీని దేవతగా కొనియాడుతున్నారు. ఆ సంస్కృతిని తీసుకుని బతుకమ్మ వంటి పండుగలు సృష్టించారు. గానీ పురుషునికి ఆధీనమైన భావజాలంలో నడుస్తున్నారు. పెళ్లిని కనిపెట్టిన తర్వాత విద్య,సంస్కృతి, కళలు, స్వేచ్ఛ పురుషాధీనమైపోయాయి. ఇప్పుడు సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ భావజాలంలో వస్తున్న మార్కెటింగ్ కళల్ని స్త్రీలు ఆహ్వానిస్తున్నారు. దాంతో మళ్లీ స్త్రీ పురుషుని భోగ వస్తువుగా మారిపోతుంది. పురుషుణ్ణి ఆనంద పెట్టే దిశగా ఆమె ప్రవర్తనని, వ్యక్తిత్వాన్ని మార్చివేస్తూ ప్రపంచ సామ్రాజ్యవాదం, భారతీయ హిందూవాదం అడుగులేస్తూ ఉంది.

భారతదేశ ప్రధానమైన ఉత్పత్తిరంగం నుంచి స్త్రీని తప్పించే ప్రయత్నంలో భాగంగా స్త్రీ విద్య మీద హిందూమతం పెద్దఎత్తున దాడి చేసింది. ఇప్పటికీ భారతదేశం నుండి ఎగుమతి అవుతున్న టెక్స్‌టైల్ పరిశ్రమ స్త్రీల ఉత్పత్తి క్రమం నుంచే రూపొంది ఉంది. తేయాకు పరిశ్రమ నుంచి భారతదేశం ఎక్కువ లాభాలు పొందుతుంది. అది స్త్రీల శ్రమ నుండే పెరుగుతుంది. భారతదేశంలో ఫార్మసీ రంగం 22.5 బిలియన్ డాలర్ల ఔషధాలను ఎగుమతి చేస్తుంది. ఈ మొత్తం కూడా స్త్రీల శ్రమ నుండే భారతదేశం ఇప్పటికీ విదేశీ కరెన్సీని సాధిస్తుంది. అయితే భారతదేశంలో



అత్యున్నతమైన ఉత్పాదక రంగాల నుండి స్త్రీలని తొలగించే పెద్ద ప్రయత్నం జరుగుతుంది. ముఖ్యంగా టి.వి, సెల్‌ఫోన్ వంటి వినోద విలాస పరికరాలను వారికి అందించి ఇంకా 32శాతం మందికి అక్షరాలు రాకుండా చేసి వారిని మౌఖిక జీవులుగా, అక్షర జ్ఞాన శూన్యులుగా చేసి వారిపై జరుగుతున్న అణచివేతను వారే తెలుసుకోలేని స్థితిలో ఉండేటట్లుగా నెట్టివేస్తున్నారు. దీంతో మరీ ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో పితృస్వామ్య ఆధిపత్యాన్ని పెంచడంకోసం స్త్రీని పురుషుడు గృహహింసకు గురిచేసే ఆయుధంగా మద్యాన్ని తీసుకొచ్చారు. ఈ మార్గం వలన పురుషుణ్ణి స్త్రీ పీడనశక్తిగా, స్త్రీ దోపిడీశక్తిగా ప్రభుత్వాలు మారుస్తున్నాయి. తాగిన వాళ్లు ఎక్కువ మంది తమ భార్యలను కొడుతూ, నిందిస్తూ పితృస్వామిక ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారు. కేవలం మద్యం మీద సంపాదించి ఉద్యోగులకు జీతాలు ఇచ్చేస్థితికి ఈ రెండు రాష్ట్రాలు వచ్చాయంటే అంతకంటే అభాగ్యమైన స్థితి మరొకటిలేదు. విద్యావంతులైన పురుషులు కూడా ఫ్రిజ్‌ల్లో మందు నిల్వలు పెట్టి మరీ తాగడం వల్ల కుటుంబ విలువలు కూడా నాశనమైపోతున్నాయి. మరోపక్క శిశుమరణాల రేటు భారతదేశంలో విపరీతంగా పెరిగింది. దీనికి కారణం 1981వ సంవత్సరంలో 36.11 కోట్లు జనాభాగా ప్రకటించారు. 2001నాటికి 102.87 కోట్లుగా పెరిగింది. 2011కి 121కోట్లకు చేరింది. ఇప్పుడు 140 కోట్లకి విస్తరించింది. జనాభాకు తగినంతగా ఆహారోత్పత్తి లేదు. స్త్రీలను ఆహారోత్పత్తిలోనూ, పారిశ్రామికోత్పత్తిలోనూ భాగస్వామిని చేయలేకపోవడం ఒక ముఖ్యమైన కారణం. మనదేశ జనాభా మొత్తం అమెరికా, ఇండోనేషియా, బ్రెజిల్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, జపాన్ దేశాల మొత్తం జనాభాతో సమానంగా ఉంది. జనాభా పెరిగే కొద్దీ వైద్యం తగ్గింది. పౌష్టిక ఆహారలభ్యత తగ్గింది. దీనికితోడు మూఢవిశ్వాసాలు విపరీతంగా పెరిగాయి. వ్యవసాయరంగంలో స్త్రీల పాత్రను మరింత తగ్గిస్తూ వస్తున్నారు. విచక్షణారహితమైన యాంత్రీకరణ పెరుగుతూ వస్తుంది. అటు భారతదేశ పేదరిక నిర్మూలనకోసం ఏర్పాటు చేసిన స్కీమ్‌లన్నీ కూడా ఆకాశంలో తెల్లమబ్బుల్లా ఉన్నాయి. ఉదాహరణకు జవహార్ రోజ్‌గార్, ఇందిరా ఆవాస్ యోజన వంటి పథకాలు కాగితాల్లో ఉండిపోతున్నాయి. స్త్రీల నిరక్షరాస్యతను ఒక పథకం ప్రకారం పెంచుతున్నారు. ఇకపోతే మనదేశంలో 20 కోట్ల మంది ధనికులున్నారు. వారిపిల్లలకు వారి ఆడపిల్లలకు కూడా కొందరు మద్యం, సిగరెట్లు, మత్తుమందులు నేర్పుతున్నారు. పబ్బులు, క్లబ్‌లు, రెస్టారెంట్‌లు, రిసాట్‌లను విపరీతంగా పెంచుతున్నారు. ఆహారోత్పత్తిలోనూ, పారిశ్రామికోత్పత్తిలోనూ స్త్రీలసంఖ్య గణనీయంగా తగ్గించి వారిని కొనుగోలు ప్రదేశాల్లోకి నెడుతున్నారు. బిగ్‌మాల్స్ ద్వారా ఆకర్షించి కుటుంబాల్లో వస్తువ్యామోహ వ్యసనాన్ని నేర్పుతున్నారు. దీంతో స్త్రీ అంటే సీరియల్స్ చూసేది, వస్తువులు కొనుక్కునేది, దేవాలయాల వెంట పిచ్చిగా తిరిగేదిగా మారిపోయి 15 శాతం పురుషుల్ని వేధించేదిగా మారిపోతుంది. ముఖ్యంగా స్త్రీలలో అధ్యయన శక్తి తగ్గింది. విలాసాల పట్ల మోజు పెరిగింది. ఉత్పత్తి శక్తితగ్గింది. స్త్రీలలో కూడా వేధించే శక్తిని పెంచారు. తమకు వస్తున్న ఆదాయానికి భిన్నంగా కోరికల పుట్టలై, మెదడుకు చెదలు పట్టి తమకు కావల్సింది సాధించుకునే మొండి పట్టుదలకు నెట్టేసింది. దీంతో భారతదేశంలో ఆరుకోట్ల మంది స్త్రీలు వస్తు ఉత్పత్తిలో భాగంగాలేరు. ఇంకా జనాభా పెరుగుతున్న కొద్దీ ఆహార భద్రతా వ్యవస్థ కూడా తగ్గిపోతూ వస్తుంది. ముఖ్యంగా పర్యావరణ రక్షణ విషయంలో, చెట్లు పెంచే విషయంలో, నీటిని పరిశుభ్రంగా ఉంచేవిషయంలో పిల్లలకు ఇంటి దగ్గర పాఠాలు చెప్పే విషయంలో స్త్రీల శాతంతగ్గిస్తూ వచ్చారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్‌లో వీరికి ప్రవేశం కల్పించకుండా చేశారు. వారికివచ్చిన వ్యవసాయోత్పత్తి నైపుణ్యంలో కూడా వారికి దెబ్బవేసారు. వాళ్ల రిక్తహస్తులవుతున్నారు. ●

30-08Pg5:Layout 1 8/30/22 12:33 AM Page 1



## ఆప్ నుంచి ఒక్క ఎమ్మెల్యేని కూడా కొనలేరు: కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** దేశ రాజధాని ఢిల్లీలో బిజెపి - ఆప్ మధ్య రాజకీయ విభేదాలు ముదిరిన వేళ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ సొంత ప్రభుత్వంపైనే విశ్వాస తీర్మానాన్ని తీసుకొచ్చారు. సోమవారం అసెంబ్లీ సమావేశాలు మొదలైన తర్వాత సిఎం మాట్లాడారు. తర్వాత విశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అంతకుముందు బిజెపి ఎమ్మెల్యేలు ఆందోళనకు దిగడంతో సభలో కొంత ఉద్రిక్త నెలకొంది. దీంతో ఆ ఎమ్మెల్యేలను బలవంతంగా సభ నుంచి బయటకు పంపించారు. ఈ సందర్భంగా అరవింద్ కేజ్రీవాల్ ప్రసంగిస్తూ బిజెపిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బిజెపి పార్టీ 'ఆపరేషన్ కమలం' ఢిల్లీలో విఫలమైందని నిరూపించేందుకే తాను ఈ విశ్వాస తీర్మానాన్ని తీసుకొచ్చానని అన్నారు. ఆప్ ఎమ్మెల్యేలు నిజాయితీపరులని, పార్టీకి నమ్మకంగా ఉంటారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మణిపూర్, బీహార్, అస్సాం, మహారాష్ట్రలో ప్రభుత్వాలను వారు కూల్చేశారు. కొన్ని చోట్ల అయితే ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50కోట్ల చొప్పున కొనేశారు. ఢిల్లీలోనూ అలాంటి ప్రయత్నాలు జరిగాయి. ఆప్‌ను వీడి బిజెపిలో చేరితే రూ.20 కోట్లు ఇస్తామంటూ 12 మంది ఎమ్మెల్యేలను ఆఫర్ చేశారు. కానీ బిజెపి ఆపరేషన్ కమల్ విఫలమైంది. మా ఎమ్మెల్యేలు నిజాయితీపరులు. మా పార్టీ నుంచి ఒక్క ఎమ్మెల్యేను కూడా వారు కొనుగోలు చేయలేరని రుజువు చేసేందుకే ఈ తీర్మానం తీసుకొచ్చామని కేజ్రీవాల్ అన్నారు. అయితే అంతకుముందు అసెంబ్లీలో ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. సమావేశాలు ప్రారంభం కాగానే బిజెపి ఎమ్మెల్యేలు ఆందోళనకు దిగారు. ఆప్ ప్రభుత్వం తీసుకొచ్చిన మద్యం విధానం, తరగతి గదుల నిర్మాణాల్లో జరిగిన అవకతవకలపై చర్చ చేపట్టాని డిమాండ్ చేశారు. అయితే ఇందుకు డిప్యూటీ స్పీకర్ అంగీకరించకపోవడంతో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు వెల్‌లోకి దూసుకొచ్చి ఆందోళన చేపట్టారు.

# వరదనీటిలో సగానికి పైగా మునిగిన పాకిస్థాన్

## ముంచెత్తుతున్న వరదలు, 1061 మంది మృతి, లక్షలాదిగా దెబ్బతిన్న ఇళ్లు, రోడ్డురవాణా మొత్తం బంద్





**ఇస్లామాబాద్, ఆగస్టు 29:** ఒకవైపునుంచి ఐరోపాదేశాల్లోను, మరోవైపు చైనాలోను తీవ్రమైన కరవు తలెత్తి నదులు కూడా ఎండిపోతున్న సందర్భాలుంటే చైనాకు పొరుగునే ఉన్న పాకిస్తాన్‌లో మాత్రం వరదలు ముంచెత్తుతున్నాయి. సగానికిపైగా పాక్ భూభాగం వరదలు ఎదుర్కొంటున్నది. జులైనుంచి దేశంలో అసాధారణ రుతుపవన ప్రభావం కారణంగా ఈపరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా సింధ్, బెలూచిస్తాన్, ఖైబర్‌ఫక్తున్‌ఖ్వాల్లో ఈ ప్రభావం ఎక్కువ ఉంది. ఇప్పటివరకూ దేశంలోని 150 జిల్లాల్లో 110 చోట్ల నదులు పొంగిపొర్లిపోవడంతో వరదలు సంభవించాయని పాక్ నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ లెక్కలు చెబుతున్నాయి. దేశ జనాభాలో దాదాపు 15శాతానికి సమానమైన 3.3 కోట్ల మంది ప్రజలు ఈ వరదల కారణంగా తీవ్రంగా ప్రభావితమయ్యారు. 2010లో పాకిస్తాన్ చవిచూసిన సూపర్‌ఫ్లడ్‌కంటే ఇది తీవ్రమైంది. నాటి వరదల్లో 20 మిలియన్లమంది ప్రభావితమయ్యారు. దేశం సగం నీటిలో ఉందని పాక్ పత్రికలు ఘోషిస్తున్నాయి. వరదల్లో ఈసారి ఇప్పటివరకూ 1061 మంది చనిపోగా 4.52 లక్షల గృహాలు దెబ్బతిన్నాయి. మొత్తం 2.18 లక్షల ఇళ్లు ధ్వంసం అయ్యాయి. ముఖ్యంగా పర్వత ప్రాంతాల్లో మెరుపు వరదల కారణంగా వేల సంఖ్యలో ఇళ్లకూలిపోయాయి. దాదాపు 8 లక్షల పశువులుచనిపోగా 20 లక్షల హెక్టార్లలోపంటలు దెబ్బతిన్నాయి. పాకిస్థాన్‌లో సగం ఉండే బలూచిస్థాన్‌లో కనీసం 75శాతం భూభాగం వరదలకు ప్రభావితం అయింది. ఆస్తి నష్టానికి అంతేలేదు. 4100 కిలోమీటర్ల రోడ్లు, 149 వంతెనలు టెలికాం, విద్యుత్‌నిర్మాణాలన్నీ దెబ్బతిన్నాయి. ఇప్పటివరకూ దేశవ్యాప్తంగా 15 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లి ఉంటుందని అధికార వర్గాల అంచనా. భారత్ తరహాలోనే పాకిస్థాన్‌కు కూడా నైరుతి రుతుపవనాలు వర్షాలను తీసుకువస్తాయి. ఇక్కడ వర్షాకాలం భారత్‌తో పోలిస్తే కొంచెం తక్కువ ఉంటుంది. జులైలో మొదలై సెప్టెంబరువరకూ ఉంటుంది. ఈ మూడునెలల్లో 140 మిల్లీమీటర్ల వర్షం కురుస్తుంది. అత్యధిక వర్షపాతం జులై, ఆగస్టుల్లోనే ఉంటుంది. కానీఈ సారి అక్కడ జూన్‌నుంచే వర్షాలు మొదలయ్యాయి. ఆగస్టు నాటికి అనూహ్యంగా దేశంలో అత్యధికభాగం నీటమునిగింది. ఒక్క ఆగస్టులోనే సాధారణ వర్షపాతంకంటే రెండింతలు కురిసింది. సాధారణంగా ఆగస్టులో 50.4 మిల్లీమీటర్లు కురుస్తుంది. కానీ ఈ సారి 176 మిల్లీమీటర్లుగా నమోదయింది. సింధ్‌ప్రావిన్స్‌లో అయితే సాధారణ వర్షపాతానికి 8రెట్లు అధికంగా వానలు కురిసాయి. ఈప్రావిన్స్‌లోని అత్యధికంగా పండించే వరి, పత్తి, పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పాక్‌లోని ఖైబర్ ఫక్తున్‌ఖ్వాలో ప్రముఖ పర్యాటకప్రాంతమైన మనూర్ వ్యాలీలో మెరుపు వరదలు అక్కడ పది వంతెనలను కూల్చేశాయి. ఫలితంగా హారం ఔషధాల సరఫరా కష్టంగామారింది. బెలూచిస్తాన్‌లో ఐదురెట్లు అధికంగా వర్షం పడింది. దాదాపు ఎనిమిది వారాలపాటు ఏకధాటిగా కురిసిన వర్షాలను దేశం ఎప్పుడూ చూడలేదని వాతావరణ మార్పులశాఖ మంత్రి షెర్రీ రెహనఆమన్ అన్నారు. ఇప్పటికే పాక్ దేశవ్యాప్తంగా 354.3 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. సాధారణ వర్షపాతమైన 113 కంటే మూడురెట్లు అధికం. భవిష్యత్తులో మరిన్ని వర్షాలు కురిసే ప్రమాదం ఉందని పాక్ వాతావరణశాఖ అంచనా వేసింది. మరోపక్క బ్రిటన్, ఐరోపాదేశాల్లో ఎన్నడూ ఎండిపోని నదులు ఇపుడు నెర్రెలిచ్చి కనిపిస్తున్నాయి. చైనాలో కూడా యాంగ్జీనది డెడ్‌స్టోరేజి స్థాయికి చేరింది. ఇక ఐరోపాలో ఉష్ణోగ్రత కొన్ని వారాలనుంచి 40 డిగ్రీ సెంటీగ్రేడ్‌తో కొనసాగుతోంది. ఈ ఏడాది స్పెయిన్, తూర్పు ఆస్ట్రేలియా, పాకిస్థాన్ వంటిచోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్‌లో ఆరురోజుల్లోనే 80శాతం వార్షికసగటు వర్షపాతం నమోదయింది.

## కాంగ్రెస్‌లో చేరమని ఒకప్పుడు సలహా ఇచ్చారు బావిలో దూకడం ఎంతో మేలని చెప్పా: నితిన్‌గడ్కరీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** కేంద్ర రహదారుల శాఖ మంత్రి, భారతీయ జనతాపార్టీ సీనియర్ నేత నితిన్ గడ్కరీ తన మనసులో ఏదీ ఉంచుకోరు. ఏదైనా ఉన్నా సూటిగా చెప్పేస్తుంటారు. అవకాశం దొరికినప్పుడల్లా తన అనుభవాలను ఇతరులతోనూ, మీడియాలోనూ పంచుకుంటుంటారు. తాజాగా నాగ్‌పూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో గడ్కరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఒక పాత విషయాన్ని పంచుకున్నారు. తన స్నేహితుడు ఒకరు కాంగ్రెస్ పార్టీలో చేరాలంటూ సలహా ఇచ్చారని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీలో చేరడం కంటే బావిలో దూకడం మంచిదని చెప్పానని, ఆ పార్టీ సిద్ధాంతాలు తనకు నచ్చవని నితిన్ వెల్లడించారు. తనకు సలహా ఇచ్చిన స్నేమితుడి పేరు శ్రీకాంత్ జిచ్కార్ అని చెప్పారు. ఎవరినీ సొంత ప్రయోజనాలకు ఉపయోగించుకొని వదిలేయ కూడదని, అటువంటి పరిస్థితి రూపు మనకు కూడా ఎదురయ్యే అవకాశం ఉంటుందన్నారు. మనం ఒకరి చేతిని పట్టుకున్నామంటూ దానిని ఎప్పటికీ వదలకూడదు అనేదే అర్థమని వివరించారు. బిజెపికి చెందిన పార్లమెంటరీ బోర్డు నుంచి గడ్కరీని తొలగించిన తర్వాత ఆయన చేస్తున్న వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి. ఇప్పటి వరకు బోర్డులో ఏడుగురు సభ్యులు ఉండగా, ఆ సంఖ్య 11కు పెరిగింది. రానున్న కాలంలో నరేంద్రమోడీ తర్వాత ప్రధానమంత్రి పదవికి నితిన్ గడ్కరీయే అర్హుడని, రేపటి ఎన్నికల్లో మెజారిటీ రాకపోతే విపక్షాలతోపాటు స్వపక్షంలోనే కొంతమంది మోడీకి మద్దతు పలికే అవకాశం ఉండదని, గడ్కరీవైపు మొగ్గుచూపుతారని, అందుకే ముంద ుగానే ఆయన్ను బోర్డు నుంచి సాగనంపారంటూ వార్తలు వచ్చాయి.

## కుటుంబం మొత్తాన్ని నరికి చంపిన పూజారి..



**డెహ్రాడూన్, ఆగస్టు 29:** ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఘోర ఘటన చోటు చేసుకుంది. కుటుంబం మొత్తాన్ని ఓ ఉన్మాది అతి కిరాతకంగా హత్యచేశారు. ఉత్తరప్రదేశ్‌లోని బందాకు చెందిన మహేష్ కుమార్ తివారీ అనే వ్యక్తి పూజా రీగా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. గత ఏడేళ్లుగా డెహ్రాడూన్‌లోని రాణి పోఖారీలో నివసిస్తున్నాడు. ఏం జరిగిందో తెలియదు కానీ సోమవారం ఉదయం సొంత కుటుంబాన్ని నరికి చంపాడు. 47 యేళ్ల పూజారీ కుటుంబంలోని అయిదు గురిని కత్తితో పొడిచి హత్య చేశాడు. మృతుల్లో నిందితుడి తల్లి,భార్య, ముగ్గు రు కుమార్తెలు ఉన్నారు. హత్య అనంతరం మృతదేహాల వద్ద క్షుద్రపూజలు నిర్వహించాడు. ఈ సంఘటన సోమవారం ఉదయం 7.30గంటలకు జరి గింది. అయితే ఇంట్లో నుంచి కుటుంబసభ్యుల అరుపులు విన్న ఇరుగుపొరుగు వారు పోలీసులకు తెలియచేశారు. సమాచారం అందుకున్న డెహ్రాడూన్ పోలీసు అధికారులు ఘటనాస్థలికి చేరుకున్నారు. అనంతరం నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు డెహ్రాడూన్ పోలీసు సూపరింటెండెర్ (రూరల్) కమలేష్ ఉపాధ్యాయ్ తెలిపారు. నిందితుడు ఇంత దారుణానికి ఎందురు తెగబడ్డాడనేది ఇంకా తెలియలేదని, దీనిపై విచారణ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## కత్తి,డాలుతో ఎంపి మంత్రి వీరవిన్యాసం



**భోపాల్, ఆగస్టు 29:** మధ్యప్రదేశ్ ఆర్థిక మంత్రి జగదీష్ దేవ్‌డా తనలో ఉన్న యోధుడిని బయటకు తీసారు. కత్తిడాలుతో ఆయన చేసిన విన్యాసాలుచూసి ప్రజలు ముక్కునవేలేసుకున్నారు. 65 ఏళ్ల మంత్రి తన స్వగ్రామం మల్హర్ ఘర్‌లో రామ్‌దేవ్ జాతా జరుగుతున్న తరుణంలో ఈ విన్యాసాలుచేసి అందరినీ ఆశ్చర్యపరించారు. పెద్ద ఎత్తునశబ్దాలతో డ్రమ్ములు వాయిస్తుండగా జనం గుం పులుగా చేసారు. కాషాయం రంగు టీషర్టులు ధరిస్తే మంత్రి మాత్రం పూర్తి వైట్ అండ్‌వైట్‌తోనే వచ్చారు. కొద్దిపాటి స్థలంలోనే కలియతిరుగుతూ తన కత్తి డాలుతో వీరంగం వేసారు. సుమారు అర్థగంటపాటు సాగిన ఈ ప్రదర్శన అనం తరం స్థానికులు మంత్రిని ఆకాశానికెత్తేసారు.

## కర్ణాటక పాఠ్యపుస్తకాల్లో విడ్డూరం వీర సావర్కార్ జైలు గది నుంచి ఓ పక్షిపై ఎగిరిపోయారట!



**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** భరతమాత దాస్యశృంఖలాలను తెంచివేసేందుకు తెల్లదొరలను ఎదిరించి పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల్లో వినాయక్ దామోదర్ సావర్కర్ ఒకరు. అత్యంత కఠిన పరిస్థితులు ఉండే అండమాన్ జైల్లో వీర సావర్కర్ యేళ్ల తరబడి మగ్గిపోయారు. తన త్యాగనిరతి, స్వాతంత్ర్యకాంక్షతో దేశ వాసులకు ఆయన ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తారు. కాగా, కర్ణాటకలోని పాఠ్యపుస్తకాల్లో వీర సావర్కర్ గురించి పేర్కొన్న విషయాలు తీవ్ర విమర్శలకు దారి తీశాయి. 8వ తరగతి పాఠ్యపుస్తకంలో సావర్కర్ గొప్పదనాన్ని వివరించాలన్న ప్రయత్నం అభాసుపాలైంది. సావర్కర్ జైలు గది నుంచి ఓ బుల్‌బుల్ పిట్టపై కూర్చుని ఎగిరిపోయారని ఆ టెక్స్ట్ బుక్‌లో పేర్కొన్నారు. సావర్కర్‌ను ఉంచిన జైలు గదిలో కనీసం చిన్న రంధ్రం కూడా లేదు. అయితే ఆ గది వద్దకు బుల్ బుల్ పిట్టలు వచ్చేవి. ఆ పక్షులపై కూర్చుని సావర్కర్ ప్రతిరోజు మాతృభూమి సందర్శనకు వెళ్లేవారు అని అందులో వివరించారు. దాంతో, కర్ణాటక ప్రభుత్వంపై సోషల్ మీడియాలో విమ ర్శలు మొదలయ్యాయి. కర్ణాటక ప్రభుత్వ పాఠ్యపుస్తకం ప్రకారం 1911 నుంచి 1921 వరకు సావర్కర్ దినచర్య ఇదే అంటూ ఓ నెటిజన్ సెటైర్ వేశాడు. దీనిపై కర్నాటక టెక్స్ట్ బుక్ సొసైటీ ఎండి మాదే గౌడ స్పం దిస్తూ, టెక్స్ట్ బుక్‌లోని కంటెంట్ విషయం తనకు తెలియదని అన్నారు. సంబంధిత వర్గాలను సంప్రదించి దీనిపై స్పందిస్తానని తెలిపారు.

## ఇంట్లో నమాజ్ కోసం గుమి కూడారంటూ 26 మందిపై కేసు



**లక్నో, ఆగస్టు 29:** యోగి ఆదిత్య నాథ్ సారథ్యంలోని యుపి ప్రభుత్వం ముస్లింలను టార్గెచేస్తోందంటూ కొంతకాలంగా విమర్శలు ఎదుర్కొంటోంది. అయినా రెండోసారి అధికారంలోకి రాగలిగింది. అయితే రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత కూడా ముస్లింలపై పోలీసు కేసుల సంఖ్య పెరుగుతోంది. చిన్నా చితకా కారణాలతో ముస్లింలపై యుపి పోలీసులు నమోదుచేస్తున్న కేసులు కలకలం రేపుతున్నాయి. తాజాగా మొరాదాబాద్‌లోని ఓ ఇంట్లో నమాజ్ కోసం గుమికూడారంటూ 26 మంది ముస్లింపై యోగి ప్రభుత్వం పెట్టిన కేసు చర్చనీయాంశమవుతోంది. స్థానిక అధికారుల నుంచి ముందస్తు అనుమతి లేకుండా ఒక ఇంట్లో నమాజ్ చేయడానికి సామూహికంగా గుమి కూడినందుకు మొరాదాబాద్ పోలీసులు 26 మందిపై కేసు నమోదు చేశారు. మొరాదాబాద్ ఎస్పీ సందీప్ కుమార్ మీనా మాట్లా డుతూ కొద్దిమంది ప్రజలు నమాజ్‌కోసం ఇంట్లో గుమిగూడారన్నారు. ముందస్తు అనుమతిలేకుండా ఇద్దరు గ్రామస్తుల ఇంట్లో వీరంతా గుమికూడినట్లు ఎస్పీ తెలిపారు. పోలీసుల నుంచి అనుమతి తీసుకోక పోవడంతో వీరిపై కేసు నమోదు చేశామన్నారు. గతంలో ఇక్కడ గుమికూడి నమాజ్ నిర్వహించడంపై స్థానికంగా ఉండే ఒకరు ఫిర్యాదు చేశారని, అందుకే పోలీసుల నుంచి అనుమతి తీసుకోకుండా నమాజ్ చేయడంపై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ సందీప్ మీనా వెల్లడించారు. స్థానికుడైన చంద్రపాల్ సింగ్ ఫిర్యాదుపై 16 మంది గుర్తించిన, 10 మంది గుర్తు తెలియని వ్యక్తులపై ఐపిసి 505-2 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. మొరాదాబాద్‌లోని దుల్హేపూర్ గ్రామంలో పెద్ద సంఖ్యలో ప్రజలు ఇంటి లోపల ప్రార్థనలు చేస్తున్నట్లుగా తీసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీని తర్వాత కొంతమంది బిజెపి కార్యకర్తలు నిరసన చేపట్టారు. దీనిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. దీంతో మొరాదాబాద్ పోలీసుల తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. ఇంట్లో నమాజ్ చేసుకోవడం కూడా తప్పేనా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు.

## దమ్ముంటే నన్ను అరెస్టుచేయండి : బెంగాల్ సిఎం మమతా బెనర్జీ సవాల్



**కోల్‌కత్తా, ఆగస్టు 29:** పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిమమతా బెనర్జీ కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం, బిజెపినేతలపై ఆగ్రహావేశాలతో ధ్వజమెత్తారు. ధైర్యం దమ్ము ఉంటే బిజెపి తనను అరెస్టుచేయాలని తనపైనా తన బంధువులు, కుటుంబీకులపైనా ఆస్తులు కూడబెట్టారని అర్థరహిత ఆరోపణలు చేస్తున్నారని, దమ్ముంటే నిరూపించాలని ఆమె సవాల్ చేసారు. కేంద్ర దర్యాప్తుసంస్థలు బిజెపికి అక్రమంగా లభించిన సొమ్ముపై దర్యాప్తు చేయాలని, ఈ సొమ్ముతోనే ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను కూలదోయాలని కుట్రలుచేస్తోందని మమతా బెనర్జీ ఆరోపించారు. కాషాయం శిబిరాన్ని వ్యతిరేకించిన వారిపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో దాడులకు పూనుకుంటున్నదని టిఎంసి సుప్రీమో ఆరోపించారు. తనపైనా, తన పార్టీ నాయకులపైనా విషప్రచారంచేస్తోందని టిఎంసి సుప్రీమో ఆరోపించారు. ఇడి సిబిఐ సంస్థలతో తమ పార్టీకి చెందిన నాయకులపై కేసులునమోదుచేసి వారిని జైళ్లకు పంపడమే పనిగా పెట్టుకుందని మమతా బెనర్జీ ధ్వజమెత్తారు. ఈతరహా రాజకీయాలు గతంలో తానెప్పుడూ చూడలేదని, ఇలాంటి అబద్ధాలకోరుల నాలుకలను చీరేయాలని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు. పార్టీ విద్యార్థి విభాగం ర్యాలీలో మాట్లాడిన బెనర్జీ సీనియర్ టిఎంసి నేతలు అభిషేక్ బెనర్జీ, ఫిర్హాద్ హాకీమ్, చివరకు తనపై కూడా అసత్య ప్రచారం, విషప్రచారంచేస్తున్నారని ఆమె హెచ్చరించారు. తన పార్టీనేతల్లోనే కొందరు కూడా చెప్పారని, తనపై కూడాకేసునమోదుచేసారని, మమతా బెనర్జీ, ఆమె కుటుంబసభ్యులు గడచిన ఐదేళ్లలో భారీ ఎత్తున ఆస్తులు పెంచుకున్నారన్న అభియోగాలు నమోదుచేసినట్లు తెలిసిందని, నా బంధువులందరూ సంపన్న కుటుంబాలవారేనని, మేమంతా పండగలను సమిష్టిగా నిర్వహించుకుంటామని, తన తల్లి ఒక్కరే తనకు బాధ్యత ఉందని ఆమె అన్నారు. మమతా బెనర్జీ ఆస్తులపై దర్యాప్తుజరిపించి ఆమెపై కేసునమోదుచేయాలని కూడా ప్రజాప్రయోజన వ్యాజ్యం కోల్‌కత్తా హైకోర్టులో నమోదుచేసారు. హైకోర్టులో కేసులు ఎందుకు, ఏకంగా అంతర్జాతీయ కోర్టులో వేస్తే బిజెపి ఈ కేసులను పర్యవేక్షిస్తుందని ఎద్దేవాచేసారు. పుస్తక రచనలతోనే తనకు రాబడులు వస్తున్నాయన్నారు. గడచిన 12 ఏళ్లలో మాజీ పార్లమెంటేరియన్‌గా తాను తనకు వచ్చే లక్షరూపాయలపింఛన్‌ను కూడా వదులుకున్నానని చెప్పారు. ముఖ్యమంత్రిగా తన నెలసరి ఆదాయాన్ని కూడా వదిలేసానని, తాను తాగే టీకోసం కూడా తానే సొంతంగా సొమ్ములు ఇస్తానని, అత్యంత అరుదుగా మాత్రమే ప్రభుత్వ వాహనాలు వినియోగిస్తున్నట్లు తెలిపారు. నా సొంత ఇంటిలోనే నివసిస్తున్నానని, ఆ ఇంటిని తన తండ్రి తనకు ఇచ్చారని వెల్లడించారు. ఒకవేళ నన్ను అరెస్టుచేస్తేవారు చేసిన తపప్పులు ఏమిటో వారు తెలుసుకుంటారని అన్నారు.

## ఆర్టెమిస్ వన్ ప్రయోగం వాయిదా



**వాషింగ్టన్, ఆగస్టు 29:** యాభై ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత చంద్రుడిపై అమెరికా చేపట్టిన ఆర్టెమిస్‌వన్ ప్రయోగానికి అడ్డంకులు ఎదురవుతూనే ఉన్నాయి. ఈ ప్రయోగానికి సంబంధించి కౌంట్‌డౌన్ మొదలైనప్పటికీ చివరి గంటలో ఈ ప్రయోగాన్ని నాసా నిలిపివేసింది. ఇంజిన్‌లో తలెత్తిన సాంకేతిక సమస్య కారణంగా ఈప్రయోగాన్ని నిలిపివేస్తున్నట్లు వెల్లడించింది. అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్‌తో సహా ప్రపంచ వ్యాప్తంగా లక్షలమంది ఈ భారీ ప్రయోగాన్ని తిలకించేందుకు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూసినా నిరాశే ఎదురైంది. అయితే ఆర్టెమిస్‌వన్‌ప్రయోగాన్ని తిరిగి ఎప్పుడు చేపడతారన్న అంశం నాసా ప్రకటించనప్పటికీ సెప్టెంబరు రెండు లేదా ఐదు తేదీల్లో ఉంటుందని చెపుతున్నారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం ఆర్టెమిస్ ప్రయోగం సోమవారం జరగలేదు. ఇంజిన్‌లో తలెత్తిన సమస్యకు సంబంధించిన సమాచారంపై శాస్త్రవేత్తల బృందాలు పనిచేస్తున్నాయి. తదుపరి ప్రయోగసమయానికి ఎప్పుడు ప్రయోగించేదీ తెలియచేస్తామని నాసా ట్విట్‌చేసింది. ఆర్టెమిస్‌ప్రయోగంలో భాగంగా రాకెట్ పదిలక్షల గ్యాలన్ల హైడ్రోజన్, ఆక్సిజన్ నింపాల్సి ఉంది. ఈ క్రమంలో నాలుగు ఇంజన్లు ఉన్న ఈ రాకెట్‌లో ఒకదానినుంచి ఇం ధనం లీక్ అవుతున్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. అందుకు సంబం ధించిన సమాచారాన్ని విశ్లేషించేందుకు శాస్త్రవేత్తల బృందా నిమగ్నం అయింది. లాంచ్‌ప్యాడ్‌పై రాకెట్ ఉన్న చోట పిడుగులు పడటం వల్లే సమస్య తలెత్తినట్లు శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. వాటిని సరిచేసేందుకు మరింత సమయం పట్టే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రయోగాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు నాసా వెల్లడించింది. ఇదిలా ఉంటే చంద్రుడిపైకి మనిషిని పంపే ప్రాజెక్టులోభాగమే ఆర్టెమిస్‌వన్. అమెరికా అంత రిక్షసంస్థ నాసా చేపట్టిన ఈ యాత్రలో శక్తివంతమైన రాకెట్‌తో సహా వ్యోమనౌకలను నింగిలోకి పంపేందుకు ప్రణాళికలు సిద్ధం చేసారు. గతంలోలాకాకుండా చంద్రుడిపై శాశ్వత ఆవాసానికి పునా దులు వేసే ప్రయత్నాల్లో భాగంగా నాసా ఈ ప్రయోగం చేపట్టింది. అయితే ప్రస్తుతం మాత్రంఅందులో ఉన్న ఓరియన్ క్యాప్సూల్ మానవ రహితంగానే చంద్రుడి కక్ష్యలోకి వెళ్లిరానుంది. 2024లో ఆర్టెమిస్:2, 2025లో ఆర్టెమిస్:3 ప్రయోగాలను కూడా చేస్తామని నాసా ప్రకటించింది.

## ప్రపంచదేశాల్లో 60.61కోట్లకుపెరిగిన వైరస్ కేసులు

### 64.88 లక్షలకు చేరుకున్న మృతులు



**జెనీవా, ఆగస్టు 29:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ ఉధృతం అవుతున్నాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 77,759మందికి కరోనాసోకి 832.4 మంది చనిపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా సోమవారం నాటికి మొత్తం 60.61 కోట్లమందికి కరోనాసోకి 64.88 లక్షలమంది చనిపోయారు. మరో 43,331 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 58.16 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.80 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనాకేసులు 22.11 కోట్లకుపైగా ఉన్నాయి. వారిలో 19 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 21.46 కోట్లకుపైగా నమోదుకాగా మరో 45.77 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతుంటే ఐసియుల్లో ఉన్న 9303 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.39 కోట్ల కుపైగా కరోనాబాధితులుంటే వారిలో 15.21 లక్షలమంది చని పోయారు. మరో 9485 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.75 కోట్లకుపైగా నమోదుకాగా మరో 48.81 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.28 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.65 లక్షలమంది చనిపోయారు. మరో 12,833 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 17.42 కోట్లకుపైగా ఉంటే మరో 71.58 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.35 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.24 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.14 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,42 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం కరోనాబాధితులు 1.26 కోట్లకుపైగా ఉంటే వారిలో 2.57 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,07,301 మందిపరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. 19 ద్వీపకల్ప దేశాలపరంగాచూస్తే 1.21 కోట్లమందికిపైగా కరోనాబాధితులుంటే 19,252 మంది చనిపోయారు. రికవరీలు 1.18 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,29 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి.

## హైకోర్టు తీర్పుపై కర్ణాటక ప్రభుత్వానికి సుప్రీం నోటీసులు



**బెంగళూరు, ఆగస్టు 29:** కర్ణాటకలో హిజాబ్ వివాదం ఆ రాష్ట్రంతోపాటు దేశవ్యాప్తంగా ఎంత కలకలం రేపిందో చూశాం. కర్ణాటకలో బసవరాజ్ బొమ్మై నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం హిజాబ్ నిషేధంపై పట్టుదలకు పోయి జారీచేసిన ఆదేశాలు, అనంతరం వాటిని సమర్థిస్తూ కర్ణాటక హైకోర్టు ఇచ్చిన తీర్పు వ్యవహారం ఇప్పుడు సుప్రీంకోర్టుకు చేరింది. దీనిపై స్పందించిన సుప్రీం కోర్టు సోమవారం నోటీసులు జారీచేసింది. హిజాబ్‌పై కర్ణాటక ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల్ని, అనంతరం హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో 23 పిటిషన్లు దాఖలయ్యాయి. ఇందులో కొన్ని ముస్లిం విద్యార్థినులకు హిజాబ్ ధరించి విద్యాసంస్థలకు హాజరయ్యే అవకాశం కల్పించాలని, మరికొన్ని మార్చి 15న కర్ణాటక హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లు కూడా ఉన్నాయి. వీటిపై సత్వర విచారణ చేపట్టాలని సుప్రీంకోర్టును పిటిషనర్లు కోరారు. అయితే సోమవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టడంతో తమకు రెండువారాల గడువివ్వాలని పిటిషనర్లు కోరారు. దేశవ్యా ప్తంగా వివిధ ప్రాంతాల నుంచి పిటిషనర్లు, లాయర్లు హాజరయ్యే అవకాశం ఉండడంతో వాయిదా కోరారు. దీనిపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కర్ణాటక ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టులో వాదిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా పిటిషనర్ల తీరుపై అభ్యంతరం వ్యక్తం చేశారు. అయితే చివరికి పిటిషనర్ల వాదనను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు, ఈ కేసు తదుపరి విచారణను సెప్టెంబరు 5కు వాయిదా వేసింది. అదే సమయంలో కర్ణాటక ప్రభుత్వం కూడా తన వాదన వినిపించాలని సూచిస్తూ నోటీసులు జారీచేసింది. దీంతో కర్ణాటక ప్రభుత్వం సెప్టెంబర్ 5 కల్లా అఫిడవిట్ దాఖలు చేయడంతో పాటు వాదనలు వినిపించాల్సి ఉంది.

## అందుకే కాంగ్రెస్‌ను వీడా: ఆజాద్



**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** తాను కాంగ్రెస్‌ను వీడాలని పార్టీ పెద్దలు కోరుకున్నారని గులాంనబీ ఆజాద్ వ్యాఖ్యానించారు. తమ అవసరం లేదని కాంగ్రెస్ అను కుం దని, అందుకే పార్టీని బలవంతంగా వీడాల్సి వచ్చిందని ఆరోపించారు. కాం గ్రెస్‌కు గుడ్‌బై చెప్పిన తర్వాత తొలిసారి ఆయన నివాసం వద్ద సోమవారం మీడియాతో మాట్లాడారు. పార్టీలో సంస్థాగత మార్పులు కోరుతూ జీ-23 గ్రూప్‌లో చేరినప్పటినుంచి కాంగ్రెస్ పార్టీకి తనతో సమస్య ఏర్పడిందని అన్నారు. తాను మోడీ ఏజెంట్ కాదని గులాం నబీ ఆజాద్ స్పష్టం చేశారు. లోక్‌సభలో మోడీని కౌగిలించుకున్నది రాహులా? నేనా అని ప్రశ్నించారు. మోడీ తన గురించి రాజ్యసభలో చెప్పలేదని, కశ్మీర్‌లో జరిగిన ఓ సంఘటన గురించి చెప్పారని ప్రస్తావించారు. కాగా అయిదు దశాబ్దాల పాటు కాంగ్రెస్‌లో కొనసాగిన అగ్రనేత గులాం నబీ ఆజాద్ చివరికి ఆ పార్టీపైనే విమర్శలు గుప్పిస్తూ రెబల్‌గా మారారు. సుదీర్ఘకాలంగా కాంగ్రెస్‌దిగ్గజ నేతల్లో ఒకరిగా పేరొందిన ఆజాద్, శుక్రవారం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించాడు. రాజీనామా అనంతరం రాహుల్ గాంధీకి పార్టీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పరిస్థితులు మరింత దిగజారాయని తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ పతనానికి రాహుల్‌గాంధే కారణమంటూ 5 పేజీల లేఖను సమర్పించాడు. రాహుల్ గాంధీ తీరు వల్లే పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు. అయితే పార్టీ నుంచి బయటకు వచ్చాక ఏ పార్టీలో చేరనని, సొంతంగా పార్టీ పెట్టే యోచనలో ఉన్నట్లు వెల్లడించారు.

## మధురరైల్వేస్టేషన్‌లో పసికందు అపహరణ

### సిసిటివి కెమెరాల్లో రికార్డయిన దృశ్యం

### పసిపిల్లల అపహరణ ముఠాను అరెస్టు చేసిన పోలీసులు

**మధుర,(యుపి), ఆగస్టు 29:** రాష్ట్రంలోని మధు రైల్వేస్టేషన్‌లో తల్లితండ్రుల పక్కన నిద్రిస్తున్న ఏడునెలల పసికిందును గుట్టుచప్పుడు కాకుండా తీసుకుపోతున్న సంఘటన రైల్వేస్టేషన్ సిసి కెమెరాల్లో రికార్డయింది. ఆ తర్వాత ఆ పసికందును వంద కిలోమీటర్ల దూరంలోని బిజెపి కార్పొరేటర్ ఇంట్లో గుర్తించారు. ఫిరోజాబాద్‌ఖలోని కార్పొరేటర్ ఇంట్లో ఈ పసికందు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు ఇలా పసికందులను దొంగిలిస్తున్న ముఠా రాకెట్‌ను పోలీసులు ఛేదించారు. బిజెపికి చెందిన వినితా అగర్వాల్, ఆమెభర్త ఈ పసికందును 1.8 లక్షలకు ఇద్దరు డాక్టర్ల నుంచి కొనుగోలుచేసారు. ఈ డాక్టర్లు ఇద్దరూ కూడా అతి పెద్ద ముఠాలోని సభ్యులే.

## ఒక్కరోజులో కరోనా కేసులు 7,591, మృతులు 45

### దేశంలో మొత్తం బాధితులు 4,44,15,723

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు29:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 7,591కేసులు నమోదయ్యాయి. 45మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,44,15,723కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది. మొత్తంబాధితుల్లో ఇప్పటివరకు 4,38,02,993మంది కోలుకోగా 84,931మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటివరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 5,27,799కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.62 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,96,484కి చేరగా, 79,36,576మంది వరకు కోలుకున్నారు. 1,48,229మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనాపాజిటీవ్ కేసుల సంఖ్య 67,52,218కి చేరింది. అందులో 66,72,859మంది కోలుకున్నారు. 70,808మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,49,411కి చేరింది. అందులో 40,01,318మంది కోలుకున్నారు. 40,234మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,67,160కి చేరింది. అందులో 35,23,858 మంది కోలుకున్నారు. 38,034మంది మరణించారు.

30-8Pg6exHMNWJQE:Layout 1 8/30/22 12:41 AM Page 1



# పర్యాటక కేంద్రాల అభివృద్ధికి కృషి చేయాలి

## ఎంపి తలారి రంగయ్య

### - జిల్లా పర్యాటక శాఖ, రీజనల్ డైరెక్టర్ కార్యాలయాలు ప్రారంభం



**అనంతపురం, ఆగస్టు 29 ప్రభాతవార్తబ్యూరో** పర్యాటక కేంద్రాల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపి తలారి రంగయ్య పేర్కొన్నారు. నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం వద్ద నున్న జవహర్ బాలభవన్ ప్రాంగణంలో సోమవారం ఉదయం జిల్లా పర్యటక శాఖ, రీజనల్ డైరెక్టర్ కార్యాలయాలను ఎంపి తలారి రంగయ్య, జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, రాష్ట్ర ఉర్దు లకాడమీ చైర్మన్ నదీమ్‌అహ్మద్, రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ హరిత, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్,లేడిసిసి బ్యాంకు చైర్మన్ లిఃత తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ.. ఎంతో కాలంగా కార్యాలయాలు లేక ఇబ్బంది పడుతున్న జిల్లా పర్యటక శాఖ, రీజనల్ డైరెక్టర్ కార్యాలయాలను జవహర్ బాల భవన్ ప్రాంగణంలో ఉన్న పాత భవనాన్ని పూర్తి స్థాయిలో రిపేర్లు చేసి నూతన కార్యాలయాలకు వసతి కల్పించడం జరిగిందన్నారు. ఇందు కోసం అనంతపురం, హిందూపురం ఎంపిల నిధులు, పర్యటకులు వచ్చేలాచూడాలని, పర్యటక కేంద్రాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఎంపి నిధుల నుంచి 5 లక్షలు, హిందూపురం ఎంపి నిధుల నుంచి 5 లక్షలు, జిల్లా పర్యటక శాఖ నుంచి 4 లక్షలు కలిపి మొత్తం 14 లక్షలతో కార్యాలయం ఆధునీకరించడం జరిగిందని జిల్లా పర్యటక శాఖ అధికారి నాగేశ్వర్‌రెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి నరసింహారెడ్డి, జడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డి, ఆర్కియాలజీ ఏడి రజిత, ఏపిఎంఐపి పిడి ఫిరోజ్‌ఖాన్, హ్యాండ్‌లూమ్స్ ఏడి బసవరాజ్, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, జిల్లా పర్యటక శాఖ సిబ్బంది, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చవితికి సిద్ధమవుతున్న గణేశ మండపాలు

**శ్రీకాళహస్తి, ఆగస్టు 29 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పట్టణం వినాయక చవితి సంబరాలకు సిద్ధమౌతుంది. రెండేళ్ళ విరామం తరువాత ఈ ఏడాది భారీ ఎత్తున వినాయక చవితి సంబరాలు నిర్వహించాలని నిర్వాహకులు నిర్ణయించారు. కరోనా కాలంలో ఏకాంతంగా నిర్వహించిన వినాయక చవితి సంబరాలు ఈ ఏడాది భక్తుల భాగస్వామ్యంతో నిర్వహించుటకు ఉత్సాహం చూపుతున్నారు. ఏర్పాట్లలో యువకులు చురుగ్గా చందాలు వసూలు చేసుకూంటూ ఏర్పాట్లలో తలమునలకయ్యారు. పరిచయాలున్న చోట్లల్లా వసూలు చేసుకుంటున్నారు.

ఉత్సవాలకు ఎనలేని ప్రాధాన్యత: పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో పండగలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. అంతేకాక పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో దేవస్థానమే నెల నెలా ఒక్కొక్క ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ హిందూ పండగలకు సంబంధించి ఈ తరం వారికి అవగాహన కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో గత 25 సంవత్సరాలుగా వినాయకచవితి సంబరాల్ని హైదరాబాదును మరిపించే విధంగా నిర్వహిస్తున్నారు. ఇందులో ప్రధానంగా పట్టణ నడిబొడ్డులోని బేరివారి మండపం,పెండ్లి మండపం వద్ద ప్రత్యేక కమిటిలుగా ఏర్పడి యువకులు నాలుగుమాడావీధుల్లోని వ్యాపారస్తుల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నారు. చవితి సంబరాలు 5 నుంచి 11 రోజులు నిర్వహించటం ఆనవాయితిగా మారింది. అంతేకాక పట్టణంలోని సుమారు వంద చోట్ల వినాయక విగ్రహాల్ని ఏర్పాటు చేసి మూడు,ఐదు, ఏడు రోజులు సంబరాలు జరిపి నిమజ్జనం చేయటం జరుగుతుంది. ప్రైవేటు వ్యక్తులచే ఏర్పాట్లు: ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా ప్రైవేటు వ్యక్తులు తాము వసూలు చేసిన మేరకు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. అంతేకాక పట్టణంలో నెలకొన్న పరిస్థితి దృష్ట్యా గతంలో' వినాయక చవితి సంబరాల నిర్వహణ' కమిటి ఏర్పాటు చేశారు. ఇప్పటికే పట్టణంలోని వీధి వీధుల్లో చవితి సంబరాలకు పందిళ్ళు రోడ్ల మీద వెలిశాయి. సంబరాలకు సిద్ధమౌతున్నారు. ఇప్పటికే బేరివారి మండపం వద్ద చవితి సంబరాలకు సిద్ధం చేస్తున్నారు. పందిళ్లు వేసారు. ఇక్కడ లోకకళ్యాణార్థం హోమాలు నిర్వహించటం ఆనవాయితి.ఈ ఏడాది ఇక్కడ మట్టి వినాయక ప్రతిమను బెంగుళూరు నుంచి తెప్పిస్తున్నారు. ఇక పెండ్లిమండపం వద్ద 14 అడుగుల' రాహుకేతు వినాయకుని' రూపకల్పన చేసారు.ఈ బొమ్మను మంగళంలో తయారు చేయించారు. శ్రీకాళహస్తి పట్టణంలో సుమారు 200చోటక్లు పైగా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి సంబరాలు నిర్వహిస్తారు.ఈ మేరకు వీధి వీధికి వినాయ పందిళ్ళు సిద్ధమౌతున్నాయి.



## కాచిగూడ-యశ్వంతపూర్‌ల మధ్య నేడు ప్రత్యేక రైలు

**గుంతకల్లు, ఆగస్టు 29 ప్రభాతవార్త** ఉభయ తెలుగురాష్ట్రాల ప్రజల, ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణమధ్య రైల్వే కాచిగూడ-యశ వ్వంతపూర్-కాచిగూడల మధ్య ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కాచిగూడ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07159 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 30న మంగళవారం రాత్రి 8:25 గంటలకు కాచిగూడ నుంచి బయల్దేరి బుధవారం ఉదయం 10:30 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది.

తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07160 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 31న బుధవారం సాయంత్రం 5:20 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి గురువారం ఉదయం 7:00 గంటలకు కాచిగూడ చేరుకుంటుంది.

మార్గ మధ్యంలో ఈరైళ్లు ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి రోడ్, గద్వాల, కర్నూలు, ద్రోణాచలం, డోన్, గుత్తి, అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక, రైల్వే స్టేషన్‌లో నిలుస్తాయి.

# రూ.21 కోట్లతో ఆరుగొలను గురుకుల పాఠశాలకు కొత్త భవనాలు

## ప్రిన్సిపాల్ బిహెచ్ శ్రీనివాసరావు

**తాడేపల్లిగూడెం,ఆగస్టు29,ప్రభాతవార్త:** తాడేపల్లిగూడెం రూరల్ మండలం ఆరుగొలను గ్రామంలో గల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల/కళాశాల కు ప్రభుత్వం రూ.21 కోట్ల వ్యయంతో నూతన భవనాలు నిర్మిస్తోందని కళాశాల ప్రిన్సిపాల్ బిహెచ్.శ్రీనివాసరావు తెలియజేశారు. సోమవారం తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న భవనాలు శిథిలావస్థకు చేరడంతో ఇబ్బందిగా ఉంటుందన్నారు. పాఠశాల, కళాశాల తరగతులు నిర్వహిస్తున్న భవనాలతో పాటు మెస్ నిర్వహిస్తున్న భవనం కూడా శిథిల స్థితికి చేరాయన్నారు. అంతే కాకుండా ఇది ఊరికి దూరంగా ఉండడం, సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ఇక్కడకు సేవలు అందించడానికి ఎవరూ ముందుకు రావడంలేదన్నారు. ఈ కారణంగానే కొన్ని సమస్యలు ఉన్నాయని తెలిపారు. ఇక్కడ హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్న పిల్లలను తమ సొంత పిల్లలుగా భావించి వారికి అన్ని విధాల సౌకర్యాలు కల్పిస్తున్నామని ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు చెప్పారు. సరైన వంట మనుషులు లేకపోవడంతో భోజనం విషయంలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అలాగే కోడి గ్రుడ్లు సరఫరా చేసే కాంట్రాక్టరు గడువు ముగియడం, కొత్త కాంట్రాక్టరుకు ఇంకా ఆర్డరు రాకపోవడంతో కోడి గ్రుడ్లు సరఫరా కొద్ది రోజులుగా నిలిచిపోయిందన్నారు. దాని స్థానే పిల్లలకు యాపిల్, అరిటిపండు వంటి పండ్లు అందజేస్తున్నామన్నారు. ఆరుగొలను గురుకుల పాఠశాల, కళాశాలలో 5 వ తరగతి నుంచి ఇంటర్ వరకు విద్య బోధిస్తున్నామని పేర్కొన్నారు. తరగతి గది కి 80 మంది చొప్పున మొత్తం 8 తరగతి గదులతో 640 మంది విద్యార్థులకు విద్యను అందిస్తున్నామని చెప్పారు. ఇంటర్మీడియట్ యం.పి.సీ., బైపీసీ గ్రూపులు బోధిస్తున్నామన్నారు. కొన్ని సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 27 మంది బోధన సిబ్బంది, 8 మంది బోధనేతర సిబ్బంది ఇక్కడ సేవలందిస్తునారని తెలియజేశారు. గడిచిన విద్యా సంవత్సరంలో పదవ తరగతి సప్లిమెంటరీతో కలిపి 74 శాతం, ఇంటర్ 73 శాతం ఉత్తీర్ణత సాధించామని ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తెలిపారు. గత అనుభవాల దృష్ట్యా ప్రస్తుతం ఆరుగురు సెక్యూరిటీ సిబ్బంది మూడు షిఫ్టులుగా నిరంతరం విధులు నిర్వరి_స్తున్నారని తెలిపారు. రూ.21 కోట్లతో నిర్మిస్తున్న కొత్త భవనాల సముదాయం పనులు పూర్తి కావచ్చాయని, మరి కొద్ది రోజుల్లోనే ఆ కొత్త భవనాల లోకి గురుకుల పాఠశాల, కళాశాల ను తరలించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తెలియజేశారు.



## ప్రజల సొమ్ముతో ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తూ దురాఘతాలకు పాల్పడుతున్న బిజెపి :ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే

**విజయవాడ, ఆగస్టు 29, ప్రభాతవార్త:** సామాన్యుల రక్తాన్ని, చెమటను పణంగా పెట్టి సంపాదించి పన్నుల రూపంలో ప్రభుత్వానికి జమ చేస్తున్న సొమ్మును నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం బిజెపికి సన్నిహితులు మిత్రులైన బిలియనీర్ల రుణాలను చెల్లించడానికి వెచ్చిస్తూ దురాఘాతాలకు పాల్పడుతోందని అమ్ ఆద్మీ పార్టీ ఆంధ్రప్రదేశ్ ఆరోపించింది. సోమవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో ఆ పార్టీ నేత ఆంధ్రప్రదేశ్ స్టేట్‌ఎడ్వైజర్ పోతిన వెంకట రామారావు మాట్లాడుతూ చాలా రాష్ట్రాల్లో ప్రజల డబ్బుతో ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ఆయా ప్రభుత్వాలను అస్థిరం చేస్తోందని ఆరోపించారు. గోవా, కర్నాటక, మహారాష్ట్ర, కర్ణాటక, అస్సాం, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, బీహార్, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాలయ వంటి రాష్ట్రాల్లో ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలను పడగొట్టి ప్రజల సొమ్మును అక్రమంగా వినియోగించి కొనుగోలు చేసిన ఎమ్మెల్యేలతో ప్రభుత్వాలను పడగొడుతోందని తీవ్రంగా మండిపడ్డారు. ఇప్పటివరకు ఒకో ్క ఎమ్మెల్యే కొనుగోలుకు రు.20 కోట్ల వంతున సుమారు రు.5,500 కోట్లను ఈ అక్రమానికి వాడారన్నారు. అలాగే ఢిల్లీలో ప్రజలెన్నుకున్న ఆప్ పార్టీని గద్దె దించడానికి అక్రమ రీతిలో రు.800 కోట్లను అక్రమంగ వినియోగించడానికి తెగబడుతోందన్నారు. అమ్ ఆద్మీ పార్టీ అధినేత క్రేజీవాల్ ప్రధాని అవినీతిపై సంధించిన ప్రశ్నలకు మోదీ వెంటనే బదులివ్వాలన్నారు.

బడా పారిశ్రామిక వేత్తలకు రు.10.72 లక్షల కోట్లను రుణమాఫీ చేసి వారి ద్వారా చెక్కుల రూపంలో విరాళాలు అందుకున్నారన్నారని ఆరోపించారు. పార్టీకోసం విరాళమిచ్చిన వారిపై ఆయా విరాళాలపై మోదీ ప్రభుత్వానికి దమ్ముంటే వెంటనే ఇడి, సిబిఐ ద్వారా విచారణ చేపడితే నిజాలు నిగ్గుతేలుతాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ నేతలు ఫణిరాజు, బీజాపూర్ శ్యామ్ కందుల పరమేశ్వరరావు పాల్గొన్నారు.

# 'తెలుగు భాష కీర్తి శాశ్వతమైనది'



ఏపీయూడబ్ల్యూజే సభ్యత్వ నమోదుకు సెప్టెంబరు 5 గడువు

జిల్లా కన్వీనింగ్ కమిటీ నిర్ణయం**తిరుపతి (విద్య), ఆగస్టు 29, ప్రభాతవార్త:** తెలుగు భాష గొప్పతనం బ్రౌన్ వంటి ఆంగ్ల కవులు చేతే కీర్తింపబడినది తెలుగు మహోన్నతమైన భాష దేశభాషలందు తెలుగు లెస్సా అని సాక్షాత్తు శ్రీకృష్ణదేవరాయుల చేతే కీర్తింపబడినటువంటి భాష, ప్రపంచ భాషలలో అన్నిటికన్నా మధురమైంది సులభ సరళి కలిసి పండిత పామరులకు సైతం ఆచరణీయమైన అనుసరణీయమైన భాష తెలుగు భాష తెలుగు భాష చారిత్రాత్మకమైనది 3 వేల సంవత్సరాల గని కీర్తి కలిగి నిత్య నూతనమైన తెలుగు భాషను అందరూ ఆదరించాలి అనుసరించాలి శ్రీకృష్ణదేవరాయల పరిపాలన కాలంలో సంక్లిష్టమైన సంస్కృతి భాషలో గల రామాయణం మహాకావ్యాన్ని తెలుగులో అనువదించి సామాన్యులకు సైతం రామాలయంలోని ఔన్నత్యాన్ని తెలియజేసిన సాహితీ మణిదీపం సామాజిక విప్లవకారిణి కవిత్రి మొల్లమాంబ అని రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు తెలిపారు. ఈ సందర్భంగా తల్లి లాంటి తెలుగు భాషని విస్మరించుట తగదని మాతృభాషతో పాటు ఇతర భాషలు నేర్చుకోవడంలో తప్పు లేదని పూర్తిగి తెలుగు భాషను కనుమరుగు చేసే ప్రక్రియ ఎప్పటికీ ఎవరికీ మంచిది కాదని కాలగర్భంలో కలిసిపోతున్న తెలుగు సంస్కృతి భాష ఔన్నత్యాన్ని ప్రతి తెలుగు వాడుతెలుగు పునర్ వైభవానికి కృషి చేయాలని గోపాల్ హితవు పలికారు. కవిత్రి మల్ల విగ్రహ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు బివి కేశవులు మాట్లాడుతూ 16వ శతాబ్ధంలోనే కవిత్రి మొల్లమాంబ తెలుగు భాష ఆచరణకు శ్రీకారం చుట్టిందని ఆమెను ఆదర్శంగా తీసుకుని సమాజం తెలుగు ఘన కీర్తిని నిలపాలని తెలిపారు. ఈ కార్యక్రమంతో తెలుగు సాహిత్యవేతలు కుప్పం సుబ్రమణ్యం, నీలం బాలాజీ , నిడదల రమణప్ప, రోశయ్య, కృష్ణమూర్తి, ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లయ్య, ప్రముఖ జర్నలిస్టు ద్వారకనాథ్, ఉపాధ్యాయులు విద్యార్థి, యువజన నాయకులు పొన్నా విజయ్ మురళి, సందీప్, హేమంత్, సురేష్, భాను కుమార్, విద్యార్థులు, భాష అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## శ్మశాన వాటికల్లో నవరత్నాల కింద ఇంటిస్థలాలను కేటాయించడంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు స్టే

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** క్రైస్తవ స్మశాన వాటికల్లో నవరత్నాల కింద ఇంటిస్దలాలను కేటాయించడంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు స్టేని విధించింది.క్రైస్తవ స్మశాన వాటికల్లో రైతు భరోసా కేంద్రాలను గాని,ఇళ్ళనుగాని నిర్మించవద్దని ఆదేశించింది.తూర్పుగోదావరి జిల్లా కపిలేశ్వరపురం మండలం కాలేరు గ్రామంలో క్రైస్తవుల స్మశాన వాటికకు నిర్దేశించిన స్దలాన్ని ఇంటి స్దలాలకు కేటాయించడంపై పెయ్యల యాకోబ్ హైకోర్టును ఆశ్రయించారు.తమ గ్రామంలో స్మశాన వాటికను జగనన్న కాలనీ నిర్మాణానికి కేటాయించారని,రైతు భరోసా కేంద్రాన్ని నిర్మిస్తున్నారని ఫిర్యాదులో ఆరోపించారు,దీనివలన క్రైస్తవులకు స్మశాన వాటిక లేకుండా పోతుందని తెలిపారు.ఈ కేసును సోమవారం హైకోర్టు విచారించింది.యాకోబు తరపున ఈ కేసును న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ వాదించారు. క్రైస్తవుల స్మశాన వాటికను ఇంటి స్దలాలు, రైతు భరోసా కేంద్రం నిర్మాణానికి ఎలా కేటాయిస్తారని జడ శ్రావణ్‌కుమార్ ఫిర్యాది తరపున హైకోర్టులో తన వాదనల సందర్భంగా ప్రశ్నించారు.శ్రావణ్ వాదనలతో హైకోర్టు ఏకీభవించింది.క్రైస్తవ స్మశాన వాటికల్లో రైతు భరోసా కేంద్రాలను గాని,జగనన్న ఇళ్ళ నిరా ్మణం చేపట్టవద్దని ఆదేశించింది.

## సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ కార్యదర్శిగా బండి వెంకటేశ్వరరావు నియామకం

**ప్రభాతవార్త-ఏలూరు** సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శిగా బండి వెంకటేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నెల 26,27,28 తేదీల్లో విశాఖపట్నంలో జరిగిన సిపిఐ 27వ రాష్ట్ర మహాసభల్లో సిపిఐ రాష్ట్ర కమిటీ ఈ మేరకు ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు బండి వెంకటేశ్వరరావు తెలిపారు. 1979వ సంవత్సరంలో తణుకు పట్టణంలో అఃల భారత విద్యార్థి సమాఖ్యలో సాధారణ సభ్యునిగా చేరిన వెంకటేశ్వరరావు తదనంతరం ఏఐఎస్ఎఫ్ తణుకు పట్టణ సహాయ కార్యదర్శిగా, కార్యదర్శిగా, జిల్లా సహాయ కార్యదర్శిగా, జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నిర్విరామంగా 13 సంవత్సరాలు పనిచేశారు. అనంతరం 1992వ సంవత్సరంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికై 1998 వరకు పనిచేసి సిపిఐ ఏలూరు తాలూకా కార్యదర్శిగా ఎన్నికై 2006వ సంవత్సరం వరకు పనిచేసి తర్వాత ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిగా ఎంపికై 2013వ సంవత్సరం వరకు పనిచేశారు. తర్వాత రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, 2014 నుండి బికెయంయు జాతీయ సమితి సభ్యులుగా 2017వ సంవత్సరం

నుండి జాతీయ కార్యవర్గ సభ్యులుగా పనిచేస్తూ 2018వ సంవత్సరం నుండి ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్నారు. ఈ తరుణంలో బండి వెంకటేశ్వరరావును కంట్రోల్ కమీషన్ సభ్యులుగా నియమించడం పట్ల సిపిఐ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.

# సెప్టెంబరు 5 వరకు ఎపియూడబ్ల్యూజె సభ్యత్వ నమోదుకు గడువు: జిల్లా కన్వీనింగ్ కమిటీ నిర్ణయం

**తాడేపల్లిగూడెం,ఆగస్టు29,ప్రభాతవార్త:** పశ్చిమగోదావరి జిల్లాలో సభ్యత్వ నమోదు సెప్టెంబర్ 5 లోగా పూర్తి చేయాలని ఏపీయూడబ్ల్యూజే జిల్లా కన్వీనింగ్ కమిటీ విజ్ఞప్తి చేసింది. కన్వీనింగ్ కమిటీ సమావేశం తాడేపల్లిగూడెం సిపాయిపేట భవన నిర్మాణ కార్మిక సంగం కార్యాలయంలో కన్వీనరు గజపతి వరప్రసాద్ అధ్యక్షతన జరిగింది. పశ్చిమగోదావరి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి మంచి స్పందన లభించిందని, ఇప్పటివరకూ యూనియన్ లో 300 మంది సభ్యులుగా చేరారని కన్వీనర్ గజపతి వరప్రసాద్ తెలిపారు. ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యుడు డి.సోమసుందర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ తలపెట్టిన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. జిల్లాలో సంఘాన్ని పటిష్టం చేయడానికి కృషి చేయాలని కమిటీ సభ్యులను కోరారు. సమావేశంలో కొడమంచిలి కృష్ణ, బెల్లంకొండ బుచ్చిబాబు, ముత్యాల శ్రీనివాస్, పి.టి.వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి గిరిజాపతి తదితరులు మాట్లాడారు. సభ్యత్వ పునరుద్ధరణకు సెప్టెంబరు 5వ తేదీ తుది గడువుగా కమిటీ నిర్ధారించింది. జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యుల్లో ఎవరికైనా సభ్యత్వం చెల్లించే వెసులుబాటు కల్పిస్తూ సమావేశం నిర్ణయించింది. కన్వీనింగ్ కమిటీ సభ్యులు వి.ఎన్.సాయిబాబు, టి.అయ్యప్ప, టి.ఇజ్రాయేల్, పి.ఎన్.త్రినాథ్, కె.వి.వి.తాతారావు, సి.హెచ్.బంగార్రావు, యడ్లపల్లి మురళీ, బి.ఆర్.కోటేశ్వరరావు, యడ్లపల్లి శ్రీనివాస్ లు తమ అభిప్రాయాలను ఫోన్ ద్వారా తెలియజేశారు.

## రామాపురం ఎస్.బి.ఐలో నకిలి బంగారంతో రూ.55.15 లక్షలకు కుచ్చుటోపి

### వెలుగులోకి వస్తున్న నకిలీ బంగారం వ్యవహారం - ఆందోళనలో బ్యాంక్ వినియోగదారులు

**రామాపురం, ఆగస్టు 29ప్రభాతవార్త:** రామాపురం ఎస్బీఐలో నకిలీ బంగారం పెట్టి రూ.55. 15 లక్షల రూపాయలు, స్లిప్‌లులో కూడా నగదు కాజేసినట్లు సమాచారం రావడంతో ఎస్బీఐ బ్యాంకు నందు క్యాషియర్‌గా పనిచేస్తున్న రవికుమార్‌ను బ్యాంకు అధికారులు వారం రోజుల క్రితే సస్పెండ్ చేసినట్లు తెలుస్తోంది. రామాపురం ఎస్బీఐ బ్యాంకు నందు ఇంకా ఎంత నగదు కాజేసింది కూడా విచారణ చేస్తున్నట్లు తెలిసింది. పలు గ్రామాలకు చెందిన బ్యాంక్ కస్టమర్లు బ్యాంకులలో అమౌంట్ జమచేయాలన్న బంగారు తాకట్టు పెట్టాలన్న భయబ్రాంతులకు గురవుతున్నా మని పలువురు కస్టమర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారం అంతా బ్యాంక్ క్యాషియర్ రవికుమార్ గోల్‌మాల్ చేసినట్టు సమాచారం ఉన్నట్లు తెలుస్తోంది. బ్యాంకు కస్టమర్ నుంచి సమాచారం వచ్చింది. ఈ నకిలీ బంగారు వ్యవహా రంపై బ్యాంకు నందు గత 15 రోజుల నుంచి అధికారులు విచారిస్తున్నట్లు తెలిసింది. బ్యాంకు నందు డబ్బు పెట్టాల న్న, తీసుకోవాలన్న బ్యాంకు కస్టమర్లు భయబ్రాంతులకు గురవుతున్నారు. ఈ విషయంపై బ్యాంకు అధికారులు విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. రామాపురం మండలం గంగనేరుకు చెందిన అబ్దుల్ సలాం సంవత్సరం క్రితం బంగారు తాకట్టు పెట్టి రూ. 3 లక్షల 30 వేలు తీసుకొని ఈ జూలై 13న లక్ష రూపాయలు తమ అకౌంట్‌లో అప్పు లో జమ చేయాలని క్యాషియర్ రవికుమార్ వద్దకు వెళ్లగా ఆయన సొంత అకౌంట్‌లోకి ఈ వినియోగదారులు ఇచ్చిన లక్ష రూపాయలు జమ చేసుకున్నారని సోమవారం బ్యాంకు వచ్చి మిగిలిన రూ.2.30 లక్షలు చెల్లించి తమ బంగారు తీసుకొని పోవాలని సోమవారం బ్యాంకు వచ్చారు. అయితే క్యాషియర్ సొంత కౌంట్‌లో లక్ష రూపాయలు జమ చేసుకు న్నారని లబ్దిదారుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవ హారం 15 రోజుల నుంచి బా ్యంకులో సంబంధిత అధికా రులు విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. బ్యాంకు నందు అత్యవసర పరిస్థితుల్లో బ్యాంకు నందు బంగారు తాకట్టు పెట్టుకొని రుణాల కోసం వెళ్లిన బ్యాంకు అధికారులు నిరా కరిస్తున్నట్లు బ్యాంకు కస్టమర్లు తెలుపుతున్నారు. ఇప్పటికే బ్యాంకు నందు దాచుకున్న బంగారు విడిపించుకోవాలని కస్టమర్లు బా ్యంకు చుట్టూ తిరుగుతున్నారు. మా బంగారు మాకు ఇవ్వండంటూ బ్యాంకు అధికారులను కోరుతున్నారు. ఈ విషయంపై ఎస్బీఐ మేనేజర్ నాగ సుబ్రమణ్యం నందు నకిలీ బంగారంతో క్యాషియర్ రవికుమార్ నగదు మోసం చేసినట్లు సమాచారం.

# కరుణాకర్ మృతికి కారకులైన జగదీశ్వరరెడ్డి, సురేష్‌లను అరెస్ట్ చేయాలి

## ఎస్సీ కమిషన్ రాష్ట్ర చైర్మన్ విక్టర్ ప్రసాద్

**నెల్లూరు (కావలి), ఆగస్టు 29 ప్రభాతవార్త:** రాజకీయ వత్తిళ్లకు పోలీసులు లొంగకుండా దళిత యువకుడు దుగ్గిరాల కరుణాకర్ మృతికి కారకులైన కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, సురేష్‌రెడ్డిలను వెంటనే అరెస్ట్ చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారూమూడి విక్టర్ ప్రసాద్ పోలీసులను ఆదేశించారు. సోమవారం కావలి పట్టణం ముసునూరులోని కరుణాకర్ కుటుంబాన్ని ఎస్సీ కమీషన్ చైర్మన్ ప్రసాద్ పరామర్శించారు. కుటుంబ సభ్యుల్ని ఓదార్చారు. ఆత్మహత్యకు గల కారణాల్ని మృతుడు భార్య, కుటుంబ సభ్యుల్ని అడిగి తెలుసుకున్నారు. కరుణాకర్ మృతి బాధాకరమన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. దళిత యువకుడు కరుణాకర్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. కరుణాకర్ ఆత్మహత్యకు కారకులైన కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, సురేష్‌రెడ్డిలను వెంటనే అరెస్ట్ చేయాలని పోలీసుల్ని హెచ్చరించారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి చట్టం కింద అన్ని వసతుల్ని, వనరుల్ని ఈ కుటుంబానికి కల్పిస్తామన్నారు. పట్టణంలో అనువైన ప్రదేశంలో ఇంటి స్థలాన్ని కేటాయించాలని రెవెన్యూ అధికారుల్ని ఆదేశించారు. మృతుడు ఇద్దరు ఆడపిల్లలకు ఉచితంగా పూర్తి స్థాయిలో విద్యనందిస్తామన్నారు. ఎటువంటి రాజకీయాలకు తావులేకుండా అధికారులు పనిచేయాలన్నారు. ఈ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలన్నారు. రాష్ట్ర దళిత నేత దాసరి బాలకృష్ణ, కందల గిరిబాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు సువర్ణరాజు, పాడేటి థామస్, చిట్టేటి చంద్రయ్య, వివిధ దళిత సంఘాల నేతలు, విద్యార్థులు, అంబేద్కర్‌వాదులు తరలివచ్చి పాల్గొన్నారు.





## దమ రైల్వే స్పోర్ట్స్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవాలు

**హైదరాబాద్ ఆగస్టు 29 ప్రభాతవార్త :** దక్షిణ మధ్య రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని వారం రోజుల పాటు నిర్వహించింది.

ముగింపు వేడుకలు సోమవారం నాడు సికింద్రాబాద్ రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన ముగింపు వేడుకలకు దమరైల్వే జిఎం ఇంఛార్జి అరుణ్ కుమార్ జైన్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కాగా హాకీ ఫుట్ బాల్ వాలీబాల్ బాస్కెట్ బాల్ పోటీలను ఈ పోటీలలో నిర్వహించారు.

### అప్పన్నపాలెంలో ఉన్మాది దారుణం : గర్భిణి హత్య

**వార్త బ్యూరో కాకినాడ,అగష్టు 29, ప్రభాతవార్త** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం అప్పన్నపాలెం గ్రామంలో సోమవారం దారుణం జరిగింది. ఉన్మాది నిండు గర్ ్భణీని అత్యంత దారుణంగా చాకుతో పొడిచి హత్య చేసి పరారైనట్లు ప్రత్తిపాడు సిఐ కిషోర్‌బాబు తెలిపారు. సిఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి జిల్లా రాజవొమ్మంగి గ్రామానికి చెందిన ఎ.నూకరత్నం ఏలేశ్వరం మండలం అప్పన్నపాలెం గ్రామానికి చెంది గిరిజనుడు అయిన దూసరి వెంకటరమణ (32)తో ఐదేళ్ళ క్రితం వివాహం అయ్యి నాలుగేళ్ళ బాబు ఉన్నాడు. ప్రస్తుతం గర్భిణీ అయిన నూకరత్నం (26)ను అదే గ్రామానికి చెందిన పిల్లి ధర్మరాజు చాలా కాలంగా వేదిస్తున్నాడు. సోమవారం తుని సమీప వెంకటాపురం గ్రామంలో జరిగిన దిన కార్యక్రమానికి నూకరత్నం భర్తతో బాటు కుటుంబీకులు వెళ్ళారు.





## టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి రాక నేడు

ప్రభాతవార్త, విశాఖపట్నం

ఉమ్మడి విశాఖ జిల్లాల పరిశీలకులు, టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి మంగళ వారం విశాఖ రానున్నారు. మధ్యాహ్నం 12.30 నిమిషాలకు విమానాశ్రయం చేరుకుంటారు. అనంతరం ఆయన పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటారు.

## సజ్జల రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన దేవన్‌రెడ్డి, భోగాది సన్ని



అల్లిపురం, ఆగస్టు 29, ప్రభాతవార్త

ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని సోమ వారం గాజువాక నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి తిప్పలదేవన్‌రెడ్డి, భోగాది సన్నీలు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. గాజువాకలో జరుగుతున్న గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం గాజువాకలో వస్తున్న స్పందనను సజ్జల రామకృష్ణారెడ్డికి వివరించారు.



# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లిఖార్జున

విశాఖపట్నం, ఆగస్టు 29,ప్రభాతవార్త

దేశంలో ఎన్ని భాషలు వాడుకలో ఉన్న తెలుగు భాష తియ్యదనం కలిగిన భాష అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున అన్నారు. సోమవారం ఉడా చిల్డ్రన్స్ థియేటర్‌లో తెలుగు భాషా దినోత్సవం రాష్ట్ర స్థాయి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాల్డుతూ తెలుగు భాషా సాహిత్యాన్ని సరళీకరించి, తెలుగుభాష తీయదనాన్ని సామాన్యునికి చేరేలా కృషి చేసిన మహోన్నత వ్యక్తి గిడుగు రామ్మూర్తి పంతులు అన్నారు. తెలుగు భాష సంస్కర్తల్లో అగ్రగణ్యులుగా నిలిచిన వ్యక్తి గిడుగు రామ్మూర్తి పంతులు అన్నారు. పాఠశాలల్లో , విద్యాలయాల్లో చదువుకునే విద్యార్థులకు అయిదు నిమిషాల పాటు ఇంగ్లీషు పదాలు ఉపయోగించకుండా మాట్లాడటం, రాయడం వంటి కాంపిటేషన్స్ నిర్వహించాలన్నారు. ప్రజలు సందర్శించే ప్రదేశాల్లో తెలుగులో హోర్డింగులు ఏర్పాటు చేస్తామనా న్నరు. ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగు భాష అమలు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. తెలుగు అధికార భాష సంఘం అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ గ్రాంథిక భాష నుంచి సంకెళ్లు విడిపించి తెలుగు భాష సామాన్య ప్రజలకు అర్థమయే రీతిలో వాడుకలో తీసుకురావడానికి కృషిచేసిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి పంతులు అన్నారన్నారు. ఆయన జయంతిరోజున తెలుగు భాష దినోత్సవం జరుపుకోవడం గర్వకారణమన్నారు. మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతదేశంలో హిందీ తర్వాత తెలుగు భాష చరిత్ర కలిగిన భాష అన్నారు. ఎంతో మంది కవులు, కళాకారులు, తెలుగు భాష అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఇతర భాషలు ఎన్ని నేర్చుకున్నా, తెలుగు భాష కమనీయ తియ్యదనం మర్చిపోకూడదన్నారు. గిడుగు రామ్మూర్తి పంతులు ముని మనువడు గిడుగు నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రాంధిక భాషలో విద్యనభ్యసించనచో సామాన్య ప్రజలకు అర్థంకాదని, పామరులకు సైతం అర్థమయ్యే రీతిలో వాడుకలోకి తెలుగు భాష తీసుకురావడానికి గిడుగు-పిడుగు సవళీకృతం కాగలిగరన్నారు. గ్రామీణ ప్రాంతాలు ఉన్నంతకాలం తెలుగు భాష ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముందు జ్యోతి ప్రజల్వలన చేసిన అనంతరం గిడుగు రామ్మూర్తి పంతులు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. చివరగా రాష్ట్ర స్థాయి లో తెలుగు భాష అభివృద్ధికి కృషి చేసిన 44 మంది మహనీయులను సత్కరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆలరించాయి. ఈ కార్యక్రమంలో ఎయు వైస్‌ఛాన్సలర్ ప్రసాదరావు, వుడా చైరపర్సన్ అక్కరమాని విజయనిర్మల, జెడ్పీ చైర్‌పర్సన్ జె.సుభద్ర, ఎమ్మెల్సీ వరద కళ్యాణి, నెడ్‌క్యాప్ చైర్మన్ కెకె రాజు, పలు కార్పొరేషన్ చైర్మన్లు చొక్కాకుల లక్ష్మీ, మధుసూధననరావు, వంగపండు ఉష, కల్చరల్ డైరెక్టర్ మల్లిఖార్జునరావు,పలు శాఖల అధికార్లు పాల్గొన్నారు.



## రైతు సంక్షేమ పథకాలతో ఏఓబీలో గంజాయి సాగుకు స్వస్తి

### ఎంపి విజయసాయిరెడ్డి

ప్రభాతవార్త, విశాఖపట్నం



ఆంధ్ర-ఒడిశా సరిహద్దుల్లో దశాబ్దాల పాటు సాగిన గంజాయి సాగుకు ప్రభుత్వ చర్యలతో ఒ అడ్డుకట్ట పడిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా సోమవారం పలు అంశాలు వెల్లడించారు. రాష్ట్రంలోని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ గడిచిన మూడేళ్ళలో చేపట్టిన సంక్షేమాభివృద్ధి పథకాలు సత్ఫలితాలు ఇచ్చాయి. రైతాంగపరంగా అమలు చేస్తున్న పథకాలన్నీ గిరిజనుల దరికి తీసుకెళ్ళడంతో వారు సగర్వంగా తలెత్తుకుని జీవించే పరిస్థితులు నెలకొన్నాయి. గంజాయి సాగుకు అలవాటుపడ్డ వారు సైతం ఇప్పుడు సాంప్రదాయ పంటలతో సిరులు పండిస్తున్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం గిరిజన రైతులకు 2.5 లక్షల ఎకరాలకు ఆర్ఓఎఫ్ఆర్ టికెటి పట్టాలు అందించిందని అన్నారు.

**కులమతాల మధ్య కుంపటి రాజేస్తున్న విపక్షాలు..**

కులం, మతం, దేవుళ్ళ పేరుతో తప్పుడు ప్రచారం చేస్తూ రాష్ట్రంలో కులమతాల మధ్య కుంపటి రాజేయ్యాలనుకుంటే జనం అసహ్యించుకుంటారని విజయసాయిరెడ్డి అన్నారు. ప్రజలు కలిసిమెలిసి సంతోషంగా ఉంటే విపక్షాలు ఓర్వలేకపోవడం బాధాకరమని అన్నారు.

**ట్రాన్స్ జెండర్‌కు వైద్య సదుపాయాలు..**

అయుష్మాన్ భారత్-సీఎం జన్ ఆరోగ్య యోజన పథకం కింద ట్రాన్స్ జెండర్‌కు వైద్య సదుపాయాలు కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చొరవ సామాజిక న్యాయానికి అద్దం పడుతోందని అన్నారు. ట్రాన్స్ జెండర్ వ్యక్తులు సరైన వైద్య సదుపాయాలు పొందడంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ తాజా నిర్ణయంతో వారి సమస్యలకు శాశ్వతంగా చెక్ పడిందని అన్నారు.

## బస్సెక్కిన మేయర్ గొలగాని



విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త

కాలుష్య నియంత్రణపై అందరిలోనూ చైతన్యం కల్పించేందుకు మేయర్ గొలగాని హరి వెంకటకుమారి సోమవారం ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ప్రతి సోమవారం యాథావిధిగా తన క్యాంపు కార్యాలయం నుంచి ఆర్టీసీ బస్టాప్ వరకు నడుచుకుంటూ వచ్చారు. అనంతరం సిటీ బస్సులో ప్రయాణించి సమీపంలోని జీవీఎంసీ ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. ఆ తరువాత గ్రీవెన్స్‌లో కమిషనర్‌తో కలిపి పాల్గొని వినతులు స్వీకరించారు. వారానికి ఒక్కరోజైనా అందరూ తమ సొంత వాహనాల్ని వదిలి ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా మేయర్ విజ్ఞప్తి చేశారు.

## చీపురుపట్టిన జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ లక్ష్మీశ



విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త

రోడ్డు మధ్యభాగంలో ఉన్న చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మీశ ప్రజారోగ్యపు అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన జోన్-3 పరిధి 18వ వార్డు పరిధిలోని ఎంవీపీ సెక్టార్-6లో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ రోడ్డు మధ్యభాగంలో పారిశుధ్యం నిర్వహించే విధానం బాగోలేదని, ఏ విధంగా మిగతా11లో

## జోరందుకున్న బూడి ఇంటింటి ప్రచారం

### నీరాజనాలు పలుకుతున్న ప్రజానీకం



మాడుగుల, ఆగస్టు 29 ప్రభాతవార్త



రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారం జోరు అందుకుంది. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన కె.కోటపాడు మండలంలో గ్రామ, గ్రామన విస్తృతంగా మిగతా11లో

## అమ్మ లాంటి తెలుగు భాష అని మరవద్దు

### నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి



విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త

అమ్మలాంటి తెలుగు భాషని మరువరాదని నగర మేయర్ గొలగాని హరి వె oకటకుమారి స్పష్టంచేశారు. తెలుగు భాషా దినోత్సవం, తెలుగు భాష కొరకు విశేష కృషిచేసిన గిడుగు వెంకట రామ్మూర్తి 159 జయంతి సందర్భంగా సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీశతో కలిసి ఆయనకు మేయర్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ గొలగాని హరి వెంకటకుమారి మాట్లాడుతూ మిగతా11లో

## ఏపీ బాస్కెట్ బాల్ అసోసియేషన్ (ఏపీబీఏ) చైర్మన్‌గా ఎంపి విజయసాయిరెడ్డి



11లో

## రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన రూ. 32 కోట్లతో కశింకోట -బంగారు మెట్ట రోడ్డు విస్తరణ



అనకాపల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త

అనకాపల్లి మండలం బిఆర్‌టి కాలనీలో కశింకోట నుంచి బంగారుమెట్ట వేళ్ళే రోడ్డు విస్తరణ పనులకు మంత్రి గుడివాడ అమర్నాథ్ సోమవారం శంకుస్థాపన చేశారు సుమారు 32 కోట్ల రూపాయల వ్యయంతో ఈ రోడ్డు నిర్మణ పనులు చేపడుతున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు. వీలైనంత త్వరగా ఈ రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసి రోడ్డును ప్రజలకు మిగతా11లో



## రైతు సంక్షేమ పథకాలతో ఏఓబీలో గంజాయి సాగుకు స్వస్తి

### ఎంపి విజయ సాయిరెడ్డి

ప్రభాతవార్త, విశాఖపట్నం

ఆంధ్ర-ఒడిశా సరిహద్దుల్లో దశాబ్దాల పాటు సాగిన గంజాయి సాగుకు ప్రభుత్వ చర్యలతో ఒ అడ్డుకట్ట పడిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా సోమవారం పలు అంశాలు వెల్లడించారు. రాష్ట్రంలోని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ గడిచిన మూడేళ్ళలో చేపట్టిన సంక్షేమాభివృద్ధి పథకాలు సత్ఫలితాలు ఇచ్చాయి. రైతాంగపరంగా అమలు చేస్తున్న పథకాలన్నీ గిరిజనుల దరికి తీసుకెళ్ళడంతో వారు సగర్వంగా తలెత్తుకుని జీవించే పరిస్థితులు నెలకొన్నాయి. గంజాయి సాగుకు అలవాటుపడ్డ వారు సైతం ఇప్పుడు సాంప్రదాయ పంటలతో సిరులు పండిస్తున్నారు. జగన్మోహన్‌రెడ్డి మిగతా11లో

## సి.ఎం.ఆర్. ఆధ్వర్యంలో మట్టి, విత్తనాలతో తయారుచేసిన వినాయక విగ్రహాల పంపిణీ

అల్లిపురం, ఆగస్టు 29, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణ మరియు పచ్చదనం స్ఫూర్తిగా సిఎంఆర్ ఆధ్వర్యంలో మట్టి మరియు విత్తనాలతో తయారు చేసిన వినాయక ప్రతిమలను సిఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ మద్దిలపాలెం, సిఎంఆర్ మిగతా11లో







## ముత్తంశెట్టికి ధన్యవాదాలు తెలిపిన కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ కార్యాచరణ వర్గం

అల్లిపురం, ఆగస్టు 29, ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావుకి సోమవారం కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ కార్యాచరణ వర్గం ధన్యవాదలు తెలిపారు. సింహాచలం అడివివరంలో జరిగిన కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఎన్నికల్లో వైసీపీ పార్టీ ప్యానల్ ఏకగ్రీవంగా గెలుపొందడం జరిగింది. సోమవారం నూతనంగా ఎన్నికైన అడివివరం సొసైటీ అధ్యక్షులు కర్రి అప్పలస్వామి, ఉపాధ్యక్షులు బంటుబిల్లి మహేష్ డైరెక్టర్‌లు బోరప్రసాద్‌రెడ్డి, కొలుసు గురునాదరావు లండ రమణ, మజ్జి ధర్మరాజు, ఆకుల నాగరాజు, గేదెల కృష్ణంనాయుడు, పాలూరి సూరిబాబు కోరాడ ఈశ్వరరావు, రామకృష్ణ పొలవరపు రాజా కుమారి లు విశాఖ జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షులు భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులైన ముత్తంశెట్టి శ్రీనివాసరావు ని ఆయన గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించి ధన్యవాదాలు తెలిపడం జరిగింది. ఈకార్యక్రమంలో కో ఆప్సన్ బెహరా భాస్కరరావు, కొలుసు ఈశ్వరరావు, గంటల్ల కిరణ్‌బాబు లండా శ్రీను, పీతల అప్పలరావజు కర్రి సత్తిబాబు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలు ప్రాంతాలకు భారీ వర్ష సూచన

విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త

రాష్ట్రంలో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. తూర్పు విదర్భనుంచి దక్షిణ కోస్తాంధ్ర వరకు ఉత్తర -దక్షిణ ద్రోణి కొనసాగుతోందని వాతా వరణ శాఖ వెల్లడించింది. సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తు వరకు ఇదీ విస్తరించి ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. దీని ప్రభావంతో మంగళవారం శ్రీకాకుళం, విజయ నగరం, విశాఖపట్నం, పశ్చిమగోదావరి, కృష్ణా, నెల్లూరు ఉమ్మడి జిలా ్లలతో పాటు రాయలసీమలో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు, అక్కడక్కడ భారీ వర్షాలు కురస్తాయని విశాఖ వాతావరణ శాఖ తెలిపింది. పలు చోట్ల ఉరుములు, మెరుపులు కూడా సంభవిస్తాయి. బుధవారం నుంచి వర్షాలు తగ్గుముఖం పడనున్నాయని వాతావరణ శాఖ పేర్కొంది.

## గిడుగు జన్మదిన వేడుకలు

పాయకరావుపేట రూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త



పాయకరావుపేట తెలుగు భాషాది నోత్సవం సంధర్భంగా శ్రీప్రకాష్ విద్యాసం స్థలనందు గిడుగువెంకట రామ మూర్తి జన్మదిన వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహిం చారు. ఈసం ధర్భంగాఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు సాహితీ వేత్తసుం కరణ జమునకిషోర్ మాట్లాడుతూ తెలుగును వ్యవహా రభాషగా తీర్చిదిద్దడానికి గిడుగువారి సేవలు ఎంతో ఉన్నతమైనవని ప్రతిఒక్కరూ మాతృభాషపైన పట్టుసాధించాలనిమాతృభాషలో విద్యను అభ్యసించడం ద్వారా ఇతరభాషల పట్ల అవగాహన కల్పించుకోవచ్చని తెలియచేసారు. జాతీయక్రీడాదినోత్సవం పురస్కరించుకున్స్ సెస్‌డిగ్రీకళాశాల ప్రిన్సిఫాల్ డాక్టర్ కెవీరాజు మాట్లాడుతూ మానశికఉల్లాసానికి శారీరకవ్యాయామానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయనిప్రతిఒక్కరూ క్రీడలకు రోజుసమయం కేటాయించాలని క్రీడల్లో పాల్గొనాలని తెలియచేసారు. అదేవిధంగా మేజర్‌ధ్యాన్‌చంద్ కృషిని ఎంతగానో కొనియాడారు. ఈసంధర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. ప్రిన్సిఫాల్‌మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ అపర్ణ, డివిశ్రీనివాస్, సత్యవర్ధని, తెలుగుభాషా ఉపాధ్యాయులు అలాగే వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వంగవీటిరాధా రంగా మిత్రమండలి

### నియోజకవర్గ అధ్యక్షుడిగా జగతా శ్రీనివాస్



పాయకరావుపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త

వంగవీటిరాధా రంగా మిత్రమండలి పాయ కరావుపేట నియోజకవర్గ అధ్యక్షుడిగా పట్టణ ప్రాంతానికిచెందిన జగతాశ్రీనివాస్ నియమి తులయ్యారు. ఈమేరకు రాధారంగా మిత్ర మండలి రాష్ట్రఅధ్యక్షులు వంగవీటి నరేంద్ర జగతాశ్రీనివాస్‌కు నియామ కపత్రం అందచేసారు. పేదబడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి వంగవీటిమోహనరంగా ఆశయాలను ప్రజల్లోనికితీసుకువెళ్ళి రంగా ఆశయసాధనకు కృషిచేస్తానని వంగవీటిరాధా రంగా మిత్రమండలిని యోజకవర్గఅధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన జగతాశ్రీనివాస్ తెలియచేసారుఈకార్యక్రమంలో బీజేపీరాష్ట్రనేత తోటనగేష్, జనసేనపార్టీసీనియర్ నాయకులుగెడ్డంబుజ్జి,ధర్మ తదితరులు పాల్గొన్నార

## బీజేపీ చేపట్టబోయే ఆందోళనపై దిగొచ్చిన ప్రభుత్వం-రవిరాజు

నక్కపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త



వినాయక చవితివేడుకల ఆంక్షలపై తహశీల్దార్ కార్యాలయంలో నిరసనతెలియచేస్తూ వినతిపత్రాలు సమర్పించమని బీజేపీ రాష్ట్రపార్టీఅధ్యక్షుడు సోమువీర్రాజు బీజేపీశ్రేణులకు పిలుపు ఇచ్చారని దీంతో వినాయక మండలపాలకు ఎటువంటరుసుము చెల్లించనవ సరంలేదని బీజేపీ తలపెట్టిన ఆందోళనలపట్ల రాష్ట్రప్రభుత్వంచవితి వేడుకలపై తన ఆదేశాలను ఉపసంహరించుకున్నట్లు బీజేపీ కిసాన్‌మోర్చా ఉత్తరాంధ్రాజోనల్ ఇంచార్జి పాకలపాటిరవిరాజు తెలియచేసారు. సోమవారం ఈ సంధర్భంగా రవిరాజు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా వినాయకచవితి వేడుకల నిర్వహణపట్ల రాష్ట్రప్రభుత్వం ఆంక్షలు విధించడం పట్ల భక్తుల మనోభావాలను దెబ్బతీసినట్లేనని అన్నారు. ప్రభుత్వం తీరుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలియచెయ్యాలన్న బీజేపీ అధిష్టానం ఆదేశాలకు ప్రభుత్వం తన పద్దతి మార్చుకుందన్నారు. హిందూవ్యతిరేకవిధానాలకు నిరసనగాఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు బీజేపీ సిద్దపడిందన్నారు. బిజేపీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టబోయేఆందోళనపట్ల ప్రభుత్వం వినాయక మండలపాలకు ఎటువంటి రుసుము చెల్లించనవసరంలేదని దిగొచ్చినట్లు రవిరాజు తెలియజేశారు.

## గిడుగు వెంకటరామమూర్తి జయంతి



నక్కపల్లి, ఆగష్టు 29 ప్రభాతవార్త

తెలుగుదేశం అవతరించి తెలుగుభాషను ఉద్ధరించిన పుంబాన సరస్వతి తెలుగు భాషాదినోత్సవం జరుపుకుంటున్న గిడుగు వెంకటరామమూర్తి పంతులు ఒకరని గ్రంధాలయఅధికారి కెజనార్ధన్ కొనియా డారు. నక్కపల్లి మండలంలోని చినదొడ్డి గల్లు శాఖాగ్రంధాలయంలో సోమవారం గ్రంధాలయాధికారి కెజనార్ధన్ ఆధ్వర్యంలో గిడుగు వెంకటరామమూర్తి పంతులు జయంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గిడుగు చిత్రపటానికి గ్రంధాలయాధికారి జనార్ధన్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ గిడుగ1894లో వయోజనవిద్యను ప్రారంభించారన్నారు. 1919లో తెలుగుపేరుతో పత్రికనుస్థాపించారన్నారు. గిడుగుచేసిన భాషాసేవకు గుర్తింపుగా కైజర్-ఇ-హిందఅనేబంగారుపతకాన్ని 1933జనవరిలో ప్రభుత్వం బహుకరించిందన్నారు. గద్య చింతామణివాసావళి వంటి గ్రంధాన్ని గిడుగుకు కళాప్రపూర్ణ బిరుదు ఇచ్చి ఘనంగా సన్మా నించిందనిజనార్ధన్ వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయఅభివృద్ధి కమిటీచైర్మన్ ఎఅప్పలరాజు యూత్‌సభ్యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఒడ్డిమెట్టలో చవితినవరాత్రి మహోత్సవాలు

నక్కపల్లి, ఆగష్టు 29 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం ఒడ్డిమెట్టగ్రామంలో శ్రీలక్ష్మీగణపతిదేవస్థానంలో వినాయకచవితి నవరాత్రమహోత్సవాలు ఈనెల 31వతేదీనుండి వచ్చేనెల 8వతేదీవరకూ జరగనున్నట్లు ఆలయక మిటీ తెలియచేసారు. 31వతేదీన ఉదయం 5.30గంటలకు శ్రీస్వామివారి అభిషేకం, అష్టోత్తరం, పూజ అనంతరం దర్శనం, 1వతేదీ ఉదయం 8గంటలకు పంచామృతఅభిషేకం, విశేషఅర్చన, 2వతేదీ ఉదయం8గంటలకు సామూహికకుంకుమపూజలు, 3వతేదీ ఉదయం8గంటలకు శ్రీస్వామివార్కి అభిషేకం గరికపూజ,4వతేదీ ఉదయం 8గంటలకు సరస్వతీపూజ, 5వతేదీ ఉదయం 8గంటలకు బిల్వార్చన,6వతేదీ మంగళవారం ఉదయం 6గంటలనుండి బుధవారం ఉదయం 6గంటలవరకు ఏకాహం జరగనున్నట్లు తెలిపారు. 7వతేదీ ఉదయం 10గంటలకు శ్రీస్వామివారికళ్యాణం, 8వతేదీ ఉదయం 8గంటలకు శ్రీస్వామివార్కి ఊరేగింపులనంతరం ప్రసాదవితరణ జరగనున్నట్లు తెలిపారు.

## మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదిన వేడుకలు



నక్కపల్లి, ఆగష్టు 29 ప్రభాతవార్త

నక్కపల్లి హాకీక్రీడామైదానంలో ఘనంగా జాతీయక్రీడాదినోత్సవం బిఎస్‌హాకీక్లబ్ ఆధ్వర్యంలోజరిగింది. జాతీయ క్రీడాదినోత్సవం సం దర్భంగా మేజర్‌ధ్యాన్‌చంద్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిఎస్‌హాకీక్లబ్ అధ్యక్షులు చిన్నఅప్పారావు, హైస్కూలు పిడికుందురురాజు ధ్యాన్‌చంద్ చిత్రపటానికిపూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో వారు మాట్లాడుతూమేజర్‌ధ్యాన్‌చంద్ జీవితం ఆదర్శంగా తీసుకుని హాకీలో క్రీడాకారులు ఉన్నతస్థాయికిచేరాలని అన్నారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి కొల్నాటితాతాజీ, కోచ్‌రాంబాబు,రమణబాబు,రామచంద్రరావు, కొల్నాటినానాజీ, రంజిత్ పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

నక్కపల్లి, ఆగష్టు 29 ప్రభాతవార్త



జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల వేంపాడులో ప్రధానోపాధ్యాయులు కోడిశిలి వాసరావు ఆధ్వర్యంలో తెలుగుభాషా దినోత్సవం, అలాగే ధ్యాన్‌చంద్ పుట్టినరోజు సందర్భంగా జాతీయ క్రీడాదినోత్సవకార్యక్రమాలు ఆనందోత్సాహం మధ్య ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలుసాం స్కృతికకార్యక్రమాలు నిర్వహించారు. తెలుగుతల్లి వేషధారణ చేసిన రామలక్ష్మిసర్వజనానికి ఆకట్టుకుంది.గిడుగురామమ్మూర్తిపంతులు ఏకపాత్రాభినయంతో గిడుగురామమూర్తి వేషధారణ ఆకట్టుకుంది. ఈసందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు బివిగోపాలరావు, ఎంజయనాయక్, ఎంపోతురాజు, రమాలక్ష్మి, రత్నకళ, బిలక్ష్మికలు అభినందించారు.

## ఈ - పంటను నమోదు చేసుకోవాలి

నక్కపల్లి,ఆగస్టు29,ప్రభాతవార్త:



రైతుభరోసా కేంద్రాల వద్ద రైతులు ఈపంటను నమోదు చేసుకోవాలని వ్యవసాయాధికారి ఉమాప్రసాద్ రైతులకు సూచించారు. సోమవారం మండలంలోని కాగిత, గొడిచర్ల, చినదొడ్డి గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల వద్ద రైతులకు అవగాహన కల్పిస్తూ, ఈ - పంట నమోదుకు ఆధార్, పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంక్ అకౌంట్ ద్వారా నమోదు ద్వారారైతు భరోసా కేంద్రాల్లో నమోదు చేయించుకుంటే ప్రభుత్వం నుండి వచ్చే లబ్ధి చేకూరుతుందని ఉమాప్రసాద్ చెప్పారు. ప్రధానంగా రైతులు ఈ నెలాఖరులోగా ఈక్రాప్ నమోదు చేయించుకోవాలని, రైతులకు పిఎం కిసాన్ లబ్ధిచేకూరుతుందని తెలిపారు. విఆర్వో శ్రీనివాస్, ఆర్‌బికె సిబ్బంది రాజేష్, మోహన్, సురేంద్ర ఉన్నారు.

## మురుగుపై స్పందనలో ఫిర్యాదు

గోపాలపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త

స్థానిక వుడాకాలనీ దక్షిణ భాగాన పేరుకు పేతున్న మురుగుపై రజకకాలనీవాసులు సోమవారం జివిఎంసి స్పందనలో ఫిర్యాదు చేశారు. మురుగుతో ఎంత ప్రమాదమన్న విషయంపై ప్రచురించిన 'వార్త'కు అప్రమత్తమైన స్థానికులు సమస్య సత్వర పరిష్కారం కోసం జివిఎంసి ఉన్నతాధికారులను కూడా ఆశ్రయించారు. మూడు రోజుల్లోగా సమస్యను పరిష్కరించి డ్రయినేజీ వ్యవస్థను మెరుగుపరుస్తామని జివిఎంసి అధికారులు వ్రాత పూర్వకంగా హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారంలో చొరవ చూపిస్తున్న 'వార్త'కు స్థానికులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. జివిఎంసి వాట్సాప్ నంబరుకు కూడా ఫిర్యాదు చేసినట్టు రజక కాలనీవాసులు చెప్పారు.

## నేడు రైతుబజార్‌కు సెలవు లేదు

గోపాలపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం రైతుబజారు కొనసాగనుంది. సాధారణంగా ప్రతి వారంలో మంగళవారం రైతుబజారుకు సెలవు ప్రకటించిన విషయం విదితమే. హిందువులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే మొట్టమొదటి పర్వదినం వినాయక చవితికి అనేక వస్తువులు కొనుగోలు చేయాల్సి వుంటుంది. పత్రాలు, పుష్పాలతో పాటు పప్పుదినుసులు పండుగ నిర్వహణకు అవసరముంటుంది. దీనిని దృష్టిలో వుంచుకుని మంగళవారం కూడా రైతుబజారులో యధావిధిగా అమ్మకాలు కొనసాగుతాయని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు తెలిపారు.

## ఘనంగా భాషా దినోత్సవ కార్యక్రమం

చోడవరం, ఆగస్టు 29, ప్రభాతవార్త



చోడవరం మండలం లక్కవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం మరియు మేజర్ ధ్యాన్చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి జిల్లా స్థాయికి రైలు పోటీల్లో లక్కవరం ఉన్నత పాఠశాల విద్యార్థులు బాలీబాల్ క్రీడల్లో విజయం సాధించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జెజెసుందర్ సింగ్ మాట్లాడుతూ ప్రముఖ కవులు నాయకులు చిత్రకళ ప్రదర్శన పద్యాల పోటీలు బుజ్జి కార్యక్రమం నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు భవాని, శంకర్ పార్వతి, వాయామ ఉపాధ్యాయులు సంగంపల్లి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యోగ పోటీల్లో చోడవరం విద్యార్థుల ప్రతిభ



చోడవరం, ఆగస్టు 29, ప్రభాతవార్త

చోడవరం పతంజలి యోగ శిక్షణ కేంద్రం యోగ గురువు పుల్లేటి సతీష్ వద్ద యోగ విద్యను అభ్యసిస్తున్న నలుగురు విద్యార్థులు ఈ నెల 28,29 నంద్యాలలో జరిగిన రాష్ట్రస్థాయి యోగ పోటీల్లో 10 నుంచి 12సంవత్సరాల బాలురు విభాగంలో వేచలపు హరిదుర్గ సిల్వర్ మెడల్ 12-14సంవత్సరాల బాలికల విభాగంలో పందిరి వెన్నెలశ్రీ బంగారు పతకం, 14-16 సంవత్సరాల బాలురు విభాగంలో గొంతిన లయవర్ధన్ బంగారు పతకం పొట్నూరు పవన్‌కుమార్ సిల్వర్ పతకం రాష్ట్రస్థాయి యోగ పోటీల్లో విజయం సాధించారు. ఈ విద్యార్థులు అక్టోర్ 8-11వ తేదీ వరకు పంజాబ్‌లో జరగబోయే జాతీయస్థాయి యోగ పోటీలకు ఎంపికైనట్టు యోగ గురువు పుల్లేటి సతీష్ తెలిపారు. అలాగే జాతీయస్థాయి యోగ పోటీల్లో కూడా విజయం సాధించి చోడవరానికి జాతీయ స్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతలు తీఉకురావాలని ఆకాంక్షించారు.

## సామాజిక సేవ నడుమ పుల్లేటి గణేష్ జన్మదిన వేడుకలు

చోడవరం, ఆగస్టు 29, ప్రభాతవార్త



సామాజిక సేవలో ముందుండేవారు చోడవ రం ప్రజలందరికీ సుపరిచితులు గణేష్ డీఫెన్స అకాడమీ డైరెక్టర్ పుల్లేటి గణేష్ జన్మ దిన వేడుకలు సందర్భంగా అకాడమీ విద్యా ర్థులు స్నేహితులు అభిమానులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. చోడవరం శివాలయం స్వయంభూ విఘ్నేశ్వరాల యం వద్ద ఉన్న యాచకులకు బట్టలు పంపిణీ చేశారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. అలాగే మొక్కలు నాటి కార్యక్రమం చోడవరం ప్రేమసమాజంలో వృద్ధులకు పిల్లలకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. జన్మదిన వేడుకలకు విచ్చలవిడిగా అనవసరపు ఖర్చు పెట్టకుండా ఇలా సామాజిక సేవ కార్యక్రమాల్లో ఖర్చు పెట్టడం ఎంతో ఆనందంగా వుందని గణేష్‌తెలియజేశారు.

## ఆడమ్స్ స్కూల్‌లో తెలుగు భాషా దినోత్సవం



చోడవరం, ఆగస్టు 29, ప్రభాతవార్త

అంతర్జాతీయ తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకుని స్థానిక ఆడమ్స్ స్కూల్‌లో పలు కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్రాంతి ఉపాధ్యాయులు దూతి కొండలరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాష యొక్క ఔన్నత్యాన్ని మరియు విశేషణను విద్యార్థులకు వివరించారు. తెలుగు భాషను శ్రీకృష్ణ దేవరాయులు దేశభాషలందు తెలుగు లెస్స అని ఇటాలియన్ ఆఫ్ది ఈస్ట్ అని ఎందుకు అంటారో సవివరించగా విద్యార్థులకు తెలియజేశారు. తెలుగులోని పద్యాలను రాగయుక్తంగా పాడి వాటి అర్థాలను తెలియజేశారు. తదనంతరం పాఠశాల యొక్క కరస్పాండెంట్ బద్రి మహంతి పాల్గుణ మరియు ప్రిన్సిపాల్ రజిత ఆయన్ను సత్కరించారు.

## బానయ్యకోనేరు, ప్రేమసమాజం ప్రాంతాల్లో రోడ్డు సౌకర్యం కల్పించండి

చోడవరం, ఆగస్టు 29, ప్రభాతవార్త



చోడవరం పంచాయతీ పదో వార్డులో బానయ్య కోనేరువీధి రైతు బజార్ ప్రేమసమాజం ఏరియాలో వర్షం కారణంగా వీధులు జలమయం అయ్యాయి. చాలా సంవత్సరాల నుంచి సరైన రహదారి లేక పోవడంతో ఆ ప్రాంత వాసులు ప్రతి చిన్న వర్షానికి నీరు నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అటు బురద వలన కూడా రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వర్షపు నీరు నిల్వ వుండటం వల్ల దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని దయచేసి అధికారులు బానయ్య కోనేరు రైతు బజార్ ప్రేమసమాజం ప్రాంత వాసులు సమస్యలు పరిష్కరించాలని స్థానిక సీపీఐ పదోవార్డు మెంబరు నేమాల ధనలక్ష్మీ హరి కోరారు.

## పీఎస్‌పేట రోడ్డులో ఆటో డ్రైవర్స్ శ్రమదానం

చోడవరం, ఆగస్టు 29, ప్రభాతవార్త



చోడవరం మండలం పీఎస్‌పేట రోడ్డులో విపరీతంగా గుంతలు పడ్డంతో ఆటో డ్రైవర్స్ చందాలు వేసుకుని క్రషర్ బుగ్గి తెప్పించి గుంతలు పూడ్చారు. తరచూ రోడ్లు బాగోలేక ఆటోలు రిపేర్లు రావడంతో అధికారులకు పాలకులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేక పోవడంతో సొంత నిధులతో శ్రమదానం చేశారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరిచి శాశ్వతంగా రోడ్డు నిర్మానం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఆటో డ్రైవర్స్ చేసిన పనికి ప్రజలు అభినందలు తెలియజేశారు

## వినాయక చవితి ఉత్సవాలకు ఆంక్షలు సరికావు

నక్కపల్లి,ఆగస్టు29,ప్రభాతవార్త:

దేశవ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో జరుపుకొనే వినాయక చవితి పండుగకు రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు విధించడం హిందూమనో భావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని, సరైన పద్ధతికాదని ఇటువంటి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ బీజేపీ, జనసేన పార్టీ నాయకులు తహశీల్దార్ సుబ్రహ్మణ్యశాస్త్రికి సోమవారం వినతిపత్రం అందజేశారు. పండుగను ప్రశాంతంగా జరుపుకునేవిధంగా సహకరించాలని కోరారు. బీజేపీ మండల శాఖా అధ్యక్షుడు కోసూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పిక్కి కామేశ్వరావు, అల్లాడ రమణబాబు, తిరునగరి వెంకట గణేష్, ఈగల తాతీలు, రమేష్, బాబ్జి, సింహాచలం, లక్ష్మణ్ వినతిపత్రం అందజేశారు.

## ఉపాధ్యాయులపై నిర్బంధం సరికాదు : సీపీఎం

విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త

సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్‌చేస్తూ సెప్టెంబర్ 1న ఛలో విజయవాడ కార్యక్రమంపై ప్రభుత్వం నిర్బంధం ప్రయోగించడం దుర్మార్గమని సీపీఎం అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు కె.లోకనాధం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, కార్మిక, ఉద్యోగ సంఘాల నాయకుల పట్ల పోలీసులు అమానుషంగా ప్రవర్తిస్తూ బైండోవర్ కేసులు పెట్టి భయానక వాతావరణాన్ని సృష్టించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. తక్షణమే ఈ నిర్బంధాన్ని ఆపి శాంతియుతంగా జరిపే విజయవాడ ప్రదర్శనకు అనుమతించాలని, ఉపాధ్యా సంఘాలతో సీపీఎస్‌పై చర్చించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులపై పెట్టిన బైండోవర్ కేసుల్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, ఉపాధ్యాయుల పట్ల శత్రువైఖరిని విడనాడి వారితో చర్చలు జరిపి సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## ఏపీ ప్రైవేటు వర్కర్స్‌యూనియన్ జిల్లా కమిటీలో నక్కపల్లికి చోటు

నక్కపల్లి,ఆగస్టు29,ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రైవేటు ఎలక్ట్రికల్ అసోసియేషన్ విశాఖజిల్లా నూతన కార్యవర్గ ఎన్నికల్లో నక్కపల్లికి చోటు లభించింది. అనకాపల్లిలో జరిగిన జిల్లా మహాసభల్లో జిల్లా అధ్యక్షకార్యదర్శులు తనికెళ్ల కోటేశ్వరావు,లంక వీరపాత్రుడు సమక్షంలో జరిగిన కార్యవర్గ ఎన్నికల్లో నక్కపల్లికి చోటు కల్పించారు. ఈ మేరకు నక్కపల్లికి చెందిన ఎలక్ట్రికల్ వర్కర్‌గా పనిచేస్తున్న కొల్నాటి సాయిని జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమించారు. అసోసియేషన్ గుర్తించి ఎంపిక చేయడం ఎంతో సంతోషదాయకమని, బాధ్యతగా సంఘంకోసం పనిచేస్తానని కొల్నాటి సాయి స్థానిక విలేఖరులకు తెలిపారు. పలువురు సాయిని అభినందించారు.

## ముందస్తుగా నోటీసులు - విస్తృతంగా తనిఖీలు

నక్కపల్లి,ఆగస్టు29,ప్రభాతవార్త:



సీపీఎస్ రద్దు విషయమై ఉద్యోగ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ఛలో విజయవాడకు వెలుతున్న వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులను నివారించేందుకు పోలీసులు ఒకవైపువిస్తృత తనిఖీలు నిర్వహిస్తూ, ఈ ఆందోళన జరగడానికి అనుమతి లేదంటూ ముందస్తు నోటీసులను ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల నాయకులకు పోలీసులు నోటీసులు అందజేశారు. సెప్టెంబర్ 1న విజయవాడలో మిలియన్‌మార్చ్‌కు సంఘాలు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఉద్యోగులు



వెళ్లేందుకు సిద్ధమవుతుండగా ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డు, నక్కపల్లి మండలం టోల్‌గేట్ సమీపంలో సి.ఐ నారాయణరావు ఆధ్వర్యంలో ఎస్.ఐలు ప్రసాద్, డి.వెంకన్నలు తమ సిబ్బందితో అటు బస్సులను, పలు వాహనాలను, విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. నేరుగా బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రయాణీకులను వారి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. సోమవారం మండలంలోని పిఆర్‌టియు, ఏపిటిఎఫ్, యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులకు స్థానిక పోలీసులు మిలియన్ మార్చ్‌కు వెళ్లడానికి అనుమతి లేదంటూ నోటీసులు జారీ చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వాహనాలను తనిఖీ చేసి ఉద్యోగులు విజయవాడ వెళ్లవద్దని సూచిస్తున్నారు. రైల్వేస్టేషన్‌లు, ప్రధానమైన బస్‌స్టేషన్‌ల వద్ద పోలీసులు స్పెషల్‌ఫోర్స్ సిబ్బంది, మోహరించారు. దీనిపైన సీపీఎం నాయకులు మండిపడుతున్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులపై ఇలాంటి నిర్బంధపు చర్యలు సరైనవి కావని సీపీఎం జిల్లా నాయకులు ఎం.అప్పలరాజు తీవ్రంగా ఖండించారు ఉపాధ్యాయులపై పెట్టిన బైండోవర్ కేసులు తక్షణమే ఉపసంహరించుకోవాలని, ఉద్యోగులను శత్రువులుగా చూడొద్దని, విజయవాడ ప్రదర్శనకు అనుమతించాలని డిమాండ్ చేశారు.



## పి.డి.రాజుకు ఘన సత్కారం

నక్కపల్లి,ఆగస్టు29,ప్రభాతవార్త:



జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా స్పోర్ట్స్ అధారిటీ, జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడుగా నక్కపల్లి ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న కుందురు రాజును ఎంపిక చేసింది. అనకాపల్లిలో జరిగిన క్రీడా దినోత్సవాన్ని పురష్కరించుకొని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖామంత్రి గుడివాడ అమర్‌నాథ్ తోపాటు జిల్లా కలెక్టర్ రవి సుభాష్, డిఈఓ లింగేశ్వరరెడ్డిలు రాజును ఘనంగా సత్కరించారు. ఆయన ఎంపిక పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## హాకీ క్రీడా మైదానం అభివృద్ధికి సహకరించండి

### తహశీల్దార్‌కు వినతి

నక్కపల్లి,ఆగస్టు29,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని స్థానిక శాసన సభ్యులు గొల్లబాబూరావు, రాష్ట్ర కాపుకార్పోరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణలు స్పందించి హాకీ క్రీడా మైదానం కేటాయించారు. ఈక్రీడా మైదానాన్ని ప్రస్తుత పరిస్థితుల్లో ఆడుకునేందుకు అనువుగా లేదని, తక్షణమే అనువైన మైదానం తయారు చేయాలని కోరుతూ తహశీల్దార్ సుబ్రహ్మణమ్మ శాస్త్రికి సోమవారం వినతిపత్రం అందజేశారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ఆధ్వర్యంలో హాకీ కార్యదర్శి కొల్నాటి తాతాజీ, అల్లాడ కొండబాబు, కొల్నాటి నానాజీ, ముద్దాభాస్కరరావు, ఆకేటి రమణ తదితరులు వినతిపత్రం అందజేశారు. తక్షణమే క్రీడాకారులు ఆడుకునే విధంగా ఈమైదానాన్ని తీర్చిదిద్దాలని కోరారు.



మండలంలోని ఉపమాకలో వంగవీటి మోహనరంగా విగ్రహావిష్కరణలో రాష్ట్ర కాపుకార్పోరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణను మిత్రమండలి సభ్యులు ఘనంగా సత్కరించిన దృశ్యం. (నక్కపల్లి - ప్రభాతవార్త )

## తహశీల్దార్‌కు వినతి

నక్కపల్లి,ఆగస్టు29,ప్రభాతవార్త:



మండలంలోని ఏపీ ఐఐసి ద్వారా భూ సేకరణ చేసిన చందనాడ రైతులకు నష్ట పరిహారం అందజేయాలని కోరుతూ, రాష్ట్ర కాపుకార్పోరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో తహశీల్దార్ సుబ్రహ్మణ్యశాస్త్రికి సోమవారం వినతిపత్రం అందజేశారు. అర్హత కలిగిన ప్రతీ రైతుకి పరిహారం అందజేయాలని, ఈపరిహారంలో ఎటువంటి అవకతవకలు జరిగినా క్షమించేది లేదని అధికారులకు వీసం తెలిపారు. ఆయనతోపాటు మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, చందనాడ ఎంపిటిసి గంటా తిరుపతిరావు, సర్పంచ్ తల్లా భార్గవ్‌తదితరులు ఉన్నారు.

### ఇరువురు వాలంటీర్‌లు తొలగింపు

గడపగడప కార్యక్రమంలో విధులకు దుమ్మాకొట్టిన ఇరువురు వార్డు వాలంటీర్‌లను విధుల నుంచి తొలగిస్తున్నట్లు ఎండిఓ దెందుకూరి సీతారామరాజు సోమవారం తెలిపారు. ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈ కార్యక్రమానికి వార్డు వాలంటీర్‌లు అయిన విసరపు అప్పలరాజు, సాకారపు రమణమాణిక్యంలు దుమ్మాకొట్టినట్లు విచారణలో వెల్లడి కావడంతో వీరి ఇరువురిని విధుల్లోనుంచి తొలగిస్తున్నట్టు ఎండిఓ తెలిపారు. బాధ్యతా రాహిత్యంగా ఎవరు ప్రవర్తించినా ఇటువంటి చర్యలు తప్పవని చెప్పారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

నక్కపల్లి,ఆగస్టు29,ప్రభాతవార్త:



మండల కేంద్రమైన బాలికొన్నత పాఠశాలలో సోమవారం గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగుభాషా దినోత్సవాన్ని మండలంలో ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం బి.పుష్యరాగం ఆధ్వర్యంలో విద్యార్ధులు రామ్మూర్తి పంతులు, జంగాల శాస్త్రి, శ్రీకృష్ణదేవరాయులు, కనుపర్తి వరలక్ష్మమ్మ, తెనాలి రామలింగడు ఏకపాత్రాభినయంతో విద్యార్థుల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకున్నాయి. ఎంఈఓ డివిడి ప్రసాద్ మాట్లాడుతూ, గిడిగు రామ్మూర్తి పంతులు వ్యవహారిక తెలుగు భాషా ఉద్యమంలో ఆయన చేసిన కృషిని కొనియాడారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీలకు ఆయన చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజలు సహకరించాలి

ఎస్.రాయవరం/ నక్కపల్లి,ఆగస్టు29,ప్రభాతవార్త:



ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకొనే వినాయక చవితి పండుగను ప్రశాంతంగా నిర్వహించేటట్లు పోలీసులకు ప్రజలు సహకరించాలని ఎస్.ఐలు ప్రసాద్, డోల వెంకన్న కోరారు. ఈ మేరకు సోమవారం రేవుపోలవరంతో పాటు నిమజ్జనం చేసే సముద్ర తీర ప్రాంతాల్లో ప్రజలను కలిసి ఉత్సవాలు నిర్వహించుకునేందుకు ప్రత్యేకమైన ఆంక్షలు ఏమి లేవని, కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని సూచించారు. ఉత్సవాలు నిర్వహించుకునేందుకు ముందస్తుగా కమిటీ ఏర్పాటు చేసుకొని ఆ కమిటీ పూర్తి బాధ్యత తీసుకోవాలని విద్యుత్ కనెక్షన్ విషయంలో అనుమతి తీసుకోవాలని, ఎప్పటిలాగానే సౌండ్‌మౌకులకు పోలీసుల అనుమతి తీసుకోవాలని ఎటువంటి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూడాలని, ఇటువంటి అనుమతులు తప్ప ప్రత్యేకమైన ఆంక్షలు లేవని, ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, గ్రామాల్లో ప్రజలకు సూచించారు. ఉత్సవ కమిటీలు స్థానిక పోలీసుల సమన్వయం చేసుకొని ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. సి.ఐ నారాయణరావు ఆధ్వర్యంలో ఇప్పటికే అన్ని గ్రామాల్లో సమాచారాలు అందజేయడం జరిగిందని చెప్పారు.

## జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మాతృభాషోత్సవం

చోడవరం, ఆగస్టు 29, ప్రభాతవార్త



స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మాతృభాషోత్సవం జాతీయ క్రీడా దినోత్సవం హెచ్ఎం రవికళ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవహారిక భాషా ఉద్యమ కారుడైన గిడుగు వెంకట రామ్మూర్తి చిత్రపటానికి మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు. 7వ తరగతి విద్యార్థి కార్తీక్ చేత గిడుగు వెంకట రామ్మూర్తి వేషధారణ వేయించారు. విద్యార్థులు పద్యాలు, పాటలు పాడారు. విద్యార్థులకు పద్యాలు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

## ఘనంగా మాతృభాషా దినోత్సవం

అల్లిపురం, ఆగస్టు 29, ప్రభాతవార్త



సాగరతీర సమీపాన తెలుగుతల్లి విగ్రహం వద్ద శ్రీ శారదా కళానికేతన్ ఆధ్వర్యంలో గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా ఘనంగా తెలుగు భాషా దినోత్సవం జరిగింది. ముందుగా అతిధులు తెలుగు తల్లి విగ్రహానికి గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ద్రోణంరాజు శ్రీవత్సవ్ ప్రసంగిస్తూ తెలుగు భాషా ఔనత్యానికి ముఖ్యంగా వ్యవహారిక భాష బోధన చేయాలని గిడుగు రామ్మూర్తి పంతులు చేసిన సేవలను కొనియాడారు. అమ్మభాష అయిన తెలుగు భాష గొప్పతనాన్ని విచ్చేసిన వారందరికీ వివరించారు. గౌరవ అతిధిగా విచ్చేసిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ మాట్లాడుతూ మాతృభాషను మర్చిపోకూడదన్నారు. మాతృభాషతోనే మనుగడ సాధ్యపడుతుందని, తెలుగు భాష కన్నతల్లి వంటిదని తెలిపారు. కార్యక్రమంలో శ్రీ శారదా కళానికేతన్ వ్యవస్థాపకులు విగ్రహ స్థాపకులు అయిన ఎ.శ్రీనివాసరావు భాగవతుల శంకర్ తదితరులు పాల్గొన్నారు. విశాఖ వేలి పాఠశాల విజయం పాఠశాల విద్యార్థులు తెలుగుతల్లి గిడుగు రామ్మూర్తి పొట్టి శ్రీరాములు, కృష్ణదేవరాయలు, కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, వేషధారణలతో అందర్ని అలరించారు అనేక నృత్యాలు చేసి కనువందు చేశారు. విచ్చేసిన అతిధులను ఘనంగా సత్కరించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## సామాజిక సేవలు స్ఫూర్తిదాయకం

### రాయల్‌క్లబ్ ఆధ్వర్యంలో కర్రి స్వామికి ఘనంగా సత్కారం



అల్లిపురం, ఆగస్టు 29, ప్రభాతవార్త

సామాజిక సేవలే లక్ష్యంగా రాయల్‌క్లబ్ ముందుకు సాగుతుందని ఆ సంస్థ అధ్యక్ష కార్యదర్శులు గోకర కొండ కాంత్, పి ఉషశ్రీలు తెలిపారు. జోన్ 8 పరిధిలోని సభ్యులతో వీరు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇక్కడ సింహాచలం గోశాల వద్ద వాసుదేవ కళ్యాణమండపంలో జరిగిన సభ్యుల సమావేశంలో పలు అంశాలపై సుదీర్ఘంగా వీరు చర్చించారు. రామవరంలో నిర్మిస్తున్న రాయల్‌క్లబ్ భవనం త్వరలోనే పూర్తిస్థాయిలో అధునాతన హంగులతో అందుబాటులోకి రానుందని కావున సభ్యులంతా అందుకు పూర్తి స్థాయిలో సహకారం అందించాలని కోరారు. ఇప్పటివరకు జరిగిన సభ్యత తీరును వార్షికాదాయం, జమా ఖర్చులను కార్యదర్శి వివరించారు. సంస్థ ద్వారా ఇప ్పటి వరకు చేపట్టిన కార్యక్రమాలు వివరించారు. సుమారు 500 మంది సభ్యులతో ఈ సంస్థ విస్తరించి ఉంది అని తెలిపారు. సామాజిక సేవలే స్ఫూర్తిదాయకంగా త్వరలో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని వీరు తెలిపారు. నిరుపేదతలకు సహాయం అందించడం నగర పరిధిలో మొక్కల పెంపకం చేపట్టడం సభ్యుల సంక్షేమానికి నిరంతరం అండగా నిలిచే విధంగా కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ సందర్భంగా అడవివరం సొసైటీ అధ్యక్షుడిగా కర్రి అప్పలస్వామితో పాటు పలువురు నూతన సభ్యత్వం స్వీకరించారు. తాజాగా సొసైటీ పాలక మండలి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం మరోసారి సొసైటీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించనున్న కర్రిస్వామిని రాయల్ క్లబ్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు మమ్మన దేముడు, బల్ల శ్రీనివాసరావు, సేనపతి వసంత శంకర్‌రావు, ఉషశ్రీ, అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు జాతీయ ప్రధాన కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, అజిత్, బాబీ, నక్కరాజు, సంస్థ కార్యవర్గ సభ్యులు ప్రభు, పి.ఆనంద్, మాధవస్వామి, కృష్ణామోహన్, నరేంద్ర మోహర్, అశోక్ శేఖర్, నాని, నవీన్, రాజశేఖర్, మదు సూదన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గం కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన కె కె రాజు

అల్లిపురం, ఆగస్టు 29, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు సోమవారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుంచి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజుకు స్వయంగా విన్నవించారు. వారి వద్ద నుంచి సంబంధిత పత్రాలు, దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిస్కరించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, 14వ వార్డు కార్పొరేటర్ కె అనిల్‌కుమార్‌రాజు, వార్డు అధ్యక్షులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీజీఎఫ్ కమిటీ నాన్ ఆఫీషియల్ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన మలిరెడ్డి



విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త

రాష్ట్ర దేవదాయ, ధర్మదాయ శాఖ కామన్ గుడ్ ఫండ్(సీజీఎఫ్) కమిటీ నాన్ ఆఫీషియల్ సభ్యులుగా మలిరెడ్డి వెంకట పాపారావు సోమవారం అమరావతిలో ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు ఆ కమిటీ చైర్మన్‌గా దేవదాయ శాఖ మంత్రి, సభ్యులుగా దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, సెక్రటరీ అండ్ ట్రెజరర్‌గా దేవదాయ శాఖ కమిషనర్, టీటీడీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కూడా ప్రమాణ స్వీకారం చేసిన వారిలో ఉన్నారు.

## వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్ థియేటర్‌లో తెలుగు భాషా దినోత్సవం

అల్లిపురం, ఆగస్టు 29, ప్రభాతవార్త



వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్ థియేటర్‌లో సోమవారం జరిగిన తెలుగు భాషా దినోత్సవంలో అధికార భాషా సంఘం అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, రాష్ట్ర మంత్రి, విశాఖ జిల్లా అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు,ప్రభుత్వ అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొన్నారు.

## ఉత్సవాలపై మత పెద్దల అరాచకాలు ?

### జ్ఞానాపురంలో వినాయకచవితి ఉత్సవాలు నిర్వహించకుండా చేస్తున్న కొంతమంది పెద్దలు

- రాజకీయ నాయకులు ఎన్నికలప్పుడు స్థానికుల ... ఈ తరహా చర్యలపై పోలీసులు స్పందించాలంటున్న గ్రామస్థులు

జ్ఞానాపురం, ఆగస్టు 29, ప్రభాతవార్త

జ్ఞానాపురంలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించరాదంటూ దొంగచాటు ఆదేశాలతో స్థానికులు మండిపడుతున్నారు. మతపరమైన హింసను ప్రేరేపిస్తున్న వారిపై పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. వాడవాడల నిర్వహించే చవితి ఉత్సవాలు జీవీఎంసీ జోన్-5, వార్డు 41లో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించరాదని ఒక మతసంస్థకు చెందిన పెద్దలు భయపెడుతున్నట్లు పలువురు వినాయక చవితి నిర్వాహకులు చెబుతున్నారు. దేశవ్యాప్తంగా నిర్వహించే వినాయక చవితి ఉత్సవాలను జ్ఞానాపురంలో ఎందుకు నిర్వహించకూడదని హిందూ స్థానిక పెద్దలు మండిపడుతున్నారు. హిందువులు వ్యతిరేకంగా పలు సంస్థలు పనిచేస్తూ వారు ఉత్సవాలు నిర్వహించరాదని చెప్పడం రాజ్యాంగ వ్యతిరేకం. అన్ని మతాలు సమానమని రాజ్యాంగం చెబుతున్నప్పుడు వినాయక చవితి ఉత్సవాలు జరపరాదని కొంతమంది చేస్తున్న ప్రచారంతో ఇక్కడి ప్రజలు, పూజా నిర్వాహకులు ఆవేదన చెందుతున్నారు. జ్ఞానాపురం మా సొంతం అంటూ కొంతమంది స్థానికులను ఇబ్బంది పెట్టడం, అధికమున్న వారిని ఇబ్బంది పెట్టేలా వేదడం కూడా ప్రజా వ్యతిరేక చర్యలకు దారి తీస్తుంది. అన్ని సర్వమత సమ్మేళనంగా ఉండాల్సిన ఈ గ్రామంలో కొంతమంది కావాలని ఇలా ఇతర మతాలపై తప్పుడు ప్రచారం చేయడం, వారిని భయపెట్టేలా మెసేజ్‌లు పెట్టడం కూడా బాధాకరంగా మారింది. ఇతర మత సంస్థలకు లేని ఇబ్బంది వినాయక చవితి ఉత్సవాలకు ఎందుకని ఇలా జ్ఞానాపురంలో ఆందోళనలు లేవదీస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఆగస్టు 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు వారి ఉత్సవాలు జరిగినప్పుడు హిందువులంతా ఎంతో సఖ్యతతో వారి పండుగల్లో భాగస్వామ్యం అయినప్పుడు తాగా జరుగుతున్న వినాయకచవితి ఉత్సవాలపై మత పెద్దలు వెలువరించిన [illegible] ఉన్న కొంతమంది ఇలా హిందూ వ్యతిరేక ప్రచారం ఎందుకు చేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. దీనిపై హిందువుల సంఘటితంగా పోరాటం చేయనున్నట్లు స్థానికులు చెబుతున్నారు. శివశక్తి జిల్లా అధ్యక్షులు రవి ప్రభాతవార్తతో మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించే వారిని ఎవరైనా ఇబ్బంది పెడితే శివశక్తి ఫిర్యాదు చేయమని సలహా ఇచ్చారు. జ్ఞానాపురంలో రాజకీయ నాయకులు కూడా ఎందుకు భయపడుతున్నారు. ఎన్నికల వేళ హిందూ ఓట్లు లేకుండా గెలుపొం దుతున్నారా ఓట్లకు, సీట్లకు హిందువులు అవసరం గాని హిందూ ఉత్సవాలు నిర్వహిస్తే మాత్రం వారికి అండగా రాజకీయ ప్రముఖులు ఎందుకు దూరంగా ఉంటున్నారు. ఇతర మతాలకు చెందిన ఉత్సవాలు జరుగుతున్నప్పుడు హిందూ దేవీ, దేవతల ఉత్సవాలను కొన్ని మతపరమైన సంస్థలు ఎందుకు అడ్డుకుంటున్నా నాయకులు వారికి అండగా నిలబడి అన్ని ఉత్సవాలు సరైన తీరున నిర్వహించేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది. కాని నాయకులు కూడా మతాలకు అతీతంగా వ్యవహరించకుండా మతపెద్దలుగా ఉన్నవారికే మద్దతు పలికేలా వ్యవహరిస్తే ఇబ్బందులు ఏర్పడే ప్రమాదం లేకపోలేదు. మతపరమైన ఇబ్బందులు ఉంటే తమకు తెలియ జేయమని కొంతమంది నాయకులు చెబుతున్నారు. దీనిపై పోలీసులు కూడా వెంటనే స్పందించి వినాయక చవితి ఉత్సవాల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా రాజకీయ ప్రముఖులు గట్టి చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఉత్సవాల నేపథ్యంలో భక్తులు నిర్వహించే ఉత్సవాలు మత పెద్దల ఆదేశాలతో నిలిపివేసేందుకు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కంచరపాలెం పోలీసులపై ఉంది. దీనిపై కంచరపాలెం సర్కిల్ ఇన్స్‌పెక్టర్, సంబంధిత ఎసిపితో సంప్రదించినప్పటికి అందుబాటులో లేరు. హిందూ విశాఖ జిల్లా శివశక్తి అధ్యక్షులు రవి దీనిపై స్పందించారు. దీనిపై ఇబ్బందులు పడితే తమకు తెలియజేయవచ్చని, తాము పోలీసు ఉన్నతాధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. దీనిపై ఆయన తన నెంబర్ 9705604249 ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు.

## డిసెంబర్ నాటికి టిడ్కో ఇళ్లు సిద్ధం

### -2744 మందికి సొంత గూడు -రూ. 160 కోట్లతో శరవేగంగా నిర్మాణపనులు



అనకాపల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త

పేదవాడికి సొంత ఇంటి కల నిజం చేయాలన్న ప్రభుత్వ సంకల్పం సాకారం కాబోతోంది అనకాపల్లి జిల్లా సత్యనార యణపురం గ్రామంలో సుమారు 160 కోట్ల రూపాయలతో నిర్మితమవుతున్న టిడ్కో ఇళ్లు ఈ ఏడాది డిసెంబర్ నాటికి అందుబాటులోకి రానున్నాయి. అనకాపల్లి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మంత్రి గుడివాడ అమర్నాధ్ ఇళ్లు లేని పేదలకు సొంత ఇల్లు ఇవ్వాలన్న సంకల్పించారు. ఇదే సమయంలో రాష్ట్ర ముఖ్యమం త్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి టిడ్కో ఇల్లు నిర్మాణాన్ని వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. దీంతో అనకాపల్లి జిల్లాలో టిడ్కో ఇళ్లను ఒక ఉద్యమంగా చేపట్టి అర్హులైన వారందరికీ అందించాలని మంత్రి గుడివాడ అమర్నాధ్ ఆదిశగా అడుగులు ముందుకు వేశారు. ఇందులో భాగంగా సత్యనారాయణపురంలో 2744 టిడ్కో ఇళ్ల నిర్మణం శరవేగంగా సాగుతోంది. ఈ ఏడాది డిసెంబర్ నాటికి ఈ ఇళ్ల నిర్మాణం పూర్తి కానుంది ఇక్కడ పనులను మంత్రి అమర్నాధ్ సోమవారం స్వయంగా పరిశీలించారు. సంబంధిత అధికారులతో సమావేశమై నిర్మాణం పనుల ప్రగతిని సమీక్షించారు. 2744 ఇళ్లలో 300 ఎస్ఎఫ్‌టి ఇళ్లు 2292 ఉన్నాయి. 365 ఎస్ఎఫ్‌టి ఇళ్లు 96,430 ఎస్ఎఫ్‌టి ఇళ్ళు 365 వున్నాయి. వీటిలో 1352 మందికి ఇళ్లు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేశామని అధికారులు మంత్రి అమరనాథ్ తెలియజేశారు. సుమారు 136.67 కోట్ల రూపాయలతో 29 ఎకరాల్లో ఈ ఇళ్లను నిర్వహిస్తున్నట్లు అధికారులు చెప్పారు. 95 శాతం ఇళ్ల నిర్మాణ పనులు పూర్తయ్యాయని, మరో రెండు మూడు నెలల్లో మౌలిక సదుపాయాలకు 18.6 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కాలనీలో పూర్తిగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేశామని మురుగునీరు పోయేందుకు నాలుగు కోట్ల రూపాయలతో సివరేజ ప్లాంట్లు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పూర్తిగా అర్హులైన వరికి మాత్రమే ఇళ్లు మంజూరు చేయాలని ఇల్లు తీసుకోవడానికి ఎవరైనా ముందుకు రాకపోతే వారి స్థానంలో కొత్త వారిని ఎంపిక చేసి ఇక్కడ ఇళ్లను మంజూరు చేయాలని ఆదేశించారు.

## నులిపురుగుల నిర్మూలనకు ఉచితంగా మాత్రలు పంపిణీ

ప్రభాతవార్త, విశాఖపట్నం



సెప్టెంబరు 8, 9 తేదీల్లో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం సందర్భంగా జిల్లాలో ఒకటి నుంచి 19 సంవత్సరాల వయస్సుగల బాల బాలికలకు ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్టు జిల్లా వైద్యా ఆరోగ్యశాఖాధికారిణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంగవ్వాడీ, ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల విద్యార్థిని, విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలకు వీలుగా ఉచితంగా మాత్రలు పంపిణీ చేస్తున్నామన్నారు.

## ఒక్కో సచివాలయ అభివృద్ధికి రూ. 20 లక్షలు

### 49వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కె కె రాజు

అల్లిపురం, ఆగస్టు 29, ప్రభాతవార్త





గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 49వ వార్డు ఏఎస్ఆర్‌నగర్-2 సచివాలయం బర్మాక్యాంపు ఏఎస్ఆర్ నగర్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్, 49వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకరరావుతో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి వార్డు గ్రామ సచివాలయాల పరిధిలో అవసరమైనటువంటి అభివృద్ధి పనుల నిమిత్తం ప్రతి నియోజకవర్గానికి 2 కోట్ల రూపాయలు నిధులను కేటాయించడం జరిగిందని అన్నారు. ఒక సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తి చేసుకున్న తర్వాత ఆ సచివాలయ పరిధిలో ముఖ్యమైనటువంటి అభివృద్ధి పనుల కోసం 20లక్షల రూపాయల నిధులను కలెక్టర్ ద్వారా మంజూరు చేయించడం జరుగుతుందని రెండు వారాల గడువులోనే అభివృద్ధి పనులను ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 45వ వార్డు అధ్యక్షులు పైడి రమణ, డైరెక్టర్లు యన్ రవికుమార్, ఐ రవికుమార్, 49వ వార్డు నాయకులు ఢిల్లీరావు, ఆదిరెడ్డి శ్రీను, సరస్వతమ్మ, శివరామప్రసాద్, సుధాకర్ పావని, బి శంకర్, కిషోర్, ప్రశాంత్, కె ఆచార్య, కె యేసుబాబు, కనక మహేష్ రహ్మాన్ సీనియర్ నాయకులు షేక్‌బాబ్జీ, చీరంజీవి, వసంతల అప్పారావు, హరిపట్నాయక్ కె చిన్నా, సూర్య గురువోజీ, రామారావు, నాయుడు, దుర్గా, సచివాలయం సిబ్బంది వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న డా.సిహెచ్‌వివిఎం కె హరి మృతి

అల్లిపురం, ఆగస్టు 29, ప్రభాతవార్త



డాక్టర్ వివిఎస్ కృష్ణా కళాశాలలో కంప్యూటర్ విభాగ అధిపతిగా పనిచేస్తున్న డాక్టర్ సిహెచ్ వివిఎంకె హరి ఆదివారం కాంప్లెక్స్ సమీపంలోని సబ్‌వే దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. వారు ఈ కళాశాలలో 2015 సెప్టెంబర్ నుంచి పనిచేస్తున్నారని వారికి భార్య అన్నపూర్ణ ఇద్దరు పిల్లలు ఉన్నారని, సోమవారం మరణించిన హరికి కళాశాల ప్రాంగణంలో సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.ఐ.విజయబాబు మాట్లాడుతూ హరి కళాశాలకు యెనలేని సేవలు అందించారని అన్నారు. వారికి భవిష్యత్తులో చదవబోయే కోర్సులలో ప్రవేశానికి సలహాలు సూచనలు ఇచ్చే వారని అన్నారు. పూర్వ ప్రిన్సిపాల్ డా.వి చంద్రశేఖర్ మాట్లాడుతూ నిరంతర కళాశాల అభివృద్ధి కోసం పరితపించే వ్యక్తులలో హరి కూడా ఒకరని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డా.చాడా శాస్త్రి, స్టాఫ్ క్లబ్ అధ్యక్షులు కార్యదర్శులు, డా.సిహెచ్ విష్ణుమూర్తి, డా.పి ఉమామహేశ్వరరావు, డాక్టర్ హరితో వారికున్న సాన్నిహిత్యాన్ని నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల విభాగాధిపతులు, రిటైరైన అధ్యాపకులు, అధ్యాపకేతరలు సంతాపం తెలియజేశారు.

## ఆదర్శనీయం అప్పన్న ఆగమ పాఠశాల

సింహచలం ప్రభాతవార్త



సింహచలం దేవస్థానం ఆగమ పాఠశాల దేశంలోని ఇతర ప్రాంతాలకు ఆదర్శనీయంగా నిలుస్తుందని అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు కొనియాడారు. ఈ మేరకు సింహచలం దేవస్థానం ఆగమ పాఠశాల ను ఆయన సోమవారం సందర్శించారు. ఇక్కడవేద విద్యార్థులు చేస్తున్న విద్యాభ్యాసం వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు వారికి కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు కోసం కూడా ఆయన ఆరా తీశారు. ఈ పాఠశాల ఎంతో ప్రాచుర్యం పొందింది అని ఇక్కడ చదువుకున్న వందలాది మంది విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా పేరు ప్రతిష్టలు పొందారని వారికి శ్రీనుబాబు వివరించారు. వేదం మంత్రోచ్చరణ అత్యంత కీలకమని కాబట్టి ప్రతి ఒక్కరు శ్రద్ధగా విద్యాభ్యాసం సాగించాలని ఆయన ఆకాంక్షించారు. మరిన్ని మెరుగైన సదుపాయాలు కల్పన కోసం త్వరలోనే ధర్మకర్తల మండలి ఆగమ పాఠశాలను సందర్శంచి అవసరమైన చర్యలు చేపడుతుందన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇవో భ్రమరాంబ ,ధర్మకర్తల మండలి సభ్యలకు తెలియచేస్తామన్నారు. ఆగమ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీకాంత్ విద్యార్థులు విద్యాభ్యాసం, ఐదు కోర్సుల వివరాలు ,ప్రస్తుత సదుపాయాలు ,ఇతర అంశాలను విపులంగా తెలియజేశారు.

## విశాఖ వేలీలో ఘనంగా తెలుగు దినోత్సవం



జ్ఞానాపురం, ఆగస్టు 29, ప్రభాతవార్త

విశాఖవేలీ పాఠశాలలో తెలుగుదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఈశ్వరి ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పలు సంస్కృతిక కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించారు. మా తెలుగుతల్లికి మల్లెపూదండ ... అనే అబ్బురపరిచే గీతాన్ని చక్కని నృత్యప్రదర్శన ద్వారా విద్యార్థినులు ఆకట్టుకునేలా మారింది. ఎనిమిదో తరగతి విద్యార్థులు ప్రదర్శించిన పరమానందయ్య శిశ్యులు అనే నాటకాన్ని రక్తి కటి ్టంచారు. తెలుగు ఉపాధ్యాయురాలు పద్మావతి, తదితరులు ఈ చక్కని కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఎత్తర జెండా... అనే సినిమా పాటను అత్యంత అధ్బుతంగా ప్రదర్శించారు. ధర్మరాజు నాటకాన్ని విద్యార్థులు అబ్బురపరిచారు. పలువురు విద్యార్థినులు ప్రదర్శించిన భరత నట్యాన్ని ఆహుతులు అబినందించారు. కబడీ, ఇతర ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి ప్రిన్సిపాల్ ఈశ్వరి బహుమతులు, సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులతో పాటు బాలల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీదుర్గాగణపతి నవరాత్రి పూజ మహోత్సవ ఆహ్వానపత్రికను ఆవిష్కరించిన కెకె రాజు

అల్లిపురం, ఆగస్టు 29, ప్రభాతవార్త





విశాఖ ఉత్తర నియోజకవర్గం 25వ వార్డు సీతంపేట శ్రీ దుర్గా గణపతి దేవస్థానంకు వెళ్ళి స్వామివారిని దర్శించుకున్న ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు పాల్గొని శ్రీ దుర్గాగణపతి నవరాత్రి పూజ మహోత్సవ ఆహ్వాన పత్రికను 25వ వార్డు కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు సారిపిల్లి గోవింద్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహాణాధికారి జగణధారవు, రాంబాబు, బోగవల్లి గోవింద్ ఎల్లాజీ, బుజ్జి వెంకటరావు, దేవేందరరావు, ఆనంద్, బాబు చంటి తదితరులు పాల్గొన్నారు.

## గీతం నూతన విద్యార్థులకు అవగాహన



రుషికొండ, ఆగస్టు 29, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ ఫార్మశీ, ఆర్కిటెక్చర్, సైన్స్, లా మేనేజ్‌మెంట్, హ్యూమానిటీస్, నర్సింగ్, పారా మెడికల్ కోర్సులలో 2022-23 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు పొందిన విద్యార్థులను ఉద్దేశించి గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ సోమవారం ప్రసంగించారు. గీతంలో ప్రవేశం పొందే ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ చూపుతున్నామని కెరార్ గైడెన్స్ విభాగాన్ని బలోపేతం చేసామని తెలిపారు. చదువుతో పాటు విద్యార్థులకు ఉచితంగా ఆన్‌లైన్ సర్టిఫికేట్ కోర్సులు అభ్యసించేలా కురుసెర సంస్థతో ప్రత్యేక ఒప్పందం చేసుకున్నామన్నారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఉన్నత విద్యను అందించడం లక్ష్యంగా ప్రణాళికా యుతంగా ముందు సాగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిమ్‌సర్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో గీతం కేంపస్ లైఫ్ ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, గీతం ప్రోవైస్ ఛాన్సలర్ జయశంకర్‌వారియర్, ఇంజనీరింగ్ కళాశాల డీన్ ప్రొఫెసర్ విజయశేఖర్ పాల్గొన్నారు. నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు రెండు వారాల పాటు నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వవికాసం, నైతిక విలువలు తదితర అంశాలపై అవగాహన తరగతులను నిర్వహించనున్నారు.

## నేత్రదానంపై అవగాహన ర్యాలీ

రుషికొండ, ఆగస్టు 29, ప్రభాతవార్త



జాతీయ నేత్ర దాన పక్షోత్సవాలలో భాగంగా నేత్ర దానంపై ప్రజలలో అవగాహన కల్పించడానికి గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) ఆసుపత్రి మరియు గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన ర్యాలీని నిర్వహించారు. జిమ్‌సర్ ఆసుపత్రి మెడికల్ సూపరెంటెండెంట్ డాక్టర్ జి రామాంజనేయులు, ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు నేత్ర దానం ద్వారా వ్యక్తులు మరణించిన తరువాత కూడా పరోక్షంగా జీవించినట్లేనని పేర్కొన్నారు. దేశంలో ఏటా 80వేల మందికి పాక్షికంగా దృష్టి లోపాలతో ఉన్నవారికి దృష్టి కల్పించవచ్చునన్నారు. కార్యక్రమంలో జిమ్‌సర్ సామాజిక వైద్య విభాగం అధిపతి డాక్టర్ నాగమణి, నేత్ర చికిత్స, విభాగం అధిపతి డాక్టర్ వివిఎల్ నర్సింహరావు, నర్సింగ్ ఇనిస్టిట్యూట్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ టి మాలతీ, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, వైద్యులు పాల్గొన్నారు. రుషికొండ సమీప గ్రామాలలో నేత్రదానంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

## శ్రీసంపత్ వినాయగర్ దేవాలయం హుండీ లెక్కింపు



అల్లిపురం, ఆగస్టు 29, ప్రభాతవార్త

ఆశీలమెట్ట దరి శ్రీ సంపత్ వినాయగర్ దేవాలయంలో సోమవారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ 23 రోజులకు గాను 18,19,029/- బంగారం 07-500 మిల్లీ గ్రాములు, వెండి 92 గ్రామలు, యుఎస్ఏ డాలర్స్ 56, సింగపూర్ డాలర్స్ 2, ఆస్ట్రేలియా 10 డాలర్స్, వచ్చినట్లు ఆలయ ఫౌండర్ ఫ్యామిలి మెంబర్ అయినా టి ఆర్ చోళన్ తెలిపారు. ఈ మొక్క హుండీ లెక్కింపునకు శివజ్యోతి, శ్రీ వెంకటేశ్వర సేవా సంఘం సభ్యులు, దావాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీ దారులుగా, వి.వసంతకుమార్ వచ్చారు. దేవాలయం సిబ్బంది, జి గోవిందరెడ్డి, బిజీఎస్ ప్రసాద్, ఈ అప్పలరాజు, భక్తులు, బ్యాంక్ ఆఫ్ ఇండియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అడవివరం సొసైటీ అధ్యక్షుడుగా కర్రి అప్పలస్వామి

### ఉపాధ్యక్షుడిగా బంటుబల్లి మహష్ అభిమానులు నడుమ బాధ్యతల స్వీకరణ

### కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన పేడాడ

సింహచలం ప్రభాతవార్త



అడవివరం కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడిగా మరోసారి కర్రి అప్పలస్వామి తన పదవీ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఉదయం పాలకమండలి సభ్యులంతా అధ్యక్షుడిగా స్వామిని మరోసారి ఏకగ్రీవముగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షుడిగా బంటుపల్లి మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీనితో ఎన్నికలు అధికారి శ్యామల దృవీకరణ పత్రాలు వారికి అందజేశారు. అనంతరం కర్రి. అప్పలస్వామి తన అధ్యక్షుస్థానంలో శుభముహర్తన ఆసీనులై పదవి భాధ్యతలు స్వీకరించారు. వేదపండితులు వేదమంత్రోచ్చరణల వహింస్తుండగా మృదుమధుర మంగళవాయిద్యాలు మధ్య అభిమానులంతా స్వామిని .నూతన పాలకమండలి సభ్యులను ఘనంగా అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో నూతన పాలకమండలి సభ్యులతో పాటు వైఎస్సార్సిపి మహిళ అధ్యక్షరాలు పేడాడ రమణకుమారి, వైఎస్సార్‌పార్టీ 98వ వార్డు అధ్యక్షులు కోలుసు ఈశ్వరరావు స్థానిక నాయకలు పీతల. అప్పలరాజు, కర్రి. సత్తిబాబు ,కంపర .సత్తిబాబు, అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీనుబాబు పలు ప్రాంతాల నుండి వచ్చేసిన అభిమానలు నూతన పాలకమండలి సభ్యులను అభినందించారు.

## విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గిడుగు రామమూర్తి జయంతి



అల్లిపురం, ఆగస్టు 29, ప్రభాతవార్త

విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం తెలుగు విభాగం తెలుగు వాడుక భాషోద్యమ పితామహుడు గిడుగు వెంకటరామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత కళాశాల ప్రిన్సిపాల్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ జోన్-1 డాక్టర్ ఎస్ శోభారాణి మాట్లాడుతూ తెలుగుభాష గొప్పతనాన్ని తెలుగు భాషకు గిడుగు చేసిన సేవలు కోనియాడారు. ముఖ్య అతిధులుగా విచ్చేసిన డాక్టర్ ఎన్ శారద, డా.డి ప్రవీణలు, తెలుగు భాష ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి ఎస్‌వి పద్మకుమారి, తెలుగు భాష పరిరక్షణలో విద్యార్థులు పాత్ర ఎలా ఉండాలో తెలియజేశారు. తెలుగు భాషా దినోత్సవ సందర్భంగా వ్యాసరచన వకృ త్వ పోటీలు, నిర్వహించి గెలుపోందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎ జి ఒ డా.కె సుధ, తెలుగు అధ్యాపకురాలు బి రాధమ్మ, డి అరుణపద్మ, డా.కె గీతాంజలి, జె లావణ్య తదితర అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


ప్రభాత వార్త కంప్యూటర్ ఆపరేటర్ కావలెను

కంప్యూటర్ ఆపరేటర్‌కు కావలసిన అర్హతలు

— 35 ఏళ్ళ లోపు వయస్సు — స్థానికంగా నివాసం — డిగ్రీ

కంప్యూటర్ ఆపరేటర్ కావలెను

రెండు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 07-09-2022 బుధవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్లు 9848306312

## ఘనంగా మాతృభాష దినోత్సవం

**ముంచంగిపుట్టు, ఆగస్టు 29 ప్రభాతవార్త**



ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో మాతృభాష దినోత్సవం, జాతీయ క్రీడ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గిడుగు వెంకటరమణమూర్తి, హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్చంద్ ఫోటోలకు పూలమాలలు వేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలుగు ఉపాధ్యాయురాలు సిహెచ్.రాజేశ్వరి మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి పంతులు తెలుగుభాష ఉద్యమ మూల పురుషుడని సంఘసంస్కర్త హేతువాదని కొనియాడారు. పిడి ఉపాధ్యాయురాలు వి.అశోక కుమార్ మేజర్ ధ్యాన్చంద్ గురించి మాట్లాడుతూ ఒలింపిక్స్ నందు హాకీ క్రీడలు బంగారు పతాకం గెలిచి తెచ్చుకుని జాతీయ క్రీడలకు అభివృద్ధి చేసి దేశభక్తుడని వారి స్ఫూర్తితో మనం నడుచుకోవాలని అన్నారు. అనంతరం బాలికలకు వివిధ క్రీడల్లో గెలిచిన వారికి బహుమతి ప్రధానం చేయడం జరిగింది. అలాగే సాంస్కృతి కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు పి.రాధాకృష్ణ, ఉపాధ్యాయురాలు ఎస్.భారతి, పి.పుష్ప జ్యోతి, కే.అనురాధ, కే.రత్నకుమారి, జాతీయ యువ వాలంటీర్లు వి.జగన్, జి.అనిల్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీలో జియో టవర్లు ప్రారంభిస్తాం: దారెల సర్పంచ్

**ముంచంగిపుట్టు, ఆగస్టు 29 ప్రభాతవార్త**



ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయితీలో రంగిలిసింగి, చీకుచింతా, గన్నేడ గ్రామాలలో జియో టవర్ శాంక్షన్ అయ్యాయని సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడాతూ పంచాయితీ పరిధిలో సెల్ టవర్ సిగ్నల్స్ లేక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని సచివాలయంలో పనులు వేగవంతం అవుతాయని పిఒ ఐటీడీఏ వారికి అనేక సార్లు విజ్ఞప్తి చేశామని తద్వారా జియో టవర్లు శాంక్షన్ చేశారని త్వరలోనే టవర్ల నిర్మాణం జరుగుతాయని సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు.

## దొరగుడలో సిపిఎం బృందం సందర్శన

**ముంచంగిపుట్టు, ఆగస్టు 29 ప్రభాతవార్త**



కుటుంబానికి 35 కేజీల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు ఉచిత పంపిణీ చేయాలని సిపిఎం బృందం డిమాండ్ చేసింది. గ్రామంలో అంగన్వాడీ కేంద్రం తక్షణమే నిర్మించాలని పౌష్టికాహారం లోపం వలన వ్యాధుల బారిన పడుతున్నారని పాఠశాల నిర్మాణం చేపట్టక చిన్నారులకు విద్యాభ్యాసంలో కుంటిపడుతున్నారని చిన్నారుల తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం చేశారు. మండల తహశీల్దార్ బృందం సందర్శించారని కుటుంబానికి ఒక కేజీ బియ్యంతో పాటు ఏడు రకాల నిత్యావసర సరుకులు పంపిణీకి జిల్లా కలెక్టర్ ఆదేశించడం జరిగిందని కాని ఒక కేజీ బియ్యం మాత్రమే పంపిణీ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో లద్దు పీహెచ్ డా.ప్రతాప్ రెండవ దశలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య సిబ్బంది బస్సు సంరక్షణ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చవితి ఉత్సవాలకు వేధింపు వైఖరి తగదు : బీజేపీ

**భీమునిపట్నం, ఆగస్టు 29 ప్రభాతవార్త**



బీజేపి భీమిలి అర్బన్ మండల అధ్యక్షురాలు కంటుభుక్త సునీత ఆధ్వర్యంలో బీజేపి భీమిలి నియోజకవర్గం కో-ఆర్డినేటర్ కంటుభుక్త రామానాయుడు ముఖ్యఅతిథిగా సోమవారం భీమిలి అర్‌డిఒకి వినాయకచవితి ఉత్సవాల నిర్వాహణలో ఆంక్షల పేరుతో రాష్ట్ర ప్రభుత్వ వేధింపు వైఖరిని నిరసిస్తూ వినతి పత్రం అందజేయడం జరిగింది. హిందువులు అత్యంత ప్రీతి పాత్రంగా భక్తి శ్రద్దలతో జరుపుకునే శ్రీ వినాయకచవితి ఉత్సవాలను నిర్వహించే నిర్వాహకులకు, నిబంధనల పేరుతో, రాష్ట్ర పోలీస్ శాఖ డీజీపీ ఆదేశాల ప్రకారం పోలీసు యంత్రాంగం కఠిన ఆంక్షలు విధించింది. నిబంధనల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ ద్వారా వేధించడాన్ని భారతీయ జనతా పార్టీ భీమిలి అర్బన్, రూరల్ మండలాల తరపున తీవ్రంగా ఖండిస్తున్నాము. భీమిలి మండల ప్రధాన కార్యదర్శి బడే విజయ్ కుమార్, ఉపాధ్య క్షుడు చెన్నా రాము, కార్యదర్శి తీగల ప్రభాకర రావు, భీమిలి రూరల్ మండల ఎస్సి మోర్చా అధ్యక్షుడు రేఖ కరుణారావులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలు పెద్దల అన్యాక్రాంతం : పిట్ట సురేష్


**భీమునిపట్నం, ఆగస్టు 29 ప్రభాతవార్త**



విశాఖ జిల్లా చిట్టివలస ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ స్థలాల్లో చాలావరకు కొంతమంది పెద్దల అన్యాక్రాంతంలో ఉన్నాయని సోమవారం పార్లమెంటరీ సెక్రటరీ పిట్ట సురేష్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక మిగిలిన ఒకట్రెండు స్థలాలను ప్రభుత్వం అమ్మివేసి ఖజానా నింపుకోవాలనుకోవడం దుర్మార్గమైన చర్య అని గ్రామం మధ్యలో ఉన్న ప్రభుత్వ స్థలాలను ప్రజావసరాల కోసం వినియోగించాలి గానీ, వాటిని అమ్మివేయాలి అనుకునే నిర్ణయాలు అధినాయకులకు తగదని చిటివలస గ్రామ సర్వే నెంబరు 50-5 పార్ట్‌లో ఉన్న ప్రభుత్వ భూమి 3 ఎకరాల 57 సెంట్లను ప్రభుత్వం అమ్మకానికి ఉంచడం ఇక్కడి ప్రజలను ఆందోళనకు గురి చేస్తోందని ఈ ప్రాంత వాసులకు ఇప్పటికే అవసరమైన వసతులు కల్పించడంలో వెనుకంజలో ఉన్నారని ప్రభుత్వ స్థలాలను కాపాడుకొని భవిష్యత్తు తరాలకు ఆశలు చిగురింప చేయాలంటే ప్రభుత్వ స్థలాలను అన్యాక్రాంతం కానీయకుండా అడ్డుకునే బాధ్యత ప్రతి పౌరుడు మీద ఉందని ఆయన అన్నారు.

## శ్రీ కృష్ణం వందే జగద్గురుమ్

**భీమునిపట్నం, ఆగస్టు 29 ప్రభాతవార్త**



త్రైత సిద్ధాంతం- ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞానవేదిక వారి ఆధ్వర్యంలో భీమునిపట్నం మండలంలోని తాటితూరు గ్రామంలో శ్రీకృష్ణుని జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం సోమవారం మధ్యాహ్నం 2గం.కు శ్రీకృష్ణుని ఊరేగింపు కార్యక్రమం భక్తుల కోలాటలు, నృత్యాలతో అంగరంగ వైభవంగా ఉత్సవం జరిగింది. నేటితో 11 రోజుల వేడుకలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో వాసురాజు ఎంపీపీ, తాటితూరు సర్పంచ్ ఈశ్వర్ సంతోషి, నగరపాలెం సర్పంచ్ శేఖర్, సాక్షి ఇన్‌చార్జ్ జి.శ్రీనివాసరావు రెడ్డి, విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ యూత్ సెక్రెటరీ పిల్ల రాజేష్, డి.ప్రభాకర్‌రావు యు.చిన్నారావు, పి.సూర్యనారాయణ అండ్ సన్స్ త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞానవేదిక, సభ్యులు రావణ అక్షయ్, బాలకృష్ణ, మీనాకుమారి, ఆదినారాయణ, అదమ్మ, అప్పల నర్సమ్మ, అప్పలరాజు గోపి, నాయుడు, గోవింద, రాము, ప్రసాద్, గ్రామప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీనియర్ టెన్నీస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌లో కెజిబివికి పతకాలు

**భీమునిపట్నం, ఆగస్టు 29 ప్రభాతవార్త**



ఏలూరు జిల్లా చింతలపూడి ఏంటోని నగర్లో జరిగిన రాష్ట్ర స్థాయి సీనియర్ టెన్నీస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌లో భీమిలి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు ద్వితీయ స్థానం వచ్చిందని పాఠశాల ప్రిన్సిపాల్ గంగా కుమారి తెలియజేశారు. పి-ఈటి మేడమ్ వై.లక్ష్మీ ఆధ్వర్యంలో వి.పావని, టి.ఎం.ఎస్. ప్రవల్లిక, బి.ప్రవల్లిక బృందం ఈ టోర్నమెంట్‌లో పాల్గొనడం జరిగిందని ప్రిన్సిపాల్ తెలియజేసారు. జాతీయ స్థాయి సీనియర్ టెన్నీస్ బాల్ టోర్నమెంట్‌కి భీమిలి కెజిబివి పాఠశాల నుండి టి.ఎం.ఎస్. ప్రవల్లిక ఎంపికయ్యారని ఆ టోర్నమెంట్‌కి సంబంధించి షెడ్యూల్ రావలసిన ఉందని ప్రిన్సిపాల్ గంగాకుమారి తెలియజేసారు. విజేతలను పాఠశాల సిబ్బంది అభినందించారు.

## పట్టణ సిఐగా బాధ్యతలు చేపట్టిన గణేష్

**నర్సీపట్నం, ఆగస్టు 29 ప్రభాతవార్త**



నర్సీపట్నం పట్టణ పోలీస్ స్టేషన్‌లో నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నమ్మి గణేష్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయనకు స్టేషన్ సిబ్బంది ఎస్ఐలు దివాకర్ యాదవ్, గోవింద రావు, ధనుంజయ నాయుడు పోలీస్ సిబ్బంది తదితరులు పుష్ప గుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ రేంజ్ ఆఫీస్ నుంచి బదిలీపై నర్సీపట్నం రావడం జరిగిందని, శాంతి భద్రతల పరిరక్షణకు సిబ్బందితో కలిసి సమన్వయంతో పని చేస్తానని తెలిపారు.

## మూడో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష

**ముంచంగిపుట్టు, ఆగస్టు 29 ప్రభాతవార్త**



అరకువేలి మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకులను పూర్తిస్థాయిలో నియమించాలని తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మూడో రోజు చేరింది. ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు వి.జయ మాట్లాడుతూ విద్యార్థినుల సమస్యలు పరిష్కారం చేయకపోవడం చాలా బాధాకరమని సమస్యలు పరిష్కారం చేయాలని విద్యార్థినుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా మొండిగా వ్యవహరిస్తుందన్నారు. వసతి గృహంలో మంచినీరు మరుగుదొడ్లు, కళాశాలలో విద్యుత్తు సదుపాయం, హెల్త్ అసిస్టెంట్ నియామకం, ఇన్వెంటర్ సదుపాయం కల్పించాలని అన్నారు. గిరిజన మహిళ సంఘం అరకు వేలి మండల కార్యదర్శి కె.శశికళ ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు సీమోన్ మండల కార్యదర్శి పి.నరేంద్ర ఎస్ఎఫ్ఐ కళాశాల కన్వీనర్ గంగ ఉపాధ్యక్షులు ధన లక్ష్మి కమిటీ సభ్యులు కిన్నెర ఇంద్రజ ఉమామహేశ్వరి శైలజ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు రవి ప్రసాదు ధనుష్‌సింగ్ కార్తీక్ ఎస్ఎఫ్ఐ డిగ్రీ కళాశాల కార్యదర్శి హరి పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాష దినోత్సవం

**పి.ఎం.పాలెం, ఆగస్టు 29 ప్రభాతవార్త**



తెలుగు భాష దినోత్సవం, గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా సోమవారం చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. వక్తలు మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి పంతులు మూడు దశాబ్దాల పాటు తెలుగు భాష అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.రాజబాబు, ఎ.జయప్రద, పాఠశాల కమిటీ చైర్మన్ బుడుమూరి మీనా, ఉపాధ్యక్షులు కిల్లాన పోలినాయుడు, కో ఆప్షన్ సభ్యులు పిల్లా సూరిబాబు, ఎన్.వి. జ్యోతీష్, సభ్యులు ఇయ్యపు ఎర్రి నాయుడు, బి.సంతోష్ కుమారి, ఎన్.జ్యోతి, చంద్రిక, ఎం.శ్యామల, పి.డి.రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీ బోర్డులు బ్యాన్ చేయడం దారుణం

**నర్సీపట్నం, ఆగస్టు 29 ప్రభాతవార్త**



ఫ్లెక్సీ యూనియన్ రాష్ట్ర నాయకులు ఆదేశాలు మేరకు నర్సీపట్నం ఫ్లెక్సీ యూనియన్ సభ్యులు ఆధ్వర్యంలో రాష్ట్ర బంద్‌కు మద్దతుగా సోమవారం నర్సీపట్నంలో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అకస్మాత్తుగా తీసుకొన్న నిర్ణయం వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడే అవకాశాలు ఉన్నాయని దీనిపై పునరాలోచన చేయాలని కోరారు. ఫ్లెక్సీ ప్రింటింగ్ ఓనర్స్ అండ్ వర్కర్స్ అధ్వర్యంలో నర్సీపట్నం శ్రీ కన్య కూడలి నుండి అబిద్ సెంటర్ కలెక్టర్ ఆఫీస్ వరకు ఫ్లెక్స్ ప్రింటర్స్ వర్ధిల్లాలనే నినాదంతో శాంతియుతంగా ర్యాలీ చేసిన అనంతరం ఆర్డీఓ కి, నర్సీపట్నం మున్సిపల్ కమిషర్‌కి వినతిపత్రం అందజేశారు. నర్సీపట్నం ఫ్లెక్స్ ప్రింటింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఆదిత్య వెంకటేశ్వరరావు, సెక్రటరీ అడపా రాజు, సభ్యులు కొణతాల వినోద్, పరపారావు, కాశి నాయుడు, బొడ్డేటి ప్రసాద్, కుంచా మణికిషోర్, శ్రీరామ్ మూర్తి, సభ్యులు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## మారుమూల గ్రామాల్లో గడపగడపకు పర్యటన

**గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) ఆగస్టు 29 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలంలో మావోయిస్టు ప్రాబల్య ప్రాంతాలైన ఈతరబ్బలు, లక్కవరం, సాగులు, తోక చిలక, గ్రామాలకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి గడపగడపకు పర్యటించి ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీసి పరిష్కరించే దిశగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని చెప్పడం జరిగింది. జీకేవీధి మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్ మాట్లాడుతూ గతంలో మావోయిస్టు ప్రాబల్యం కలిగిన ఈ ప్రాంతాలలో ఎమ్మెల్యే స్థాయి హోదాలో ఎవరు పర్యటించలేదని మారుమూల గ్రామాల్లో పర్యటించిన ఘనత ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మికే దక్కుతుందని అన్నారు. మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.తమర్బ నరసింగరావు, జీకేవీధి ఎంపిపీ బోయిన కుమారి, జెడ్పిటిసి కిముడు శివరత్నం, చింతపల్లి జడ్పిటిసి పోతురాజు బాలయ్య, మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, చింతపల్లి మండల అధ్యక్షులు మోరి రవి, జిల్లా నాయకులు జల్లి సుధాకర్, దేవరపల్లి సర్పంచ్ సిరిబాల బుజ్జి బాబు, దామనపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ, జీకేవీధి సర్పంచ్ కొర్ర సుభద్ర, చింతపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ జల్లి అలియా రాణి, చింతపల్లి సర్పంచ్ దురియా పుష్పలత, కో ఆప్షన్ సభ్యులు షేక్ దావూద్, ఇతర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## అన్నదాతల శ్రేయస్సే ధ్యేయం : ఎమ్మెల్యే కొట్టగుల్లి

**చింతపల్లి(నర్సీపట్నం) ఆగస్టు 29 ప్రభాతవార్త**



తమది రైతు పక్షపాతి ప్రభుత్వమని, అన్నదాతల శ్రేయస్సు కొరకు తొలి ప్రాధాన్యమిస్తుందని పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని చిన్నగెడ్డ సచివాలయం-2 రైతు భరోసా కేంద్రంలో 90 శాతం రాయితీపై ప్రభుత్వం సరఫరా చేసిన రాజ్‌మా విత్తనాలను సుమారు 100 మంది గిరిజన రైతులకు సోమవారం ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.3 వేలు విలువచేసే 20 కిలోల రాజ్ మా విత్తనాల బస్తాను కేవలం 90 శాతం రాయితీపై రైతుకు రూ.300లకే అందజేస్తుందన్నామన్నారు. రాష్ట్ర చరిత్రలోనే రైతులను ఆదుకున్న ఏకైక ప్రభుత్వం తమదేనని ఈ అవకాశాన్ని గిరిజన రైతులు సద్వినియోగం చేసుకొని మంచి దిగుబడిని సాధించాలని ఆమె ఆకాంక్షించారు. రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ టి.నరసింగరావు, స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, జెడ్పిటిసి పోతురాజు బాలయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జల్లి హలియారాణి, ఎంపిటిసిలు చింతాడ జయలక్ష్మి, అనూష దేవి, జికె వీధి ఎంపిపి బోయిన కుమారి, అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, చింతపల్లి, జికె వీధి పార్టీ మండలాధ్యక్షులు మోరి రవి, బొబ్బిలి లక్ష్మణ్, కో ఆప్షన్ మెంబర్ నాజర్ వల్లి (బిబిసి బాబు), మైనార్టీ మండల అధ్యక్షుడు పెద నాగూరు, జర్తా రాంబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల విద్యాశాఖాధికారిగా పిబివివి ప్రసాద్

**చింతపల్లి(నర్సీపట్నం) ఆగస్టు 29 ప్రభాతవార్త**



చింతపల్లి మండల విద్యాశాఖాధికారిగా (ఎంఈఓ) పిబివివి ప్రసాద్‌ను ప్రభుత్వం నియమించింది. ఇప్పటివరకు ఇక్కడ కొయ్యూరు ఎంఈఓ బోడం నాయుడు ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించారు. తాజాగా జరిగిన ఉపాధ్యాయుల పదోన్నతులలో ప్రసాద్‌ను పూర్తిస్థాయి ఎంఈఓగా ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఆయన సోమవారం తన నియామకపత్రాన్ని స్థానిక ఎంపిడివో లాలం సీతయ్యకు అందజేశారు.

## జీకేవీధిలో జాయింట్ కలెక్టర్ ఆకస్మిక పర్యటన

**గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) ఆగస్టు 29 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలంలో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాస్ ఆకస్మిక పర్యటన చేశారు. ఈ పర్యటనలో ముందుగా తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, అగ్రికల్చర్ సిబ్బందితో సమావేశమై ఈ క్రాఫ్ పంట నమోదు కార్యక్రమం, అజమాయిషీ, ముటేషన్స్, గ్రామ సచివాలయం సేవలు గురించి సమీక్షించడం జరిగింది. అనంతరం పూజరి పాకలు, రింతడా గ్రామాల్లో ఈ క్రాఫ్ పంట నమోదు కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం రింతాడ రైతు భరోసా కేంద్రము వద్ద అందరూ వీఆర్వోలు, అగ్రికల్చర్ అసిస్టెంట్స్, సర్వేయర్స్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ రైతు యొక్క పంట సాగు వివరాలు సక్రమంగా నమోదు చేయాలని తద్వారా రైతులకు అన్ని రకాల ప్రభుత్వ ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. అలాగే పట్టాదారులు మరణిస్తే వారసుల పేరున మ్యూటేషన్ వేగంగా చేయాలని రెవెన్యూ సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గిడ్డి రాజ్‌కుమార్ మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు, ఆర్ఐలు, వీఆర్వోలు, అగ్రికల్చర్ అసిస్టెంట్స్, సర్వేయర్స్, సంబంధిత రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్‌గా జంగా నియామకం అభినందనీయం : జాతీయ బీసీ సంక్షేమ సంఘం

**విశాఖపట్నం, ఆగస్టు 29 ప్రభాతవార్త**



వైఎస్ఆర్సిపి బీసీ విభాగం అధ్యక్షులు ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వవిప్‌గా ప్రకటించినందున సోమవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేతలు విశాఖపట్నం వైఎస్ఆర్సిపి బీసీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. కర్రి వేణు మాధవ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి, డబ్బెరు కుమార్ స్వామి విశాఖ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, పితాని ప్రసాదు ఆంధ్ర యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్ బీసీ సం క్షేమ సంఘం ఉపాధ్యక్షుడు, డా.వారణాసి అన్నాజీరావు రాష్ట్ర కార్యదర్శి, వడిసెల రాజు గౌడ్ అధికార ప్రతినిధి విశాఖ జిల్లా బీసీ సంక్షేమ సంఘం, డా.వైవిఆర్ నాయుడు ఉపాధ్యక్షుడు విశాఖ జిల్లా బీసీ సంక్షేమ సంఘం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

**పాడేరు, ఆగస్టు 29, ప్రభాతవార్త**




ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాడేరులో తెలుగు శాఖ ఆధ్వర్యంలో గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యక్షులు డా.వి.చిట్టబ్బాయి అధ్యక్షత వహించారు. కళాశాల ఉపాధ్యక్షులు, తెలుగు శాఖ అధ్యక్షులు డా.టి ఎన్ రసూల్ గిడుగు రామ్మూర్తి వ్యవహారిక భాషోద్యమాన్ని గురించి చక్కగా వివరించారు. సీనియర్ ఉపన్యాసకులు పి.మురళీధర్, తెలుగుభాష విశిష్టత గురించి చక్కగా వివరించారు. కళాశాల ఉపన్యాసక బృందం, విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు.

## చవితి ఉత్సవాలపై ఆంక్షలు ఎత్తివేయాలి

**పాడేరు, ఆగస్టు29, ప్రభాతవార్త**



చవితి ఉత్సవాలపై ఆంక్షలు ఎత్తివేయాలని పాడేరు మండల రెవెన్యూ అధికారి వంజంగి త్రినాధనాయుడుకు వినతిపత్రం అందజేసినట్టు బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నండోలి ఉమా మహేశ్వరరావు తెలిపారు. వినాయక చవితి పండగను యధావిధిగా నిర్వహించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రజలందరూ ఐక్యమత్యంగా, భక్తి భావాలతో నిర్వహించుకునే వినాయక చవితి ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్‌శాఖ నిబంధనలు పెట్టడం సరికాదని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.ఉమామహేశ్వరరావు అన్నారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి మత్స్య కొండ బాబు, ట్రేడ్స్ సెల్ జిల్లా కన్వీనర్ వాడపల్లి అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఖేల్ ఖుద్ దివాన్

**పాడేరు, ఆగస్టు 29 ప్రభాతవార్త**



గిడుగు వెంకట రామూర్తి జన్మదిన్నాని మాతృభాష దినోత్సవంగా ప్రధానమంత్రి మంత్రి నరేంద్రమోదీ పిలుపుమేరకు జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఖేల్ ఖుద్ దివాన్‌గా దేశవ్యాప్తంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలను అల్లూరి సీతారామరాజు జిల్లాలో స్థానిక విజ్ఞాన భారతి ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. పిల్లలకు తొక్కుడు బిళ్ళ, అష్టాచెమ్మా, అయిదు రాళ్లు ఆట, పులిమేక, చేరువుగట్టు, ఏడు పెంకలాట, ఇలా అనేక రకాలైన ఆటలను పిల్లలచేత ఆడించడం జరిగింది. అలాగే విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని సాంప్రదాయ దుస్తులతో పాఠశాలకు రావటం జరిగింది. భారతీయ విద్యాకేంద్రం ప్రాంత శైక్షానిక్ ప్రముఖ్ డి.రాజశేఖర్ హాజరు అవ్వటం జరిగింది. ఆయన మాట్లాడుతూ అంతరిస్తున్న పురాతన ఆటలను పిల్లలకు తెలియపరచాలనే ఉద్దేశంతో ఇవాళ దేశ ప్రధాని నరేంద్రమోదీ ఖేల్ ఖుద్ దివాన్‌గా ఈ జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకుం టున్నామని తెలియపరిచారు. పాఠశాల సిబ్బంది, పిల్లలు హాజరయ్యారు.

## టౌన్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన డీఎస్పీ

**యలమంచిలి, ఆగస్టు 29 ప్రభాతవార్త**



డీఎస్పీ శ్రీనివాసరావు యలమంచిలి టౌన్ పోలీస్ స్టేషన్‌ను సోమవారం సందర్శించారు. యలమంచిలి పట్టణ పోలీస్‌స్టేషన్ పరవాడ డిఎస్పి పి.శ్రీనివాసరావు సందర్శించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. స్టేషన్ ఎస్ఐ అమన్ రావు నుంచి సిపిఎస్ ఉద్యోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని రైల్వే స్టేషన్ బస్ స్టాండ్, హైవే మీద ఏర్పాటు చేసిన పోలీస్ పికెట్ తనిఖీ చేశారు. యలమంచిలి దగ్గర్లో ఉన్న రేగుపాలెం స్టేషన్ కూడా సందర్శించారు. దీంతోపాటు టౌన్ ఎస్ఐ ఆమన్‌రావు రూరల్ ఎస్సై సన్నీ బాబు, సిబ్బంది ఉన్నారు.

## వైభవ్ వెంకటేశ్వర స్వామి గోశాలకు పశుగ్రాసం

**మాధవధార, ఆగస్టు 29 ప్రభాతవార్త**



మురళీనగర్‌లో వైభవ్ వెంకటేశ్వర స్వామి వారి గోశాలకు పశుగ్రాసం సోమవారం అందించిన సీనియర్ జర్నలిస్ట్ తిలక్. మహాకాలి ఉద్యోగ సంస్థ ప్రతినిధులు పరశురాం ప్రతిక్ సోని యల్లరమణ, ఈఓ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## మాడుగుల వెయ్యి మట్టి విగ్రహాల పంపిణీ

**మాడుగుల ఆగస్టు 29, ప్రభాతవార్త**



మాడుగుల భారత నిర్మాణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ భాగంగా ప్రతి ఏడాది వలె ఈ ఏడాది కూడా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సోమవారం 1000 మట్టి విగ్రహాలను మడుగుల బస్టాండ్ ఆవరణలో సర్పంచ్ ఎడ్ల కళావతి, స్థానిక ఎస్ఐ దామోదర్ నాయుడు, ముచ్చ బుచ్చయ్య చౌదరి, లక్ష్మీ ప్రసాద్, సహకార సంఘ అధ్యక్షుడు పెరుమాళ్ల వెంకట్రావు, భమిడిపాటి సుబ్రహ్మణ్యం శాస్త్రి, తవ్వ సన్యాసి శెట్టి, పి.సురేష్ మట్టి విగ్రహాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కుక్కర మోదకొండ, సిహెచ్ మధు, పి.కృష్ణా, మధు, మణి కంఠ, సిహెచ్ గోవింద్ జి.మహేష్ కుమార్, జాగాని ఈశ్వరరావు, రాంకీ, పుట్ట బలరాం, వీనస్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులు మాట్లాడుతూ గత 9సం.ల నుండి చాలా ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉంది. ప్రభుత్వం ప్లాస్టిక్ మరియు బెనర్లు రద్దు చేయడం ఆనందంగా ఉంది అని ట్రస్ట్ సభ్యులు తెలిపారు.

## ఘనంగా గిడుగు రామ్మూర్తి జయంతి వేడుకలు

**చోడవరం ఆగస్టు 29, ప్రభాతవార్త**



ప్రసన్న భారతి చోడవరం ఆధ్వర్యంలో గిడుగు వెంకట రామమూర్తి జయంతి నిలిలితెలుగు భాషా దినోత్సవంగా ప్రేమ సమాజం చోడవరంలో అధ్యక్షులు రోంగలి రాంబాబు విశిష్ట అతిథులుగా ఆంధ్ర పద్య కవితా సదస్సు రాష్ట్ర అధ్యక్షులు కె.కొటా రావు సాహితీ వేత్త డా.వెంకటేశ్వరులు జిల్లా అధ్యక్షులు ప్రేమ సమాజం రామారావు ప్రధాన వక్తగా రిటైర్డ్ డిగ్రీ కాలేజ్ తెలుగు అధ్యాపకులు జెట్టి ఎల్ల మంద తెలుగు భాష గొప్పతనాన్ని తెలుగు భాష ఎదుర్కుంటున్న ప్రమాదాన్ని దానిని కాపాడు కోవలసిన అవసరాన్ని అద్భుతంగా చెప్పారు. ఈ సందర్భంగా ప్రధాన వక్త ఎల్లమందని, తెలుగు పండితులు కొండలరావు రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ కృష్ణని సన్మానించడం జరిగింది. ఆర్క్ ప్రసాద్ రిటైర్డ్ ఆర్‌జెడి తిరుపతిరావు సమన్వయం చేశారు. ప్రసాద్ ప్రభుత్వ వైస్ ప్రిన్స్ పాల్ డిగ్రీ కాలేజ్, దేముడు మాస్టారు సాకేత్ ఫౌండేషన్ ప్రకాష్, డిఫెన్స్ గణేష్, కన్నయ్య సెట్టి, ప్రకాశరావు, ప్రసాద రాజు, డిగ్రీ కాలేజ్ స్టూడెంట్స్, శ్రీవిజ్ఞాన్ కాలేజ్ స్టూడెంట్స్ సత్యన్నారాయణ మాస్టారు, ఆర్ఎస్ఎన్ మాస్టారు, గణేష్ డిఫెన్స్ స్టూడెంట్స్ ఎంతో మంది తెలుగుభాష అభిమానులు పాల్గొన్నారు. జెట్టి ఎల్లమంద ప్రసంగం ఆద్యంతం తెలుగు పద్యాలతో ఆసక్తికరంగా తెలుగు భాష గొప్పతనాన్ని తెలియజేశారు.

## తహశీల్దార్ కార్యాలయంలో స్పందన

**యలమంచిలి, ఆగస్టు 29 ప్రభాతవార్త**

స్పందన కార్యక్రమంలో భాగంగా సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో 2 ఫిర్యాదులు అందాయని తహశీల్దార్ రాణి అమ్మాజీ తెలిపారు. ఫిర్యాదుల్లో ఒకటి డిఫామ్ పట్టా గురించి మరొకటి సరే రిపోర్ గురించి వచ్చాయని తహశీలార్ రాణి అమ్మాజీ తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పిఎం పాలెం, ఆగస్టు 29 ప్రభాతవార్త**

పోలాకి శ్రీనివాసురావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం వారి సూచనల మేరకు మంగళవారం 30న 33/11కెవి పీఎంపాలెం సబ్ స్టేషన్ లో 11కెవి పెప్సీ ఫీడర్ మరమ్మత్తు పనులు చేపట్టాలని ప్రతిపాదించబడింది. 11కెవి పెప్సీ ఫీడర్‌లో సప్తగిరి నగర్, బింద్రానగర్, ధర్మపురి కాలనీ, పిలకవానిపాలెం, కార్ షెడ్ జంక్షన్, షిప్ యార్డ్ కాలనీ, చాణక్యపురి లేఔట్, పీర్లెస్ కాలనీ, తారకరామ నగర్, ఏపీహెచ్‌బి కాలనీ, స్టేడియం ఏరియా, సాంకేతిక కాలేజ్ ఏరియాపైన పేర్కొన్న ప్రాంతాలకు ఉదయం 9 గం.ల నుండి మధ్యాహ్నం 3 గం.ల వరకు సరఫరా అంతరాయం కలుగునని తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ రేవళ్లపాలెం 11కెవి విద్యుత్ ఫీడర్‌లో మరమ్మత్తులు చేపట్టిన కారణంగా 30న ఉదయం 9 గం. నుంచి మధ్యాహ్నం 3 గం. వరకు బక్కన్నపాలెం రోడ్డు, రేవళ్లపాలెం, వాలినగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

## మేధా సెర్వో కంపెనీలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

**నర్సీపట్నం, ఆగస్టు 29 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా నర్సీపట్నం నందు గల గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో 1న హైదరాబాద్ నందు గల మేధా సెర్వో కంపెనీలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తునట్టు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి జిల్లా అధికారి టి.చాముండేశ్వరరావు తెలియజేసారు. డిప్లొమా, ఐ.టి.ఐలో (ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్స్) లలో ఉత్తీర్ణత సాధించి 25 సం.ల లోపు యువతీ, యువకులు పాల్గొనని తెలిపారు.

## మైనర్ బాలికను తీసుకువెళ్లిన వ్యక్తికి జైలు

**పాడేరు,ఆగస్టు29,ప్రభాతవార్త**

మైనర్ బాలికను ప్రేమించి తనతో విజయవాడ తీసుకువెళ్ళి అత్యాచారం చేసిన వ్యక్తి అయిన బంగురు వినోద్ కుమార్ గడి కుంచుమండ హుకుంపేట మండలను పాడేరు పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పాడేరు సిఐ సుధాకర్ మాట్లాడుతూ మైనర్ బాలికలను ప్రేమించడం వివాహం చేసుకోవడం తీవ్రమైన నేరం అని అలా చేస్తే పోక్సో కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## 22 నుంచి శ్రీమన్నారాయణ అష్టాక్షరి మహాయాగం

**చోడవరం, ఆగస్టు 29 ప్రభాతవార్త**



చోడవరం శ్రీ వేదనారాయణ ఆశ్రమం ఆధ్వర్యంలో ఈనెల 22 నుంచి 25 వరకు ఉత్తరాఖండ్ రాష్ట్రంలో గల బద్రి నారాయణ క్షేత్రంలో శ్రీమన్నారాయణ అష్టాక్షరి మహాయోగం నిర్వహించినట్టు వేదనారాయణ ఆశ్రమం వ్యవస్థాపకులు కేశవస్వామి ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శనం సీతారామచార్యులు తెలిపారు. సోమవారం కేశవ స్వామి ఆలయ ప్రాంగ ణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బద్రిక్షేత్రంలో అష్టాక్షరి మహాయోగం చేసేందుకు అవకాశం లభించిందని చెప్పారు. ఈ నాలుగు రోజులు పాటు బద్రి నారాయణ క్షేత్రంలో భగవత్ ప్రవచనాలు కూడా నిర్వహించబడునని తెలిపారు. సెప్టెంబర్ 22వ తేదీ సాయంత్రం నుంచి యాగ కార్యక్రమాలు ప్రారంభం అవుతాయని, 23, 24, 25 తేదీల్లో ఉదయం సాయంత్రం వరకు హెూమాది కార్యక్రమాలు, అగ్ని ధాన్యం కుంభార్చన స్వామికి విశేష అర్చన, ప్రధాన హెూమం, అష్టాక్షరి మహా మంత్ర హెూమం వంటి వివిధ కార్య క్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నాలుగు రోజులు స్వామివారికి సుప్రభాత సేవ, ఉత్సవమూర్తులకు విశేష అభిషేకాలు, స్వామివారికి తులసిదళంతో సహస్ర నామార్చన వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అయితే లక్షల రూపాయలతో కూడుకున్న ఈ మహా యాగానికి దాతలు తమ సహకారం అందించాలని కోరుతున్నారు. అవకాశం ఉన్నవారు బదరీ క్షేత్రంలో జరిగే ఈ హెూమానికి హాజరు కావచ్చని చెప్పారు. బద్రీనాథ్ క్షేత్రంలో ఇంతటి మహావకాశం వచ్చిన చోడవరం ప్రాంతీయులు అదృష్టవంతులని చెప్పారు. చివరి రోజు కార్యక్రమానికి ప్రభుత్వం విప్ కరణం ధర్మశ్రీ హాజరవుతారని ఆయ నతోపాటు పలువురు పుర ప్రముఖులు కూడా హాజరై అవకాశం ఉందని సీతారామస్వామి తెలిపారు. ట్రస్టు సభ్యులు ఉపాధ్యాయల శ్రీనివాసరావు, రామకృష్ణ, శశి పాల్గొన్నారు.

## చోడవరంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**చోడవరం ఆగస్టు 29, ప్రభాతవార్త**



చోడవరం పట్టణ పరిధిలో సోమవారం గుర్తు తెలియని వ్యక్తి మృత దేహాన్ని పోలీసులు కనుగొన్నారు. స్థానిక అందించిన సమాచారం మేరకు ఎస్సై విభీషణరావు సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితి పరిశీలించారు. ఆయన అందించిన వివరాలు ప్రకారం చోడవరం నుంచి గోవాడవెల్లి రహదారిలో సోమేశ్వర బంగ్లా వద్ద రోడ్డుకు ఎడమవైపులో 45 నుంచి 50 ఏళ్ళ వయసు కలిగిన వ్యక్తి మృత దేహాన్ని గుర్తించడం జరిగిందనీ చెప్పారు. ఇది సాధారణ మరణంగా భావిస్తున్నామని ఈ వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## అధిక వర్షపాతంతో జోరందుకున్న వరి నాట్లు


**మాడుగుల ఆగస్టు 29, ప్రభాతవార్త**



ప్రతి యాడాది కన్నా ఈ ఏడాది ఆగస్టులో అత్యధిక వర్షపాతం నమోదు కావడంతో వరి నాట్లు జోరు అందుకున్నాయని మండల వ్యవసాయ అధికారి ఎం.వాసుదేవరావు చెప్పారు. సోమవారం మాడుగుల గ్రామంలో జరుగుతున్న ఈ పంట నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. గత నాలుగైదు రోజులుగా అధిక వర్షపాతం నమోదవడంతో లోతట్టు ప్రాంతాల్లో పంట పొలాల్లో నీరు నిలిచిపోయిందని వాటిని కాలువల ద్వారా బయటికి పంపించాలని సూచించారు. అనంతరం పంట రక్షణకు 15 కేజీలు పొటాషియం యూరియా ముఖ్య గుళికలు పిచికారి చేస్తే పంటకు ఉపశమనం కలుగుతుందని ఆయన సూచించారు. అలాగే రెండు రోజుల్లో ఈ పంట నమోదుకు సమయం ముగుస్తుందని రైతులు తమ పంటలను నమోదు చేయించుకోవాలని చెప్పారు. కాగా ప్రతి ఏడాది ఆగస్టులో 188 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అవుతుండగా, ఏడాది ఇప్పటి వరకు 421 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయిందని చెప్పారు. ఈ నేపథ్యంలో వరినాట్లు ఊపందుకున్నాయని వెల్లడించారు. మాడుగుల మండలంలో మొత్తం 10600 ఎకరాల్లో వరినాట్లు వేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 7800 ఎకరాల్లో వరి నాట్లు పూర్తయ్యాయని మరో 10 రోజుల్లో మొత్తం వరినాట్లు పూర్తిగా కాగలవని చెప్పారు. అలాగే మాడుగుల మండలంలో ఇప్పటివరకు 5,600 ఎకరాలకు ఈ పంట నమోదు పూర్తయిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు డి.సత్యనారాయణ, బి.జగన్నాథరావు, ఆర్బికె సిబ్బంది బి.జ్యోతి, టిఎంఏ రేణుక, ఎం.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## దొరగూడలో రాష్ట్ర పశు సంవర్ధక శాఖ బృందం పర్యటన

**ముంచంగిపుట్టు, ఆగస్టు 29 ప్రభాతవార్త**



మండలంలోని లక్ష్మీపురం పంచాయితీ ఆవరణ మారుమూల గ్రామమైన దొరగూడ గ్రామంలో ఆం త్రాక్స్ వ్యాధి లక్షణాలతో ఏడుగురు గిరిజనులు బాధపడుతున్న విషయం తెలుసుకున్న రాష్ట్ర పశు సంవర్ధక శాఖ బృందం సోమవారం ఆ గ్రామంలో పర్యటించారు. రాష్ట్ర హెల్త్ ఆర్గనైజేషన్ డా.రమ్య ఆం త్రాక్స్ లక్షణాలు ఉన్న బాధితులను పరిశీలించారు. శరీరంలో కురుపులు వ్యాప్తి, తినే ఆహారం, వాడే నీరుపై క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. మేకలు, పశువుల శాలలను పరిశీలించి, వ్యాధుల బారిన పడుతున్నాయా, గతంలో మేకలు ఏ విధంగా చనిపోయాయి. వాటిని ఏమి చేశారు. అన్న దానిపై ఆరా తీశారు. దీనికి స్పందించిన గ్రామ గిరిజనులు గత రెండు నెలల వ్యవధిలో 40 మేకలు విరోచనాలతో మృతి చెందగా వాటిని తినడం వల్లనే శరీరం అంతా కురుపులు వచ్చాయా అని ఆందోళన చెందుతున్నారు. అనంతరం 15 పశువుల డంగ్, మట్టి నమూనాలు, నీటుల శాంపిల్స్‌ను సేకరించారు. అనంతరం గ్రామ గిరిజనులను ఉద్దేశించి పశువుల సంరక్షణ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి, పలు సూచనలు చేశారు. విజయవాడకు చెందిన ఆంత్రాక్స్ నమూనాలను సేకరణకు వచ్చి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సైతం మరో దఫా ఆంత్రాక్స్ అనుమానితుల కురుపుల వద్ద నుంచి రక్త నమూనాలను సేకరించారు. అనంతరం గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి, వైద్య సేవలు అందించారు. మందులను పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖ అధికారులు దొరగూడ గ్రామంలో 17 కుటుంబాలకు బియ్యం, కందిపప్పు, నూనె వంటి నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. మండల సీపీఎం నేతలు సైతం దొరగూడ వెళ్లి అనుమానితులను పరామర్శించారు. వ్యాధికి గల కారణాలపై ఆరా తీశారు. మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర జిల్లా, మండల స్థాయి వైద్య పశు సంవర్ధక శాఖ రెవెన్యూ అధికారులు అంతా దొరగూడ గ్రామానికి కొండలు ఎక్కి, వాగులు దాటి సాహస ప్రయాణం చేశారు. ఈ కార్యక్రమంలో మైక్రో బయాలజిస్ట్ ధనరాజు, ఆర్ఓడీఎల్ డా.నాగపల్లి, లక్ష్మీపురం సర్పంచ్ కె.త్రినాథ్, వైఎస్ఆర్సీపి సత్యనారాయణ, బబ్బూరు వైద్యాధికారి ప్రతాప్, వైద్య పశు సంవర్ధక శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ బాస్కెట్ బాల్ అసోసియేషన్(ఏపీబీఏ) చైర్మన్‌గా ఎంపి విజయసాయిరెడ్డి

**ప్రభాతవార్త, విశాఖపట్నం**

ఆంధ్రప్రదేశ్ బాస్కెట్ బాల్ అసోసియేషన్ చైర్మన్‌గా వైఎస్ఆర్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. దీనికి సంబంధించిన వివరాలు విజయసాయిరెడ్డి తన ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. ఇటీవలే తాను బాస్కెట్‌బాల్ సంఘం చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యానని విజయసాయిరెడ్డి తెలిపారు. జాతీయ క్రీడాదినోత్సవం రోజున ఆంధ్రప్రదేశ్ బాస్కెట్ బాల్ అసోసియేషన్ చైర్మన్ పదవీ బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందని తెలిపారు. ఏపీలో బాస్కెట్ బాల్ క్రీడ సర్వతోముఖాభివృద్ధికి శక్తిమేర కృషి చేస్తానని అన్నారు. బాస్కెట్ బాల్‌ను భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన క్రీడల్లో ఒకటిగా మార్చడానికి గొప్ప ఆటగాళ్ళను తయారు చేయడానికి శ్రమిస్తానని ఆయన తెలిపారు.

## చీపురుపట్టిన జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ లక్ష్మీశ

7వ పేజీ తరువాయి

రోడ్డు మధ్య భాగాన్ని శుభ్రం చేయాలో పారిశుధ్య కార్మికులకు చూపుతూ స్వయంగా చీపురు పట్టి శుభ్రం చేశారు. ఇళ్ళ ముందు తుప్పు పట్టి నిరుపయోగంగా ఉన్న వాహనాల కింద వ్యర్థాలు అధికంగా ఉన్నాయన్నారు. వాహనాల యొక్క యజమానులకు నోటీసులు ఇచ్చి వాటిని వెంటనే తొలగింపజేయాలని పట్టణ ప్రణాళికాధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్‌జి శాస్త్రి, జోనల్ కమిషనర్ శివప్రసాద్, ఎస్ఈ కృష్ణారావు, ఏసీపీ వెంకటేశ్వరరావు, ఎంహెచ్ఓ డాక్టర్ సునీల్, ఈఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ లాంటి తెలుగు భాష అని మరవద్దు

7వ పేజీ తరువాయి

తెలుగు భాషా నిర్మాతల్లో ముఖ్యుడు గిడిగు వెంకట రామమూర్తి అని, ఆయన శ్రీకాకుళం జిల్లాలోని పర్వతాల పేటలో జన్మించారని వివరించారు. గిడుగు జీవిత కాలం తెలుగు భాష కొరకు, తెలుగు భాష ఔన్నత్యానికి పాటుపడ్డారని, అమ్మలాంటి తెలుగు వాడుక భాషక కోసం అనేక ఉద్యమాలు చేశారన్నారు. కొంతమంది ప్రాచీన భాష సంస్కృతంలో విద్యా బోధన జరగాలని వాదించే వారు అని వివరించారు. ఆయన తెలుగు భాష స్వచ్ఛందంగా వ్రాయడం, చదవడం కొరకు పాటుపడే వారిని, ఉపాధ్యాయ వృత్తిని చేపట్టే తెలుగు కమ్మదనాన్ని విద్యార్థులకు చూపించడమే కాకుండా, ఎన్నో రచనల ద్వారా ప్రజలను చైతన్య పరిచేవారని తెలిపారు. రామ్మూర్తి జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 29న తేదీన తెలుగు భాషా దినోత్సవం జరుపుకుంటున్నామని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమినర్లు, ప్రధాన ఇంజనీరు, పట్టణ ప్రణాళికాధికారులు, ఇతర ఉన్నతాధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన రూ. 32 కోట్లతో కశింకోట -బంగారుమెట్ట రోడ్డు విస్తరణ

7వ పేజీ తరువాయి

అందుబాటులోకి తవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ రోడ్డు నిర్మాణ పనులు పూర్తయితే చాలా కాలంగా అపరిష్కతంగా ఉన్న ఈ సమస్య పరిష్కారం అవుతుంది. అనంతరం అక్కడి నుంచి గుడివాడ నగర్లోని జగనన్న కాలనీకి చేరుకున్న మంత్రి అమర్నాధ్ అక్కడ ఏర్పాటు చేసిన వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు అక్కడ 80 ఇళ్ల నిర్మాణాన్ని మంత్రి ప్రారంభించి మరికొంతమందికి ఇళ్ల పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు మంత్రి వద్దకు వచ్చి తమకు ఇళ్ల పట్టాలు రాలేదని చెప్పుకొచ్చారు. దీనిపై ఆయన స్పందిస్తూ అధికారులు వెంటనే వారి అభ్యర్థన లను స్వీకరించి, అర్హత ఉన్నప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 90 రోజుల్లోగా అర్హులైన వారందరికీ పట్టణాల అందాలని ఆయన ఆదేశించారు. **పార్టీలో చేరికలు:** ఈ సందర్భంగా పెద్దిశెట్టి రమేష్, దాడి రాజేశ్వరి నేతృత్వంలో తెలుగుదేశపార్టీ నుంచి సుమారు 30మంది నాయకులు వైయస్సార్ స్పీలో చేరారు. వీరికి మంత్రి అమర్నాధ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. పార్టీ అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు జగన్మోహన్‌రెడ్డి విధివిధానాలకు ఆకర్షితులమై తాము ఈపార్టీలోకి స్వాగతం పలికారు. పార్టీ అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు జగన్మోహన్‌రెడ్డి విధివిధానలుకు అకర్షితులమై తాము ఈ పార్టీలో చేరుతున్నట్టు రమేష్ తెలియజేశారు. మంత్రిని కలిసిన ఆటో సంఘం నాయకులు ఇదిలా ఉండగా ఈ ప్రాంతానికి చెందిన సుమారు 70మంది ఆటో డ్రైవర్ల సంఘం నాయకులు అమర్నాధ్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అమర్నాధ్, ఖాకీ షర్టు తొడిగి సన్మానించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ల సంఘం నాయకులు మాట్లాడుతూ తాము ప్రాంతంలో ఆటో స్టాండ ఏర్పాటు అందుకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాల్సిందిగా మంత్రి అమర్నాధ్ ను కోరారు. అధికారులతో మాట్లాడి త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.

## జోరందుకున్న బూడి ఇంటింటి ప్రచారం

7వ పేజీ తరువాయి

పర్యటిస్తూ ప్రజల నుంచి నీరాజనాలు అందుకుంటున్నారు. దానిలో భాగంగా సోమవారం ఆయన మర్రివలస గ్రామంలో జరిగిన గడపగడపకు కార్యక్రమంలో పాల్గొనే ప్రజలతో ముచ్చటించారు. స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుంటూ ప్రజలతో మమేకమయ్యారు. ప్రతీ ఇంటికి వెళ్లి వారికి అందుతున్న ప్రభుత్వ పథకాలను వారికి తెలియజేశారు. గ్రామాల్లో ఉన్న డ్రైనేజీ సమస్యలను, మంచి నీటి కుళాయిలు ఏర్పాటుకు అధికారులను ఆదేశించారు. అనివార్య కారణాల వాళ్ల సంక్షేమ పథకాలు అందుకోలేని లబ్ధిదారులు వివరాలను నమోదు చేసుకుంటూ వారికి సంక్షేమ పథకాలు అందజేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారిని ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ విచ్చిన మాటను నిలబెట్టుకుంటూ అన్ని వర్గాల వారికి న్యాయం చేస్తూ ప్రతీ ఇంటికి లబ్ధి చేకూరుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కాబట్టి ఆయనకు ప్రతీ ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. మాడుగుల నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో పని చేస్తున్నామని ప్రతీ ఒక్కరు సహకారం అందించాలని కోరారు. ఉపముఖ్యమంత్రితో పాటు ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొని మహిళలతో ముచ్చటిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ తండ్రి నివేదించేవారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్, బాబు, ఎంపీడీఓ కె.శశీదేవి, జెడ్పీటీసీ తర్లె అనురాధ ఎంపీపీ రెడ్డి, జగన్ మోహన్, మండల గ్రామ స్థాయి అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సి.ఎం.ఆర్. ఆధ్వర్యంలో మట్టి, విత్తనాలతో తయారుచేసిన వినాయక విగ్రహాల పంపిణీ

7వ పేజీ తరువాయి

సెంట్రల్ నందు సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు వినాయక విగ్రహాలను పంపిణీచేయటం జరుగింది. ఈ వినాయక ప్రతిమ పూర్తిగా పర్యావరణ హితమైన బంకమన్ను మరియు విత్తనాలతో సమే ళనంతో తయారుచేయబడినవి, ఈ ప్రతిమలు పూజానంతరం తన ఇంటివద్దనే నీళ్ళు పోసి నిమజ్జనం చేసిన వారం రోజుల తరువాత ఆ నిమజ్జనంగావించబడిన ప్రతిమ నుండి మొక్కలు మొలకెత్తుతాయి. సిఎంఆర్ ఆధ్వర్యంలో సుమారు పదివేలు మట్టి గణపతి ప్రతిమలను మరియు ఐదేవేలు మట్టి మరియు విత్తనాలతో తయారుచేసిన ప్రతిమలను పంపిణీ చేయటం జరిగింది. కార్యక్రమంలో సిఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి కెమికల్స్ మరియు రంగులు లేకుండా బంకమన్నుతో తయారుచేసిన గణపతినే పూజించి పర్యావరణాన్ని రక్షించాలని పిలుపునిచ్చారు.

## రైతు సంక్షేమ పథకాలతో ఏఓబీలో గంజాయి సాగుకు స్వస్తి

7వ పేజీ తరువాయి

ప్రభుత్వం గిరిజన రైతులకు 2.5 లక్షల ఎకరాలకు ఆర్ఓఎఫ్ఆర్ టికేటి పట్టాలు అందించిందని అన్నారు.

**కులమతాల మధ్య కుంపటి రాజేస్తున్న విపక్షాలు..**

కులం, మతం, దేవుళ్ళ పేరుతో తప్పుడు ప్రచారం చేస్తూ రాష్ట్రంలో కులమతాల మధ్య కుంపటి రాజేయ్యాలనుకుంటే జనం అసహ్యించుకుంటారని విజయసాయిరెడ్డి అన్నారు. ప్రజలు కలిసిమెలిసి సంతోషంగా ఉంటే విపక్షాలు ఓర్వలేకపోవడం బాధాకరమని అన్నారు.

**ట్రాన్స్ జెండర్‌కు వైద్య సదుపాయాలు..**

అయుష్మాన్ భారత్-సీఎం జన్ ఆరోగ్య యోజన పథకం కింద ట్రాన్స్ జెండర్‌కు వైద్య సదుపాయాలు కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చొరవ సామాజిక న్యాయానికి అద్దం పడుతోందని అన్నారు. ట్రాన్స్ జెండర్ వ్యక్తులు సరైన వైద్య సదుపాయాలు పొందడంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ తాజా నిర్ణయంతో వారి సమస్యలకు శాశ్వతంగా చెక్ పడిందని అన్నారు.

## అల్లర్లకు, అశ్లీలనృత్యాలకు తావులేకుండా వినాయచవితి ఉత్సవాలను జరుపుకోండి

**కొయ్యూరు, ఆగస్టు29, ప్రభాతవార్త**

ఎటువంటి అల్లర్లకు, గొడవలకు, అశ్లీలనృత్యాలకు తా వులేకుండా వినాయకచవితి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవచ్చునని కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులకు పంపించిన ఒక ప్రకటనలో ఇలా వివరించారు. గ్రామాల్లో వినాయకచవితి ఉత్సవాలను నిర్వహించదలిచిన కమిటీవారు విధిగా మైక్, తదితర లౌడ్‌స్పీకర్లకై పోలీసుశాఖ అనుమతులు పొందాల్సి ఉందన్నారు. అలాగే నిమజ్జన సమయంలో ఎటువంటి అశ్లీలనృత్యాలు ప్రదర్శించరాదన్నారు. వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించినచోట, అలాగే నిమజ్జన ఊరేగింపుసమయంలోనూ విద్యుత్‌పట్ల అప్రత్తంగా ఉండాలని, నిమజ్జనంచేస్తున్నచోట కాలువలయొక్క లోతును పరిశీలించాలని, చిన్నపిల్లలను దూరంగా ఉంచడం ద్వారా ఎటువంటి ప్రమాదాలు జరక్కుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.

## వినాయక చవితి పండుగకు నిబంధనలను సడలించాలి

**మాకవరపాలెం అగష్టు 29 ప్రభాతవార్త**

హిందువుల ప్రదమ పండుగ వినాయక చవితికి ఎటువంటి నింబంధలు లేకుండా చూడాలని ఎస్సై రామకృష్ణారావుకి టిడిపి నాయకులు కోరారు. ఈమేరకు సోమవారం స్థానిక పోలీస్-స్టేషన్‌లో మండల టిడిపి అధ్యక్షులు అర్.వై.పాత్రుడు సమక్షంలో టిడిపి నాయకులు ఎస్సైకి వినతి పత్రం అందజేసారు. గ్రామాల్లో తొలి పండుగగా భావించే వినాయక చవితి అత్యంత వైభంగా చేసుకోవడం అనవాతీగా వస్తుందన్నారు. దీనిపై పోలీసు పూర్తిగా సహకారం అందించి హిందువుల మనోభావాలు గౌరవించాలని టిడిపి నాయకులు కోరారు.

## జ్ఞానాపురంలో షార్ట్ సర్క్యూట్‌తో బూడిదైన ఇళ్ళు

**జ్ఞానాపురం, ఆగస్టు 29, ప్రభాతవార్త**

జ్ఞానాపురంలో షార్ట్ సర్క్యూట్ కారణంతో ఇళ్ళు కాలిబూడిదైంది. అధృష్టవసాత్తు గ్యాస్ సిలిండర్ పేలకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఇంట్లో ఉన్న ఫర్నిచర్‌తో పాటు చదువుకున్న సర్టిఫికేట్లు, ఇతర విలువైన వస్తువులన్నీ కాలిపోయాయి. సోమవారం తెల్లవారు జామున మూడు గంటల ప్రాంతంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంతో ముందుగా పొగ ఇళ్ళంతా వ్యాపించినట్టు బాదిత మహిళ తెలిపారు. పొగతో ఊపిరీ ఆడకపోవడంతో నిద్రలేచిన ఇంట్లో వారు ఒక్కసారిగా మంటలు ఇళ్ళంతా అలుముకోవడంతో గగ్గోలు పెట్టారు. స్థానికులు వెంటనే స్పందించి ఇంటి వెనుక గోడకు ఉన్న చిన్నపాటి రంధ్రం నుంచి భర్త, బార్య , ఇద్దరు ఆడపిల్లలను రక్షించారు. అక్కడికి చేరుకున్న వారు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించడంతో వారు కూడా సకాలంలో రావడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఇళ్ళంతా కాలిబూడిద అయినప్పటికీ గ్యాస్ సిలిండర్ పేలక పోవడంతో పరిసర ప్రాంతాల ప్రజలంతా ఊపిరిపీల్చుకున్నారు. ఇంటిలో ఉన్న వారు అద్దెకు ఉండటంతో వారి సామాగ్రి అంతా కాలిపోయింది. వారు నిరాశ్రయులయ్యారు. వీరికి ఇంటి యజమాని తాత్కాలికంగా కింది ఇంటి పోర్సన్ సమకూర్చడంతో వారు తలదాచుకుంటున్నారు. ఇటీవల మూడు లక్షల రూపాయలతో ఇళ్ళు మొత్తం ఆధునీకరించినట్టు ఇంటి యజమాని తెలిపారు. ఇళ్ళు మొత్తం కాలిబూడిద కావడంతో తన కష్టార్జితం అంతా కాలిబూడిదయిందంటూ యజమాని ఆవేదన చెందుతున్నారు. అలాగే ఇంటిలో అద్దెకున్న బాదితులు కూడా నిరాశ్రయులయ్యారు.

**స్పందించిన తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజక వర్గం ఇన్‌చార్జి ... గండి బాబ్జీ**

జ్ఞానాపురంలో ఇళ్ళు కాలిబూడిద కావడంతో ఇక్కడి స్థానిక వార్డు టిడిపి వార్డు అధ్యక్షులు అయితి. మదు గండి బాబ్జీకి సమాచారం అందించారు. ఆ కుటుంబాన్ని ఎలాగైనా ఆదుకోవాలంటూ బాబ్జిని కోరడంతో ఆయన కూడా బాదిత కుటుంబాన్ని, కాలిబూడిద అయిన ఇంటిని సోమవారం ఉదయం పరిశీలించారు. బాదిత కుటుంబానికి పార్టీపరంగా సహాయం అందించే ఏర్పాట్లు చేస్తానన్నారు. అలాగే ప్రభుత్వం నుంచి సహాయం అందేలా చూడమని వార్డు అధ్యక్షున్ని ఆదేశించారు. ఎంఆర్ఓ, ఇతర ఉన్నతాదికారులతో చర్చించి ప్రభుత్వం నుంచి కుటుంబాన్ని, ఇంటి యజమానిని ఆదుకునే ఏర్పాట్లు చేయమన్నారు. బాదిత కుటుంబానికి తక్షణ సహాయం ద్వారా గండి బాబ్జీ 20 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. బాదిత కుంటుబం గండిబాబ్జీ , తెలుగుదేశం పార్టీ నాయకుల ఉదారతపై బాదిత కుటుంబం , పరిసర ప్రాంతాల ప్రజలు అబినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సీనియర్ నాయకులు సీముసురు రాజేష్, అయితి రవి, తదితర టిడిపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్లెక్సీబ్యాన్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పునరాలోచించాలి

**పాడేరు, ఆగస్టు 29,ప్రభాతవార్త**




రాష్ట్రంలో ప్లాస్టిక్ ప్లెక్స్ బ్యాన్ చేస్తున్నామని రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రకటించిన నిర్ణయాన్ని పునరాలోచించాలని అల్లూరి జిల్లా పాడేరు జిల్లా కేంద్రంలో ప్లెక్స్ ప్రింటింగ్ అసోషియేషన్ పాడేరు డివిజన్ అధ్యక్షులుకొణతాల ప్రశాంత్,ప్రధానకార్యదర్శి సంతోస్ ఆద్వర్యంలో ప్లెక్స్ యజమానులు,ఫోటో గ్రామపర్లు సోమవారం ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయం నుంచి ప్రారంభమై అంబేద్కర్ జంక్షన్,సినిమాహాలు మీదుగా ఐటిడిఎ కార్యాలయం ఆవరణలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్దకు వెళ్లి పూలదండవేసి నివాళులు అర్పించారు. అల్లూరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకూ ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో జిల్లా రెవెన్యూ అధికారికి ప్లెక్స్ యజమానులు వినతిపత్రం అందజేసారు. ప్లెక్స్ యజమానులు సంతోష్,ప్రశాంత్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్లెక్సీ వ్యాపార పరిశ్రమపై సుమారు రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మంది జీవనోపాది పొందుతున్నామని అటువంటి పరిశ్రమపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్లాస్టిక్ ప్లెక్స్‌లను బ్యాన్ చేస్తున్నామని ప్రకటించడం అనలోచిత నిర్ణయంగా వారు పేర్కొన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన జిఒలో మా బాధ్యతగా సహకరిస్తామన్నారు. ప్లాస్టిక్ నిషేదం పివిసి 100 మైక్రాన్ లోపు బ్యాన్‌ను మేమంతా అనుసరిస్తున్నామని సంతోష్ ,ప్రశాంత్ తెలిపారు.ప్లెక్సీ ప్లాస్టిక్ కాదని 180 మైక్రాన్ కలిగిఉన్న ప్లెక్సీ రీసైకిల్ ,రీయూజ్ అవుతుందని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెటిరీయల్స్ సైన్సు ఇంజనీరింగ్ ,ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ,డిల్లీ వారు టెస్ట్ రిపోర్టు ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్నోరకాలుగా అప్పులు చేసి పెట్టుబడులతో ప్లెక్సీయూనిట్లు స్థాపించి ఎందరికో ఉపాధి కల్పిస్తున్నప్లెక్స్ పరిశ్రమను బ్యాన్ చేస్తున్నట్టు సిఎం వైఎస్ జగన్ ప్రకటించడంతో మా మనుగడ కోల్పోయి లక్షలాది మంది కుటుంబాలు రోడ్డున పడతాయని కావునా ప్లెక్స్ బ్యాన్‌పై సిఎం పునరాలోచించి ప్లాస్టిక్ నిషేదాన్ని ఎత్తివేయాలని సంతోష్,ప్రశాంత్ విజా ప్తి చేసారు.కోవిడ్ కారణంగా చాలా నష్టపోయామని ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న మా జీవితాలను చీకటి చేయడం బావ్యంకాదని సిఎం మాపై దయ ఉంచి సానుకూలంగా స్పందించి న్యాయం చేయాలని ప్లెక్స్ ప్రింటింగ్ యజమానులు సంతోష్,ప్రశాంత్ కోరారు.ప్లెక్స్ యజమానులు, మాధురి శ్రీను,పచ్చా రవీంద్ర, మనోహర్,రామారావు,ఈశ్వర్ పాల్గొన్నారు.

## డిడి కొండలరావు ఆకస్మికంగా పాఠశాలల తనిఖీలు

**పాడేరు,ఆగస్టు 29,ప్రభాతవార్త:**



అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులు ఐ.కొండలరావు జి.మాడుగుల మండలం మారుమూల ఉన్న గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలను సోమవారం ఆకస్మికంగా తనిఖీలు చేసారు,ఈ తనిఖీల్లో జి.మాడుగుల మండలం రోణంకిపుట్టు, నిట్టాపుట్టు, సాడేకు గిరిజన సంక్షేమ ప్రధమిక పాఠశాలలను డిడి కొండలరావు ఆకస్మికంగా సందరి ్శంచారు.ఈ సందర్భంగా విద్యార్థులకు విద్యాభోధన ఏవింగా చేస్తున్నారో విద్యార్ధులను అడిగితెలుసుకున్నారు. వారి ప్రతిభను ఏవిధంగా ఉందో విద్యార్థులతో పాఠ్యాశాలను అడిగి తెలుసుకున్నారు.ప్రధమిక విద్యాస్థాయిలోనే పిల్లలకు నాణ ్యమైన విద్య నందించాలని ఉపాధ్యాయులను డిడి కొండలరావు సూచించారు. ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయుల సమస్యలను పాఠశాలల నిర్వాహణపై డిడి ఆరా తీసారు. విద్యార్డులకు పాటాలను కూడా డిడి చెప్పి వారి ప్రతిభ నైపుణ్యతను కనుగున్నారు.

## ఇస్మాయిల్ మాష్టార్‌కి దక్కిన గౌరవం

**గాజువాక, ఆగస్టు29, ప్రభాతవార్త**




జిల్లా క్రడాభివృద్ధి ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా గోపాలపట్నం స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అక్కిరెడ్డిపాలెంలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న మహ్మద్ ఇస్మాయిల్‌ని జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేసి అవార్డు ప్రధానం చేశారు. శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా బలిపియన్ మాణిక్యాలు, ద్రోణాచార్యుల అవార్డు గ్రహిత వెంకటేశ్వర్, సీఈఓ నాగేశ్వరరావు, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి సూర్యారావు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఆంక్షలు లేకుండా అనుమతులు ఇవ్వాలి:కెఎన్ఆర్

**గాజువాక, ఆగస్టు29, ప్రభాతవార్త**

వినాయక చవితి ఆంక్షలు లేకుండా అనుమతులు ఇవ్వాలని కోరుతూ గాజువాక తహసీల్దార్ సుజాతకి గాజువాక బిజెపి కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు సోమువీర్రాజు పిలుపు మేరకు గాజువాక తహసీల్దార్‌కి వినాయక చవతికి ఎటువంటి ఆంక్షలు లేకుండా భక్తులకు అనుమతులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చామని ప్రతీ సారి హిందువుల పండగలపై ఆంక్షలు విధించడం రాష్ట్ర ప్రభుత్వంకి పరిపాటి అయిపోయిందని రాష్ట్ర అధ్యక్షులు సోమువీర్రాజు, సీఎం జగన్మోహన్‌రెడ్డికి లేఖ రాయడం వలనే రాష్ట్ర డీజీపీ ఆంక్షలు లేకుండా అనుమతులు ఇస్తామని చెప్పారని ఇది బిజెపి విజయమని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిరసపల్లి నూకరాజు, గోలి శంకర్‌రావు, బాటా శ్రీను, నాగేశ్వరరావు, జిలకర్ర భువనేశ్వరి, రామస్వామి, వెంకటరావు, కృష్ణంరాజు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 53 ఫిర్యాదులు

**(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)**

విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఆదేశాల మేరకు ప్రతివారం జరిగే స్పందన కార్యక్రమాన్ని క్రైమ్ డిసిపి జి.నాగన్న, అడ్మిన్ ఎసిడిసి ఎం.రామకృష్ణరాజులు సోమవారం విశాఖ సిటీ పోలీస కార్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. అలాగే అన్నీ పోలీస్‌స్టేషన్లలో జరిగిన స్పందన కార్యక్రమాలను సీపీ శ్రీకాంత్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పర్యవేక్షించారు. అందులో భాగంగా సిటీ పోలీస్ సమావేశ మందిరంలో జరిగిన స్పందనలో క్రైమ్ డిసిపి నాగన్న, ఏడిసిపి రామకృష్ణరాజు స్వయంగా స్పందన పిటీషన్లతో మాట్లాడి, పిటిషన్‌లు పరిశీలించారు. తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడి, సమస్యకు సంబంధించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకొని ఫిర్యాదిదారుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో ప్రజలు కుటుంబ కలహాలు, భూవివాదాలు, భార్యభర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయంకు సంబంధించిన 53 ఫిర్యాదులను అందజేశారు.

## బాధితుల ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి

**(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)**

బాధితుల ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ గౌతమి శాలి అధికారులను ఆదేశించారు. సోమవారం అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ, క్రైమ్స్ అదనపు ఎస్పీ బి.లక్ష్మీనారాయణ స్పందన కార్యక్రమంలో బాధితులతో ముఖాముఖి మాటాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్పందన ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్దేశిత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో 39 ఫిర్యాదులను అందుకున్నారు. వాటిలో ముఖ్యంగా భూవివాదాలు, కుటుంబ కలహాలు, చీటింగ్ తదితరాలు ఉన్నాయి. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిని చట్టపరిధిలో చర్యలు చేపట్టి ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులకు జిల్లా ఎస్పీ గౌతమి శాలి ఆదేశించారు.

## విశాఖలో 8 మంది సిఐల బదిలీ

**(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)**

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిఐలు బదిలీ అయ్యారు. ఈమేరకు పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. విశాఖ సిటీ విఆర్‌లో ఉన్న ఈ.వెంకునాయుడుని పెందుర్తి లా అండ్ ఆర్డర్‌కు వై.రామకృష్ణను పిఎంపాలెం పిఎస్ లా అండ్ ఆర్డర్‌కు కె.భవాని ప్రసాదరావును సైబర్ క్రైమ్ పిఎస్‌కు బదిలీ చేశారు. పెందుర్తిలో ఉన్న కె.అశోక్‌కుమార్‌ను వెస్ట్ ట్రాఫిక్ సర్కిల్‌కు, అక్కడ ఉన్న డి.శ్రీహరిరాజును సీఎస్బీ 4 ఎయిర్పోర్ట్ ఇంగ్రెషన్‌కు అక్కడ ఉన్న బి.నాగేశ్వరరావును సిటీ విఆర్‌కు వెస్ట్ క్రైమ్ సబ్ డివిజన్‌లో బి.లూథర్‌బాబును, మల్కాపురం పిఎస్ శాంతి భద్రతలకు అక్కడ ఉన్న కె.దుర్గాప్రసాద్‌ను వెస్ట్‌క్రైమ్ సబ్ డివిజన్‌కు బదిలీ చేశారు.

## శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం

### పిఎంపాలెం సిఐగా రామకృష్ణ బాధ్యతల స్వీకరణ

**(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)**

పిఎంపాలెం పోలీస్ స్టేషన్ శాంతి భద్రతల విభాగ సిఐగా వై.రామకృష్ణ సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈయన రేంజ్ విఆర్ నుంచి పిఎంపాలెం పోలీస్‌స్టేషన్ లా అండ్ ఆర్డర్ సిఐగా నియమితుల య్యారు. గతంలో రామకృష్ణ రూరల్ జి.కె.వీధి, శ్రీకాకుళం, కాశీబుగ్గ ప్రాంతాల్లో సిఐగా బాధ్యతలూ నిర్వహించారు. విశాఖ సిటీ పరిధిలో సిఐగా బాధ్యతలు నిర్వహించడం ఇదే మొదటి సారి. శాంతిభద్రత పరిరక్షణే ధ్యేయంగా కర్తవ్యాన్ని నిర్వర్తిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటివరకు సిఐగా విధులు నిర్వహించిన ఎ.రవికుమర్ అనకాపల్లి రూరల్ ప్రాంతం పోలీస్‌స్టేషన్ శాంతి భద్రతల విభాగానికి సిఐగా బదిలీ అయిన సంగతి తెలిసిందే.

**ఆశీలమెట్ట సబ్‌వేలో టూవీలర్లకు అనుమతి లేదు : ట్రాఫిక్ ఏడిసిపి అరిఫ్ ఉల్లా**

**(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)**

విశాఖనగరంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ముఖ్యమైన స్పాట్లలో ఆశీలమెట్ట సబ్‌వే ఒకటి. ఈ మధ్యకాలంలో వరుసగా సబ్‌వేలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతుండడంతో అధికారులు దృష్టిసారించారు. రోడ్డు ప్రమాదాల నివారణకై ట్రాఫిక్ ఎడిసిపి అరిఫ్ ఉల్లా సోమవారం ఆశీలమెట్ట సబ్‌వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్‌వేలో కొన్ని లోపాలు ఉన్నాయని, జివిఎంసి ఇంజనీరింగ్ విభాగ అధికారులు కొన్ని మార్పులు చేయాల్సి ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎసిపి శరత్‌రాజ్‌కుమార్, ఈస్ట్ 1, ట్రాఫిక్ సిఐ సూరినాయుడు, ఈస్ట్2 ట్రాఫిక్ సిఐ లీలారావు, ఎంవిపి ట్రాఫిక్ సిఐ షణ్ముఖరావు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

**గొలుగొండ అగస్టు 29, ప్రభాతవార్త**

కోత్తమల్లంపేట హైస్కూల్లో తెలుగు భాషా దిన్సోత్సవం ఘనంగా నిర్వహించారు. జాతీయ క్రీడా దిన్సోత్సంతో పాటు తెలుగు భాషా దినోత్సవం నిర్వహించి గిడుగు రామ్మూర్తి, హాకీ క్రీడా కారురులు ధ్యాన్‌చంద్ చిత్రపఠాలకు పూలమాలు వేసి నివాళులు అర్పించారు.

30-8Pg7exHMNWQE:Layout 1 8/30/22 12:32 AM Page 1



# ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం ఎన్ఎస్ఎటి స్కాలర్‌షిప్ షెడ్యూల్‌ను విడుదల చేసిన నారాయణ గ్రూప్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : హైదరాబాద్,ఆగస్టు29:** భారత దేశ అతిపెద్ద టాలెంట్ హంట్ ఎగ్జామ్ అయిన ఎన్ఎస్ఏటీ(నారాయణ స్కాలస్టిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్) 18వ ఎడిషన్ పోస్టర్‌ను నారాయణ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ కె.పునీత్ ఆవిష్కరించారు. 1వ తరగతి నుంచి 12వ తరగతి మధ్య చదువుతూ ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు నారాయణ కోచింగ్ సెంటర్ ఈ స్కాలర్‌షిప్ ఎగ్జామ్‌ను దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ ఎన్ఎస్ఏటీ పరీక్షను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు తమ పేర్లు నమోదు చేసుకోవడానికి ఎన్ఎస్ఏటీ వెబ్‌సైట్‌ను సందర్శించడం ద్వారా లేదా దేశంలోని ఏదైనా నారాయణ కోచింగ్ సెంటర్‌ను సంప్రదించడం ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ పరీక్షను అక్టోబర్ 26 నుంచి 30వ తేదీ వరకు,నవంబర్ 2 నుంచి 6వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఆఫ్‌లైన్‌లో పరీక్ష రాయదలుచుకున్న విద్యార్థులు నవంబర్ 12,20వ తేదీలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. 1 నుంచి 12వ తరగతి విద్యార్థులకు ఆయా రాష్ట్రాల నుంచి 9వ తరగతి చదువుతూ ఎన్ఎస్ఏటి కోసం నమోదు చేసుకున్న ప్రతి విద్యార్థికి ఒలింపియాడ్ పరీక్షలకు సంబంధించిన శిక్షణను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. 10వ తరగతి చదువుతూ ఎన్ఎస్ఏటీ కోసం నమోదు చేసుకున్న ప్రతి విద్యార్థికి ఎన్‌టిఎస్ఈ ఉచిత సపోర్టివ్ కోర్సులకు సంబంధించిన శిక్షణను ఉచితంగ అందించనున్నట్లు చెప్పారు. నారాయణ కోచింగ్ సెంటర్ డైరెక్టర్స్ డాక్టర్ పి.సింధూర నారాయణ,శరణి నారాయణ మాట్లాడుతూ దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక సంస్థలైన ఐఐటీ-జెఈఈ,నీట్ వంటి పోటీ పరీక్షలకు అత్యంత ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేయడం ద్వారా వారిని భవిష్యత్తులో వైద్యులుగా,ఇంజనీర్లుగా చూడాలన్నదే నారాయణ సంస్థ లక్ష్యం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థులెవరూ ఆర్థిక సమస్యల కారణంగా తన కలలతో రాజీపడకూడదని,అలాంటి విద్యార్థులను ముందుకు తీసుకురావడానికి నారాయణ ఎడ్యుకేషన్ గ్రూప్ అన్ని విధాలా సహాయాన్ని అందజేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నారాయణ సంస్థకు సంబంధించిన ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# జోరందుకున్న ఇంటింటి ప్రచారం నీరాజనాలు పలుకుతున్న ప్రజానీకం

**మాడుగుల (విశాఖపట్నం), ఆగస్టు 29 ప్రభాతవార్త:** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారం జోరు అందుకుంది. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన కె.కోటపాడు మండలంలో గ్రామ, గ్రామన విస్తృతంగా పర్యటిస్తూ ప్రజల నుంచి నీరాజనాలు అందుకుంటున్నారు. దానిలో భాగంగా సోమవారం ఆయన మర్రివలస గ్రామంలో జరిగిన గడపగడపకు కార్యక్రమంలో పాల్గొనే ప్రజలతో ముచ్చటించారు. స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుంటూ ప్రజలతో మమేకమయ్యారు. ప్రతీ ఇంటికి వెళ్లి వారికి అందుతున్న ప్రభుత్వ పథకాలను వారికి తెలియజేశారు. గ్రామాల్లో ఉన్న డ్రైనేజీ సమస్యలను, మంచి నీటి కుళాయిలు ఏర్పాటుకు అధికారులను ఆదేశించారు. అనివార్య కారణాల వాళ్ల సంక్షేమ పథకాలు అందుకోలేని లబ్ధిదారులు వివరాలను నమోదు చేసుకుంటూ వారికి సంక్షేమ పథకాలు అందజేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారిని ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ విచ్చిన మాటను నిలబెట్టుకుంటూ అన్ని వర్గాల వారికి న్యాయం చేస్తూ ప్రతి ఇంటికి లబ్ధి చేకూరుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కాబట్టి ఆయనకు ప్రతీ ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. మాడుగుల నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో పని చేస్తున్నామని ప్రతీ ఒక్కరు సహకారం అందించాలని కోరారు. ఉపముఖ్యమంత్రితో పాటు ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొని మహిళలతో ముచ్చటిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ తండ్రి నివేదించేవారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్, బాబు, ఎంపీడీఓ కె.శశీదేవి, జెడ్పీటీసీ తర్లె అనురాధ ఎంపీపీ రెడ్డి, జగన్ మోహన్, మండల గ్రామ స్థాయి అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళను హత్యచేసి నగలు అపహరణ

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** ఇంటిలో మహిళ ఒంటరిగా ఉన్న సమయం అదనుగా చూసుకొని గుర్తు తెలియని దుండగుడు ఇంటిలోకి ప్రవేశించి మహిళను గొంతుపిసికి ఆపై ముఖంను నేలకేసి బాది హత్యగావించి మహిళ ఒంటిపై ఉన్న నగలు తో పారిపోయిన సంఘటన స్థానికంగా సంచలనంగా మారింది. సోమ వారం సా యంత్రం హత్య గావింపబడిన మహిళ విజయలక్ష్మి(50) భర్త టిఫిన్ తెచ్చేందుకు బయటకు వెళ్ళి వచ్చే లోపు హత్య చేసిన దుండగుడు వంటిపై నగలు అపహరించుకుని పారిపోతున్న సమయంలో తిరిగి వచ్చిన భర్త ఓ అపరచిత వ్యక్తి పారిపోతున్నట్లుగా చెబుతున్నాడు. ఎంతో రద్దీగా ఉండే సమయంలో ఇటువంటి హత్య తోపాటుగా చోరీ జరగడం స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే చీరాల భావనారుషి పేటలో మృతురాలు విజయలక్ష్మి, (50) భర్త మదనగోపాలమూర్తిలు నివాసం ఉంటున్నారు. సోమవారం సాయంత్రం 6.30 సమయంలో మృతురాలి భర్త టిఫిన్‌కోరకై బయటకు వెళ్ళి తిరిగి ఇంటికి వచ్చే లోపే సదరు మహిళ హత్యకు గురి కావడం జరిగిందిన తెలిపారు. చీరాల డియస్పీ పి. శ్రీకాంత్ మాట్లాడుతూ మృతురాలి భర్త మదనగోపాలమూర్తి, అందిం చిన వివరాలు, సేకరించిన ఆధారాలు, సంఘన జరిగిన తీరును బట్టి పోలీ సు దరా ్యప్తు చేస్తున్నామనీ, కొన్ని ఆధారాలు లభ్యమయ్యాయనీ, సి.సి ఫుటేజీలను కూడా పరిశీలిస్తున్నామనీ త్వరలోనే హంతకుడిని పట్టుకుంటామని తెలిపారు.

## సీనియర్ జర్నలిస్టు వై.నాగేశ్వర్‌రావుకు ఉస్మానియా వర్సిటీ డాక్టరేట్

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త :** సీనియర్ జర్నలిస్టు వై.నాగేశ్వర్ రావుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రకటించింది. తెలుగు శాఖ నుంచి 'ఆధునిక తెలుగు సాహిత్యం- లౌకిక వాదం'పై సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి డాక్టరేట్ లభించింది. ఆచార్య డాక్టర్ డి. చంద్రశేఖర్ రెడ్డి పర్యవేక్షణలో సిద్ధాంత గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి వై.నాగేశ్వర్ రావు



సమర్పించారు. తన సిద్ధాంత గ్రంథంలో పొందుపరిచిన సాహిత్య విశ్లేషణ ద్వారా ఆధునిక తెలుగు సాహిత్యం ప్రజలను చైతన్యం చేసిందని, కుల, మత బేధాలు లేకుండా కలిసికట్టుగా ఉండే సమాజాన్ని కోరుకుందని పేర్కొన్నారు. వై.నాగేశ్వర్‌రావు రంగారెడ్డి జిల్లా కొహెడ గ్రామ వాస్తవ్యులు, అండాలు, నర్సింహ దంపతులకు 1964లో జన్మించారు. 33 ఏళ్లగా పాత్రికేయవృత్తిలో ఉన్న ఆయన తెలంగాణ ఉద్యమానికి ప్రత్యక్ష, పరోక్ష మద్దతిస్తూ.. ఎన్నో విలులైన కథనాలను అందించారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఆయనను అభినందిస్తూ.. 2018లో రాష్ట్రస్థాయి విశిష్ట పురస్కారాన్ని అందజేసి లక్షా116 నగదును ప్రకటించి సన్మానించింది. ఆయన 1989 నుంచి జర్నలిజంలో ఉంటూ.. ఉదయం దినపత్రికలోను పనిచేశారు. వార్త దినపత్రిక ప్రారంభం నుంచి కొసాగుతూ ప్రస్తుతం స్టేట్‌బ్యూరో చీఫ్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమ రంగాల విజన్ ఆధ్య యనం నిమిత్తం చైనా, మలేసియా వంటి దేశాల్లో ఉమ్మడి ఎపి ప్రభుత్వ హయాంలో మంత్రుల బృందంతో కలిసి పర్యటించారు. అలాగే రాష్ట్ర విభజన తర్వాత కూడా ఎపి నూతన రాజధాని నిర్మాణం అధ్యయం గురించి తెలంగాణ నుంచి ఏకైక జర్నలిస్టుగా వైఎస్ఆర్‌కు సింగపూర్‌లో మళ్లీ పర్యటించారు. ఈ సందర్భంగా తెలుగు శాఖ ఆచార్యులు డాక్టర్ సి.కాశీం, డాక్టర్ సూర్యధనుంజయ్, డాక్టర్ వి.నిత్యానందరావు, డాక్టర్ కమలాకర్‌శర్మ తదితరులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## కాళ్లూ చేతుల్ని నరుక్కున్న కాంగ్రెస్ ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త** 2004 పార్లమెంట్ ఎన్నికల్లో 145 సీట్లు తోనే కాంగ్రెస్ ఢిల్లీలో అధికారం సంపాదించిందని, వీటిలో 29 సీట్లు అప్పటి ఉమ్మడి ఏపీ నుంచే వచ్చాయని, ఏపీ నుంచి గెలిచిన సీట్లు 33కు పెరిగాయని, రాష్ట్రంలో కాంగ్రెస్ బలోపేతం కావడానికి రాజశేఖర్ రెడ్డి తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో తలెత్తిన సంక్షోభాన్ని కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ బృందం సక్రమంగా ఎదుర్కొనలేకపోయిందని ఆయన వ్యాఖ్యానించారు.

# అర్హత ఉన్న వారికి విదేశీ విద్యకు ఆర్థిక సాయం

## సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున

**సచివాలయం ఆగస్టు29, ప్రభాతవార్త:** జగనన్న విదేశి విద్య పథకంలో అర్హత సాధించిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ఆర్థిక సాయాన్ని అందిస్తుందని రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి మేరుగు నాగార్జున తెలిపారు. ఈ పథకంలో ఏడాదికి ఇంత మందికే ఇవ్వాలన్న పరిమితి లేదని స్పష్టం చేశారు. ఈ పథకంలో లబ్ధి పొందడానికి విద్యార్థులు సెప్టెంబరు 30వ తేదీ లోపుగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. జ్ఞానభూమి పోర్టల్ ద్వారా జగనన్న విదేశీ విద్య పథకంలో దరఖాస్తులకు స్వీకరించడం జరుగుతోందన్నారు. ఈ పథకానికి సంబంధించి నియమ నిబంధనలు, జీవీతో పాటుగా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడానికి ఎంపిక చేసిన వివరాల జాబితాను ఆ వెబ్‌సైట్‌లో పెట్టడం జరిగిందన్నారు. ప్రపంచ స్థాయిలో అత్యధిక ర్యాంకు కలిగిన యూనివర్సిటీల్లో సీట్లు సాధించడానికి అవసరమైన టోఫెల్, జీఆర్ఈ పరీక్షల్లో ఎస్సీ, ఎస్టీలకు ఉచిత శిక్షణ ఇచ్చే ప్రతిపాదన కూడా పరిశీలనలో ఉందన్నారు.

అంబేద్కర్ స్టడీ సర్కిళ్ల ద్వారా మరింత మెరుగైన శిక్షణను అందించడానికి ఏ కావాలో తనకు ప్రతిపాదనలు ఇవ్వాలని కూడా నాగార్జున అధికారులను కోరారు.

స్టడీ సర్కిళ్లలో మంచి ఫ్యాకల్టీని నియమించడంతో పాటుగా అభ్యర్థులకు అవసరమైన మంచి మెటీరియల్‌ను అందించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. సీఎం జగన్ స్టడీ సర్కిళ్లకు పూర్వ వైభవం తీసుకురావాలని కృతనిశ్చయంతో ఉన్నారని చెప్పారు. అభ్యర్థులకు నిరంతరం గ్రంథాలయం సౌకర్యం ఉండేలా చూడాలని సూచించారు.

## నెట్, సెట్ ఉన్న ఇన్‌సర్వీస్ డిగ్రీ లెక్చరర్లకు

# పిహెచ్‌డి అడ్మిషన్లకు అవకాశమివ్వాలి

- ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌కు టిజిసిటిఎ వినతి

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో లెక్చరర్లుగా పనిచేస్తూ నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్), స్టేట్ లెవల్ ఎలిజిబిలిటీ టెస్ట్(స్లెట్) అర్హత కలిగి ఉన్న అధ్యాపకులకు పీహెచ్‌డీ అడ్మిషన్లను నేరుగా పొందేలా అవకాశం కల్పిం చాలని తెలంగాణ ప్రభుత్వ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్(టీజీసీటీఏ) డిమాండ్ చేసింది. పీహెచ్‌డీ అడ్మిషన్ల కోసం ఉస్మానియా యూనివర్సిటీ జారీ చేసిన నోటిఫికేషన్‌లో నెట్, స్లెట్ ఉన్న వారు కూడా ప్రవేశ పరీక్షను రాయాల్సి ఉంటుందని పేర్కొనడంతో తమకు ప్రవేశ పరీక్ష నుంచి ప్రత్యేక మినహాయింపు ఇచ్చి.. పీహెచ్‌డీ అడ్మిషన్లకు అవకాశం కల్పించాలని కోరుతూ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సంగి రమేష్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఈ బ్రిజేష్ తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రికి వినతిపత్రం సమర్పించారు. ఇన్ సర్వీస్‌లో ఉండి నెట్, స్లెట్ అర్హత కలిగి ఉన్న డిగ్రీ లెక్చరర్లకు గతంలో ప్రవేశ పరీక్ష లేకుండా నేరుగా పీహెచ్‌డీ అడ్మిషన్లు ఇచ్చే వారని గుర్తు చేశారు. నెట్, స్లెట్ ఉన్న వారు యూనివర్సిటీలు, ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో బోధించ డానికి అర్హులుగా ఉన్నారని.. అలాగే పీహెచ్‌డీ అడ్మిషన్లను కూడా ఇచ్చేవారని గుర్తు చేశారు. ఇప్పుడు ఉస్మానియా యూనివర్సిటీ జారీ చేసిన పీహెచ్‌డీ నోటిఫికేషన్‌లో దీనిని తొలగించారని వారు ఉన్నతవిద్యా మండలి ఛైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. డిగ్రీ లెక్చరర్లకు కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్(సీఏఎస్) ద్వారా పదోన్నతులు పొందడానికి ..

అలాగే ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాళ్లుగా పదోన్నతులకు కూడా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) పీహెచ్‌డీని తప్పనిసరి చేసిందని రమేష్, బ్రిజేష్ గుర్తు చేశారు.

కాక తీయ యూనివర్సిటీ ఇన్‌సర్వీస్ వారికి పీహెచ్‌డీ అడ్మిషన్లను స్పెషల్ కేటగిరీలో ఇచ్చారని వారు ఛైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో తమకు సూపర్ న్యూమరీ కోటా కింద ఓయూలో పీహెచ్‌డీ అడ్మిషన్లకు అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఇంటర్ విద్య కమిషనర్ అధికార దుర్వినియోగంపై ఫిర్యాదు చేశాం

## ఇంటర్ గవర్నమెంట్ లెక్చరర్ల అసోసియేషన్

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** ఇంటర్ విద్య కమిషనర్ తనకు లేని అధికారాన్ని ఉపయోగిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని తెలంగాణ ఇంటర్మీడియట్ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ విమర్శించింది. ఇంటర్ కమిషనరేట్‌లో ఓఎస్‌డీ పోస్టును నిబంధనలకు విరుద్ధంగా సృష్టించి అధికార దుర్వినియోగానికి పాల్ప దుతున్నారని విజిలెన్స్ కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం జంగయ్య, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ గౌడ్ తెలిపారు. సర్వీస్ నిబంధనల ప్రకారం మంజూరు కాని పోస్టులకు ఫుల్ అడిషనల్ ఛార్జ్(ఎఫ్ఏసీ) కాకుండా ఇన్‌ఛార్జ్ మాత్రమే ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉద్యోగికి ప్రతినెలా వేతనంతో పాటు ప్రత్యేకంగా రెమ్యూనరేషన్ తీసుకునే అర్హత లేనప్పటికీ స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఒకేషనల్ ఎడ్యుకేషన్(ఎస్ఐవిఈ) నుంచి ప్రతి నెలా రూ. 30వేలు రెమ్యూనరేషన్ రూపంలో చెల్లిస్తున్నారని ఫిర్యాదు చేశారు.

# మిర్చి ధర రూ. 65 వేలు!

## ఎనుమాముల మార్కెట్‌లో రికార్డు స్థాయిలో ధర పలికిన ఎర్ర బంగారం.. విదేశాలకు ఎగుమతి

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్:** వరంగల్ జిల్లాలో మిర్చి ధర అంచనాలను మించిపోతుంది. సోమవారం రోజున కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టిన రైతు పండించిన పంటకు ఏకంగా 65వేల ధర పలకడంతో రైతు యార రవి, దుగ్గొండి మండలం మర్రిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి ఆనందం వ్యక్తం చేశాడు. గత ఏడాది వైరస్ సోకడంతో మిర్చి సాగు గణనీయంగా తగ్గింది. గతంలో 50వేల వరకు చేరింది. కొంత మంది రైతులు తాము పండించిన పంటను కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టుకున్నారు. ఈ రోజు తాను పండించిన మార్కెట్‌లో తీసుకు రాగా రికార్డు స్థాయిలో ధర పలికింది. ఈ ఏడాది కూడా చాలా మంది



రైతులు మిర్చి సాగు చేస్తున్నారు. పంట దిగుబడి ఎలా ఉంది. ధర ఏవిధంగా ఉంటుం దో వేచిచూడాలి. చాలామంది రైతులు గత ఏడాది పెట్టుబడికి భయపడ కుండా అప్పు చేసి పంటలను సాగు చేశారు. కొన్ని ప్రాంతాల్లో పంట పూర్తిగా వైరస్ సోకి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పెట్టుబడి పెట్టిన ఫలితం లేకుండా పోయింది. దీంతో మిర్చి రైతులు అప్పుల ఊబిలో ఇరుక్కు పోయారు. కొంత మంది రైతులు తాము పండించిన పంటను కోల్డ్ స్టోరేజిలో దాచుకోగా అనూహ్యంగా రికార్డు స్థాయిలో ధరలు పెరుగుతు న్నాయి. కోల్డ్ స్టోరేజిలో దాచుకున్న ఓ రైతు మిర్చి 65వేలు పలకగా సుమారు పది క్వింటాలు కొనుగోలు చేయగా అట్టి మిర్చిని ఇతర రాష్ట్రాలకు దేశాలకు ఎగు మతి చేయనున్నారు. ఇతర దేశాల్లో, రాష్ట్రాల్లో మిర్చిలకు ఎక్కువ ధర ఉండ టం వల్ల ఎనుమాముల మార్కెట్‌లో సుమారు రోజున 65వేల రూపాయలు ఒక క్వింటాకు కొనుగోలు చేయనున్నారని రైతులు తెలిపారు. కాగా వ్యవసాయ అధికారులు, ఆసాములు మిర్చి సాగుపై రైతులు దృష్టి సారించి అధిక లాభాలను పొందేలా చొరవ తీసుకోవాలని అభిప్రాయపడుతున్నారు.

**ఈ యేడాది ఎలా ఉంటుందో?** గత ఏడాది అకాల వర్షాలు, రాళ్ల వర్షాలతో మిర్చి రైతులకు పెనుముప్పు కలిగింది. దీంతో మిర్చి వేయాలంటేనే దడుసుకున్న రైతులకు ఈ ఏడాది పరిస్థితి బిక్కు బిక్కు మని సాగులో తలమునుకలయ్యారు. రికార్డు స్థాయిలో ధరలు పెరుగుతున్న నేపథ్యంలో చాలా మంది రైతులు మిర్చి సిగుకు మొగ్గ చూపుతున్నారు. అధిక మొత్తంలో పెట్టుబడి పెట్టడం నిరంతరం పర్యవేక్షణ అధిక మోతాదులో క్రిమి సంహారక మందులు చల్లాల్సి రావడంతో రైతులు భయంగానే పంట సాగుకు సమయత్తం అవుతున్నారు. దేవుడు కరుణిస్తే వైరస్ భారిన పడకుండా మిర్చి సాగు అధిక దిగుబడులు రావాలని రైతులు కోరుకుంటున్నారు.

# ఐకియాలో జాత్యంహాకార వివక్ష తగదు

- ట్విట్టర్ వేదికగా ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్
- జార్ఖండ్‌లోని దమ్కాలో 12 యేళ్ల ఘటనపైనా మంత్రి స్పందన

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** రాష్ట్ర పురపాలక, ఐటి శాఖల మంత్రి పలు అం శాలపై ట్విట్టర్ వేదికగా స్పందించారు. నగరంలో ఐకియా స్టోర్‌లో జాత్యంహాకార వివక్ష జరిగిందన్న వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. ఈ చర్య భయంకరమైందని, ఆమోద యోగ్యం కాదన్నారు. దయచేసి క్షమాపణను కోరాలంటూ మంత్రి సూచించారు. తమ స్టోర్‌కి వచ్చిన కస్టమర్లతో ఎలా ఉండాలి, వారితో ఎలా ప్రవర్తించాలన్న విషయం లో సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్నారు. ఐకియా స్టోర్ పద్ధతిని మార్చుకుంటే మంచిదంటూ ట్వీట్ చేశారు. అయితే ఐకియా స్టోర్‌లో జాత్యహంకార వివక్ష ఎదుర్కొంటున్నట్లుగా ఓ వ్యక్తి ట్వీట్ చేయడం తీవ్ర కలకలం రేపుతుంది.



నితన్ సేతిన ప్రొఫైల్ పేరుతో ఉన్న ఓ ట్విట్టర్ యూజర్ తమపై జరిగిన జాతి వివక్షను వివరించారు. తన భార్య కొనుగోలు చేసిన వస్తువులను సిబ్బంది తనిఖీ చేశారన్నారు. అంతకుముందు, ఆ తరువాత కొను గోలు చేసిన కస్టమర్లను మాత్రం తనిఖీ చేయలేదన్నారు. దీనికి కారణం కేవలం జాతి వివక్ష అన్నారు. సూపర్‌వైజర్ సిబ్బంది కూడా తమకు మద్దతు తెలిపారు. ఇంటర్నేష నల్ స్టోర్ తన బుద్ది చూపించుకుందన్నారు. దీనికితోడు రేసిజం అనే హాష్‌టాగ్‌ను జోడించారు. ఐకియా స్టోర్‌పై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కాగా మరో ట్విట్టర్లలో మంత్రి కెటిఆర్ స్పందించారు. జార్ఖండ్‌లోని దమ్కాలో ఓ 12 సంవత్సరాల క్రితం పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటనపై మాట్లాడుతూ బాలికను హత్య చేసిన అత్యంతక్రూరమైన క్రిమినల్ షారూఖ్‌కు ఈ సమాజంలో స్థానం లేద న్నారు. ఆ నేరగాడిలో ఎలాంటి పశ్చాత్తాపం కనిపించడం లేదన్నారు. ఐపిసి, క్రిమినల్ ప్రొసిజర్ కోడ్, జువైనల్ చట్టాలను మార్చాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి నింది తులకు కఠినమైన శిక్షలు విధించాలన్నారు. నిందితులు బయటకు రాకుండా చూడాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే బలమైన చట్టాలు అవసరం లేదన్నారు.

## అక్టోబర్ 2న జింఖానాగ్రౌండ్స్‌లో 'ప్రపంచ శాంతిసభ'

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2వతేదీన సికింద్రాబాద్‌లోని జింఖానా మైదానంలో "ప్రపంచశాంతి సభ"ను నిర్వహిస్తున్నట్లు గ్లోబల్ పీస్ ప్రెసిడెంట్ కె.ఎ పాల్ అన్నారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

# జెఎ పోస్టుల రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** సింగరేణిలో జూనియర్ అసిస్టెంట్ (జెఎ) పోస్టులకు సంబంధించిన రాత పరీక్ష కోసం పకడ్బందీ ఏర్పాటు చేసి నట్లు ఆ సంస్థ డైరెక్టర్ ఎస్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటనలో సెప్టెంబర్ 4వ తేదీన జరిగే ఈ రాత పరీక్షకు సంబంధించి రాష్ట్రంలోని 8 జిల్లాల్లో 187 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు.

177 జెఎ పోస్టుల భర్తీ కోసం 1.02 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. అయితే వీటిలో అర్హతలు ఉన్న 98,880 మంది అభ్యర్థులకు హాల్ టిక్కెట్లు జారీ చేసినట్లు చెప్పారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్లను సింగరేణి వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

సెప్టెంబర్ 4వ తేదీ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకూ పరీక్షను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, కొత్తగూడెం, మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలియచేశారు.

# మోడీ ప్రభుత్వ తప్పుడు ఆర్థిక విధానాల వల్లే ధరల పెరుగుదల

## రెండు కోట్ల ఉద్యోగాల పేరిట మోసం చేశారు: ఒడిశా ఎంపి సప్తగిరి శంకర్ ఉలక

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** దేశంలో ధరల పెరుగుదలకు మోడి ప్రభుత్వం అనుసరిస్తున్న తప్పుడు ఆర్థిక విధానాలే కారణం అంటూ ఒడిశా ఎంపి సప్తగిరి శంకర్ ఉలక ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పిసిసి వర్కింగ్ ప్రసిడెంట్లు మహేష్‌కుమార్‌గౌడ్, అంజన్‌కుమార్ యాదవ్, అధికారి ప్రతినిధి బెల్లయ్యనాయక్, మెంబర్‌షిప్ చీఫ్ కో ఆర్డినేటర్ హర్కర వేణుగోపాల్, టిపిసిసి ఫిషర్ కమిటీ ఛైర్మన్ మెట్టుసాయికుమార్‌లతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా సప్తగిరి శంకర్ మాట్లాడుతూ యువతకు యేటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడి, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, రికార్డు ధరల పెరుగుదల, అత్యధిక నిరుద్యోగిత అనేక పీడకలని అందించారన్నారు. గడిచిన ఎనిమిది సంవత్సరాలలో మోడి ప్రభుత్వం రికార్డు స్థాయిలో ధరలను పెంచిందన్నారు. దేశంలో అడ్డగోలుగా రికార్డు స్థాయిలో నిత్యావసర వస్తువుల



ధరలు పెరిగిపోయి సామాన్యుడు బతకలేని పరిస్థితి ఉందన్నారు. 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ధరల పెరుగుదలను నియంత్రించడంలో ప్రధాని మోడి విఫలం కావడమే కాదు, ఆయన తప్పుడు విధానాలు, మోసపూరిత విదానాలు ప్రజల కష్టాలను మరింత పెంచాయన్నారు. ఆహార ధాన్యాలు, పెరుగు, లస్సీ, మజ్జిగ వంటి నిత్యావసర వస్తువులు జిఎస్‌టి రహితంగా ఉన్నాయన్నారు. 2019లో ఓటర్లకు ప్రగల్బాలు పలికిన మోడి 2022లో ఆ వస్తువులపై జిఎస్‌టిని విధించారన్నారు. పెట్రోల్, డీజిల్, ఎల్‌పిజి అంతర్జాతీయ ధరలు 2021-22 కంటే 2013-14లో చాలా తక్కువగా ఉన్నాయన్నారు. అయితే వినియోగదారులు యుపిఏ ప్రభుత్వ హయాంలో కంటే ఈ రోజు ఒక లీటర్ ఇంధనం, ఎల్‌పిజి సిలిండర్ కోసం చాలా ఎక్కువ చెల్లిస్తున్నామన్నారు. మోడి ప్రభుత్వ విధాన ఎంపికల ఫలితంగా దేశంలో నిరుద్యోగుల పరిస్థితి తీవ్రంగా క్షిణించిందన్నారు.

ప్రభుత్వ యువజన వ్యతిరేక విధానల వల్ల కేంద్ర ప్రభుత్వంలో 10 లక్షల ఖాళీలు ఏర్పడ్డాయన్నారు. ఇది మొత్తం మంజూరైన పోస్టులలో 24శాతం అన్నారు. అగ్నిపథ్‌తో యువతతో పాటు దేశ భద్రతకు ముప్పువాటిల్లనుందన్నారు. జూన్ 2021 నుంచి ఏడు దేశ వ్యాప్తం నిరసనలు, సామూహిక ఉద్యమ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. సెప్టెంబరు 4న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో మెహంగై పర్ హల్లా బోల్ ర్యాలీని నిర్వహిస్తామన్నారు. ప్రజా వ్యతిరేక, యువకుల వ్యతిరేక మార్గం నుంచి ప్రభుత్వం తన పంథానుమార్చుకునేలా ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలలో మాతో చేరాలంటూ ప్రజలందరిని కోరారు.

శ్రీకాకుళం వార్త
మంగళవారం 30 ఆగస్టు 2022

## కౌన్సిలర్ల సమన్వయంతో అభివృద్ధి చేపట్టండి
### కౌన్సిల్ సమావేశంలో ఎంఎల్‌సి విక్రాంత్

పాలకొండ, ఆగస్టు 29 ప్రభాతవార్త



పట్టణంలోని వీధిదీపాల నిర్వహణ, పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా తదితర అంశాలపై కౌన్సిలర్ల సమన్వయంతో నగరపంచాయతీ అభివృద్ధి చేపట్టాలని శాసనమండలి సభ్యులు పాలవలస విక్రాంత్ పేర్కొన్నారు. సోమవారం నగరపంచాయతీ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ ఛైర్మన్ యందవ రాధాకుమారి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న పాలవలస విక్రాంత్ మాట్లాడుతూ ప్రాధాన్యతను బట్టి తక్కువ బడ్జెట్‌తో వున్న పనులను ముందుగా పూర్తి చేయాలని, కౌన్సిర్లతో ఒక కమిటీ ఏర్పాటు చేసుకొని కమిటీ పర్యవేక్షణలో పనులు జరిగేలా చూడాలన్నారు. ముందుగా 17 అంశాలపై కౌన్సిల్‌లో తీర్మానించగా 16 అంశాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. పాలకొండ పంచాయతీ ఏర్పాటు నుండి ప్రస్తుత అప్‌గ్రేడ్ అయిన మున్సిపాలిటీ వరకు పాలకులైన వారి ఫోటోలు, పేర్లను కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేయాలని విక్రాంత్ సూచించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కిల్లారి మోహనరావు మాట్లాడుతూ పాలకొండ పట్టణానికి నాలుగు తరాల నుండి సేవలందిస్తున్న పాలవలస కుటుంబీకులు స్వర్గీయ పాలవలస సంఘంనాయుడు విగ్రహాన్ని ప్రతిష్టింపచేయాలని కోరారు. కమిషనర్ రామారావు మాట్లాడుతూ పట్టణంలో నాన్ అమృత్ పథకం త్వరలో ప్రారంభమవుతుందని, తద్వారా మంచినీటి కొరత తీరుతుందన్నారు. ప్రస్తుతానికి పురాతన పైపులైన్లు మరమ్మతులు చేపడుతున్నట్టు తెలిపారు. పట్టణంలోని పలు వీధుల్లో అదనపు విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు విద్యుత్‌శాఖ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని పలువురు కౌన్సిలర్లు సమావేశం దృష్టికి తెచ్చారు. పాలకొండ ఆంజనేయనగర్ కాలనీ నుండి కాంప్లెక్స్‌వైపు వెల్లేందుకు రహదారి మార్గం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని 4వవార్డు కౌన్సిలర్ కొరికాన గంగునాయుడు తెలపగా ఆర్‌టిసి అధికారులతో మాట్లాడి రహదారిని ఏర్పాటు చేయడం ఎంతైనా అవసరమని ఎంఎల్‌సి కమిషనర్‌కు ఆదేశించారు. అలాగే పలు అంశాలపై కౌన్సిల్ సమావేశం తీరా్మనించింది. అక్రమకట్టడాలు, ప్రభుత్వ స్థలాలపై నిత్యం పర్యవేక్షణ వుంచాలని, నగరపంచాయతీ ఆస్తులను కాపాడుకునేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ కౌన్సిల్‌కు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ రౌతు హనుమంతరావు, బిసి కార్పోరేషన్ డైరెక్టర్ తూముల లక్ష్మణరావు, కౌన్సిలర్లు కిల్లారి మోహనరావు, దుప్పాడ పాపినాయుడు, నీలాపు శ్రీనివాసరావు, కొరికాన గంగునాయుడు, కొంచాడ అరుణ్‌కుమార్, పల్లా భానుబాబు, కద్రోతు లక్ష్మి, కోఆప్షన్ మెంబర్లు కాంచనమాల సాహు, నగర పంచాయతీ ఎఇ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## వినాయక నిమజ్జనోత్సవాలకు ప్రత్యేక ఆంక్షలు లేవు
### సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శంకరరావు

పాలకొండ, ఆగస్టు 29 ప్రభాతవార్త



వినాయక చవితి నిమజ్జనోత్సవాలకు ప్రత్యేక ఆంక్షలు ఏమీ లేవని, నిమజ్జనం ఘనంగా జరుపుకునేందుకు తమ పూర్తి సహాయసహకారాలు అందిస్తామని పాలకొండ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.శంకరరావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక విలేకర్లతో ఆయన మాట్లాడారు. ప్రజలు ఎప్పటిలాగే వినాయక ఉత్సవాలు నిర్వహించుకోవాలన్నారు. తమ పరిసరాల్లో ఎటువంటి ఇబ్బందులు ఏర ్పడినా వెంటనే డిఎస్‌పి, సిఐ, ఎస్‌ఐలను సంప్రదించవచ్చని తెలిపారు. పోలీస్‌సిబ్బంది నిమజ్జనోత్సవంలో ఉత్సవకమిటీలతో సమన్వయం చేసుకుని పనిచేస్తాయన్నారు. వినాయక విగ్రహ ప్రతిష్ట చేసుకునేందుకు పందిళ్లు, మండపాలు ఏర్పాటు చేసుకున్న వారు సంబంధిత పోలీస్‌స్టేషన్లకు సమాచారం అందివ్వాలని, ఫైర్, విద్యుత్‌శాఖల అనుమతి తప్పనిసరి అని వివరించారు. పోలీసులు అనుమతికోసం విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం తేది, వివరాలు అందివ్వాలన్నారు. శబ్దకాలుష్యం లేకుండా నిబంధనలు పాటించాలని ఇతరులకు ఇబ్బందులు కలగకుండా స్పీకర్లను వినియోగించాలని దుయం 6 నుండి రాత్రి 10వరకు మాత్రమే వుండాలని సిఐ సిఐ స్పష్టం చేశారు. నిమజ్జనంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చూడాలని, ముఖ్యంగా విద్యుత్ సమస్య లేకుండా తగిన జాగ్రత్తలతో ఘనంగా నిమజ్జనోత్సవాలు జరుపుకోవాలని కోరారు.

## కోటదుర్గ ఆలయ హుండీ ఆదాయం రూ.7,65,826/-

పాలకొండ, ఆగస్టు 29 ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ పట్టణంలో వెలసియున్న శ్రీ కోటదుర్గ ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమం సోమవారం చేపట్టారు. జూన్ 29 నుండి ఆగస్టు 29 వరకు మొత్తం 62 రోజులకు గాను 7 లక్షల 65వేల 826 రూపాయలు వచ్చినట్టు ఆలయ ఇఒ వి.రాధాక్రిష్ణ తెలిపారు. పాలకొండ తనఖీదారు ఎస్.రామారావు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు దార్లపూడి లక్ష్మీప్రసాదరావు, ఇతర అర్చకుల సమక్షంలో ఈ లెక్కింపు ప్ర క్రియ జరిగిందన్నారు.

## అండర్-14 పరుగుపందెంలో రాణించిన 'నిఖిల్'

పాలకొండ, ఆగస్టు 29 ప్రభాతవార్త



రాష్ట్ర స్థాయిలో గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరిగిన అండర్-14 సౌత్‌జోన్ మీట్ 600 మీటర్ల పరుగుపందెంలో పాలకొండ ప్రభుత్వ పాఠశాల 9వ తరగతి విద్యార్థి గురుబిల్లి నిఖిల్ తన ఘనత చాటిచెపా ్పడు. రాష్ట్రస్థాయిలో మూడో స్థానం సాధించాడు. ఈ మేరకు సోమవారం అంతర్జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా విజయం సాధించిన నిఖిల్‌ను ప్రభుత్వ పాఠశాల విద్యాకమిటీ ఛైర్మెన్ గురుబిల్లి రవికుమార్, పాఠశాల హెచ్‌ఎం ఎం.సూర్యనారాయణ చేతుల మీదుగా సర్టిఫికేట్, గోల్డ్‌మెడల్‌ను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా విద్యాకమిటీ ఛైర్మెన్ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని క్రీడల్లో ప్రోత్సహిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.నిరీక్షణను, డి. లక్ష్మీనారాయణను పాఠశాల సిబ్బంది, విద్యార్థినీవిద్యార్థులు తదితరులు కొనియాడారు.

## వెంకంపేట పాఠశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

పాలకొండ, ఆగస్టు 29 ప్రభాతవార్త



పాలకొండ వెంకంపేట ప్రాథమిక పాఠశాలలో ఘనంగా తెలుగుభాషాదినోత్సవాన్ని జరుపుకున్నారు. సోమవారం తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా వ్యవహారిక భాషా గిట్ట పునాదులు వేసిన గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు. దేశభాషల్లో తెలుగు ఎంతో ప్రాధాన్యత వుందని, అటువంటి తెలుగును సరళమైన విధానంలో అమలులోకి తెచ్చిన గిడుగు రామ్మూర్తి నాయుడు ఎంతో ఆదర్శప్రాయుడని హెచ్‌ఎం వక్కాణించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పరంకుశం నాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

ఇచ్ఛాపురం, ఆగస్టు 29 ప్రభాతవార్త



భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుద్దాల నిర్మలరెడ్డి వినాయక ప్రతిమలతో పాటు పంచదార, ప్రసాదం ప్యాకెట్లను కిట్ల రూపంలో ప్రత్యేక బ్యాగ్ ద్వారా పంపిణీ చేశారు. హైందవ సంస్కృతిని కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉలాసి ఎర్రయ్యరెడ్డి, డి.రామ్మూర్తి, తులసీరావు, రంగాల దేవేంద్రరెడ్డి, హేమ, కృష్ణవేణి, నీలవేణి, తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్ మీటర్ రీడింగ్‌బిల్లు గడువు పెంచాలి

ఇచ్ఛాపురం, ఆగస్టు 29 ప్రభాతవార్త



ఎలక్ట్రికల్ మీటర్ రీడింగ్ బిల్లు గడువు పెంచాలని మీటర్ రీడర్స్ యూనియన్ కోరారు. ఈ మేరకు ఎలక్ట్రికల్ ఎఇ గోవిందరావుకు వినతిపత్రం అందజేశారు. 11 రోజుల్లోనే స్పాట్ బిల్లింగ్ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారని గతంలో 15 రోజుల గడువు ఇవ్వడంవల్ల సమయం సరిపోవడం లేదని చెప్పారు. అలాగే అర్బన్ సర్వీసుకు రూ.9.30పైసలు, రూరల్ సర్వీసుకురూ.9.69 పైసలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా మీటర్ రీడర్స్ ప్రధాన కార్యదర్శి ప్రేమ్ భూషణ్‌రెడ్డి దుర్గా జగన్‌రెడ్డి, కుమారస్వామి, తదితరులు కోరారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

ఇచ్ఛాపురం, ఆగస్టు 29 ప్రభాతవార్త



తెలుగు భాష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో వ్యవహారిక భాష పితామహులు గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 7 నుంచి 10 తరగతుల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జోహార్‌ఖాన్, ట్రస్టీ రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐలి పండా, హెచ్‌ఎం రషీదాసుల్తానా, ఎ. ప్రేమ్‌సత్యజిత్, మేనేజర్ ప్రమోద్ బెహరా, తదితరులు పాల్గొన్నారు.ఉన్నత పాఠశాల ఆవరణలోతెలుగు భాష దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పురుషోత్తపురం మున్సిపల్ పాఠశాల ఆవరణలో హెచ్‌ఎం వై.లత ఆధ్వర్యంలో తెలుగు భాష దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సర్వశిక్షా ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో స్కూల్ డైరెక్టర్ చాట్ల తులసీదాస్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు భాష దినోత్సవ వేడుకలు నిర్వహించారు. శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో స్కూల్ ఛైర్మెన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి ఆధ్వర్యంలో తెలుగు భాష దినోత్సవం వేడుకలు నిర్వహించారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన కృపారాణి

సంతబొమ్మాళి, ఆగస్టు 29 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండల పరిధిలోని సున్నాపల్లి గ్రామంలో ఇటీవల జర్మనీలో షిప్ ప్రమాదంలో మృతి చెందిన పైల గిరిప్రసాద్ కుటుంబ సభ్యులను కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి సోమవారం పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే సంతబొమ్మాళిలో ఇటీవల మృతి చెందిన వాలంటీర్ తెలుగు రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట వూస్ ఎంపిపి ప్రతినిధి నక్క భీమారావు, పలువురు సర్పంచ్‌లు, బాబూరావు, నారాయణ,కోట రమణ, దుర్గారావు, చిన్న తదితరులు పాల్గన్నారు.

## అంతు చిక్కని వ్యాధితో ఆవులు మృతి

సంతబొమ్మాళి, ఆగస్టు 29 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండల కేంద్రంలో పెద్ద సాలివీధిలో ఇటీవల వరుసగా పశువులు అంతు చిక్కని వ్యాధితో మృత్యువాత పడుతున్నాయి. దూబ రామారావు రెండు ఆవులు సుమారు లక్ష రూపాయలు నష్టం వాటిల్లింది. అదే వీధికి చెందిన దూబ అప్పన్న మేలు రకం జాతీ ఆవు, అలాగే మరో రైతు మొండి ఢిల్లీశ్వరరావు జర్షి ఆవు ఆదివారం మృతి చెందాయి. ఇలా వరుసగా పశువుల మరణాలతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ పశువులు మృత్యువాత పడిన విషయం తెలిసి వెంటనే జెడ్పీటిసి సభ్యులు పాల వసంతరెడ్డి స్పందించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. మృత్యువాత పడిన పశువుల బాధిత రైతులకు ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

జలుమూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త



గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకుని సోమవారం చల్లవానిపేట జంక్షన్‌లో ఉన్న వంశధార డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవంను జరిపారు. వంశధార డిగ్రీకళాశాల డైరెక్టరు శాసనపురి మధుబాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ భాషలందు తెలుగు లెస్స ఇటాలియన్ ఆఫ్ ఈస్ట్ అని తెలుగు భాష గొప్పతనం గురించి ఎందరో మహానుభావులు చెప్పారని తెలిపారు. దేశంలో ఎక్కువ మంది మాట్లాడేది ఐదు భాషల్లో తెలుగు ఒకటని తెలిపారు. ముందుగా గిడుగు రామ్మూర్తి ఫోటోకు పూలదండను సంస్థ డైరెక్టర్ మధుబాబు వేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి, విశ్రాంతి ఉపాధ్యాయుడు, రచయిత పూతి చంద్రభూషణరావు శాలువతో సన్మానించారు. తెలుగు ఉపన్యాసకులు అయిన పి.ఉమామహేశ్వరరావు, జిజెకాలేజీ జలుమూరు, పి.వెంకటేశ్వరరావు విజ్ఞాన దుర్గా స్కూల్ చల్లవానిపేట తదితర ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఈ కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా ఆ కళాశాల ఎన్ఎస్ఎస్ 1, 2 పిఒ కె.రాము, భూషణరావు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని చేశారు.

## సమస్యలు పరిష్కరిస్తా

కోటబొమ్మాళి, ఆగస్టు 29 ప్రభాతవార్త



గ్రామంలోని సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరిస్తానని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బాలాజీ లాఠకర్ అన్నారు. సోమవారం మండలంలోని మహసాహెబ్‌పేట పంచాయతీ పరిధి బోరుమజ్జిపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అయితే కమలనాభపురం గ్రామానికి బోరుమజ్జిపాలెంకు మధ్యలో ఉన్న గరీబులగెడ్డపై వంతెన నిర్మించాలని గ్రామంలో మురికి కాలువలు పాడైపోవడం వలన వర్షం పడితే నీరంతా రోడ్డుపైకి వస్తుందని రోడ్లు, కాలువలు నిర్మించాలని అలాగే పంచాయతీ పరిధిలో సుమారు వంద మంది ఏనేటి కోన్స్ ఉన్నారని వారికి ధృవపత్రాలు జారీ కాక విద్య, ఉద్యోగాల్లో నష్టపోతున్నారని ఆ గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. అలాగే సచివాలయం ద్వారా ఆర్‌బికె ద్వారా అందుతున్న సేవలు గురించి ప్రజలను అడిగి ఆయన తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి దువ్వాడ శ్రీనివాస్, వైసిపి నాయకులు గద్దవలస నాగు, సర్పంచ్ ప్రతినిధి హేమసుందరరాజు, సత్యరాజు, మొజ్జాడ శ్రీనివాస్, తహశీల్దార్ ఈశ్వరమ్మ, ఎంపిడిఓ ఫణేంద్రకుమార్, గృహనిర్మాణశాఖ ఎఇ పాపినాయుడు, ఎపిఓ హరిప్రసాద్, వైఎస్సార్ క్రాంతిపథం సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## లింగాలవలస హైస్కూల్‌లో ఘనంగా మాతృభాష దినోత్సవం

రేగిడి, ఆగస్టు 29 ప్రభాతవార్త



మండలంలోని లింగాలవలస హైస్కూల్‌లో హెచ్‌ఎం బి.పార్వతి పర్యవేక్షణలో తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న రవికుమార్ ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవం, వాడుక భాషా యోధుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా హైస్కూల్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి తెలుగు భాషపై ఉన్న గౌరవాన్ని, అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాడుక భాష యోధుడు గిడుగు రామ్మూర్తి పంతులు అని అన్నారు. వ్యవహారిక భాష పితామహునిగా వచన మరియు రచనకు మార్గనిర్దేశం చేసిన కర్త అని అన్నారు. జీవనోపాధి కోసం ఎన్ని భాషలు నేర్చుకున్నా మాతృభాషను మరువకూడదని అన్నారు. ప్రపంచ భాషలన్నింటిలోను తెలుగు భాషకు విశిష్టమైన స్థానం ఉందని అన్నారు. విద్యార్థులు వేసిన తెలుగుతల్లి వేషధారణ, కవులు వేషధారణ పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకరరావు, త్రినాధ, రవి, వాసు, తవిటిరావు, సింహాచలం, శ్రీనివాసరావు, ప్రసాదరావు, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధ పడుతున్న మహిళకు ఆర్థిక సహాయం

కొత్తూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త



మండలంలోని కుంటిభద్ర గ్రామానికి చెందిన చోడవరపు కాంచన గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాతపట్నంలోని తన క్యాంపు కార్యాలయం నందు ఆమెకు ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా రూ.4లక్షల చెక్కును అందజేశారు. అనారోగ్యంతో బాధ పడుతూ ఆపదలో ఉన్న వారిని సిఎం రిలీఫ్ ఫండ్‌తో జగనన్న ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతితో పాటు హిరమండలం ఎఎంసి ఛైర్మన్ ప్రతినిధి గోగుల వరప్రసాదనాయుడు, కొత్తూరు జెడ్పీటిసి ప్రతినిధి కామక త్రినాధరావు, లోతుగెడ్డ తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాల పంపిణీ


ఆమదాలవలస, ఆగస్టు 29 ప్రభాతవార్త



సీపాన ఆనందరావు ఎడ్యుకేట్ (సేవ్) సొసైటీ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణను ఆకాంక్షిస్తూ మట్టి వినాయక విగ్రహాలను అక్కులపేట ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు సీపాన శైలజ, ప్రభుత్వ సహాయ న్యాయవాది సీపాన గోవిందరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టివిఎస్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు వి.టి.నాయుడు, తంగి ఉమామహేశ్వరరావు, ఎస్.రామారావు, కె.వరప్రసాద్, సబ్బవరపు పావని, జె.పద్మావతి, కె.సత్యం పాల్గొన్నారు.

## ఘనంగా క్రీడా దినోత్సవం

కంచిలి, ఆగస్టు 29 ప్రభాతవార్త



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా దినోత్సవం, అలాగే తెలుగు భాష దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.ముందుగా గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు క్రీడల పట్ల మక్కువ కలిగేలా చెప్పారు.

## అమ్మ ప్రేమలా కమ్మనైనది తెలుగు భాష

నరసన్నపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త



నరసన్నపేట మండలం సత్యవరం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులందరూ మాతృభాషా దినోత్సవం మరియు క్రీడా దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థిని, విద్యార్థులు వివిధ క్రీడాకారుల రూపాల్లో వచ్చారు. మన సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేటట్లు విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాలతో పాఠశాలకు చేరి నృత్య గీతాలతో అలరించారు. తెలుగు భాష అమృత బాండాగారం అని తెలుగు భాష గొప్పదనం గురించి విద్యార్థులు చక్కగా అభినయించారు. ప్రధానోపాధ్యాయులు జె.కృష్ణంరాజు, గణిత ఉపాధ్యాయులు బుద్దాల కేశవరావు, జి.శాంతి, బి.సునీతలు అభినందించారు.

## గీతం డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం

శ్రీకాకుళం ప్రభాతవార్త



తెలుగు భాషా పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకొని సోమవారం 8ఏ అడుగుల రోడ్డులో గల గీతం డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాచు కళాశాల డైరెక్టర్ ఆర్ శ్రీధర్ మట్లాడుతూ తెలుగు భాషకు గిడుగు వారు కృషి చేసిన తీరును వివరించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు వ్యాసరచన ఉక్తలేఖన పద్య పఠన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యారు ్థలకు వ్యాసరచన ఉక్తలేఖన పద్యపఠన నిర్వహించి గెలుపొందిన విద్యార్థులుకు బహుమతులు అందజేశారు తొలుత గిడుగు వారి చిత్ర పటానికి కళాశాల డైరెక్టర్ ఆర్ శ్రీధర్ ప్రిన్సిపాల్ డా.ఎల్ రమేష్‌లు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాలఅధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

## మండల కేంద్రం జెఆర్‌పురంలో ఇద్దరు మృతి
### వివాహేతర సంబంధమే కారణమని అనుమానం

రణస్థలం, ఆగస్టు 29ప్రభాతవార్త



మండల కేంద్రం జెఆర్‌పురం పంచాయతీ దన్నానపేట గ్రామంలో సోమవారం ఇద్దరు అనుమానస్పదంగా మృతి చెందారు. సమాచారం అందుకున్న జెఆర్‌పురం ఎస్‌ఐ రాజేష్ హుటాహుటీనా సంఘటన స్థలానికి చేరుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాప్రకారం దన్నానపేట గ్రామానికి చెందిన పొగిరి సీతమ్మ (34) తన ఇంటో అనుమానస్పదంగా మృతి చెందగా అదే ఇంటిలో మండలంలోని అల్లివలస గ్రామానికి చెందిన దుమ్ము అమ్మోరు (36) ఉరివేసుకొని అనుమానస్పద రీతిలో మృతి చెందినట్లు పోలీసులుతెలిపారు. వివాహేతర సంబందమే ఇందుకు కారణంగా అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. మృతులు అమ్మోరుకు భార్య, ఇద్దలు పిల్లలుండగా, మృతురాలికి ఒక కుమారుడు ఉన్నాడు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం జిల్లా సర్వజన ఆసుపత్రికి తరలించారు. జెఆర్‌పురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సభ్యత్వ నమోదు వేగవంతం చేయండి
### తెదేపా బాధ్యులు జయక్రిష్ణ

సీతంపేట,ప్రభాతవార్త ఆగస్టు 29ః



మండలంలో తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని పాలకొండ తెదేపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిమ్మక జయక్రిష్ణ అన్నారు.సోమవారం స్థానిక మండల పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జయక్రిష్ణ మాట్లాడుతు ప్రతీ ఒక్క ఓటర్ ఆధార్‌తో అనుసంధానం చేయాలన్నారు.గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు.ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వైకాపా అసమర్ధపాలనను ఎండగట్టాలని సూచించారు.మన్యంలో వైకాపా అధికారం చేపట్టి మూడున్నరేళ్ల గడుస్తున్న అభివృద్ధి కనబడడం లేదని విమర్శించారు.ఈ సమావేశంలో తెదేపా నాయకులు బి చంద్రరావు,నాగేశ్వరరావు,మండంగి ప్రకాశం,సువర్ణ,గేదెల కాంతారావు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహనీయుల అడుగుజాడలో నడవాలి
### ఐటిడిఎ పీవో నవ్య

సీతంపేట,ప్రభాతవార్త ఆగస్టు 29ః



తెలుగు భాషకు విశేష కృషిచేసిన గిడుగు రామ్మూర్తి,తన ఆటతో దేశానికి ఖ్యాతి తెచ్చిపెట్టిన మేజర్ ధ్యాన్‌చంద్‌ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఐటిడిఎ పీవో బి నవ్య అన్నారు.సోమవారం స్థానిక ఐటిడిఎ కార్యాలయంలోని ఎస్‌ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జాతీయ క్రీడ,తెలుగుభాషా దినోత్సవాన్ని ఘణంగా నిర్వహించారు.గిడుగు రామ్మూర్తి చిత్రపతానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పీవో మాట్లాడుతు గిడుగు రామ్మూర్తి సరళమైన తెలుగు భాష సృష్టికర్త అని అన్నారు.ఆయన తెలుగు భాషకు విశేష కృషిచేసారన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీవో రోస్‌రెడ్డి,డిడి నగేష్,ఓఎస్‌డి యుగంధర్,స్పోర్ట్ ఇన్‌చార్జ్ జాకబ్‌దయానంద్,తహశీల్దార్ నర్శింహమూర్తి,డీపీవో సతీష్,సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం ఇంటి ముట్టడి కార్యక్రమానికి జిల్లా నుంచి ఉద్యోగులు వెళ్లరాదు

సంతకవిటి, ఆగస్టు 29 ప్రభాతవార్త



సెప్టెంబర్ 1న సిఎం ఇంటి ముట్టడి కార్యక్రమానికి జిల్లా నుంచి ఉద్యోగులు ఎవరూ వెళ్లకూడదని సోమవారం హొంజారాం స్కూల్ వచ్చి ఎపిసిపిఎస్‌యుఎస్ జిల్లా అధ్యక్షులు గురుగుబెల్లి భాస్కరరావు, కార్యదర్శి మొయ్యి శ్రీనివాసరావులను అదుపులోకి తీసుకుని బైండోవర్ చేసి ఎమ్మార్‌ో ముందు హాజరు పరిచారు. స్కూల్‌లో కూడా పోలీసుల పహారా కొనసాగుతుంది. ఇలా అనేక మండలాల్లో ఉద్యోగ సంఘ నాయకులతో ముందస్తుగా నోటీసులు జారీ చేయడాన్ని ఎపి సిపిఎస్ యుఎస్ తీవ్రంగా ఖండిస్తుంది. ఉద్యోగులను అక్రమ నిర్బంధాలుచేయడం ప్రజాస్వామ్య పద్ధతి కాదని ప్రభుత్వం తెలుసుకుని శాంతియుతంగా మా కార్యక్రమాన్ని నిర్వహించుకునేందుకు అవకాశం కల్పించాలని లేని పక్షంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై ఒక పెద్ద పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. మా పోరాటం ప్రభుత్వ వ్యతిరేక విధానాలపైనే తప్పా ఇంకే పక్షాన కాదని కాబట్టి మా పోరాటంలో ప్రజలు కూడా మద్దతిచ్చే అవకాశం ఈ ప్రభుత్వం కల్పిస్తుంది. రాబోయే రోజుల్లో ప్రజలు, ఉద్యోగ ఉపాధ్యాయ, కార్మిక సంఘాలతో ఐక్య ఉద్యమాన్ని చేపట్టి ఈ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి సిద్ధమవుతామని జిల్లా అధ్యక్షులు గురుగుబెల్లి భాస్కరరావు హెచ్చరించారు.


## వీరఘట్టం ఎంఇఓగా పర్రి కృష్ణమూర్తి

వీరఘట్టం, ఆగస్టు 29 ప్రభాతవార్త

వీరఘట్టం మండల విద్యాశాఖాధికారిగా కత్తుల కవిటి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పర్రి కృష్ణమూర్తి సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో కూడా వీరఘట్టం ఎంఇఓగా పని చేశారు. అప్పట్లో విద్యారంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చి మండలంలో విద్యారంగాన్ని ఎంతో అభివృద్ధి చేశారు. ఈసందర్భంగా కార్యాలయం సిబ్బంది ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నీలానగరం, బిటివాడ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జి.రవిప్రసాద్, సిహెచ్.రత్నాకరరావు స్ట్రాంగ్ టీచర్ వారణాశి అన్నాజీ మాస్టారు, సిబ్బంది సిహెచ్ వాసునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు


రాజాం, ఆగస్టు 29 ప్రభాతవార్త



స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో మేజర్ ధ్యానచంద్ జయంతి సందర్భంగా క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ కూడలిలో విద్యార్థులతో కోలాటం మరియు మంత్రాడందం వ్యాయామం నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా రాజాం పట్టణ ఎస్సై శ్రీనివాసరావు విచ్చేశారు. విజయనగర జిల్లా ప్రాంతీయ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ మానసిక ఉల్లాసం కోసం ప్రతి ఒక్కరు క్రీడలు ఆడాలని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.ప్రభాకరరావు మాట్లాడుతూ క్రీడలు ఆడడం వలన శారీరక దృఢత్వం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్ బాలరాజు, ఉప ప్రధానాచార్యులు మాలతీరాజ్, విద్యాపీఠాధిపతులు హరిశ్రీనివాస్, సురేంద్ర, బుచ్చింనాయుడు,పాలనాధిపతి ఎల్లంనాయుడు, ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య పాఠశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

రాజాం, ఆగస్టు 29 ప్రభాతవార్త



స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో గిడుగు రామ్మూర్తి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నంది అవార్డు గ్రహీత మీగడ మల్లికార్జునస్వామి హాజరై తెలుగు భాస గొప్పతనం గురించి మాట్లాడుతూ మాతృభాష వృత్తాంతాన్ని వివరించారు. విజయనగర జిల్లా ప్రాంతీయ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ అందమైన అజంత భాష స్వచ్ఛమైన తెలుగు భాష ఉచ్చరణ సౌలభ్యం కలిగింది మన తెలుగు భాష అని కొనియాడారు. పాఠశాల ప్రధానాచార్యులు ఎస్.ప్రభాకరరావు మాట్లాడుతూ గిడుగు వ్యావహరికాభాష కోసం చేసిన కృషిగురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్ బాలరాజు, ఉప ప్రధానాచార్యులు మాలతీరాజ్, విద్యా పీఠాధిపతులు హరిశ్రీనివాస్, సురేంద్ర బుచ్చింనాయుడు, పాలనాధిపతి ఎల్లంనాయుడు, ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఫ్యాన్స్‌కు బర్త్‌డే ట్రీట్

కింగ్ నాగార్జున, క్రియేటివ్ డైరెక్టర్ ప్రవీణ్ సత్తారు క్రేజీ కాంబినేషన్‌లో వస్తున్న హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ది ఘోస్ట్.. తాజాగా విడుదలైన ట్రైలర్ 9మిలియన్ల వ్యూస్, 200 కె పైగా లైక్స్‌తో ఇప్పటికీ యూట్యూబ్‌లో‌ట్రెండింగ్‌లోఉంది.. కాగా నాగార్జున పుట్టిన రోజును పురస్కరిం చుకుని నిర్మాతలు కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఈపోస్టర్‌లో తమహగనే చేతిలోపట్టుకుని కుర్చీలో కూర్చిని హైలీ ఇంటెన్స్ లుక్‌లోకన్పించారు నాగార్జున... సరికొత్త కాన్సెప్ట్‌తోయాక్షన్‌థ్రిల్లర్‌గా రూపొందిన ఈచిత్రం నుంచి విడుదలచేసిన ఈ పోస్టర్ పర్ఫెక్ట్ బర్త్‌డే ట్రీట్‌గా నిలిచింది.. ఈచిత్రంలో తమహగనే అనేది నాగార్జున ఆయుధం. తమహగనే గ్లింప్స్ కు కూడ భారీ స్పందన వచ్చిది. ఈచిత్రంలో నాగార్జున సరసన సోనాల్ చౌహాన్ హీరోయిన్‌గా నటిస్తోంది..నాగార్జున., సోనాల్ ఇద్దరూ ఇంటర్ పోల్ ఆఫీసర్లుగా కన్పించనున్నారు.. ఈచిత్రంలో గుల్‌పనాగ్, అనిఖా సురేంద్రన్ కూడ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.నారాయణ్‌దాస్ నారంగ్ ఆశీస్సులతో శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పి, నార్త్‌స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై సునీల్‌నారంగ్‌తోకలిసి పుస్కూర్ రామ్మోహనరావు, .శరత్ మరార్ నిర్మిస్తున్నారు.. మార్క్‌కె రాబిన్ సంగీతం అందిస్తున్నారు.. భారీ అంచనాలున్న ఈచిత్రం దసరా కానుకగా అక్టోబర్5న థియేటర్లలోకి రాబోతోంది..

# ప్రేక్షకులకు గ్రేట్‌విజువల్ ట్రీట్

చియాన్ విక్రమ్‌హీరోగా దర్శకుడు ఆర్. అజయ్ జ్ఞానముత్తు దర్శకత్వంలోతెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ కోబ్రా... ఆగస్టు 31న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది.. సెవెన్ స్క్రీన్ స్టూడియోస్ బ్యానర్‌పై, ఎస్ఎస్ లలిత్‌కుమార్ నిర్మించిన ఈచిత్రం తెలుగులో ఎన్వీ ప్రసాద్ ఎన్వీఆర్ సినిమా ద్వారా విడుదల కానుంది.. తాజాగా ఈచిత్రం యూనిట్ హైదరాబాద్‌లో మీట్ అండ్ గ్రీట్ ఈవెంట్‌ను నిర్వహించింది.. ఈసందర్భంగా చియాన్ విక్రమ్ మట్లాడారు.. ఈచిత్రాన్ని తెలుగులో తిరుపతి ప్రసాద్‌గారు లాంటి మంచి నిర్మాత విడుదల చేయటం ఆనందంగా, గర్వంగా ఉందన్నారు.

## -'కోబ్రా' మీట్ అండ్‌గ్రీట్ ఈవెంట్‌లో విక్రమ్

నా సినిమా థియేటర్లలోకి వచ్చి మూడేళ్లు అయ్యిందని, ఈసినిమాతో మీ అందరినీ కలుసుకోవటం చాలా ఆనందంగా ఉందనానరు.. కోబ్రా విజువల్ ట్రీట్‌గా ఉంటుందన్నారు. అపరిచితుడు లాంటిసైకలాజికల్ థ్రిల్లరగా ఉంటుందన్నారు. యాక్షన్, రొమాన్స్, ఫ్యామిలీ, లవ్, ఎమోషన్స్ అన్ని ఎలిమెంట్‌స అన్ని అంతకు మించి ఉంటాయన్నారు. ఇందులోముగ్గురు హీరోయిన్లు నటిస్తున్నారని అన్నారు. ఈనెల 31న ప్రేక్షకులముందుకు రాబోతున్నామని తెలిపారు. ఎన్వీ ప్రసాద్ మాట్లాడుూత, ఈ సినిమా కోసం రష్యాలో మైనస్ డిగ్రీల వద్ద కూడ చిత్రీకరణ జరిపినట్టు తెలిపారు. ఆగస్టు 31న వినాయక చవితి సంద్భంగా ఈసినిమా థియేటర్లలోకి వస్తుందన్నారు. ప్రేక్షకుల ఆశీర్వాదం ఈచిత్రానికి ఉండాలన్నారు. కార్యక్రమంలో వీడియో బైట్‌లో ఏఆర్‌రెహ్మాన్‌మాట్లాడారు. కార్యక్రమంలో శ్రీనిధి శెట్టి, మృణాళిని, మీనాక్షి తదితరులు మాట్లాడారు.




## అల్లు అర్జున్‌చే 'బ్రేక్ అవుట్' ట్రైలర్

అనిల్‌మోదుగ ఫిలిమ్స్ బ్యానర్‌పై దిగ్గజ హాస్యనటుడు బ్రహ్మానందం తనయుడు రాజా గౌతమ్‌ప్రధాన పాత్రలో సుబ్బుచెరుకూరి దర్శకత్వంలో అనిల్ మోదుగ నిర్మిస్తున్నచిత్రం. బ్రేక్ అవుట్.. బాలకృష్ణ కొండూరి, శ్రీనివాస్ నన్నియాకుల సహనిర్మాతలు. థ్రిల్లర్‌గా ఈచిత్రం తెరకెక్కుతోంది.. ఈచిత్రం ట్రైలర్‌ను ఐకాన్‌స్టార్ అల్లుఅర్జున్ చేతులమీదుగా విడుదలైంది.. రెండు




నిముసాల నిడివి గల ఈ ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా ఉంది. ట్రైలర్‌లో ఈచిత్రం కథాంశాన్ని చాలా ఇంట్రెస్టింగ్‌గాచూపించారని అల్లు అర్జున్ యూనిట్‌ను అభినందించారు.. హీరో అనుకోని పరిస్థితిలో ఒంటరిగా ఒక గ్యారేజ్‌లో చిక్కుకుపోతాడు.. అతనికి మోనో ఫోబియా అనే మానసిక రుగ్మత ఉంటుంది. ఈఫోబియో ఉన్న వారికి ఒంటరిగా గడపటం అంటే తీవ్ర ఆందోళనకరంగా ఉంటుంది. గ్యారేజ్‌లో ఒంటరిగా చిక్కుకున్న హీరో అక్కిడి నుంచి బయటపడటానికి ఎలాంటి ప్రయత్నాలుచేశాడు? మోనో ఫోబియోతోహీరో ఎలాంటి సవాళ్లను ఎదుర్కొన్నడనేది ట్రైలర్‌లో బ్రిలియంట్‌గాప్రజెంట్ చేశారు. గౌతమ్ పెర్ఫామెన్స్ టెర్రిఫిక్‌గా ఉంది. అతని లుక్ ,మేకోవర్ ఆకట్టుకున్నాయి. సాంకేతికంగా ట్రైలర్ ఉన్నంతగా ఉంది. చిత్రం శీను, కిరిటి బాల కామేశ్వరి,ఆనంద చక్రపాణి ఈచిత్రంలో కీలకపాత్రల్లో నటిస్తున్నారు.

## 'మార్క్ ఆంటోని' ఫస్ట్‌లుక్

వర్సటైల్ యాక్టర్ విశాల్ హీరోగా సరికొత్త గెటప్‌లోపవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్న 33వ చిత్రం మార్క్ ఆంటోనీ, మినీ స్టూడియోస్ పతాకంపై రీతు వర్మ, సునీల్ వర్మ, అభినయ , వైజీఈ మహేంద్రన్, నిజగల్ రవి, కింగ్స్ నటీనటులుగా ఆదాఇక్ రవిచంద్రన్ దర్శకత్వంలో ఎస్.వినోద్‌కుమార్ నిర్మిస్తున్న చిత్రం పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉండ బోతోంది.. దర్శకుడు ఎస్‌జెసూర్య ఈ సినిమాలో కీలకపాత్రలో నటిస్తున్నారు..
శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్నఈచిత్రం తెలుగు, తమిళ, మలయాళం, కన్నడ భాషల్లో పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. వర్సటైల్ హీరో విశాల్ బర్త్‌డే సందర్భంగామార్క్ ఆంటోనీ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. మార్క్ ఆంటోనీఫస్ట్‌లుక్ పోస్టర్ చూస్తుంటే హీరో విశాల్ చాలా రౌద్రంఅ షాట్ గన్ పట్టుకుని యుద్ధరంగం లో షూట్ చేస్తున్నటువంటి సరికొత్త గెటప్‌లోపవర్‌ఫుల్ పాత్రలో ఉన్నట్టు కన్పిస్తోంది..



## 'అధర్వ' టైటిల్ లోగో, పోస్టర్

యంగ్‌హీరో కార్తీక్‌రాజు ప్రధాన పాత్రలోపెగ్గో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్నచిత్రం అధర్వ... క్రైమ్‌థ్రిల్లర్‌మూవీగా డిఫరెంట్‌కాన్సెప్ట్‌ను టచ్ చేస్తూ రాబోతోంది.. ఈసినిమాకు మహేష్‌రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు.. సుభాస్ నూతలపాటి నిర్మాణ బాధ్యతలు చేపట్టారు. నూతలపాటి నరసింహం,అనసూయమ్మ సమర్పణలో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో




ఏకకాలంలో ఈసినిమాను ఎంతోగ్రాండ్‌గా రూపొందిస్తున్నారు.. విజయ , ఝాన్సీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్ గా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలోతాజాగా మాస్ మహారాజా రవితేజ చేతుల మీదుగా ఈసినిమా తెలుగు టైటిల్ లోగో, మోషన్ పోస్టర్ విడుదల చేశారు.. నేను నమ్మిన సత్యం వెతికే లక్ష్యం, దొరకాల్సిన సాక్ష్యం చేధించేందుకు ఈ కేసును వదిలిపెట్టను సార్.. అంటూ హీరో చెబుతు్న డైలాగ్స్ ఈ మోషన్ పోస్టర్‌లోహైలెట్‌గా అయ్యాయి.. ఇప్పటి వరకు వచ్చిన క్రైమ్ థ్రిల్లర్ సినిమాలతో పోల్చుకుంటే ఈసినిమా డిఫరెంట్ అనుభూతి కలిగిస్తుందని తాజాగా వదిలిన మోషన్ పోస్టర్ స్పష్టం చేస్తోంది..ఈచిత్రంలో సిమ్రాన్ చౌదరి,ఐరా, అరవింద్ కృష్ణ, కబీన్ సింగ్ దుహాన్, కల్పిక గణేష్, గగన్ విహారి తదితరులు నటిస్తున్నారు.

## న్యూ ఫొటోషూట్: సురభి



## భారీ సెట్‌లో క్లైమాక్స్ ఫైట్

మాస్ మహారాజా రవితేజ, క్రియేటివ్ డైరెక్టర్ సుధీర్ వర్మ క్రేజీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ఈచిత్రం రావణాసుర. యూనిక్‌యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈచిత్రాన్ని అభిషేక్ నామా అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్ గ్రాండ స్కిల్‌లో నిర్మిస్తున్నాయి.. ఇందులోహీరో సుశాంత్ కీలక పాత్రలోనటిస్తున్నారు. అను ఇమ్మాన్యు యేల్ , మేఘా ఆకాష్ , ఫరియా అబ్దుల్లా , దక్షా నగార్కర్, పూజితా పొన్నాడ హీరోయిన్లుగా నటిస్తున్నారు.. ఈచిత్రం కొత్త షూటింగ్ షెడ్యూల్‌హైదరాబాద్‌లో ప్రారంభమైంది.. ప్రొడక్షన్ డిజైనర్ డిఆర్కే కిరణ్ పర్యవేక్షణలో నిర్మించిన 5 కోట్ల రూపాయల భారీసెట్‌లో క్లైమాక్స్ యాక్షన్ సన్నివేశాలనుచిత్రీకరిస్తున్నారు. స్టన్ శివ స్టైలిష్, డిఫరెంట్ యాక్షన్ బ్లాక్‌ను డిజైన్ చేశారు. ఈచిత్రంలోని యాక్షన్ సీక్వెన్సు లు అభిమానులకు, ప్రేక్షకులకు కనులపండువగా ఉండబోతున్నాయి.. పోస్టర్‌లో రవితేజ లుక్‌కు భారీ స్పందన వచ్చింది.అలాగే సుశాంత్ స్క్రీన్ షేర్ చేసుకోవటం కూడ ఆసక్తికరంగా ఉంది.. సినిమాలో రవితేజ యాక్షన్‌తో కూడిన లాయర్ పాత్రనుపోషిస్తున్నారు.. రవితేజను మునుపెన్నడూ చూడని పాత్రలోప్రజెంట్ చేస్తున్నారు.



## తల్లిగా ఇంట్రెస్టింగ్ కామెంట్స్



అందాల చందమామ కాజల్ అగర్వాల్ ప్రస్తుతం మాతృత్వపు అనుభూతిని ఆస్వాదిస్తున్నారు. ఈమె సినిమాల్లోఎంత పాపులారిటీ సాధించుకుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.. స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా నిలిచిన సంగతి తెలిసిందే.. గౌతమ్ కిచ్లూను వివాహం చేసుకునానక వీరి ప్రేమకు గుర్తుగా అన్నట్టు ఈ ఏడాదిలోనే వీరికి నీల్ కిచ్లు జన్మించాడు.. తల్లిగా మారిన కాజల్ అగర్వాల్ చాలా మెచ్యూరిటీగా మాట్లాడటంతోపాటు తాను అమ్మను అయినందుకు అత్యంత సంతోషంగా ఉన్నాను అంటూ పేర్కొంది.ఎన్ని సూపర్ హిట్స్ న దక్కినా కూడ పొందని ఆనందం ఇపుడు కాజల్ అగర్వాల్‌కు కలుగుతున్నట్టుగా ఆమె మాటలను బట్టి అర్థం అవుతోంది.. నేను నాబిడ్డను ఎత్తుకున్న సమయంలో నా బిడ్డను గుండెల మీద పడుకోబెట్టుకున్న సమయలో నేను ఆ తొమ్మిది నెలలు పడ్డ కష్టాలు , సవాళ్లు అన్ని కూడ కనుమరుగయ్యాయి.. అంతేకాకుండా నా బిడ్డతో నేను ఉన్న సమయంలో ఈ ప్రపంచమే కనుమరుగయ్యిందా అన్పిస్తోంది.. ఇలాం ఫీలింగ్స్ ను కాజల్ ఇపుడు ఆ అనుభూతిని ఆస్వాదిస్తూ తన సంతోషాన్ని సోషల్‌మీడియా ద్వారా అభిమానులకు షేర్ చేసుకుంటున్నారామె..

## ప్రేక్షకులు పక్కాగా ఎంజాయ్ చేస్తారు:



ఈచిత్రంలోలయ అనే పాత్రలోకన్పిస్తా.. 2000 కాలం అమ్మాయిని ..లయ పాత్రలోని పేర్లు, అమాయక్తవం ఉంటాయి.
లయ, పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ గారికి పెద్ద అభిమాని.. ఖుషి సినిమా ఫస్డ్‌డే ఫస్ట్ షో టిక్కెట్లు కావాలని తన బాయ్‌ఫ్రెండ్ ను కోరుతోంది..ఆ టిక్కెట్లు సంపాదించటం చుట్టూ ఈ కథ ఉంటుంది..

**ప్రతిష్టాత్మక పూర్ణోదయ క్రియేషన్స్ అధినేత ఏడిద నాగేశ్వరరావు మనుమరాలు శ్రీజ నిర్మాతగా, శ్రీజ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో నిర్మిస్తున్న యూత్‌ఫుల్‌కామెడీ ఎంటర్‌టైనర్ ఫస్ట్‌డే ఫస్ట్ షో.. అనుదీప్‌కెవి ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు.. శ్రీకాంత్‌రెడ్డి, సంచిత బషు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మిత్రవింద మూవీస్ సహ నిర్మాతగా వ్యవహరిసోతంది.. ఏడిది శ్రీరామ్ ఈచిత్రానిన సమర్పిస్తున్నారు. వంశీధర్ గౌడ్, లక్ష్మీనారాయణ పుట్టంశెట్టి ద్వయం దర్శకత్వం వహిస్తున్నారు. సెప్టెంబర్ 2న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ నేపథ్యంలో సంచిత బషు మీడియాతోమాట్లాడారు**

**మీ నేపథ్యం గురించి చెప్పండి? ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**
మాది బీహార్, నాకు చిన్నతనం నుంచి నటనఅంటే ఇష్టం.. టిక్‌టాక్‌లోనేనుచేసిన వీడియోలు చాలా జనాదరణ పొందాయి.. సోషల్‌మీడియా వేదికలుగా చేసిన రీల్స్ కు కూడ మంచి గుర్తింపు వచ్చింది.నా వీడియోలు, చూసి దర్శకుడు అనుదీప్ గారు ఆడిషన్‌కు పిలిచారు.. అలాగే లుక్ టెస్ట్ చేశారు. కొన్ని రోజుల తర్వాత ఫస్ట్‌డే ఫస్ట్‌షో కోసం ఆయన నుంచి పిలుపొచ్చింది. నటిని కావాలని ఉండేది.. కానీ మొదటి సినిమాకే లీడ్‌రోల్ అవకాశం రావటం నిజంగా చాలా ఆనందంగా ఉంది..

**అనుదీప్ చిత్రాల్లో కామెడీ ప్రధానంగా ఉంటుంది.. తెలుగు కామెడీని ఎలా అర్థంచేసుకున్నారు?**
టిక్‌టాక్ వీడియోలు,నటనకు తేడా ఉంటుందని నాకు ముందే తెలుసు.. టిక్‌టాక్ వీడియోలో ఆడియోకి లిప్ సింక్ చేస్తాం..కానీ నటన వచ్చేసరికి వాయిస్,పెర్ఫామెన్స్ మనదేకావాలి.. షూటింగ్‌లో మొదటి రోజు చాలా టెన్షన్ పడ్డాను. అయితే దర్శకులు ప్రతి డైలాగ్, సీన్‌నుచక్కగా అర్థమయ్యేట్టు వివరించి చెప్పారు.. అలాగే బాషను ప్రాక్టీస్ ఏశా.. దీంతో నటన సులువైంది..

**తొలి చిత్రానికి ఇద్దరు దర్శకులతో పనిచేయటం ఎలా అన్పించింది?**
వంశీ, లక్ష్మీనారాయణ ఇద్దరూచాలా ఫ్రెండ్లీగా ఉంటారు. నన్నుచాలా ప్రోత్స హించారు.. మంచి సమన్వయంతో ఈసినిమానుచేవారు.. అలాగేశ్రీజ గారుకూడ నన్ను ఎంతో ఆప్యాయంగా చూసుకున్నారు. ఎన్నో విలువైన సలహాలు, సూచనలు చేశారు.

**ఈ సినిమాలోమీ పాత్ర ఎలా ఉండబోతోంది?**

బీహార్‌లోకూడ హిందీలో డబ్‌చేసిన తెలుగు సినిమాలు చూస్తాం.. ఈసినిమా చేస్తున్నపుడే ఖుషీ చూశా.. నాకు చాలా నచ్చింది. అలాగే అనుదీప్ గారి జాతిరత్నాలు సినిమా కూడ చూశాను.. చాలా ఎంజాయ్ చేశాను..

**ఫస్ట్‌డే ఫస్ట్‌షో ఎలా ఉండబోతోంది?**
ఈచిత్రం హిలేరియస్ ఎంటర్‌టైనర్.. ఫుల్ లెంగ్త్‌కామెడీ ఉంటుంది.. ప్రేక్షకులు కచ్చితంగా ఎంజాయ్‌చేస్తారు..ఇది నా తొలి చిత్రం. .ప్రేక్షకులు సపోర్ట్‌చేయాలని కోరుకుంటున్నాను..

**చదువును కొనసాగిస్తారా?**
మనం ఏరంగంలోఉన్నా చదువు చాలా ముఖ్యం. ఇంటర్ పూర్తయింది.. దీని తర్వాత డిగ్రీలో జాయిన్ అవుతా..

**ఎలాంటి సినిమాలు చేయాలని అనుకుంటున్నారు?**
కథ బావుండి నాకు నచ్చే పాత్రలు చేయాలని ఉంది.. పాజిటివ్ ఎనర్జీ ఇచ్చే సినిమాలుంటే ఇష్టం.

విజయనగరం వార్త
25 Glorious years
మంగళవారం, 30 ఆగస్టు 2022

# బొత్సకు రాజకీయ గ్రహణం!?

**ఆనాటి నవ్వులు ఏమయ్యాయి?**
**-కళావిహీనంగా కార్యక్రమాలు!**
**-లోగుట్టు జగన్‌కెరుక!**



విజయనగరం (ప్రభాత వార్త)

కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు... ఋతువుల క్రమం మారుతూ ఉంటుంది. అది ప్రకృతి ధర్మం. ప్రకృతిలో ఏదీ శాశ్వతం కాదు. చలనమే ప్రకృతి రహస్యం. సరిగ్గా ఇదేరీతిన రాజకీయం సాగుతుంద నడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక్కడ ఋతువుల స్థానంలో పార్టీలు కనిపిస్తాయి. ఏదో ఒక పార్టీ మారుతూ ఉంటుంది. అధికారం చేతులు మారుతూ ఉంటుంది. అలాగే రాజకీయాల్లో బళ్లు ఓడలు అవుతాయి. ఓడలు బళ్లు అవుతాయి. ఒకప్పుడు ఓ వెలుగు వెలిగిన నేతలు ఆ తరువాత దివిటీ పెట్టి వెతికినా కనిపించరు. దివిటీ వెలుగులో మినుకుమినుకుమంటూ కాలం గడిపిన అట్టడుగు కార్యకర్త అమాంతం ఓ నేతగా వెలుగు వెలుగుతారు. ఇదంతా ఎందుకనేగా... మీ అనుమానం.. ఆవిషయానికే వస్తున్నాం. మంత్రి బొత్స సత్యనారాయణ గురించి తెలియనివారు ఉండరు. జిల్లాలోనే కాదు ఉత్తరాంధ్ర మొత్తం మీద మంత్రి బొత్స తనకంటూ ఒక రాజకీయ ఇమేజ్‌ని పెంచుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ కూడా ఓ గుర్తింపును కలిగి ఉన్నారు. ఆ బొత్స సత్యనారాయణ రాజకీయ జీవితమే ప్రస్తుతం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

**ఆనాటి నవ్వులు ఏమయ్యాయి?**

ఒకప్పుడు బొత్స సత్యనారాయణ తీరే వేరు. రాజువెడలె రవితేజంబలరగ అన్న చందంగా రాష్ట్ర రాజకీయాల్లో బొత్స ఒక వెలుగు వెలిగారు. నిత్యకళ్యాణం, పచ్చతోరణంగా అనునిత్యం రాజకీయ సందడితో ఆయన జీవితం గడిచిపోయింది. అక్కడ, ఇక్కడ బొత్స ప్రాభవం విశేష రీతిలో వెలుగొందింది. ఉమ్మడి రాష్ట్రంలో కూడా బొత్స రాజకీయంగా చక్రం తిప్పారు. ప్రత్యేక ఆధిపత్యాన్ని చెలాయించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు పీసీసీ అధ్యక్షులుగా కూడా బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహించారు. కోస్తా జిల్లాల్లో బొత్సకు ప్రత్యేకంగా ఫాలోయింగ్ ఉంది. ఉమ్మడి జిల్లాలో అయితే చెప్పనక్కరలేదు. ఎందరికో ఆయన ప్రత్యక్షంగా, పరోక్షంగా రాజకీయ గురువు అయ్యారు. రాజకీయంగా తన గురువునే మించిపోయారు. ఎందరికో రాజకీయ దిశా నిర్దేశం చేశారు. పార్లమెంట్ సభ్యునిగా ఎమ్మెల్యేగా ఆయనకున్న అనుభవం ఇంతా అంతా కాదు. మంత్రిగానే కొనసాగుతూ వచ్చారు. రెండో విడత అవకాశం నిమిత్తం దాదాపు మంత్రులందరినీ పార్టీ అధినేత జగన్ తీసేసినా బొత్సకు మాత్రం మళ్లీ అవకాశం ఇచ్చారంటే ఆయన స్థానం ఏమిటో చెప్పకనే చెప్పినట్లయింది. అప్పుడు రాజశేఖరరెడ్డి హయాంలో, ఇప్పుడు జగన్ ఇలాఖాలో బొత్సకు ఉన్న రాజకీయ గుర్తింపు తీరే వేరు. అందుకు తగినట్లుగానే బొత్స వ్యవహరించారు. జిల్లాలో ఏది జరిగినా బొత్స ప్రమేయం ఉండేది. శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదన్న చందంగా ఉమ్మడి జిల్లాలో బొత్స ఆదేశం లేకుండా పాలనా పరంగా ఏ పని జరిగేది కాదంటే అతిశయోక్తి కాదేమో. పార్టీ పరంగానైనా, పాలనాపరంగానైనా నిర్ణయం బొత్సదే. రాజకీయ వ్యూహరచనలో సిద్ధహస్తులు. రాజకీయాలలో అపరచాణిక్యునిగా గుర్తింపు పొందారు. అలాంటి బొత్స పరిస్థితి ప్రస్తుతం ఇదిగో ఇలా తయారైంది. ఆయన మొహంలో వెలుగులు లేవు, జిలుగులు లేవు, నవ్వులు లేవు. రాజకీయ కళావిహీనత తాండవిస్తోంది. ఒకప్పటి బొత్స సత్యనారాయణ విగ్రహ స్వరూపానికి, ప్రస్తుతానికి ఎంతో వ్యత్యాసం కనిపిస్తోంది. ఒకప్పుడు ఎలాంటి కార్యక్రమమైనా బొత్సే నడిపించేవారు. అది పార్టీ కార్యక్రమమైనా లేదంటే అధికారిక కార్యక్రమమైనా సరే అన్నీ తానై చక్రం తిప్పేవారు. సూచనలు చేసేవారు. సలహాలు ఇచ్చేవారు. సున్నితంగా మందలించేవారు. అవసరమైతే నిలేసి కడిగేసేవారు. ప్రతిక్షణం బొత్స మార్కు వ్యవహారం కార్యక్రమాల్లో ప్రస్ఫుటంగా కనిపించేది. కానీ ఇప్పుడది లేదు. ఏ కార్యక్రమమైనా బొత్స నామమాత్రమే అవుతున్నారు. మొహంలో కళ కనిపించడంలేదు. చిరునవ్వు మచ్చుకైనా లేదు. ఆదేశాలు అంతంత మాత్రమే. కార్యక్రమం నిర్వహణ అంతా పక్కవారికే అప్పగించేస్తున్నారు. ఈ తంతు చూసి ఆయన అనుచరులే కాదు, ఆయన సంగతి బాగా తెలిసిన అధికారులు సైతం ఆశ్చర్యపోతున్నారు. ఏం జరిగిందని ఆరా తీసే ప్రయత్నం చేస్తున్నారు.

**లోగుట్టు జగన్‌కెరుక..!**

ఏదో జరిగింది... ఇంకా జరుగుతోంది... దాని పర్యవసానమే ప్రస్తుతం మంత్రి బొత్స పరిస్థితిగా రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఒకప్పటి బొత్సకి ఇప్పటి బొత్సకి అస్సలు పోలికే లేదు. బొత్సలో రాజకీయ చురుకుదనం లేదు. ఏ కార్యక్రమంలో పాల్గొన్నా ఓ నిర్లిప్తత కనిపిస్తోంది. ఏదో వల్లేవేసినట్లు రాజకీయ డైలాగులు చెబుతున్నారు. అంతే.. అంతకు మించి మరేమి మాట్లాడడం లేదు. మరే విషయాలు చెప్పడం లేదు. అధికారులను ఏమీ అనడంలేదు. రాజకీయ ప్రజాప్రతినిధులను పట్టించుకోవడం లేదు. ఇటీవల చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలే ఇందుకు కారణమని పరిశీలకులు భావిస్తున్నారు. ఒకప్పటిలా ప్రజాప్రతినిధులు ఇప్పుడు కలుసుకోవడం లేదు. కలుసుకుని కష్టసుఖాలు మాట్లాడుకోవడం లేదు. ఎవరికి వారే.. యమునా తీరే.. అన్న చందంగా ఎవరి రీతిలో వారు కాలక్షేపం చేస్తున్నారు. ఒకప్పుడు బొత్స చుట్టు జిల్లా రాజకీయం ఉండేది. పార్టీ నేతలే కాదు, ప్రజా ప్రతినిధులు సైతం బొత్స చుట్టూ చేరేవారు. బొత్స చెప్పే మాటలు వినేవారు. బొత్స సలహాలు తీసుకునేవారు. బొత్సకి సమస్యలు చెప్పుకునేవారు. బొత్స దర్శనం లేకుండా వెనుతిరిగేవారు కాదు. అసలు బొత్స దర్శనానికి ఎక్కడెక్కడి నుంచో వచ్చేవారు. గంటల తరబడి నిరీక్షించేవారు. బొత్సను కలిసి గానీ వెళ్లేవారు కాదు. అటువంటిది సీన్ రివర్స్ అయ్యింది. ఇప్పు ఎవరూ రావడం లేదు. వచ్చినా బొత్సను కలవడం లేదు. కలిసినా ఎక్కువ మాట్లాడడం లేదు. ఎవరి దారిలో వాళ్లు చక్కా పోతున్నారు. అందుకే బొత్స రాజకీయ జీవితం కళతప్పిందా? అనిపించకపోదు. బొత్స మొహంలో ఆ నవ్వులు లేకపోవడానికి ఇదే కారణమని రాజకీయ పరిశీలకులు ఒక నిర్ధారణకు వచ్చేశారు. దీనికంతటికీ కారణం బొత్స రాజకీయ దూకుడికి పార్టీ అధినేత జగన్ కళ్లెం వేసారన్న కథనాలు విస్తృతంగా ప్రచారంలో ఉన్నాయి. ముందు నుంచి బొత్సపై రాజకీయ దృష్టిసారించిన జగన్ అదే జాగ్రత్తతో వ్యవహరిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. రాజశేఖరరెడ్డి మృతి అనంతర నేపథ్యంలో జరిగిన రాజకీయ నాటకీయ పరిణామాల్లో బొత్స పాత్ర ఇంతా అంతా కాదు. ఆ పాత్రని జగన్ ఇంకా మరచిపోలేదని, చేరదీసి పక్కన పెట్టుకోవడంతోనే బొత్సకు చెక్ చెప్పాలన్న జగన్ రాజకీయ వ్యూహంగా కనిపిస్తోందన్నది రాజకీయ పరిశీలకులు చెబుతున్న కారణాలు. ఈ క్రమంలోనే అంచెలంచెలుగా చెక్‌పెడుతూ వస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. బొత్స రాజకీయ జీవితం కళావిహీనంగా మారడానికి ఇదే సంకేతమన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. అయితే ఇది ఎంతవరకు వాస్తవమన్నది భవిష్యత్‌లో తేలాల్సి ఉంది.

## ఫ్లెక్సీల నిషేధంతో ఉపాధి కరువు..!

**ఆందోళన చెందుతున్న ఫ్లెక్సీ వ్యాపారస్తులు**

విజయనగరం కలెక్టరేట్, ఆగస్టు 29 ప్రభాతవార్త



ప్రకటన, ప్రచారం, ఫంక్షన్ ఏదైనా గానీ.. శంకుస్థాపన, ప్రారంభోత్సవం, గృహ ప్రవేశం, పెళ్లి, పుట్టినరోజు, రజస్వల వంటి శుభకార్యాలు ఏవైనా సరే ఇప్పుడు ఫ్లెక్సీ పెట్టడం కామన్. అభిమాన నాయకులు, హీరోల జన్మదినోత్సవాలకు ఫ్లెక్సీలు కట్టనిదే అభిమానులకు నిద్రపట్టదు. తక్కువ ఖర్చుతో ఆకర్షణీయమైన ప్ర చారం ఫ్లెక్సీతో లభ్యం. ముఖ్యంగా ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలకు ఫ్లెక్సీలు ఎంతో ప్రత్యేకం. ఎన్నికలకు నెలల ముందు గానే గ్రామాలు, పట్టణాల్లో ఫ్లెక్సీలతోనే కోలాహలం మొదలవుతుంది. నేటి కాలంలో అంతటి ప్రభావం చూపుతున్న ఫ్లెక్సీలను నిషేధిస్తున్నట్లు మొన్నటి విశాఖ పర్యటనలో సిఎం జగన్‌మోహనరెడ్డి చెప్పడంతో ఈ వ్యాపార ంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వేలాది మంది వ్యాపారుల గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్టయింది. ముఖ్యమంత్రి ప్రకటన చేయడంతో అన్ని ప్రాంతాల్లోని ఫెక్సీల వ్యాపారస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో జిల్లాలోని బొబ్బిలి, ఎస్.కోట, రాజాం తదితర మండలాలకు చెందిన ఫ్లెక్స్ ప్రింటర్లు సోమవారం ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫ్లెక్సీలను రద్దు చేస్తున్నట్టు చేస్తున్నట్లు చెపి ్పన ముఖ్యమంత్రి నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేసారు. ఈ మేరకు ఫ్లెక్సీల వాడకం పర్యావరణానికి ప్రమాదకరం కాదని, ఫెక్సీలు రీ సైక్లింగుకు తోడ్పడతాయని ఇందుకు తగిన సాక్ష్యాలను జతపరుస్తూ జిల్లా కలెక్టరుకు వినతిపత్రాన్ని అందజేసారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు బి.కుమార్, ఎ.రమేష్, రాకేష్, బి.గణేష్, ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నమ్మి ప్రసాద్, కార్యదర్శి గిడుతూరి సత్యన్నారాయణ, సభ్యులు శివ, మహేష్, యాగంటి రవి పాల్గొన్నారు.

## దుప్పాడ కుటుంబాన్ని పరామర్శించిన కడగల ఆనంద్

పూసపాటిరేగ, ఆగస్టు 29 ప్రభాతవార్త



పూసపాటిరేగ మండలంలోని కినమెల్ల గ్రామంలో దుప్పాడ కుటుంబ తిరుపతి దర్శనానికి వెళ్ళి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో విజయవాడ రైల్వేస్టేషన్ సమీపంలో రైలు నుంచి కాలు జారి పడి దుప్పాడ త్రినాథరావు మృతి చెందారు. వారి కుటుంబాన్ని నెల్లిమర్ల మండలం టిడిపి అధ్యక్షులు కడగల ఆనంద్‌కుమార్ పరామర్శించారు.

## దేవునికి సహాయం చేసినట్లే....

బొండపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త



దివ్యాంగులకు సహాయం చేస్తే దేవునికి సహాయం చేసినట్లేనని బొండపల్లి మాజీ జడ్పీటీసీ సభ్యుడు బండారు బాలాజీ అన్నారు. మండల కేంద్రమైన బొండపల్లి నాయుడు ఫంక్షన్ హాల్‌లో సోమవారం మండల దివ్యాంగుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బాలాజీ మాట్లాడుతూ దివ్యాంగుల దేవునితో సమానమని, అయితే దివ్యాంగులకు సహాయం చేస్తే అది భగవంతునికి చేరువవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడ్వయిజర్ కె.పైడి నాయుడు, కార్యదర్శి కానూరు శంకరరావు, చింత నారాయణరావు, సి.హెచ్. కనకదుర్గ, బి.నాగేశ్వర రావు, దాలినాయుడు, లక్ష్మణరావు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## సహాయ్ సేవలు నిరుపమానం : ఎంపి బెల్లాన

గరివిడి, ఆగస్టు 29 ప్రభాతవార్త



సహాయ్ స్వచ్ఛంద సంస్థ సేవలు నిరుపమానమని విజయనగరం పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. సహాయ్ సంస్థ రక్తదాన శిబిరాలు నిర్వహించి వేలాది మంది రక్త అవసరాలు తీర్చిన ఘన కీర్తి గడించిందని ఆయన కొనియాడారు. సహాయ్ సంస్థ ఈ ప్రాంత రక్త అవసరార్థుల జీవితాల్లో వెలుగు నింపిందని ఆయన పేర్కొన్నారు. సహాయ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం 2500 మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ కార్యక్రమంలో ఎం.పి బెల్లాన పాల్గొని మట్టి వినాయ ప్రతిమలను భక్తులకు గృహ నివాసితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బెల్లాన మాట్లాడుతూ ప్రతీ ఏటా వినాయక ప్రతిమలు పంపిణీతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం ముదావహమన్నారు. కార్యక్రమంలో సహాయ్ అధ్యక్షులు ఉప్పు శ్రీనివాస రావు, ఎస్.ఎం.ఎస్ డైరెక్టర్ వాకాడ గోపి, జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు, డిసిసిబి డైరెక్టర్ శివుకు కాంతారావు, పి.కుమార్, బాగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాతృభాష తల్లితో సమానం...

శృంగవరపుకోట, ఆగస్టు 29 ప్రభాతవార్త



మాతృభాష తల్లితో సమానమని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు తెలిపారు. సోమవారం మండలంలో దర్మవరం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో తెలుగు భాష దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘు రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జాతి ద్వారా బాషకు, భాష ద్వారా జాతికి ఒక విశిష్టమైన గౌరవం ఏర్పడుతుందని తెలుగును రక్షించి అభివృద్ధి పథంలో నడిపిస్తూ తెలుగు వెలుగులను ప్రాచుర్యంలోకి తేవడానికి ఎంతోమంది కృషి ఉందన్నారు. అందువలన ప్రతీ ఒక్కరూ తెలుగుభాషను జన్మనిచ్చిన తల్లినని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమానికి ముందు తెలుగుభాష దినోత్సవాన్ని పురస్కరించుకుని గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్సీ రఘురాజు నివాళులు అర్పించాఉ. అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ద్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎస్.కోట ప్రభుత్వ పుణ్యగిరి డిగ్రీ కళాశాలలో కూడా తెలుగుభాష దినోత్సవ వేడుకలను ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్ కేశవరావు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోమేశ్వరరావు, వైస్ ఎంపిపి ఇందుకూరి సుదారాజు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, గ్రామ సర్పంచ్ సన్యాసయ్య, ఫిజికల్ డైరెక్టర్ పి.శ్రీరాములు, ఎంపిటిసిలు, వైస్సీపి నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలతోనే పర్యావరణ పరిరక్షణ

**రామతీర్థం దేవస్థానం ఇఓ ప్రసాదరావు -2000 వినాయక ప్రతిమలను వితరణ చేసిన ఆల్తి శ్రీనివాసరావు**

నెల్లిమర్ల, ఆగస్టు 29 ప్రభాతవార్త



మట్టి వినాయక విగ్రహాల వినియోగంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని రామతీర్థం రామస్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి డివివి ప్రసారావు అన్నారు. శ్రీరామతీర్థం సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక రామతీర్థం జంక్షన్‌లో సోమవారం మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరిగింది, నెల్లిమర్లకు చెందిన సామాజిక సేవకుడు, బిల్డర్, టిడిపి నాయకుడు అయిన ఆల్తి శ్రీనివాసరావు తన స్వంత సొమ్ముతో 2000 మట్టి వినాయక ప్రతిమలను, 2000 వినాయక వ్రత కల్పం పుస్తకాలను సమకూర్చారు. రామతీర్థం సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఇఓ ప్రసాదరావుతో కలిసి ఆల్తి శ్రీనివాసరావు స్థానికులను ఈ ప్రతిమలను, పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రసాదరావు, శ్రీనివాసరావు మాట్లాడుతూ రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వల్ల దుష్ఫలితాలు ఉన్నాయని అన్నారు. ఆ విగ్రహాలను చెరువుల్లోనూ, నదుల్లోనూ నిమజ్జనం చేసినపుడు నీటిలో ఉండే చేపల సంపదకు, జీవులకు తీరని నష్టం జరుగుతున్నదని అన్నారు. మట్టి విగ్రహాలను వినియోగించడం వల్ల పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆల్తి శ్రీనివాసరావుతో పాటు సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రేగాన గోవిందరావు, సుదర్శనం విజయ్‌కుమార్, విజయనగరానికి చెందిన వి.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు

## రక్తదానం.. పేద ప్రజల ప్రాణరక్షణ

కురుపాం, ఆగస్టు 29 ప్రభాతవార్త



రక్తదానం చేయటం వలన పేదల ప్రాణాలు కాపాడిన వారవుతారని కురుపాం పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్.ప్రసాద్ అన్నారు. సోమవారం కురుపాంలో జనసేన పార్టీ అదినేత పవన్ కల్యాణ్ జన్మదిన సందర్భంగా కురుపాం జనసేన నాయకులు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నేరడిబిల్లి వంశీ ఆధ్వర్యంలో ఎస్.వి కిశోర్ చంద్రదేవ్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేశారు. అందులో సుమారు వంద మంది వరకు రక్తదానం చేశారు. ప్రతి 21 రోజులకి రక్తం ఎక్కించుకుని పిల్లల కోసం, అత్యవసర పరిస్థితుల్లో రక్తం లేక ఇబ్బంది పడుతున్న వారి కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కురుపాం ఎస్.ఐ సి.హెచ్. ప్రసాద్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి శ్రీ బాబు పాలూరు ఎంపిటిసి కద్రక మల్లేష్, గార గౌరీశంకర్, వాన ఉపేంద్ర, అనంత్, శశి, రాజేంద్ర, సాయి, శ్రీకర్, రంజిత్, రాజారవి, రమేష్, శివ, ఇండియన్ బ్లడ్ బ్రదర్స్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

విజయనగరం, ఆగస్టు 29 ప్రభాతవార్త



పోర్ట్‌సిటీ పాఠశాలలో గిడుగు వెంకట రామమూర్తి జన్మదినం సందర్భంగా తెలుగుభాషా దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఈ నెల 23 నుంచి 29వ తేదీ వరకు తెలుగుభాషా వారోత్సవాలు జరిగాయి. ఈ తెలుగుభాషా వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, వక్తృత్వం, పాటలు, వేషాదారణ తదితర అంశాల్లో పోటీలు నిర్వహించి విద్యార్థులకు ధృవీకరణ పత్రం, బహుమతులను విద్యార్థులకు అందజేశారు. అదేవిధంగా ద్యాన్ చంద్ జన్మదినమైన జాతీయ క్రీడా దినోత్సవంపై విద్యార్థులు కొన్ని విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ కెపిరాజు, తెలుగుభాష గొప్పతనంపై, క్రీడల ప్రయోజనాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ఛైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ గిరిజారాణి, అకడమిక్ అడ్వయిజర్ రుయినాఖాన్ డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ, భాషోపాధ్యాయులు పిఇటిలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాష్ట్రంలో ఆరాచక పాలన కొనసాగుతోంది...

వేపాడ, ఆగస్టు 29 ప్రభాతవార్త



రాష్ట్రంలో ఆరాచక పాలన నుంచి విముక్తి కలగాలంటే చంద్రబాబు సిఎంగా రావాలని అప్పుడే రాష్ట్రానికి మంచి భవిష్యత్ ఉంటుందని ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే లలిత కుమారి అన్నారు. మండలంలోని వీలుపర్తి గ్రామంలో మండల టిడిపి అధ్యక్షుడు గొంప వెంకటరావు అధ్యక్షతన స్థానిక టిడిపి నాయకుడు శానపతి అప్పారావు సారథ్యంలో సోమవారం బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కె.లలితకుమారి మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇవ్వండని అడిగిన ముఖ్యమంత్రి మూడేళ్ళలోనే రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని ఆమె ఆరోపించారు. నిత్యావసరాల వస్తువుల ధరలతో పాటు పెట్రోల్, డీజిల్, గ్యాస్, విద్యుత్, బస్సు చార్జీలు విపరీతగా పెంచేసిన సిఎం రైతులు పండించిన దాన్యానికి మాత్రం గిట్టుబాటు ధర ఇవ్వకుండా తీవ్రంగా నష్టపరిచారన్నారు. పాలించడం చేతకాని వ్యక్తికి పగ్గాలిస్తే ఇలాగే రాష్ట్రం దివాళా తీస్తుందని వచ్చే ఎన్నికల్లో తిరిగి చంద్రబాబును గెలిపించి రాష్ట్రాన్ని, ప్రజలను రక్షించుకోవాలని కోళ్ళ పిలుపునిచ్చారు. టిడిపి అధికారంలో ఉండగా ఈ పంచాయతీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని కోళ్ళ పిలుపునిచ్చారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ రాంప్రసాద్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టిడిపి శ్రేణులు ఐకమత్యంగా పనిచేసే ఇటు స్థానిక ఎమ్మెల్యేగా కోళ్ళ లలితకుమారిని, అటు సిఎంగా చంద్రబాబును గెలిపించుకోవాలని చారిత్రక అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు గొంప వెంకటరావు, టిడిపి నాయకులు అర్జునరావు, నాగభూషణం, గొర్లె నాగరాజు, శానపతి అప్పలనాయుడు, కొప్పల అప్పారావు నాయకులు, కార్యకర్తలు, అబిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కిట్ల పంపిణీ

బాడంగి, ఆగస్టు 29 ప్రభాతవార్త



పరిసరాలు పరిశుభ్రత ఆరోగ్య సూత్రాలు కష్టపడి పని చేసేవారికి 25 మందికి కిట్లను పంపిణీ చేశారు. సోమవారం మండలంలోని మల్లంపేట గ్రామంలో స్థానిక ఎస్.సి కాలనీలో వీధులను శుభ్రం చేసి చర్చి వద్ద శుభ్రం చేసి వారికి ఇచ్చినటువంటి కిట్లను స్థానిక దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ వారు స్థానిక సర్పంచ్ వి.పద్మ సహకారంతో 25 మందికి కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వి.పద్మ, దీక్షా మహిళా వెల్ఫేర్ సొసైటీ సిఇఒ ఎల్.శాంతి పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయం దేవాలయం లాంటిది

సాలూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త



ప్రతి గ్రామంలో ఉన్న సచివాలయ ప్రజల సమస్యలను పరిష్కరించి వారికి ఎన్నో సంక్షేమ పథకాలు అందించే గ్రామ సచివాలయం దేవాలయం లాంటిదని ఎందుకంటే ప్రజలు ఆలయానికి వెళ్లి తమ బాధలను పరిష్కరించాలని దేవునికి కోరుకున్న వెంటనే తీరుతాయని అలాగే వారి సమస్యలను గ్రామ సచివాలయంలో కూడా వెంటనే పరిష్కారం దొరుకుతుంది కాబట్టి దేవాలయం లాంటిదని డిప్యుటీ సిఎం పీడిక రాజన్నదొర స్పష్టం చేశారు. సోమవారం ఉదయం మండలంలోని మామిడిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాల భవనాలను రాజన్నదొర చేతుల మీదుగా ప్రారంభించారు. డిప్యుటీ సిఎం మాట్లాడుతూ ప్రజలకు ఎంతో ఉపయోగపడే గ్రామ సచివాల యం, రైతుకలు ఎంతో మేలు చేసే రైతు భరోసా కేంద్ర భవనాలను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయాన్ని ఏర్పాటు చేయడం వలన ప్రజలకు ప్రభుత్వం అందించే అనేక సేవలు అందుబాటులో ఉంటాయని అలాగే రైతులకు రైతు భరోసా కేంద్రం వలన ఎన్నో ప్రయోజనాల చేకూరుతాని వివరించారు. గ్రామంలో గడపగడపకు మన ప్రభుతవం కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వ అందిస్తున్న పథకాల గురించి అన్ని క్షుణ్ణంగా ప్రజలకు అందుతున్నాయా అని ఆరా తీశారు. ప్రజల మంచి కోరే ముఖ్యమంత్రి మళ్ళీ ఆశీర్వదించాలని కోరారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ రెడ్డి పద్మావతి, వైస్ ఎంపిపి రెడ్డి సురేష్, ఎఎంసి చైర్మన్ దండి అనంతకుమారి, దండి శ్రీనివాసరావు, సువ్వాడ రామకృష్ణ, సువ్వాడ గణపతి, కేశవ, ఎ.డి మధుసూధనరావు, ప్రవీణ్, వైకాపా మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెంచూరియన్‌లో ఘనంగా క్రీడా దినోత్సవ వేడుకలు

విజయనగరం, ఆగస్టు 29 ప్రభాతవార్త



సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో సోమవారం జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు లాంఛనంగా ప్రారంభించారు. ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చాన్సలర్ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోజుకు ఒక గంట భౌతిక వ్యాయామం చేస్తేశారీరక ధృడత్వం ఏర్పడుతుందని అన్నారు. డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ఎస్ వర్మ మాట్లాడుతూ హాకీలో ధ్యాన్ చంద్ 3000 గోల్స్ చేశారని అన్నారు. ఈ కార యక్రమంలో భాగంగా కుస్తీ పోటీల్లో పాల్గొన్న మణికంఠ, వేసవి శిక్షణా శిబిరంలో అత్యుత్తమ ప్రదర్శన చేసిన డి.నారాయణరావులకు వైస్ చాన్సలర్ జిఎస్ఎన్ రాజు చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు. సిఎస్ఆర్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ పోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులును అందజేశారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పిఎస్వి రమణారావు, రీటారాయ్, రిటైర్డ్ ప్రొఫెసర్ శాంతమ్మ, డీన్ ఎంఎల్ఎన్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవలో నాగార్జున అభిమానులు ముందుంటారు

విజయనగరం (ప్రభాత వార్త)



ప్రజాసేవలో విజయనగరం నాగార్జున అభిమానులు ముందుంటారని మరోసారి నిరూపించారు. కింగ్ నాగార్జున 63వ జన్మదినం సందర్భంగా ఫూల్‌బాగ్‌లోని ప్రభుత్వ బదిరుల పాఠశాలలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థుల సహాయార్థం బీరువా బహూకరించారు. అదేవిధంగా కేక్ కట్‌ఏసి విద్యార్థులు స్వీట్స్, స్టేషనరీ అందజేశారు. ఈ కార్యక్రమంలో అక్కినేని అభిమానులు కంటుభుక్త దుర్గాప్రసాద్, ధార వెంకట్, నాగేష్, వివేక్, కిరణ్, శ్రీకాంత్, సూర్య, కృష్ణ, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే నెల 3 నుంచి ఉచిత గ్రహణం మొర్రి శస్త్ర చికిత్సలు

విజయనగరం (ప్రభాత వార్త)



జిల్లాలోని తిరుమల మెడికోవర్ ఆసుపత్రిలో సెప్టెంబర్ 3 నుంచి ఉచితంగా గ్రహణం మొర్రి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని ఆసుపత్రి సెంటర్ హెడ్ వి.ఎన్.పద్మకుమార్ వెల్లడించారు. సోమవారం స్థానిక తిరుమల మెడికోవర్ ఆసుపత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉచితంగా గ్రహణం మొర్రి శాస్త్ర చికిత్సలను నిర్వహించేందుకు మిషన్స్ స్మైల్, కాల్ గేట్ పామోలివ్ కంపెనీలు ఆర్థిక సహకారం అందిస్తున్నాయని తెలిపారు. వీటి సహకారంతో తిరుమల ఆసుపత్రి సౌజన్యంతో ఈ శస్త్ర చికిత్సలను ఉచితంగా మూడు రోజులపాటు సెప్టెంబర్ 3 నుంచి 6వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రహణం మొర్రితో జన్మించడం అనేది మూఢనమ్మకంగా భావిస్తున్నారని, అయితే ఇదే నిజం కాదన్నారు. విటమిన్లు, పోలిక్ యాసిడ్ లోపం ఉన్న గర్భిణీలకు ఈ విధమైన గ్రహణం మొర్రి కలిగిన పిల్లలు జన్మిస్తారన్నారు. సెప్టెంబర్ 3 నుంచి 6వ తేదీ వరకు శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని, సుమారు 40 నుంచి 50 వేల రూపాయల ఖర్చు కాగల ఈ శస్త్ర కేసులు పూర్తిగా ఉచితంగా తిరుమల ఆసుపత్రిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. చేయించుకున్న వారికి మవందులతో పాటు భోజన సదుపాయం కూడా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మిషన్ స్మైల్ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ రఫూర్ రెహమాన్, డాక్టర్ దుర్గాప్రసాద్, తిరుమల మెడికవర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మహేష్, ఆసుపత్రి ఏవో నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బడి బస్సు సౌకర్యం కల్పించాలి

విజయనగరం (ప్రభాత వార్త)

వేపాడ మండల కేంద్రంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్, ప్రభుత్వ జూనియర్, ప్రభుత్వ హైస్కూల్స్‌కి చదువుకోవడానికి జాకేరు, కరకవలస, చామలాపల్లి, దబ్బిరాజుపేట గ్రామాల నుంచి వెళుతున్న విద్యార్థులకు బడి బస్సు సౌకర్యం కల్పించాలని సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, విద్యార్థులతో జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.రామ్మోహన్, జిల్లా సహాయ కార్యదర్శి ఎం.హర్ష మాట్లాడుతూ జాకేరు, కరకవలస, చామలాపల్లి, దబ్బిరాజుపేట నుంచి సుమారు 80-100 మంది విద్యార్థులు వెళుతున్నారని, ఆ విద్యార్థులకు బడి బస్సు కల్పించాలని గత రెండు సంవత్సరాలుగా విన్నవించుకున్నా బస్సు వేయలేని పరిస్థితి ఉందన్నారు. ఊరు నుంచి అక్కడికి సుమారు 8 కిలోమీటర్లు దూరం ఆటోకి వెళ్లాలని, ఈ మధ్య ఆటోలకి రేట్లు పెరిగిపోయాయని, ఆటోలు కూడా సరైన సమయానికి లేని పరిస్థితి, ఆలస్యం అయితే ఇంటికి పంపే పరిస్థితి ఉందన్నారు. ఇలా అయితే విద్యార్థులు బడికి వెళ్లి ఎలా చదువుకుంటారని ప్రశ్నించారు. దీనివల్ల విద్యార్థులు ప్రభుత్వ బడులు నుంచి ప్రైవేటు బడులకి వెళ్లిపోతున్నారన్నారు. ఎస్.కోట డిపో మేనేజర్‌కి విజ్ఞప్తి చేయగా.. జాకేరు దగ్గర గోడ అడ్డువస్తుందనే సాకుతో బస్సు వేయడం లేదని చెబుతున్నారని, అలా అయితే అదే దారిలో లారీలు, ప్రైవేటు స్కూల్ బస్సులు ఎలా వెళుతున్నాయని ప్రశ్నించారు. వెంటనే విద్యార్థులకు బస్సు సౌకర్యం అందించి విద్యార్థులను విద్యకు ప్రోత్సహించాలని లేని పక్షంలో విద్యార్థులను తల్లిదండ్రులను ఐక్యం చేసి పోరాటం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తాడి కృష్ణ, రిక్కి అప్పారావు, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రేవంత్, తల్లిదండ్రులు చిన్న, వెంకటరావు, విద్యార్థులు పాల్గొన్నారు.



30-8Pg10:Layout 1 8/30/22 12:29 AM Page 1



# ఒకే ఒక్క గేమ్‌ప్లాన్ తప్పుతో పాక్ ఓటమి

## కెప్టెన్ బాబర్ ఆజమ్



**దుబాయి:** భారత్‌పై ఆసియాకప్ మ్యాచ్‌లో పాకిస్థాన్ టీమ్ ఒకే ఒక గేమ్‌ప్లాన్‌తో బరిలోకి దిగిందని జట్టు కెప్టెన్ బాబర్ ఆజమ్ వెల్లడించాడు. దుబాయ్ వేదికగా ఆదివారం జరిగిన ఈమ్యాచ్‌లో ఫస్ట్ బ్యాటింగ్‌చేసిన పాకిస్థాన్ టీమ్ 147 పరుగులకే ఆలౌట్ అయింది. దాంతో లక్ష్యఛేదనకు దిగిన భారత జట్టుని కట్టడిచేస్తూ మ్యాచ్‌ని ఆఖరి ఓవర్‌వరకూ తీసుకెళ్లాలనేది పాక్‌ప్లాన్ అని బాబర్ ఆజమ్ చెప్పుకొచ్చాడు. చివరి ఓవర్‌లో కళ్లుచెదిరే సిక్స్ బాదిన హార్థిక్ పాండ్య రెండు బంతులు మిగిలి ఉండగానే భారత జట్టును గెలిపించాడు. మ్యాచ్‌ను చివరివరకూ తీసుకెళ్లే ఏకైక వ్యూహంతో ఆడామని, నసీమ్‌షా చాలా బాగా బౌలింగ్‌చేసి కీలక వికెట్లని పాక్‌కి అందించాడని, కానీ హార్థిక్ పాండ్యా తొలుత బౌలింగ్ తర్వాత బ్యాటింగ్‌తో మ్యాచ్‌ని గొప్పగా ముగించాడన్నాడు. ఆతడుమంచి ఆల్‌రౌండర్ అని అన్నాడు. మేం ఆశించినట్లు మ్యాచ్‌ను ముగించలేకపోయామని ఇక్కడ టాస్ అనేది మ్యాటర్ కాదని, జట్టు ఆటతీరే ముఖ్యమని బాబర్ ఆజమ్ చెప్పాడు. నిజానికి పాకిస్థాన్ టీమ్ చివరివరకూ వెళ్లే వ్యూహంతో ఉన్నా ముందుచూపులేకపోవడంతో చివరి ఓవర్ వచ్చేసరికి పేసర్లవద్ద ఓవర్లు లేకపోయాయయని, స్పిన్నర్ మహ్మద్ నవాజ్‌తో బౌలింగ్‌చేయించారు. చివరి ఆరు బంతుల్లో ఏడు పరుగులే కీలకం అయితేక్రీజులో రవీంద్రజడేజా, హార్థిక్ పాండ్యలున్నారు. తొలి బంతికే జడేజా ఔట్ అయినా దినేశ్‌కార్తీక్ బ్యాటింగ్‌కి వచ్చాడు. ఈ ముగ్గురు స్పిన్నర్ల బౌలింగ్‌లో చెలరేగి ఆడగలరు. అలాగే హిట్టింగ్‌కూడా చేస్తారు. మ్యాచ్‌ని చివరివరకూ తీసుకెళ్లే తాపత్రయంలో పేసర్లను మిడిల్ ఓవర్లలో వినియోగించిన పాకిస్థాన్ చివరకు మూల్యం చెల్లించుకుంది.



## గాయం నొప్పి వెంటాడుతున్నా
# ఆపని బౌలింగ్
## పాక్ యువపేసర్ పోరాట స్ఫూర్తి

**దుబాయి:** పాకిస్థాన్ యువపేసర్ నసీమ్‌షా మ్యాచ్‌లో మంచి పోరాట స్ఫూర్తిని చాటిచెప్పాడు. భారత్‌తో ఆదివారం రాత్రి జరిగినమ్యాచ్‌లో గాయం వేధిస్తున్నా నొప్పిని పంటి బిగువన భరిస్తూ బౌలింగ్‌చేసి ప్రశంసలు అందుకున్నాడు. చివరికి బౌలింగ్‌చేసే క్రమంలో ఆతడు కనీసం తన పాదాన్ని నేలపై కూడా ఉంచలేకపోయాడు. అయినప్పటికీ ఆతడు మాత్రం బౌలింగ్ ఆపలేదు. దానికి కారణం పాకిస్థాన్ టీమ్‌కి ఆరో బౌలింగ్ ఆప్షన్ లేకపోవడమే. 19 ఏళ్ల నసీమ్‌షా పాకిస్థాన్ టి20 జట్టులోకి ఆదివారమే అరంగేట్రంచేసాడు. కెరీర్‌లోతాను వేసిన మొదటి ఓవర్‌లోనే కెఎల్‌రాహుల్‌ని గోల్డెన్ డక్‌గా పెవిలియన్‌కు పంపించాడు. తర్వాత మ్యాచ్‌కీలక సమయంలో సూర్యకుమార్ యాదవ్‌ని బోల్తా కొట్టించాడు. చివరిగా భారత్‌జట్టు విజయానికి చివరి 18 బంతుల్లో 32 పరుగులు అవసరం కాగా అప్పటికి మూడు ఓవర్లువేసిన నసీమ్‌షా రెండు వికెట్లు తీసి 16 పరుగులే ఇచ్చాడు. దాంతో ఆ ఓవర్‌లోనూ భారత్ బ్యాటర్లకు సవాల్ తప్పదని అంతా ఊహించారు. అయితే గాయం ఆతడి స్థైర్యాన్ని దెబ్బతీసింది. ఇన్నింగ్స్ 18వ ఓవర్‌ని బౌలింగ్‌చేసేందుకు రన్నప్‌తో వస్తుండగా ఆతని పాదానికి గాయం అయింది. దాంతోరన్నప్‌ని మధ్యలోనే ఆపేసిన నసీమ్ మళ్లి వెనక్కివెళ్లివచ్చి బౌలింగ్‌చేసాడు. ఆ ఓవర్ మొత్తం ప్రతి బంతికి ఆతడి నొప్పి తీవ్రత పెరుగుతూ పోయింది. దాంతో ఒకానొకదశలో పిచ్‌పై ఆతను నొప్పితో పడుకుండిపోయాడు. అయినా ఫిజియోసాయంతో మళ్లీ బౌలింగ్‌చేసాడు. ఎట్టకేలకు ఓవర్ పూర్తిచేయగలిగాడు. కానీ వేగం తగ్గిన ఆతని బౌలింగ్‌లో జడేజా ఒకఫోర్, సిక్స్‌బాదేసి మొత్తం 11 పరుగులు సాధించాడు.

## పాక్ యువబ్యాటర్‌కు కోహ్లి జెర్సీ గిఫ్ట్

**దుబాయి:** ప్రత్యర్థి జట్టులోని బ్యాటర్ అయినా, రెండుదేశాలమధ్య ఎలాంటి ఉద్రిక్తతలు ఉన్నా తాను మాత్రం కోహ్లికి వీరాభిమానినేనని చాటిచెప్పాడు పాకిస్థాన్ యువపేసర్ హారీస్ రౌఫ్. ఆసియా కప్‌లో టీమిండియా చేతిలో ఓటమి అనంతరం రవూఫ్ తన ఆరాధ్య ఆటగాడితోముచ్చటిస్తూ పైవ్యాఖ్యలు చేసాడు. ఈ సందర్భంగా రౌఫ్ ఆటోగ్రాఫ్‌చేసిన జెర్సీని తనకు గిఫ్ట్‌గా ఇవ్వాల్సిందిగా కోహ్లిని కోరాడు. అందుకు ఏమాత్రం తడబాటులేకుండా కోహ్లి తన అభిమాన ఆటగాడి కోరిక నెరవేర్చాడు. విరాట్‌నుంచి కానుక అందుకున్న అనంతరం రవూఫ్ చాలా సంతోషంగా కనిపించాడు. ఇందుకు సంబంధించిన విడియోను బిసిసిఐ సోమవారం ట్విట్టర్‌లోషేర్‌చేసింది. షేర్‌చేసిన కొద్దినిమిషాలకే ఈ వీడియో వైరల్ అయింది. ఫామ్‌లో లేకపోతేనేం కోహ్లి ఎప్పటికీ కింగేనని ఆతని అభిమానులు సంబరపడ్డారు.

## క్రీడాదినోత్సవం రోజున హాకీ దిగ్గజం
# ధ్యాన్‌చంద్‌కు నివాళి



**న్యూఢిల్లీ:** హాకీ దిగ్గజం మేజర్ ద్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ఈనెల 29వ తేదీని జాతీయ క్రీడాదినోత్సవంగా దేశ వ్యాప్తంగా ఉన్న క్రీడా సంఘాలు ఘనంగా జరిపాయి. ఆసియాకప్‌లో టీమిండియా పాక్‌ను ఓడించిన మరుసటిరోజే జాతీయ క్రీడా దినోత్సవం రావడం ఈ వేడుకలకు మరింత ప్రాధాన్యత ఏర్పడింది. దేశవ్యాప్తంగా ఉన్న క్రికెట్, ఇతర క్రీడా సంఘాలు పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాయి. ధ్యాన్‌చంద్ 117వ జయంతి సందర్భంగా ప్రధానిమోడీ హాకీ పితామహుడికి ప్రత్యేక నివాళి అర్పించారు. ఇటీవలికాలంలో భారత్ క్రీడల్లో విశేషంగా రాణిస్తోందని, ముందు ముందు ఇదేజోరును కొనసాగించాలని ప్రధాని ట్విట్టర్ వేదికగా ఆకాంక్షించారు. ప్రధాని తన ట్వీట్‌లో ధ్యాన్‌చంద్‌తోపాటు ఇతర క్రీడలకు సంబంధించిన ఒక ప్రత్యేక విడియోను పోస్ట్‌చేసారు. కాగా వివిధక్రీడాంశాలపట్ల ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు ప్రజల రోజువారి జీవితంలో అటలను భాగంచేయాలనే ఉద్దేశ్యంతో 2012లో హాకీ పితామహుడు మేజర్‌ధ్యాన్‌చంద్ పుట్టినరోజును నాటి కేంద్ర ప్రభుత్వం జాతీయ క్రీడా దినోత్సవంగా ప్రకటించింది. అప్పటినుంచి ప్రతి ఏటా కేంద్ర రాష్ట్రప్రభుత్వాల ఆధ్వర్యంలో వివిధక్రీడా సంఘాలు ఈ స్పోర్ట్స్‌డేను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

## గ్యాలరీలో జాతీయపతాకం
# తిరస్కరించిన జైషా
### ఎసిసి అధ్యక్షుడైనందువల్లనే జైషా తటస్థవైఖరి



**దుబాయి:** ఆసియాకప్‌లో భాగంగా దాయాదులమధ్య జరిగిన పోరులో పాకిస్థాన్‌ను టీమిండియా ఓడించింది. చిరకాలప్రత్యర్థిపై మన జట్టు ఘనవిజయం సాధించడంతో భారత్‌లో సంబరాలు మిన్నంటాయి. టపాసులు పేలుస్తూ జాతీయ జెండాను చేతబట్టి టీమిండియా గెలుపును జనాలు పండుగలా చేసుకున్నారు. మరోవైపు ఈమ్యాచ్‌ను బిసిసిఐ కార్యదర్శి కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకుమారుడు జైషా స్టేడియంలో ప్రత్యక్షంగా వీక్షించారు. భారత్ గెలిచిన వెంటనే జైషా ఆనందంలో మునిగిపోయారు లేచినిలబడి చప్పట్లు కొడుతూ విజయం ఆస్వాదించారు. ఇదే సమయంలో ఆయనకు పక్కనున్న వ్యక్తి త్రివర్ణపతాకాన్ని అందించబోగా ఆయన వద్దంటూ చప్పట్లు కొట్టారు. ఇందుకు సంబంధించిన విడియో వైరల్ కావడంతో ఇపుడు నెట్టింట విమర్శలు కురుస్తున్నాయి. బిజెపియేతర నేత జాతీయపతాకాన్ని తిరస్కరిస్తే బిజెపినేతలంతా మీదపడిపోయేవారని, దేశ వ్యతిరేకి అని ముద్రవేసారని ఇపుడు జైషాను ఏమనాలని ప్రశ్నలు వేస్తున్నారు. అయితే జైషాపై అవగాహన లేకుండా విమర్శలుచేయడం మంచిది కాదని జైషా కేవలం బిసిసిఐ కార్యదర్శి మాత్రమే కాదని, ఏసియన్‌క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు కూడా అని అందుకే కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం ఆసియకప్‌లోభాగమైన అన్ని దేశాల విషయంలో ఆయన తటస్థ వైఖరి ప్రదర్శించాలని అందుకే అలా వద్దన్నారని జైషాకు కొందరు క్రికెట్ పండితులు మద్దతిస్తున్నారు.

# ఎఫ్‌ఎంజిసి రంగంలోకి రిలయన్స్

**ముంబై, ఆగస్టు 29:** రిలయన్స్ జియో పేరుతో టెలికం రంగంలో సునామీ సృష్టించిన ఆయిల్-టు-టెలికం దిగ్గజం రిలయన్స్ త్వరలోనే మరో రంగంలోకి ఎంట్రీ ఇస్తోంది. రిటైల్ విభాగం, రిలయన్స్ రిటైల్ వ్యాపారంలో భారీ వృద్ధి తర్వాత ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ (ఎఫ్‌ఎంసిజి) విభాగంలోకి అడుగు పెట్టనున్నామని రిలయన్స్ మెగా ఈవెంట్‌లో ప్రకటన వెలువడింది. కంపెనీ



45వ సర్వసభ్య సమావేశంలో రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ డైరెక్టర్ ఇషా అంబానీ ఈ విషయాన్ని వెల్లడించారు. హైక్వాలిటీ, సరసమైన ఉత్పత్తులను అభివృద్ధి డెలివరీతో పాటు, మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే లక్ష్యంతో ఎఫ్‌ఎంసిజి విభాగంలో అడుగులపెడుతున్నట్లు తెలిపారు. అలాగే కస్టమర్లకు షాపింగ్ అనుభవాన్ని మెరుగుపర్చే ఉద్దేశంతో 2021లో ప్రారంభించిన వాట్సాప్-జియోమార్ట్ భాగస్వామ్యం ఎలా పనిచేస్తుందో ప్రదర్శించింది చూపించింది. డిజిటల్ కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు ప్రతి రోజూ దాదాపు 6 లక్షలకు ఆర్డర్‌లు డెలివరీ చేస్తున్నాం. గత సంవత్సరం కంటే 2.5రెట్లు పెరిగిది, 260కిపైగా పట్టణాల్లో డెలివరీ చేస్తున్న జియోమార్ట్ ఆన్‌లైన్ గ్రోసరీ ఇండియా నంబర్‌వన్ విశ్వసనీయ బ్రాండ్‌గా రేట్ సాధించింది. 42 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న మా స్టోర్ల సంఖ్యను 15వేలకు పైగా పెంచడానికి ఈ యేడాది 2500 స్టోర్‌లను ప్రారంభించామని, స్టోర్ నెట్‌వర్క్, మర్చంట్ పార్టనర్‌ల జోడింపు ద్వారా మరింత మంది కస్టమర్లు మా ఖాతాలో చేరుతున్నారన్నారు. ప్రతి భారతీయుడి రోజువారీ అవసరాలను తీర్చే లక్ష్యంతో ఈ రంగంలోకి అడుగుపెడుతున్నట్లు ఆమె తెలిపారు. అంతేకాకుండా భారతదేశం అంతటా గిరిజనులు, ఇతర అణగారిన వర్గాలు ఉత్పత్తి చేసే నాణ్యమైన వస్తువుల మార్కెటింగ్ త్వరలోనే ప్రారంభిస్తామన్నారు.

# జియో 5జి కోసం 2 లక్షల కోట్ల పెట్టుబడి

**ముంబై, ఆగస్టు 29:** రిలయన్స్ 45వ యాన్యువల్ జనరల్ బాడీ సమావేశంలో రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ కీలక విషయాలను వెల్లడించారు. జియో 5జి ప్రపంచంలోనే అత్యంత విలువైన సేవలందించే సంస్థగా నిలుస్తుందని చెప్పారు. భారత డిజిటల్ సేవలను అందించడంలో రిలయన్స్ ఎప్పుడు ముందుందని అంబానీ చెప్పారు. ఈ నేపథ్యంలో రిలయన్స్ 4జి సేవలు, త్వరలోనే 5జి సేవలని తెలిపారు. దేశవ్యాప్తంగా జియో 5జి ట్రూ సేవలకు 2 లక్షల కోట్ల రూపాయలు వెచ్చించనుందని తెలిపారు. జియో 5జి సేవలు 100 మిలియన్ల కుటుంబాలకు చేరాలనేది తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అలాగే ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నైలలో వచ్చే దీపావలికి సేవలు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. 2023 డిసెంబరు నాటికి ప్యాన్ ఇండియా లెవల్లో 5జి సేవలందిస్తామని కూడా ముఖేష్ అంబానీ వెల్లడించారు. అలాగే జియో ఎయిర్ ఫైబర్ పేరుతో బ్రాండ్ బాండ్ సేవలను ప్రారంభిస్తామన్నారు. జియోఆప్టిక్‌ఫైబర్ విస్తీర్ణం భారత దేశం అంతటా 11 లక్షల కిలోమీటర్లుగా ఉంటుందన్నారు. రిలయన్స్ ఎగుమతులు 75శాతం పెరిగి 2,50,000కోట్లకు చేరుకున్నాయని ముఖేష్ అంబానీ తెలిపారు. గత యేడాది 6.8శాతంగా ఉన్న భారత దేశ సరుకుల ఎగుమతుల్లోతమ వాటా దాదాపు 8.4శాతం అని పేర్కొన్నారు. రిలయన్స్ తన వ్యాపారాలలో ఆల్ రౌండ్ పురోగతిని కొనసాగిస్తూనే ఉంది. వార్షిక ఆదాయాలలో 100బిలియన్లను దాటిన భారతదేశపు మొదటి కార్పొరేట్ సంస్థగా నిలిచామన్నారు. రిలయన్స్ ఏకీకృత ఆదాయాలు 47శాతం వృద్ధి చెంది రూ.7.93లక్షల కోట్లకుచేరుకున్నాయి. ఎబిటా మార్జిన్లు రూ.1.25 లక్షల కోట్ల కీలకమైన మైలురాయిని దాటింది. వుయ్ కేర్ స్ఫూర్తితో, రిలయన్స్ ఫౌండేషన్ దేశవ్యాప్తంగా మిలియన్ల ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తోందని అంబానీ వెల్లడించారు.



## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 104 |
| డ్రెస్డ్ | (Dressed) | 126 |
| విత్ స్కిన్ | (with skin) | 183 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 208 |


# భారీగా క్షీణించిన సెన్సెక్స్, నిఫ్టీ



**ముంబై, ఆగస్టు 29:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ నష్టాలను చవిచూశాయి. ఉదయం నష్టాలతో ట్రేడింగ్ ను ప్రారంభించిన సూచీలకు ఏ దశలోనూ కొనుగోళ్లమద్దతు లభించకపోవడంతో రోజంతా అదే ధోరణి కనబరచాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం రెండు శాతానికి చేరే వరకు రేట్ల పెంపు ఉంటుందన్న ఫెడరల్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పావెల్ ప్రకటన మార్కెట్ల పతనానికి ప్రధాన కారణం. మరోవైపు రూపాయి బలహీనత, చమురు ధరలు ఎగబాకడం కూడా సూచీలను కలవరపెట్టింది. సెన్సెక్స్ ఉదయం 57,367.47 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమై చివరికి 861.25 పాయింట్ల క్షీణించి 57,972.62 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 17,188.65 పాయింట్ల ప్రారంభమై చివరికి 223.80 పాయింట్లు నష్టపోయి 17,335.10 పాయింట్ల వద్ద స్థిరపడింది. మారుతిసుజుకి, నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఐటిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్ కంపెనీ, అల్ట్రాటెక్ సిమెంట్స్, సన్‌ఫార్మా వంటి షేర్లు పుంజుకున్నాయి. టెక్ మహీంద్రా, విప్రో, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్, కొటక్ మహీంద్రా బ్యాంకు, టిసిఎస్, టాటా స్టీల్, యాక్సిస్ బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఎన్‌టిపిసి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు అత్యధికంగా నష్టపోయాయి.

## త్వరలో 'అల్ట్రా-అఫర్డబుల్' 5జి స్మార్ట్‌ఫోన్: ముఖేష్

**ముంబై, ఆగస్టు 29** భారతదేశంలో 'అల్ట్రా-అఫర్డబుల్' 5జి స్మార్ట్‌ఫోన్ ను విడుదల చేయనున్నామని రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ ప్రకటించారు. ఇందుకోసం జియో గూగుల్‌తో కలిసి పని చేస్తోందన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ 45వ వార్షిక సర్వసభ్య సమావేశంలో అంబానీ పలు కీలక విషయాలను వెల్లడించారు. మేడ్ ఇన్ ఇండియా 5జి సేవలకుగాను ప్రపంచంలోని ప్రముఖ టెక్ కంపెనీలను భాగస్వాములుగా ఉండటం విశేషమని ముఖేష్ అంబానీ అన్నారు. జియో ప్రస్తుతం మెటా, గూగుల్, మైక్రోసాఫ్ట్, ఎరిక్సన్, నోకియా, శాంసంగ్, సిస్కో వంటి గ్లోబల్ నెట్‌వర్క్ టెక్నాలజీ ప్రొవైడర్లతో మంచి సంబంధాలున్నాయని చెప్పారు. అలాగే ఇండియా 5జి సొల్యూషన్స్




డెవలపర్‌మెంట్‌కి క్వాల్కంతో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు చెప్పారు. రిలయన్స్ రిటైల్ డైరెక్టర్ ఇషా అంబానీ మాట్లాడుతూ, రిటైల్ దిగ్గజం ఈ సంవత్సరం ఎఫ్‌ఎంసిజి వ్యాపారంలోకి ప్రవేశిస్తుందని వెల్లడించారు. అలాగే తన తల్లి నీతా అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఫౌండేషన్ అనేక సేవలందించిందని తెలిపారు.

# రూ.640 కోట్లతో విల్లా కొనుగోలు చేసిన అంబానీ !

**దుబాయ్, ఆగస్టు 29:** భారత అపర కుబేరుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ విదేశాల్లో మరో లగ్జరీ విల్లాను కొనుగోలు చేశారు. అరబ్ నగరం దుబాయ్‌లోని సముద్ర తీరంలో 80 మిలియన్ డాలర్లతో అంటే భారత్ కరెన్సీలో దాదాపు రూ.640 కోట్లతో ఈ విల్లాను కొనుగోలుచేసినట్లు బ్లూమ్‌బర్గ్ వెల్లడించింది. దుబాయ్‌లో ఇప్పటి వరకు ఇదే అతిపెద్ద రెసిడెన్షియల్ ప్రాపర్టీ డీల్ అని ఈ వ్యవహారంతో సంబంధమున్న ఇద్దరు వ్యక్తులు చెప్పినట్లు ఈ కథనం పేర్కొంది. దుబాయ్‌లోని పామ్ జుమైరాలో ఉన్న ఈ విల్లాను ముఖేష్ అంబానీ తన చిన్న కుమారుడు అనంత్ కోసం ఈ యేడాది ఆరంభంలోనే కొనుగోలు చేసినట్లు తెలిసింది. అయితే ప్రైవేట్ డీల్ కావడంతో దీన్ని అత్యంత రహస్యంగా ఉంచినట్లు బ్లూమ్‌బర్గ్ వెల్లడించింది. దుబాయ్ స్థానిక కథనాల్లోనూ అంబానీ పేరును వెల్లడించకుండా, భారత బిలియనీర్ అని పేర్కొన్నారు. రిలయన్స్ ఆఫ్‌షోర్ సంస్థల్లో ఒకటి ఈ డీల్‌ను రహస్యంగా జరిపినట్లు తెలుస్తోంది. ఈ విల్లాను తమకను గుణంగా మార్చుకోవడంతో పాటు, భద్రత కోసం అంబానీలు మరిన్ని కోట్లు ఖర్చుచేయనున్నట్లు సమాచారం. చెట్టు ఆకారంలో ఉండే ఈ పామ్ జుమైనా, దుబాయ్‌లో కృత్రిమంగా ఏర్పాటుచేసిన దీవుల సముదాయం. ఈ ప్రాంతంలోనే ఓ బీచ్ సైడ్ లగ్జరీ విల్లాను అంబానీ కొనుగోలు చేశారు. ఇందులో 10పడకగదులు, ప్రైవేట్‌స్పా, ఇండోర్, అవుట్‌డోర్ స్విమ్మింగ్ పూల్స్ ఉన్నాయి. ఈ విల్లాకు సమీపంలోనే బ్రిటిష్ ఫుట్‌బాలర్ డేవిడ్ బెక్‌హమ్, బాలీవుడ్ ప్రముఖ నటుడు షారుక్ ఖాన్ నివాసాలు కూడా ఉన్నాయి.



# వాణిజ్యం

## రైలు, హోటల్ టిక్కెట్లు రద్దు చేసినా జిఎస్‌టీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** కన్ఫామ్ అయిన రైలు, హోటల్ టిక్కెట్లు రద్దు చేసుకోవాలనుకుంటే మీకు వడ్డన తప్పదు. ఆ టిక్కెట్లను వద్దనుకుంటే రద్దు ఛార్జీలు చెల్లించాలని తెలుసు. కానీ ఇప్పుడు రద్దు ఛార్జీలపైనా వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) కట్టాల్సి ఉంటుంది. దాంతో టిక్కెట్లను రద్దు చేయడం కూడా ఖరీదైన వ్యవహారం కానుంది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ కొత్త రకం జిఎస్‌టి విధింపుపై సర్క్యులర్ జారీచేసింది. ఈ నెల 3వ తేదీనే ఆర్థిక మంత్రిత్వ శాఖ పన్ను పరిశోధన విభాగం జారీచేసిన ఈ సర్క్యులర్ ప్రకారం టిక్కెట్ల బుకింగ్ అనేది ఒక 'కాంట్రాక్ట్' అని పేర్కొంది. దీనికింద సర్వీస్ ప్రొవైడర్ వినియోగదారుడికి సేవలను అందిస్తానని హామీ ఇస్తుందనితెలిపింది. కాబట్టి టిక్కెట్లు రద్దు చేసుకున్నా పన్ను చెల్లించాల్సిందే అని



స్పష్టం చేసింది. ఈ నోటిఫికేషన్ ప్రకానం, ఫస్ట్ క్లాస్ లేదా ఎసి కోచ్ టిక్కెట్‌ను రద్దు చేసేందుకు క్యాన్సెలేషన్‌ఛార్జీపై అదనంగా 5 శాతం జిఎస్‌టి విధిస్తారు. విమాన ప్రయాణం, హోటల్ టిక్కెట్లను క్యాన్సిల్ చేసినా ఐదు శాతం పన్ను కట్టాల్సి ఉంటుంది. టిక్కెట్లను బుక్ చేసుకునేటప్పుడు వర్తించే జిఎస్‌టి రేటునే రద్దు చేసుకున్నప్పుడు కూడా వర్తింపచేస్తున్నారు. క్యాన్సెలేషన్ ఫీజు అనేది ఒప్పంద ఉల్లంఘనకు బదులుగా జరిగే చెల్లింపు కాబట్టి దానిపై జిఎస్‌టి కట్టాల్సి ఉంటుందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ప్రయాణికులు తమ ఒప్పందాన్ని ఉల్లంఘించినప్పుడు, సర్వీస్ ప్రొవైడర్‌కు చిన్న మొత్తంలో పరిహారం చెల్లించాలి. దీన్ని క్యాన్సెలేషన్ ఛార్జీగా వసూలు చేస్తారు. క్యాన్సెలేషన్ ఛార్జీ అనేది ఒప్పందాన్ని ఉల్లంఘించడం కాదు. అది ఒక పేమెంట్ మాత్రమే. కాబట్టి దానికి జిఎస్‌టి వర్తిస్తుంది అని నోటిఫికేషన్‌లో పేర్కొంది. రైల్వే ప్రయాణాల్లో ఫస్ట్‌క్లాస్, ఎసి కోచ్ టిక్కెట్ల బుకింగ్స్ పైనే ఐదు శాతం జిఎస్‌టి విధిస్తున్నారు. సెకండ్ క్లాస్, ఇతర తరగతులకు జిఎస్‌టి లేదు. కాబట్టి ఫస్ట్‌క్లాస్, ఎసీ కోచ్‌ల టిక్కెట్లు రద్దు చేస్తేనే, క్యాన్సెలేషన్ ఫీజుపై అదనంగా జిఎస్‌టి కట్టాల్సి ఉంటుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.